


Krishna Pradeep's
Since : 2003
21st Century IAS
Producing Next Generation Leaders for Good Governance
A/C Campus



**P. KRISHNA PRADEEP**
Chairman, 21st Century IAS



MAGAZINE : సెప్టెంబర్ 2022


# సౌరశక్తి



## లోపలి పేజీల్లో....


- విద్యుత్ (సవరణ) బిల్లు - 2022
- ఎన్నికల ఉచితాలు
- భారతదేశపు ఫ్లాగ్ కోడ్
- అంటార్కిటికాపై భారతీయ బిల్లు -2022
- ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన
- క్రిప్టోకరెన్సీ క్రైమ్
- భారత్-బ్రిటీన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఇరాన్ అణు ఒప్పందం
- కార్గిల్ విజయ్ దివస్
- భారత్-చైనా
- నార్డ్‌స్ట్రీమ్ 1 గ్యాస్ పైప్‌లైన్
- కులగణన
- ట్రాన్స్‌ఫ్యాట్
- భారత్‌లో సౌరవిద్యుత్
- మంకీపాక్స్ వ్యాధి
- అంతరిక్ష పర్యాటకం
- ఇంధనంగా హైడ్రోజన్
- బ్యాంకుల జాతీయకరణ
- ఆహార తయారీ
- జీరోబడ్జెట్ సహాయ వ్యవసాయం
- కనీస మద్దతు ధర
- కార్బన్ మార్కెట్





M.R.Reddy
Adv. Director


UPSC
NEW BATCH FOR CSE 2022-23
GS + OPTIONALS
ONLINE / OFFLINE
Admissions are open
New Batch Starts
kpiasacademy
Krishna Pradeep's
21st Century IAS
Since : 2003
Producing Next Generation Leaders for Good Governance
A/C Campus
More Info 04035052121
www.kpias.net 8686233879

# INDEX

## పాలిటీ, గవర్నన్స్


1. క్రిమినల్ ప్రొసీజర్ (గుర్తింపు) చట్టం - 2022 4
2. విద్యుత్ (సవరణ) బిల్లు - 2022 5
3. జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ) 6
4. ఎంపీల సస్పెన్షన్ 8
5. ఎన్నికల ఉచితాలు 9
6. మనీలాండరింగ్ నిరోధక చట్టం - 2002 11
7. భారతదేశపు ఫ్లాగ్ కోడ్ 12
8. భారత ప్రధాన న్యాయమూర్తి & ఇతర న్యాయమూర్తుల నియమామకం 13
9. భారత్‌లో బెయిల్ సంబంధిత చట్టం 14
10. జమిలి ఎన్నికలు 17
11. అంటార్కిటికాపై భారతీయ బిల్లు - 2022 19
12. గర్భస్రావ (అబార్షన్) చట్టాలు 22
13. GOAL PROGRAMME (GOAL 2.0) 24
14. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన 24


## అంతర్గత భద్రత


1. క్రిప్టోకరెన్సీ క్రైమ్ 27
2. చట్టవిరుద్ధ కార్యకలాపాలు (నివారణ) చట్టం 29
3. వామపక్ష తీవ్రవాదం (నక్సలిజం) 31


## అంతర్జాతీయ సంబంధాలు


1. భారత్ - బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం 36
2. ఇరాన్ అణు ఒప్పందం 40
3. చైనా డెట్ ట్రాప్ డిప్లొమసీ 42
4. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్సి) 44
5. కార్గిల్ విజయ్ దివస్ 46
6. భారత్ - చైనా 50
7. చైనా-తైవాన్ 53
8. భారత్ -మయన్మార్ 55
9. ఇజ్రాయెల్, పాలస్తీనా - భారత్ 56
10. భారత్ - వియత్నాం 57
11. ఇస్లామిక్ సహకార సంస్థ 60
12. నార్డ్ స్ట్రీమ్ 1 గ్యాస్ పైప్‌లైన్ 61


## సామాజిక సమస్యలు


1. SMILE-75 INITIATIVE 62
2. గిరిజనుల ఆరోగ్యంపై జాతీయ నివేదిక, 2018 65
3. ఆహార బలవర్ధకం (ఫుడ్ ఫోర్టిఫికేషన్) 66
4. కుల గణన 67
5. BRAIN DRAIN IN INDIA 70

## సైన్స్ అండ్ టెక్నాలజీ


1. ట్రాన్స్ ఫ్యాట్స్ 73
2. ఎస్ఎస్ఎల్వీ - డీ1 / ఈఓఎస్ - 2 ప్రయోగం 74
3. భారత్‌లో సౌర విద్యుత్ 75
4. క్రిటికల్ మినరల్స్ మరియు మినరల్ సెక్యూరిటీ పార్టనర్‌షిప్ (ఎమ్ఎస్‌పీ) 77
5. లంపీ స్కిన్ డిసీజ్ (ఎల్ఎస్‌డీ) 78
6. రీప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ 79
7. మంకీపాక్స్ వ్యాధి 80
8. అంతరిక్ష పర్యాటకం 81


## ఆర్థిక వ్యవస్థ


1. డిజిటల్ వాణిజ్యం - ఓపెన్ నెట్‌వర్క్ 83
2. ఇంధనంగా హైడ్రోజన్ 84
3. భారత్‌లో చక్కెర పరిశ్రమ 87
4. భారత్‌లో చమురు రంగం 90
5. సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ 93
6. బొగ్గు రంగం 95
7. అమెరికా ఫెడరల్ రిజర్వ్ 98
8. ఆహార తయారీ (ఫుడ్ ప్రాసెసింగ్) 99
9. బ్యాంకుల జాతీయకరణ 103
10. జీరో బడ్జెట్ సహజ వ్యవసాయం 104
11. కనీస మద్దతు ధర 105


## పర్యావరణం, జీవావరణ శాస్త్రం


1. చిరుతల పునఃప్రవేశ కార్యక్రమం (చీతా రీ ఇంట్రడక్షన్ కార్యక్రమం) 109
2. కార్బన్ మార్కెట్ 110
3. వన్యప్రాణీ సంరక్షణ సవరణ బిల్లు - 2021 111
4. INTEDED NATIONALLY DETERMINED CONTRIBUTION (INDC) 113
5. మానవ - వన్యప్రాణుల సంఘర్షణ 114
6. పర్యావరణంపై ప్రభావ అంచనా (ఈఐఏ) 115
7. సున్నిత పర్యావరణ మండలాలు (ఎకో సెన్సిటివ్ జోన్స్) 116



KRISHNA PRADEEP SIR
CHAIRMAN
21ST CENTURY IAS ACADEMY

# పాలిటీ అండ్ గవర్నెన్స్

## క్రిమినల్ ప్రొసీజర్ (గుర్తింపు) చట్టం - 2022

**CRIMINAL PROCEDURE (IDETIFICATION) ACT, 2022**

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ 'నేరసంబంధమైన విషయాలను గుర్తించడం మరియు దర్యాప్తు చేయడంలో భాగంగా.. దోషుల కొలతలు, వివరాలు తీసుకొనేందుకు' దర్యాప్తు సంస్థలకు చట్టపరమైన అనుమతి ఇచ్చే క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) చట్టంరా 2022 అమల్లోకి వచ్చింది. ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ చట్టాన్ని రూపొందించినప్పటికీ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీనిని ఆగస్టు 4, 2022 నుండి అమలులోకి తీసుకురావాలని నోటిఫై చేసింది. ఇప్పటి వరకూ అమల్లో ఉన్న 'ఖైదీల గుర్తింపు చట్టంరా 1920' స్థానంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

### నేర విచారణలో గుర్తింపు వివరాల పాత్ర:

★ ఫొటోలు, కొలతలను ప్రధానంగా మూడు ప్రయోజనాల కోసం తీసుకుంటారు.

★ అరెస్టయిన వ్యక్తికి బదులుగా.. అసలైన నేరస్థుడిని గుర్తింపును విడుదల చేయడానికి.

★ ఒకే రకమైన నేరాన్ని మళ్లీ మళ్లీ చేసే వారిని గుర్తించడానికి.

★ గతంలో ఏం నేరం చేశారో గుర్తించడానికి

### ఖైదీల గుర్తింపు చట్టంరా 1920:

★ పోలీసులకు అరెస్టు చేసే అధికారాలు ఉన్నప్పటికీ, అరెస్టు వల్ల ఒక వ్యక్తిని వెతికే హక్కు వారికి ఉండదు.

★ ఒక వ్యక్తిని వెతకాలన్నా, సాక్ష్యాలను సేకరించాలన్నా, పోలీసులకు చట్టపరమైన అనుమతి అవసరం.

★ ఒక వ్యక్తి యొక్క హక్కులు, సమాజ ప్రయోజనాల మధ్య సమతుల్యతను కొనసాగించడానికి ఈ చట్టపరమైన ఆంక్షలు రూపొందించబడ్డాయి.

★ అత్యంత కచ్చితత్వాన్నిచ్చే వేలిముద్రలు, పాదముద్రలు మరియు కొలతలు వంటి సాక్ష్యాలను నమోదు చేయడం ఆరంభమైన తరువాత ఖైదీల గుర్తింపు చట్టం -1920 ఆవశ్యకమైంది.

### రెండు చట్టాలలోని ముఖ్యాంశాలు మరియు తేడాలు

★ ఖైదీల గుర్తింపు చట్టంరా 1920 లాగే, క్రిమినల్ ప్రొసీజర్ (గుర్తింపు) చట్టంరా 2022 కూడా దోషుల కొలతలను, వివరాలను సేకరించేందుకు అవసరమైన అనుమతిని దర్యాప్తు సంస్థలకు ఇస్తుంది. ఈ కొలతలు తీసుకోవడం వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యం.. డేటాబేసుని సృష్టించడమే.

★ ఈ కొలతలకు సంబంధించిన డేటాబేస్‌ను నిర్వహించడానికి రాష్ట్ర స్థాయిలో తగిన సంస్థను ప్రతీ రాష్ట్రం ఏర్పాటు చేయాలి. అదే జాతీయ స్థాయిలో అయితే, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ఆ బాధ్యతను నిర్వహిస్తుంది.

## రెండు చట్టాల మధ్య తేడాలు:

### ఎవరి కొలతలు తీసుకుంటారు?

★ ఖైదీల గుర్తింపు చట్టం – 1920 ప్రకారం.. ఒక ఏడాది లేదా అంతకంటే ఎక్కువ కఠిన కారాగార శిక్ష పడిన వారి కొలతలు తీసుకుంటూ ఉండగా..

★ ఇప్పుడు కొత్తగా తెచ్చిన చట్టం ప్రకారం.. ఏదైనా శిక్షార్హమైన నేరానికి పాల్పడిన వారి కొలతలు కూడా తీసుకోవచ్చు.

★ ఖైదీల గుర్తింపు చట్టం – 1920 ప్రకారం.. ఒక ఏడాది లేదా అంతకంటే ఎక్కువ కఠిన కారాగార శిక్ష విధించదగ్గ నేరంలో అరెస్టయిన వారి కొలతలు తీసుకొనేవారు.

★ అయితే, నూతన చట్టం ప్రకారం.. ఏ చట్టం కిందనైనా శిక్షార్హమైన నేరం ఆరోపణల మీద అరెస్టయినా, పీడీ చట్టాల ప్రకారం నిర్బంధంలో ఉన్న వారి కొలతలు కూడా తీసుకోవచ్చు.

★ ఖైదీల గుర్తింపు చట్టం – 1920 ప్రకారం.. ఏదైనా కేసు విచారణ సందర్భంగా గతంలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి ఉండి, విచారణ కోసం అతని వివరాలు తీసుకోవాలని కోర్టు గనుక ఆదేశిస్తే.. అప్పుడు దర్యాప్తు సంస్థలు అతని కొలతలు ఇతర వివరాలు తీసుకుంటాయి.

★ కొత్త చట్టం ప్రకారం అయితే, కోర్టు ఆదేశిస్తే సరిపోతుంది. గతంలో ఆ వ్యక్తిని అరెస్టు చేసి ఉండాల్సిన అవసరం లేదు.

### ఏయే కొలతలు తీసుకుంటారు?

★ ఖైదీల గుర్తింపు చట్టం – 1920 ప్రకారం.. వేలిముద్రలు, కాలి ముద్రలు, శరీర కొలతలు, ఫొటోలు తీసుకొనేవారు.

★ అయితే, నూతన చట్టం ప్రకారం.. వేలి ముద్రలు, అరచేతి ముద్రలు, కాలి ముద్రలు, ఫొటోలు, ఐరిస్ మరియు రెటీనా స్కాన్, శారీరక, జీవ నమూనాలు & వాటి విశ్లేషణ. అంతే కాకుండా, సీఆర్‌పీసీ – 1973లోని సెక్షన్ 53 లేదా సెక్షన్ 53 (ఎ)లో సూచించిన చేతిరాత, సంతకం సహా ఏ ఇతర పరీక్ష వివారాలనైనా దర్యాప్తు సంస్థలు సేకరించవచ్చు.

## విద్యుత్ (సవరణ) బిల్లు – 2022

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ ఇటీవల, ప్రభుత్వం లోక్‌సభలో విద్యుత్ (సవరణ) బిల్లు 2022ను ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వెంటనే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపింది.

### సవరణ బిల్లులోని ప్రతిపాదనలు:

★ ఈ బిల్లు, విద్యుత్ చట్టంలోని సెక్షన్ 14, 42లను సవరించాలని ప్రతిపాదించింది. తద్వారా వినియోగదారులు తమకు విద్యుత్ సరఫరా చేసే సరఫరాదారులను ఎన్నుకునే అవకాశాన్ని వారికి అందించి, విద్యుత్ రిటైల్ పంపిణీలో పోటీకి తెరలేపనుంది.

★ **సవరణ చేసిన సెక్షన్ 14:** "వివక్షత లేని ఓపెన్ యాక్సెస్ నిబంధనలను అనుసరించి.. లైసెన్సు కలిగిన అందరూ పంపిణీ నెట్‌వర్క్‌లను వినియోగించుకోవచ్చు"

★ **సవరణ చేసిన సెక్షన్ 42:** "పంపిణీ లెసెన్సును కలిగిన అందరికీ.. పంపిణీ నెట్‌వర్క్‌ను అందుబాటులో ఉంచాలి".

★ చట్టంలోని సెక్షన్ 62 సవరించి, కనిష్ట, గరిష్ట ధరల టారిఫ్‌లపై పరిమితిని విధించింది. దీని వలన విద్యుత్ పంపిణీ సంస్థలు విధించే అధిక ధరల ప్రభావం వినియోగదారులపై తగ్గుతుంది.

★ అలాగే, ఈ సవరణ బిల్లులో గ్రేడెడ్ మరియు సకాలంలో టారిఫ్ రివిజన్‌లు ఉండేలా అనేక నిబంధనలు ఉన్నాయి. ఇవి విద్యుత్ ఉత్పత్తిదారులకు సకాలంలో చెల్లింపులు చేయడానికిగానూ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు తగినంత నగదును అందించడంలో సహాయపడతాయి. ఈ చర్య విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు చెల్లింపులు జరపడంలో విద్యుత్ పంపిణీ సంస్థలకు ఎదురయ్యే సమస్యను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది.

★ ఈ చట్టంలోని సెక్షన్ 166 సవరణ.. విద్యుత్ బిల్లు చెల్లింపు భద్రతా యంత్రాంగాలను బలోపేతం

చేయడానికి మరియు నియంత్రణాధికారులకు మరిన్ని అధికారాలను ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తుంది.

**విద్యుత్ ఉద్యోగులు, వినియోగదారులపై బిల్లు ప్రభావం:**

**ప్రైవేట్ సంస్థల గుత్తాధిపత్యం:**

★ దేశంలోని విద్యుత్ పంపిణీ రంగంలోకి ప్రైవేటు సంస్థలను అనుమతించడం వలన ప్రభుత్వ విద్యుత్ పంపిణీ సంస్థలను నష్టాల్లో కూరుకుపోతాయి. ఫలితంగా భవిష్యత్తులో ఈ రంగంలో ప్రైవేటు సంస్థలు గుత్తాధిపత్యం సాధిస్తాయి.

**కార్యాచరణ సమస్యలు:**

★ సరఫరా ఖర్చులో 80% విద్యుత్ కొనుగోలుకే అవుతుంది. ఇది ఒక ప్రాంతంలోని పంపిణీ సంస్థలన్నింటికీ ఒకేలా ఉంటుంది.

★ ఎక్కువ రిటైల్ సంస్థలు ఉంటే.. అనేక కార్యాచరణ సమస్యలు ఎదురవుతాయి.

★ ఎక్కువ మంది రిటైలర్లు లేదా పంపిణీ సంస్థలను తీసుకువచ్చినంత మాత్రాన విద్యుత్ నాణ్యతలోగానీ, ధరల్లోగానీ తేడా ఉండదు.

**వినియోగదారులపై ప్రభావం:**

★ బ్రిటన్ ఆడిటర్‌ల నివేదిక ప్రకారం, ఇటువంటి తప్పుడు మోడళ్లను స్వీకరించడం వల్ల వినియోగదారులపై 2.6 బిలియన్ పౌండ్‌ల భారం పడుతుంది. ఈ మొత్తాన్ని వినియోగదారుల నుంచే వసూలు చేస్తారు. అంతేకాకుండా, ప్రైవేట్ కంపెనీలు విఫలమైనా దాని ప్రభావం కూడా వినియోగదారులపైనే పడుతుంది.

**బిల్లుకు ప్రభుత్వ సమర్థన:**

★ విద్యుత్ పంపిణీ రంగాన్ని నియంత్రించడానికి, విద్యుత్ సబ్సిడీని చెల్లించడానికి ఈ బిల్లులోని ఏ నిబంధన కూడా రాష్ట్రాల అధికారాలను తగ్గించలేదని ప్రభుత్వం పేర్కొంది.

★ కొన్ని ప్రాంతాల్లో బహుళ డిస్కమ్‌లు ఇప్పటికే ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తు చేస్తోంది. మెరుగైన సేవలను, కార్యకలాపాలను అందించేందుకు పోటీని పెంచుతుంది తప్ప ఇతర సమస్యలేవీ సృష్టించబోదని వివరించింది.

★ ఈ బిల్లులో రైతులకు వ్యతిరేకంగా ఏమీ లేదని వ్యవసాయ మంత్రిత్వ శాఖకు సహా రాష్ట్రాలు, వ్యవసాయ సంఘాలకు ప్రత్యేక వ్రాతపూర్వక హామీ ఇచ్చినట్టు తెలిపింది.

★ ఒక ప్రాంతంలోని పారిశ్రామిక మరియు వాణిజ్య వినియోగదారుల నుండి సేకరించిన అదనపు క్రాస్-సబ్సిడీని ఇతర ప్రాంతాలలో పేదలకు సబ్సిడీ ఇచ్చేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది.

★ 2030 నాటికి భారతదేశం తన స్థాపిత విద్యుత్ సామర్థ్యంలో 50% పునరుత్పాదక వనరుల నుంచి రావలన్న లక్ష్యాన్ని సాధించడానికి.. ఈ బిల్లులో ప్రతిపాదించిన పునరుత్పాదక కొనుగోళ్లుఎంతగానో సాయపడనున్నాయి. దీని వలన భారత్‌లో విద్యుత్ డిమాండును పెంచుతుంది.

## జాతీయ పౌర పట్టిక (ఎన్‌ఆర్‌సీ)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ తమ రాష్ట్రంలో జాతీయ పౌర పట్టిక (నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్)ను అమలు చేయాలని, రాష్ట్ర జనాభా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని మణిపూర్ అసెంబ్లీ ఇటీవలే తీర్మానించింది.

**ఎన్‌ఆర్‌సీ కోసం మణిపూర్ ఎందుకు ఒత్తిడి చేస్తోంది?**

★ తమ ప్రాంతాల్లో మూలాలు లేని బయటి వ్యక్తులు, విదేశీయులు, ఇతర సంస్కృతుల వారి సంఖ్య ఈశాన్య రాష్ట్రాల్లో గణనీయంగా పెరిగిపోతోందనీ, ఇది ఎన్నో ఏళ్ల క్రితమే ఇక్కడ మూలలు ఏర్పరుచుకొని, నివసిస్తున్న తమ ఆదిమ తెగలను నాశనం చేస్తుందనీ ఆ రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి. వాటిలో మణిపూర్ కూడా ఒకటి. ఎందుకంటే.. మణిపూర్ కూడా మూడు పెద్ద జాతుల మూలాలును కలిగి ఉంది.

★ మణిపూర్‌లో ఉన్న పెద్ద జాతులు మూడింటిలో.. ఒకటి గిరిజనేతర మణిపూర్ ప్రజలు (నాన్ -ట్రైబల్ మెయిటీ పీపుల్). ఈ జాతికి చెందిన ప్రజలు ఎక్కువగా..

ఇంఫాల్‌లోయలో ఉంటారు. మిగిలిన రెండు జాతులు.. గిరిజన నాగా, కుకీజోమి. వీటికి చెందిన ప్రజలు ఎక్కువగా.. మణిపూర్‌లోని కొండ ప్రాంతల్లో నివసిస్తున్నారు.

★ ఈ మూడు జాతుల మధ్య ఘర్షణలు ఉన్నప్పటికీ.. ఎన్ఆర్‌సీ విషయం వీరిని ఒక త్రాటి మీదకు తీసుకొచ్చింది. మయన్మార్‌లో రాజకీయ సంక్షోభం కారణంగా.. వందలాది మంది ఆ దేశ ప్రజలు తమ రాష్ట్రంలోకి చొరబడ్డారనీ, వారిలో ఎక్కువ మంది ఆ దేశానికి చెందిన కుకీ-జోమీ మూలాలను, మిజోరాం రాష్ట్రంలోని మిజో మూలాలను కలిగిన 'కుకీ-చిన్' తెగకు చెందినవారేననీ, అందువలన తమ రాష్ట్రంలో ఎన్ఆర్‌సీ నిర్వహించడం అవసరమనీ మణిపూర్ నాయకులు డిమాండు చేస్తున్నారు.

## మయన్మార్ చొరబాటుదారులతోనే ఇబ్బందులా?

★ కొన్ని ప్రాంతాల్లో అసాధారణంగా పెరుగుతున్న జనాభా రేట్లు.. భారతీయేతరులు భారీగా దేశంలోకి చొరబడుతున్నారనడానికి నిదర్శనం. ఇది ఇలాగే కొనసాగితే.. చిన్న చిన్న స్వదేశీ జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉంది.

★ ప్రస్తుతం వివాదంలో ఉన్న, మయన్మార్‌కు చెందిన కుకీ జాతీయుల మాత్రమేకాక, బంగ్లాదేశీయులు, నేపాలీలు కూడా ఈశాన్య రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఉన్నారు.

## ఇతర ఈశాన్య రాష్ట్రాల్లో ఎన్ఆర్‌సీ పరిస్థితి:

★ 1951 నాటి ఎన్ఆర్‌సీని అప్‌డేట్ చేయడానికి కసరత్తు ప్రారంభించిన ఏకైక రాష్ట్రం.. అస్సాం. దీనికి 1971 మర్చి 24 తేదీని కటాఫ్ తేదీగా నిర్ణయించారు.

★ అప్‌డేట్ చేసిన అస్సాం ఎన్ఆర్‌సీ ముసాయిదాను 2019లో ప్రచురించారు. దీనిని ఆ రాష్ట్రంలోని కొన్ని గ్రూపులు అంగీకరించలేదు. ఎందుకంటే.. ఎన్ఆర్‌సీకి 3.3 కోట్ల దరఖాస్తులు రాగా.. 19.06 లక్షల దరఖాస్తులను తిరస్కరించడమే. దీనికి సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది.

★ ఇలాంటి కార్యక్రమాన్నే ఆర్ఐఐఎన్ (రిజిస్టర్ ఆఫ్ ఇండిజినస్ ఇన్‌హేబిటంట్స్ ఆఫ్ నాగాలాండ్) పేరిట నాగాలాండ్ ప్రభుత్వం కూడా చేపట్టాలని ప్రయత్నించింది. అయితే, దీనిపై వ్యతిరేకత రావడంతో ప్రస్తుతానికి దానిని నిలిపివేశారు.

## ఎన్ఆర్‌సీ అవసరం - సమస్యలు :

### అవసరం:

★ **అక్రమ వలసదారులు:** భారతదేశపు అసలైన పౌరులను, వలసదారులను వేరు వేరుగా గుర్తిస్తుంది.

★ **వనరులపై కొరత:** అక్రమ వలసదారులు పౌర పట్టికలో నమోదు కాకుండానే వలస వచ్చిన ప్రాంతంలోని వనరులను, సంక్షేమ ప్రయోజనాలను అందుకోవడం వలన అసలైన భారతీయ లబ్ధిదారులకు వనరుల కొరత ఏర్పడుతోంది.

★ **వలస తీవ్రతను గుర్తించడానికి:** అక్రమ వలసదారులు ఎక్కువగా ఎందుకు వస్తున్నారో? తెలుసుకోవడానికి ఎన్ఆర్‌సీ సహాయపడుతుంది. భారత్‌లోకి వారు రాకుండా అరికట్టే విధానాలను రూపొందించేందుకు ఇది సాయం చేస్తుంది.

★ **భద్రత ఇబ్బందులు:** పొరుగు దేశాల నుంచి చాలా తీవ్రవాద విభాగాలు భారత్‌లోకి చొరబడ్డాయి. నకిలీ పౌరసత్వంతో భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న వీరిని గుర్తించడానికి ఎన్ఆర్‌సీ సాయం చేస్తుంది.

★ **సామాజిక న్యాయం:** భారతీయ పౌరులను గుర్తించి, వివిధ ప్రజా సంక్షేమ పథకాలను వారు అందుకొనేలా ఎన్ఆర్‌సీ చేస్తుంది.

★ **జనాభా నిర్వహణ:** ఇది భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు మరియు ప్రాంతాలలో జనాభా ఎలా ఉందో అర్థం చేసుకోవడంలో కూడా సహాయపడుతుంది.

### సమస్యలు

★ **ఖర్చులు:** అస్సాంలో రాష్ట్రంలో నిర్వహించిన ఎన్ఆర్‌సీకి అయిన ఖర్చు సుమారు 1,600 కోట్లు. అదే

భారతదేశమంతటా చేయాలంటే.. 2-3 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.

- ★ **మినహాయింపులు:** డేటా సేకరణ చాలా పేలవంగా జరగడం వలన చాలా మంది నిజమైన భారతీయులు జాబితా నుండి మినహాయించబడినట్లు అస్సాం ఎన్ఆర్సీలో వెల్లడైంది.
- ★ **డాక్యుమెంట్ సమస్యలు:** పేద వర్గాల వద్ద అందుబాటులో లేని ఆస్తి పత్రాలు, జనన ధృవీకరణ పత్రాలు వంటి పత్రాల విషయంలో సమస్యలు ఏర్పడతాయి.
- ★ **వలసదారుల పిల్లలు:** భారతదేశంలో జన్మించిన అక్రమ వలసదారుల పిల్లలు లేదా మనుమల విషయం గురించి ఎన్ఆర్సీ ఎలాంటి ప్రస్తావనా చేయలేదు.
- ★ **పౌరసత్వలేమి సమస్య:** వలసదారులను వారి సొంత దేశాలు వెనక్కి తీసుకోవడానికి అంగీకరించకపోతే.. అక్రమ వలసదారులంతా పౌరసత్వలేమితో ఏ దేశానికీ చెందినవారుకాక నానా అగచాట్లు పడవలసి వస్తుంది.
- ★ **ద్వైపాక్షిక సంబంధాలు:** వలసదారులు ఎక్కువగా వచ్చేది పొరుగు దేశాల నుంచే కాబట్టి.. ఆ దేశాలతో ఉన్న ద్వైపాక్షిక సంబంధాల విషయంలో సమస్యలు ఏర్పడవచ్చు.

## జాతీయ జనాభా పట్టిక (ఎన్పీఆర్) అనగా...

- ★ **నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్పీఆర్)** అనేది కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సస్ కమీషనర్ ఆఫ్ ఇండియాచే నిర్వహించబడే సమగ్ర గుర్తింపు డేటాబేస్. ఇది "దేశంలోని సాధారణ నివాసితుల" పట్టిక. స్థానిక, ఉప-జిల్లా, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ఇది తయారు చేయబడుతుంది.
- ★ కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం, **"దేశంలో సాధారణ నివాసి"** అంటే కనీసం గత 6 నెలలుగా ఒక స్థానిక ప్రాంతంలో నివసిస్తున్న లేదా తదుపరి ఆరు నెలల పాటు నిర్దిష్ట ప్రదేశంలో ఉండాలనుకునే వ్యక్తి.

## జనాభా లెక్కలు (సెన్సస్), ఎన్పీఆర్, ఎన్ఆర్సీల మధ్య తేడాలు:

### జనాభా లెక్కలు:

- ★ ఇది సామాజిక-ఆర్థిక అభివృద్ధి మరియు జనాభా సమచారాన్ని తెలుసుకోవడానికి ఉన్న ప్రాథమిక మూలం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళికలు, విధానాలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రూపకల్పన చేసేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది. వేలిముద్రలు, కంటి రెటినా స్కానింగ్ వంటి జీవసంబంధ వివరాలను దీనిలో సేకరించరు.

### ఎన్పీఆర్:

- ★ దీనిలో విదేశీయులతో సహా దేశంలో నివాసం ఉండే అందరినీ నమోదు చేస్తారు. దేశంలోని ప్రతి సాధారణ నివాసి యొక్క సమగ్ర గుర్తింపు డేటాబేస్ను రూపొందించడం దీని లక్ష్యం. వేలిముద్రలు, కంటి రెటినా స్కానింగ్ వంటి జీవసంబంధ వివరాలను దీనిలో సేకరిస్తారు.

### ఎన్ఆర్సీ:

- ★ దీనిలో భారతీయులను మాత్రమే నమోదు చేస్తారు. భారతదేశ పౌరులకు గుర్తింపును సేకరించి అందించడం, భారతీయుల నుంచి అక్రమ వలసదారులను వేరు చేయడం దీని లక్ష్యం. వేలిముద్రలు, కంటి రెటినా స్కానింగ్ వంటి జీవసంబంధ వివరాలను దీనిలో కూడా సేకరిస్తారు.

# ఎంపీల సస్పెన్షన్

## వార్తల్లో ఎందుకు ఉంది?

- ★ ఇటీవల లోక్సభ మరియు రాజ్యసభ కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్న పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేశారు.

## పార్లమెంటులో ఎంపీల ప్రవర్తనా కారణాలు:

- ★ ముఖ్యమైన విషయాలను లేవనెత్తడానికి ఎంపీలకు తగిన సమయం కేటాయించకపోవడం.

- ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోగా.. అధికార పక్ష ప్రతీకార వైఖరి.
- రాజకీయ లేదా ప్రచార ప్రయోజనాల కోసం పార్టీలు ఉద్దేశ్యపూర్వకంగా అంతరాయం కలిగించడం.
- పార్లమెంటరీ కార్యకలాపాలకు అంతరాయం కలిగించే ఎంపీలపై సత్వర చర్యలు తీసుకోకపోవడం.

**సభ్యుల సమస్యలు:**

- పార్లమెంటరీ అజెండాను ప్రభుత్వం నిర్ణయిస్తుండటంతో.. పార్లమెంటులో చర్చల సమయం ప్రభుత్వంపైనే ఆధారపడి ఉంది. అందువలన సభలో చర్చల కంటే.. ప్రభుత్వ వ్యవహారాలకే ప్రాధాన్యం ఉంటోంది.
- సభలో చర్చల అజెండాను నిర్ణయించడంలో ప్రతిపక్షాలకు కూడా అవకాశం ఇవ్వాలన్న ప్రతిపాదనకు ఆమోదం లభించడంలేదు. సభలో అంతరాయం కలిగించాలా, వద్దా? అన్నది పార్లమెంటు సభ్యులు ప్రతిపక్షాలకు చెందినవారా లేక ప్రభుత్వానికి చెందినవారా అనే దానిని బట్టే ఉంటోంది.
- 2001లో సభా కార్యకలాపాలను అడ్డుకొనే ఎంపీలను సస్పెండ్ చేసే అధికారం స్పీకర్‌కు కల్పించే విధంగా లోక్‌సభ నిబంధనలు సవరించారు.

**ఎంపీలను ఎవరు సస్పెండ్ చేస్తారు?**

- సభ సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత సభాధ్యక్షులైన స్పీకర్, చైర్మన్‌లకు ఉంటుంది. సభకు ఆటంకం కలిగించే సభ్యులను లోక్‌సభలో అయితే.. స్పీకర్, రాజ్యసభలో అయితే.. చైర్మన్ సస్పెండ్ చేయవచ్చు.

**సభ్యుల ప్రవర్తన - సభా నియమాలు:**

- **రూల్ 373** : సభ్యుని ప్రవర్తన నిబంధనలకు విరుద్ధంగా ఉంటే.. వెంటనే సభ నుంచి వైదొలగాలని స్పీకర్ ఆ సభ్యుడిని ఆదేశించవచ్చు.
- **రూల్ 374:** సభా వ్యవహారాలను ఉద్దేశ్యపూర్వకంగా పదే పదే అడ్డుకొంటూ.. సభను లేదా సభాధ్యక్షుడిని అగౌరవ పరిస్తే.. అట్టి సభ్యుడిని సమావేశాల మిగిలిన సెషన్‌కు మించకుండా సస్పెండ్ చేయవచ్చు.
- **రూల్ 374 (ఎ):** ఈ నిబంధనను డిసెంబరు 2001లో సభా నియమాలలో చేర్చారు. సభ్యుల మీద తీవ్రమైన అభియోగాలు నమోదైతే.. సభ నుంచి వరుసగా ఐదు సిట్టింగ్‌లు లేదా మిగిలిన సెషన్ మొత్తంలో ఏది తక్కువ కాలమైతే.. అంత మేరకు సభ్యుడు సస్పెండ్ అవుతారు.
- **రూల్ 255 (రాజ్యసభ):** ఈ సెక్షన్ అనుసరించి రాజ్యసభ చైర్మన్ సరైన ప్రవర్తన లేని సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయవచ్చు.
- **రూల్ 256 (రాజ్యసభ):** ఈ సెక్షన్ ప్రకారం.. సభ్యుడిని సెషన్ మొత్తం సస్పెండ్ చేయవచ్చు.

**సస్పెన్షన్ నిబంధనలు:**

- సస్పెన్షన్ యొక్క గరిష్ఠ కాలం సభా కార్యకలాపాల మిగిలిన సెషన్ మొత్తం.
- సస్పెండ్ చేయబడిన సభ్యులకు ఛాంబర్‌లోకి ప్రవేశం ఉండదు మరియు కమిటీ సమావేశాలకు హాజరుకాలేరు.
- అట్టి సభ్యుడు చర్చను కోరే నోటీసు ఇవ్వడానికి అర్హుడుకాడు.
- అతను తన ప్రశ్నలకు సమాధానం పొందే హక్కును కోల్పోతాడు.

**కోర్టు జోక్యం:**

- రాజ్యాంగంలోని ఆర్టికల్ 122 పార్లమెంటరీ కార్యకలాపాల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదని నిర్దేశిస్తోంది. మహారాష్ట్ర శాసన సభ 2021 వర్షాకాల సమావేశాల్లో 12 మంది బీజేపీ ఎమ్మెల్యేలను ఒక ఏడాది పాటు సస్పెండ్ చేస్తూ.. తీర్మానాన్ని ఆమోదించింది. సుప్రీంకోర్టు ఈ కేసును విచారిస్తూ.. సభ్యులను ఒక సెషన్ కాలం కంటే ఎక్కువ రోజులు సస్పెండ్ చేయకూడదని తీర్పునిచ్చింది.

## ఎన్నికల ఉచితాలు

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ఎన్నికల ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు చేసే అహేతుక ఉచిత వాగ్దానాలను అరికట్టడానికి ఏదైనా

అవకాశం ఉందా అని ఫైనాన్స్ కమిషన్ వద్ద వాకబు చేయాల్సిందిగా సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు ఉచితాల సమస్యను తీవ్రమైనదిగా, ఓటర్లను ప్రలోభపెట్టే వాగ్దానాలుగా భావిస్తోంది.

### ఉచితాలు అనగా..

★ దేనినైనా ఉచితంగా ఇస్తే.. వాటిని ఉచితాలుగా పేర్కొనవచ్చు. ఉచిత విద్యుత్తు, నీరు, కంప్యూటర్లు, సైకిళ్లు, ఇతర సాంకేతిక పరికరాలను అందించడానికి ఈ మధ్య రాజకీయ పార్టీలు పోటీపడుతున్నాయి.

### ఉచితాలు ఎందుకు సాధారణమయ్యాయి?

★ **రాజకీయ అవగాహన లేకపోవడం:** ఎన్నికలను ప్రజాహితమైన ప్రభుత్వాన్ని ఎన్నుకొనే సాధనాలుగా కాకుండా ఉచితాలను మాత్రమే ప్రకటించే క్రతువుగా సాధారణ ప్రజలు భావించడం.

★ **అంసబద్ధ భావనలు:** ఎక్కువ ఉచితాలను ప్రకటించే రాజకీయ పార్టీలు మెరుగైన పాలన అందిస్తాయనే అపోహ కొందరు ప్రజల్లో ఉంది.

★ **తాత్కాలిక ప్రయోజనాలు:** దీర్ఘకాలిక ప్రయోజనాలు కాకుండా తాత్కాలిక ప్రయోజనాలకే ఓటర్లు పెద్ద పీట వేయడం. ఉదాహరణకు రుణమాఫీ తాత్కాలిక ప్రయోజనాలన కలిగించినప్పటికీ.. తరువాత ఆ లోటును పూడ్చడానికి ప్రభుత్వాలు పన్నులు పెంచవచ్చు.

★ **సరైన ఆర్థిక పరిజ్ఞానం లేకపోవడం:** రాష్ట్ర ఖజానాపై ఉచితాల ప్రభావం సరిగ్గా అర్థం చేసుకోకపోవడం. ఉదాహరణకు 1997లో పంజాబ్ రైతులకు అక్కడి ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించింది. అప్పటి నుంచి పంజాబ్‌లో రాజకీయ పార్టీలు క్రమం తప్పకుండా ఉచితాలను ప్రకటిస్తున్నారు.

★ **డోమినో ఎఫెక్ట్:** 1990ల నుంచి సంకీర్ణ యుగం తరువాత కొత్త రాజకీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఈ చిన్న మరియు కొత్త పార్టీలు పెద్ద మరియు పాత పార్టీల కంటే ఎక్కువ ఉచితాలను ప్రకటిస్తున్నాయి. ఉదాహరణకు 2006 తమిళనాడు ఎన్నికల్లో టీవీ సెట్లు, ల్యాప్‌టాప్‌లు, మిక్సీలు ఇస్తామని రాజకీయ పార్టీలు పోటాపోటీ వాగ్దానాలు చేశాయి.

## ఉచితాల ప్రభావాలు

### రాజకీయ ప్రభావాలు

★ **ఎన్నికల లక్ష్యాలను ఏమారుస్తాయి:** ఉచితాల సంస్కృతి, మెరుగైన పాలన, శాంత భద్రతలు, పారిశ్రామికీకరణ, ఉద్యోగాల సృష్టి వంటి కీలక అంశాలను విస్మరించి ఎన్నికల క్రతువును కేవలం ఉచితాలను ప్రకటించడానికి మాత్రమే పరిమితం చేస్తుంది.

★ **రాజకీయ నేరాల పెరుగుదల:** ఉచితాలకు భారీ మొత్తంలో నగదు అవసరమవుతుంది. కాబట్టి ఖర్చులను భర్తీ చేయడానికి రాజకీయ పార్టీలు మనీలాండరింగ్ మరియు నల్లధనాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుంది.

★ **రాజకీయ పార్టీల మధ్య సరైన పోటీ లేకపోవడం:** ఉచితాలు ఆర్టికల్ 14కు విరుద్ధంగా అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే మేలు కలిగిస్తాయి. ఎస్ సుబ్రహ్మణ్యం బాలాజీ వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో అహేతుక రాజకీయ వాగ్దానాలు మరియు బహుమతులు ఎన్నికల స్ఫూర్తికి విఘాతం కలిగిస్తాయని సుప్రీం కోర్టు ఇచ్చింది.

★ **రాజకీయ పార్టీలకు ప్రోత్సాహం కొరవడటం:** రాజకీయ పార్టీలు సంక్షేమం కోసం కాకుండా ఉచితాల పైనే ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు ప్రజలు ఆసుపత్రిని కాకుండా ల్యాప్‌టాప్‌లు కోరుకుంటే.. పార్టీలు ల్యాప్‌టాప్‌లనే పంపిణీ చేసే అవకాశం ఉంటుంది.

### ఆర్థిక ప్రభావాలు:

★ **ఖజానాపై భారం:** ఉచితాలు ప్రభుత్వ ఖజానాకు భారంగా మారి దేశ ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బ తీసే ప్రమాదం ఉంది. ఇది జీడీపీలో రుణ శాతాన్ని పెంచి దేశ ఆర్థిక వ్యవస్థను దివాలా అంచున నిలిపే అవకాశం ఉంది. ఉదాహరణకు రాజస్థాన్ దాని జీఎస్‌డీపీలో 5% కంటే

ఎక్కువ బడ్జెట్ లోటును కలిగి ఉంది. అయినప్పటికీ.. నిర్దిష్ట ప్రయోజనాలతో పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకొచ్చింది.

- ★ **కీలక రంగాలపై ఒత్తిడి:** రుణమాఫీల వలన బ్యాంకింగ్ రంగంలో మొండి బకాయిలు పేరుకుపోయాయి. విద్యుత్ సబ్సిడీల వలన రాష్ట్రాల్లోని విద్యుత్ పంపిణీ సంస్థలు తీవ్ర నష్టాల్లో ఉన్నాయి.
- ★ **పన్ను చెల్లింపుదారుల నిరాసక్తత:** ప్రజల పన్నులను విస్తృత ప్రయోజనాలకు వినియోగించలేకపోతే.. పన్ను చెల్లింపుదారుల్లో నిరాసక్తత ఏర్పడవచ్చు.
- ★ **ద్రవ్యోల్బణ పెరుగుదల:** ఆర్థికవ్యవస్థలో డిమాండు, సరఫరాల మధ్య సమతుల్యం తగ్గిపోయి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంటుంది.
- ★ **సుస్థిరతకు విఘాతం:** ఉచిత విద్యుత్ ఇవ్వడం వలన సౌర విద్యుత్‌ను వ్యవసాయ రంగాల్లో స్థాపించడానికి రైతులు ఆసక్తి చూపడం లేదు.
- ★ **ధనవంతులకు కూడా పథకాల వర్తింపు:** అర్హత లేని వారికి కూడా ఉచిత పథకాలను వర్తింపజేస్తున్నారు. 2006 నుంచి ఇవి ఏటా 4-6 లక్షల కోట్ల రూపాయల వరకూ ఉంటాయని కేంద్ర బడ్జెట్ అంచనా వేసింది.

### ఉచితాలకు వ్యతిరేకంగా చేపట్టిన చర్యలు

- ★ **సుప్రీంకోర్టు తీర్పు:** సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో మేనిఫెస్టోలోని అంశాలను నియంత్రించేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.
- ★ **ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో చేర్చడం:** ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడటానికి ఉచితాలకు వ్యతిరేక మార్గదర్శకాలను 2016లో ఎన్నికల నియమావళిలోని 48 కింద చేర్చారు.
- ★ **నియంత్రణలేమి:** ఎన్నికలకు ముందు లేదా తరువాత ఉచితాలను అందించడం రాజకీయ పార్టీల విధాన నిర్ణయమని దానిని ఎన్నికల కమిషన్ నియంత్రించలేదని ఎన్నికల సంఘం 2022లో సుప్రీంకోర్టుకు తెలిపింది.

## మనీలాండరింగ్ నిరోధక చట్టం - 2002

### వార్తల్లో ఎందుకు ఉంది?

- ★ ఇటీవల సుప్రీంకోర్టు మనీలాండరింగ్ నిరోధక చట్టం - 2002 యొక్క రాజ్యాంగబద్ధతను సమర్థించింది. మనీలాండరింగ్ నేరాలకు సంబంధించి అరెస్టు, విచారణ, ఆస్తుల అటాచ్‌మెంట్, నగదు జప్తు తదితర అధికారాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఉన్నాయి.

### సుప్రీంకోర్టు తీర్పు:

- ★ నేరం రుజువయ్యేంత వరకూ నిందితులు మానవహక్కులను కలిగి ఉన్న పార్లమెంటు లేదా శాసనసభ చట్టాల ద్వారా అట్టి మానవహక్కులను తిరస్కరించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది.
- ★ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని ఎఫ్ఐఆర్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసు ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్)తో పోల్చలేమని ఈసీఐఆర్‌ను ప్రతీ కేసులోనూ నిందితులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అందించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. కొన్నిసార్లు అరెస్టు చేసే సందర్భంగా అందుకు గల కారణాలను నిందితులకు వెల్లడిస్తే సరిపోతుందని పేర్కొంది.
- ★ ఈ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం.. మనీలాండరింగ్ అనేది ఒక నేరానికి సంబంధించి లేదా దానికి సంబంధించిన నేర కార్యకలాపాల ఫలితంగా ఉత్పన్నమైన లేదా నేర ఆదాయంతో ముడిపడిన ప్రక్రియ లేదా నేర కార్యకలాపాలకు సంబంధించిన స్వతంత్ర నేరం అని నిర్వచించారు.
- ★ సెక్షన్ 3 ప్రకారం.. క్రిమినల్ నేరాలకు పాల్పడి అక్రమంగా సంపాదించిన ఆస్తుల ఆధారంగా నేరారోపణ చేయాల్సి ఉంటుంది తప్ప ఊహాతీతమైన కారణాల ద్వారా నేరారోపణ సాధ్యంకాదని సుప్రీంకోర్టు పేర్కొంది.
- ★ నేరానికి సంబంధించి ఆస్తులను సెక్షన్ 5 ప్రకారం.. అటాచ్ చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది.
- ★ ఈడీ అధికారులు, పోలీసు అధికారులనీ, సెక్షన్ 50

ప్రకారం.. నిందితులు తమకు తామే వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 20 సబ్‌క్లాజ్ 3కు విరుద్ధమన్న పిటిషనర్ల వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

### మనీలాండరింగ్ నిరోధక చట్టం - ముఖ్యాంశాలు:

★ ఈ చట్టంలో పార్ట్ – ఎ మరియు పార్ట్ – సి కింద పేర్కొన్న నేరాలకు ఈ చట్టాన్ని వర్తింపజేయవచ్చు.

★ పార్ట్ – ఎ లో ఐపీసీ, అవినీతి నిరోధక చట్టం, నార్కోటిక్ డ్రగ్స్ & సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సస్ యాక్ట్, యాంటిక్విటీస్ అండ్ ఆర్టరీస్ యాక్ట్, ట్రేడ్‌మార్క్ యాక్ట్, వన్యప్రాణి సంరక్షణ చట్టం, కాపీరైట్ యాక్ట్ మరియు ఐటీ యాక్ట్‌లో పేర్కొన్న నేరాలు ఉన్నాయి.

★ పార్ట్–బి లో పార్ట్–ఎ లో పేర్కొన్న నేరాలు ఉన్నాయి. అయితే వాటి విలువ రూ. 1 కోటి లేదా అంతకంటే ఎక్కువగా ఉండాలి.

★ పార్ట్–సి లో సరిహద్దు నేరాలు ఉన్నాయి.

★ ఈ చట్టాన్ని అమలు చేయడానికి అవసరమైన న్యాయస్థానాలను కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ఈ న్యాయస్థానం జప్తు లేదా స్వాధీనం చేసుకున్న ఆస్తులు మనీలాండరింగ్ ద్వారా సంపాదించారా? లేదా? అన్నది నిర్ధారిస్తుంది.

★ మనీలాండరింగ్ నేరం 2 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలకు సంబంధించినది అయినప్పుడు మిగిలిన లావాదేవీలు కూడా ఈ నేరంలో భాగంగా భావించబడతాయి.

★ **రుజువు భారం:** నేరారోపణ చేయబడిన వ్యక్తి ఆస్తులు చట్టబద్ధంగానే సంపాదించుకున్నట్టు నిరూపించుకోవాలి.

★ **ఆస్తిని అటాచ్ చేసే అధికారాలు:** డైరెక్టర్ లేదా డిప్యూటీ డైరెక్టర్ ర్యాంకు అధికారులు అనుమానిత ఆస్తిని అటాచ్ చేయవచ్చు.

★ **అప్పీలేట్ ట్రైబ్యునల్:** కింది న్యాయస్థానాల తీర్పులపై నిందితులు అప్పీలేట్ ట్రైబ్యునళ్లను ఆశ్రయించవచ్చు. వీటి తీర్పులు అంతిమం కాదు. వీటి తీర్పులపై కూడా అప్పీళ్లకు వెళ్లవచ్చు.

★ మనీలాండరింగ్‌కు పాల్పడిన వ్యక్తికి 3–7 ఏళ్ల వరకూ కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది. ప్రత్యేక పరిస్థితుల్లో గరిష్ట శిక్ష 10 ఏళ్ల వరకూ పొడిగించవచ్చు.

★ త్వరిత విచారణ జరిగేలా ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేశారు.

★ ఈ చట్టానికి 2012, 2019లో సవరణలు చేశారు.

## భారతదేశపు ఫ్లాగ్ కోడ్

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ జాతీయ జెండాను బహిరంగ ప్రదేశంలో ఉంచినట్లయితే మరియు దానిని ఒక ప్రజాప్రతినిధి ఎగురవేస్తే దానిని రాత్రిపూట ఎగురవేయవచ్చని భారత ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది.

★ ఇంతకుముందు వరకూ.. త్రివర్ణ పతాకాన్ని సూర్యోదయం మరియు సూర్యాస్తమయం మధ్య మాత్రమే ఎగురవేయవలసి ఉండేది.

★ భారత ప్రభుత్వం 'హర్ ఘర్‌తిరంగా' ప్రచారాన్ని ప్రారంభించడంతో, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002ని సవరించి, ఈ మార్పులు తీసుకొచ్చింది.

★ ఇంతకు ముందు కూడా ఈ చట్టాన్ని సవరించి, యంత్రంతో తయారు చేయబడిన మరియు పాలిస్టర్ జెండాలను ఉపయోగించేందుకు వీలు కల్పించారు.

### హర్ ఘర్‌తిరంగా ప్రచారం అంటే ఏమిటి?

★ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. మూడు రంగుల జాతీయ జెండాను తీసుకొచ్చి ఇంటి మీద ఎగురవేసేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ప్రారంభించిన ప్రచార కార్యక్రమం.

### ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా అంటే ఏమిటి?

★ జాతీయ జెండాకు గౌరవం ఉన్నంతకాలం, అది గౌరవాన్ని పొందినంత కాలం త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించవచ్చని ఈ చట్టం చెబుతోంది.

★ జెండాను సరైన పద్ధతిలో ప్రదర్శించేలా నియంత్రించేందుకు ఇంతకు ముందు వరకూ ఉన్న

నిబంధనల స్థానంలో ఈ ఫ్లాగ్ కోడ్‌ను తీసుకురాలేదు. అయితే, జాతీయ పతాకానికి సబంధిచిన మునుపటి చట్టాలు, సంప్రదాయాలు మొదలైన వాటిని ఒకే చోటకు చేర్చింది.

★ త్రివర్ణ పతాకాన్ని వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించరాదని ఫ్లాగ్ చెబుతోంది.

★ అంతేకాకుండా, జెండాను పూలదండగా లేదా ఏ విధమైన అలంకరణ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు.

★ అధికారిక ప్రదర్శన కోసం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగానూ, దాని గుర్తును కలిగి ఉన్న జెండాలను మాత్రమే ఉపయోగించాలి.

**జాతీయ జెండా - నియమాలు:**

★ చిహ్నాలు మరియు పేర్లు (అక్రమ వినియోగం నివారణ) చట్టం, 1950.

★ జాతీయ గౌరవానికి అవమానాల నిరోధక చట్టం, 1971.

★ ఆర్టికల్ 51ఎ (ఎ) ప్రకారం, రాజ్యాంగానికి కట్టుబడి ఉండటం మరియు దాని ఆదర్శాలు మరియు సంస్థలు, జాతీయ జెండా మరియు జాతీయ గీతాన్ని గౌరవించడం భారతదేశంలోని ప్రతి పౌరుడి విధి.

## భారత ప్రధాన న్యాయమూర్తి & ఇతర న్యాయమూర్తుల నియమామకం

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కార్యాలయం తదుపరి సీజేఐ నియామక ప్రక్రియను ప్రారంభించాలని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖను కోరింది.

**సుప్రీం న్యాయమూర్తుల నియామకాలు:**

★ భారత ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులు మెమొరాండం ఆఫ్ ప్రొసీజర్ అనే ప్రక్రియ ద్వారా నియమించబడతారు.

★ రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం.. భారత రాష్ట్రపతి సుప్రీం న్యాయమూర్తులను నియమిస్తారు.

★ సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తిని సాధారణంగా సీజేఐగా నియమిస్తారు. న్యాయశాఖ రిటైర్ అయ్యే సీజేఐని తదుపరి సీజేఐ ఎవరన్న దానిపై సలహా కోరుతుంది. సీజేఐ తన సిఫారసును న్యాయశాఖకు పంపుతారు. ఆ సిఫారసును న్యాయశాఖ ప్రధానమంత్రికి పంపుతుంది. తరువాత ప్రధాని ఆ వ్యక్తిని సీజేఐగా నియమించాలని రాష్ట్రపతిని కోరతారు.

★ సీజేఐ కొలీజియంలోని ఇతర న్యాయమూర్తుల అభిప్రాయాలను కూడా రాతపూర్వకంగా తీసుకోవలసి ఉంటుంది. సీజేఐ మరియు నలుగురు సీనియర్ న్యాయమూర్తులను కొలీజియంగా పేర్కొంటారు.

**కొలీజియం వ్యవస్థ ఎలా పని చేస్తుంది?**

★ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు నలుగురు సీనియర్ న్యాయమూర్తులు కలిసి సుప్రీంకోర్టు మరియు హైకోర్టులకు న్యాయమూర్తుల నియామకాలను ప్రభుత్వానికి సిఫారసు చేస్తారు.

★ కొలీజియం ప్రతిపాదించిన పేర్లను ప్రభుత్వం వెనక్కి పంపితే.. ఆ నిర్ణయాన్ని వీటో చేసి తిరిగి అదే జాబితాను ప్రభుత్వానికి పంపే అధికారం కొలీజియంకు ఉంటుంది.

★ కొలీజియం వ్యవస్థ వెనుక ఉన్న ప్రాథమిక సిద్ధాంతం ఏమిటంటే.. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా ఉండాలంటే.. న్యాయ వ్యవస్థలోని నియామకాలు మరియు బదిలీల విషయంలో ప్రభుత్వానికి ప్రాధాన్యం ఉండరాదు.

★ అయితే, కొలీజియం వ్యవస్థ కూడా విమర్శలకు అతీతం కాదు. పారదర్శకతలేమి మరియు బంధుప్రీతి ఆరోపణలను కొలీజియం వ్యవస్థ తరచూ ఎదుర్కొంటోంది.

**కొలీజియం వ్యవస్థకు అనుకూలంగా వాదనలు**

★ **అధికారాల విభజన:** రాజ్యాంగంలోని అధికారాల విభజనను అనుసరించి న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడటంలో ఇది సాయపడుతుంది.

* **కోర్టుల్లో రాజకీయ ప్రభావం నివారించడం:** న్యాయమూర్తులు రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవడం వలన న్యాయవ్యవస్థలో రాజకీయ ప్రభావాన్ని నివారించవచ్చు.
* **విషయ పరిజ్ఞానం:** ప్రభుత్వంతో పోలిస్తే.. న్యాయమూర్తులకు న్యాయవ్యవస్థ పనితీరుపై సంపూర్ణ అవగాహన ఉంటుంది.
* **గోప్యత:** ఇది న్యాయవ్యవస్థ సమర్థవంతమైన పనితీరు కోసం కొన్ని విషయాలన రహస్యంగా ఉంచుతుంది.
* **సంప్రదింపుల ప్రక్రియ:** సీనియర్ న్యాయమూర్తులను సంప్రదించిన తరువాత కొలీజియం సిఫారసు చేయడంతో పారదర్శకత పెరుగుతుంది.
* చాలా కేసుల్లో ప్రభుత్వం ఒక పిటిషనర్‌గా ఉండటంతో.. న్యాయమూర్తుల నియామకాల్లో ప్రభుత్వ పాత్ర సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం.

**కొలీజియం వ్యవస్థకు వ్యతిరేకంగా వాదనలు:**

* **పారదర్శకత లేకపోవడం:** సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించడంలో ఈ వ్యవస్థ ఎలాంటి మార్గదర్శకాలనూ ఆచరించడం లేదు.
* **అధికారాల కేంద్రీకరణ:** న్యాయమూర్తులను నియమించడానికి ఈ వ్యవస్థకు అపారమైన అధికారం ఉంది. దీనిపై ఎలాంటి తనిఖీలకు అవకాశం లేదు.
* **బంధుప్రీతి:** 2009లో లా కమిషన్ నివేదిక ప్రకారం.. న్యాయవ్యవస్థలో బంధుప్రీతి మరియు వ్యక్తిపూజ ఎక్కువగా ఉంది.
* **జవాబుదారీతనం లేకపోవడం:** సుప్రీం మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ ప్రకారం.. కొలీజియం వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పాక్షికత లేదు.
* **నియామకాల్లో ఆలస్యం:** ఈ వ్యవస్థ వలన కోర్టుల్లో నియామకాలు ఆలస్యం అవుతున్నాయి. తద్వారా పెండింగ్ కేసులు అధికమవుతున్నాయి.
* **ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం:** శాసన వ్యవస్థ పాత్ర లేకుండా.. న్యాయమూర్తులను నియమించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.

## భారత్‌లో బెయిల్ సంబంధిత చట్టం

**వార్తల్లో ఎందుకు ఉంది?**

* ఇటీవల, సుప్రీంకోర్టు బెయిల్‌కు సంబంధించిన చట్టాలను సంస్కరించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. అంతేకాకుండా బ్రిటన్‌లో బెయిల్‌కు సంబంధించిన చట్టాల తరహాలో ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించే విషయాన్ని పరిశీలించాలని కూడా ప్రభుత్వాన్ని కోరింది. బెయిల్‌కు సంబంధించిన సంస్కరణల గురించి గతేడాది జూలైలో వెలువరించిన ఓ తీర్పు సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కొన్ని వివరణ కూడా ఇచ్చింది.

**బెయిల్‌కు సంబంధించిన చట్టంపై సుప్రీంకోర్టు అభిప్రాయం**

* భారత్‌లో బెయిల్ వ్యవస్థ అసమర్థతను **సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సిబిఐ కేసు** సందర్భంగా సుప్రీంకోర్టు అంగీకరించింది.
* బెయిల్‌కు సంబంధించిన చట్టాల గురించి పలుమార్లు మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ.. క్షేత్ర స్థాయిలో పెద్దగా మార్పు రాలేదని కోర్టు తెలిపింది. బెయిల్ దరఖాస్తుల పరిష్కారానికి కాల పరిమితిని తప్పనిసరి చేయడం, బెయిల్‌కు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం వంటి మార్గదర్శకాలను సుప్రీంకోర్టు ఇప్పటికే జారీ చేసింది.
* **'అమాయకత్వం'** అనే సూత్రం విస్మరించడం వల్లనే విచారణలో ఉన్న ఖైదీలతో జైళ్లు కిక్కిరిసిపోతున్నాయనీ, భారత న్యాయ వ్యవస్థలో 'జైలు కాకుండా బెయిలు' అన్న సూత్రమే ప్రమాణంగా ఉండాలని సతేందర్ కుమార్ కేసులో తీర్పు సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం చెప్పింది.
* భారత్‌లోని జైళ్ల పరిస్థితిని ప్రస్తావిస్తూ, మూడింట రెండొంతుల మంది విచారణ ఖైదీలుగా ఉన్నారని తెలిపింది. అరెస్టు అనేది ఒక కఠినమైన చర్య అనీ, దానిని అరుదుగా మాత్రమే ఉపయోగించాలనీ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## బెయిల్ చట్టం ఏమిటి?

- ★ బెయిల్ అనే పదాన్ని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో నిర్వచించలేదు. కానీ, నేరాలను 'బెయిలబుల్', 'నాన్-బెయిలబుల్'గా వర్గీకరించారు.
- ★ బెయిలబుల్ నేరాలకు సంబంధించి బెయిల్ మంజూరు చేసే అధికారం మెజిస్ట్రేట్‌లకు ఉంటుంది. నాన్-బెయిలబుల్ నేరాలకు సంబంధించి వారెంట్ లేకుండానే నిందితుడిని అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. ఇటువంటి సందర్భాలలో, నిందితుడికి బెయిల్ ఇవ్వవచ్చో లేదో అన్న విషయాన్ని మెజిస్ట్రేట్ నిర్ణయిస్తారు.

## యునైటెడ్ కింగ్‌డమ్‌లో బెయిల్ చట్టం:

- ★ బెయిల్‌కు సంబంధించిన విధివిధానాలను యునైటెడ్ కింగ్‌డమ్ బెయిల్ చట్టం – 1976లో వివరించారు. విచారణ ఖైదీల సంఖ్యను తగ్గించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. బెయిల్ మంజూరు చేయడాన్ని 'సాధారణ హక్కు'గా ఈ చట్టం పరిగణిస్తోంది.
- ★ బెయిల్‌పై వెళ్లే నిందితుడు మళ్లీ తిరిగి పోలీసులకు లొంగిపోరనీ, మళ్లీ నేరం చేసే అవకాశం ఉందనీ, సాక్షులను ప్రభావితం చేస్తారన్న కారణాలతో బెయిల్ తిరస్కరించాలంటే.. వాటికి సంబంధించిన ఆధారాలను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది.

## ఒక వ్యక్తిని ఎలా అరెస్టు చేస్తారు?

- ★ అరెస్టు అన్న పదాన్ని క్లుప్తంగా చెప్పాలంటే.. ఒకరిని అదుపులోకి తీసుకొని, అతను/ఆమె స్వేచ్ఛగా తిరగకుండా అడ్డుకోవడమే. ఒకరిని అరెస్టు చేసే అధికారాన్ని పోలీసులకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ – 1973 అందిస్తోంది.
- ★ వ్యక్తుల జీవితాలను అరెస్టులు ఎలా ప్రభావితం చేస్తాయో, వివిధ కేసుల్లో తీర్పుల సందర్భంగా సుప్రీంకోర్టు వివరించింది.
  - ♦ **జోగిందర్ కుమార్ కేసు 1994** – "ఒక వ్యక్తిని అరెస్టు చేయడం, పోలీసు లాకప్‌లో నిర్బంధించడం ఒక వ్యక్తి ప్రతిష్ట, ఆత్మగౌరవానికి ఎనలేని హాని కలిగిస్తుంది".
  - ♦ **అర్నేష్ కుమార్ కేసు** – "అరెస్టు అవమానాన్ని తెస్తుంది. స్వేచ్ఛను తగ్గిస్తుంది. వ్యక్తుల జీవితాలపై ఎప్పటికీ మాయని మచ్చగా మిగిలిపోతుంది".
- ★ దర్యాప్తు సంస్థలు, వాటి అధికారులు సీఆర్‌పీసీలోని సెక్షన్ 41, 41 (ఎ)లను, అర్నేష్ కుమార్ కేసులోజారీ చేసిన మార్గదర్శకాలను, అనుసరించి విధులు నిర్వహించాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## సీఆర్‌పీసీలోని సెక్షన్ 41, 41 (ఎ)

- ★ **సెక్షన్ 41:** వారెంటు లేకుండా ఒక వ్యక్తిని ఎలాంటి పరిస్థితుల్లో అరెస్టు చేయవచ్చనే విషయాన్ని ఈ సెక్షన్ వివరిస్తుంది. అలాగే, అరెస్టు చేయడానికి గల కారణాలను వ్రాతపూర్వకంగా నమోదు చేయాలని కూడా ఈ సెక్షన్ స్పష్టం చేస్తోంది.
- ★ **సెక్షన్ 41 (ఎ):** ఎవరినైనా అరెస్టు చేయాలంటే.. అందుకు గల కారణాలను తెలుపుతూ ఆ వ్యక్తికి ముందస్తు నోటీసును దర్యాప్తు సంస్థలు పంపాలని ఈ సెక్షన్ చెబుతోంది.
- ★ ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు, ఆ అరెస్టు సీఆర్‌పీసీలోని పై రెండు సెక్షన్‌లను అనుసరించి జరగలేదని కోర్టు భావిస్తే.. న్యాయస్థానం ఆ వ్యక్తికి బెయిలు మంజూరు చేసే అవకాశం ఉంటుంది.

## బెయిల్ సంబంధిత సంస్కరణలపై సుప్రీంకోర్టు అభిప్రాయం:

- ★ బెయిల్‌కు సంబంధించిన చట్టాలు, నియమాల గురించి సుప్రీంకోర్టు వేరు వేరు సందర్భాల్లో ప్రస్తావించింది. కొన్ని కేసుల్లో తీర్పుల సందర్భంగా మార్గదర్శకాలను, సూచనలు కూడా ఇచ్చింది. వాటిలో కొన్ని..

## బెయిల్ కోసం ప్రత్యేక చట్టం:

- ★ సీఆర్‌పీసీని రూపొందించినప్పటి నుంచీ కాలానుగుణంగా సవరణలు చేస్తూ వస్తున్నప్పటికీ.. దాని సహజ స్వభావం ఇప్పటికీ ఎక్కువగానే ఉందని కోర్టు తెలిపింది. కోర్టు ఎన్ని తీర్పులిచ్చినప్పటికీ.. సీఆర్‌పీసీ నిర్మాణంలో ఉన్న లోపాల కారణంగా.. అరెస్టును ప్రాథమిక స్వేచ్ఛా సమస్యగా అది పరిగణించడం లేదని సూచించేందుకు ఈ విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. అంతేకాక,

మేజిస్ట్రేట్‌లు తమ విచక్షణాధికారాలను అన్ని కేసుల్లోనూ ఏకరీతిగా ఉపయోగించాల్సిన అవసరం లేదని కూడా ఇది చెప్పింది.

**విచక్షణరహిత అరెస్టులు:**

★ ప్రతీ చిన్న విషయానికీ అరెస్టు చేసే సంస్కృతి పెరిగిపోతోందని కోర్టు గుర్తించింది. ముఖ్యంగా ఇది గమనార్హం కాని (నాన్–కాగ్నిజబుల్) నేరాల్లో ఎక్కువగా జరుగుతోందనీ, ఈ ధోరణి అసమంజసమైనదనీ కోర్టు పేర్కొంది.

★ కాగ్నిజబుల్ నేరాలకు కూడా అరెస్టు అవసరమే తప్ప 'తప్పనిసరి' కాదని కోర్టు స్పష్టం చేసింది. ఆ అవసరం కూడా ఇకపై నేరానికి పాల్పడకుండా అడ్డుకోవడానికి, సరైన విచారణ చేయడానికి, నిందితులు పారిపోకుండా అడ్డుకోవడానికి, సాక్ష్యాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి మాత్రమే అరెస్టు చేయాలని కోర్టు వివరించింది.

**బెయిల్ దరఖాస్తు:**

★ కోడ్‌లోని నిర్దిష్ట సెక్షన్ కింద దరఖాస్తును పరిగణనలోకి తీసుకోవలసి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బంది పడనవసరం లేదు. ఆ సెక్షన్‌లు విచారణ యొక్క వివిధ దశలకు సంబంధించినవి. విచారణ దశలో నిందితుడికి బెయిల్ ఇవ్వడంపై మేజిస్ట్రేట్ నిర్ణయం తీసుకోవచ్చు. ఈ పరిస్థితులలో, ప్రత్యేక బెయిల్ దరఖాస్తు గురించి పట్టుబట్టకుండా, మెజిస్ట్రేట్లు బెయిల్ మంజూరు చేసే విషయాన్ని పరిగణించాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

★ సిద్ధార్థ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి., 2021 కేసులో.. బెయిల్ దరఖాస్తులను రెండు వారాల్లోపే పరిష్కరించాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ముందస్తు బెయిల్ దరఖాస్తులను కూడా ఆరు వారాల్లోపు పరిష్కరించాలని కూడా స్పష్టం చేసింది.

**రాష్ట్రాలకు ఆదేశాలు:**

★ విచక్షణరహిత అరెస్టులను నివారించేందుకు స్థాయీ ఉత్తర్వు (స్టాండింగ్ ఆర్డర్)లను సులభతరం చేయాలంటూ.. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలను జారీ చేసింది. ఇది అమలు చేయాలంటే.. రాష్ట్ర ప్రభుత్వాలు హైకోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలి.

**బెయిల్ చట్టం - ఇతర అంశాలు:**

★ వివిధ కేసుల్లో అరెస్టయి, బెయిల్ దొరకకుండా బాధపడుతన్న వారిలో అత్యధిక శాతం మంది నిమ్న వర్గాలకు చెందినవారే. ఎరవాడ, నాగ్‌పూర్ కేంద్ర కారాగారాల్లో నిర్వహించిన ఓ సర్వే ద్వారా ఈ విషయం వెల్లడైంది.

★ మొత్తం 2,313 మంది ఈ సర్వేలో పాల్గనగా.. 18.50% మంది వలస వచ్చినవారుకాగా, 93.48% మందికి ఎలాంటి ఆస్తులూ లేవు. 62.22% మందికైతే వారి కుటుంబాలతో సంబంధాలే కరువైపోవడం దురదృష్టకరం.

★ బెయిల్ మంజూరు చేసే విషయం పూర్తిగా కోర్టుల విచక్షణాధికారంపై ఆధారపడి ఉంది. అయితే, ఆ విచక్షణాధికారాన్ని అమలు చేయడానికి సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను సుప్రీంకోర్టు ఇవ్వవలసి ఉంది.

★ కాగా, ఇప్పటికే పలు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ.. బెయిల్ తిరస్కరించడానికి గల కారణాలను కోర్టులు నమోదు చేయడం లేదు. మరోవైపు బెయిల్ దరఖాస్తులను నేరం, వ్యక్తి ఆధారంగా నిర్ణయించడం వెనుక హేతుబద్ధత ఇంకా అస్పష్టంగానే ఉంది.

**చేయబోయే చట్టం ఏ అంశాలపై ఆధారపడి ఉండాలి?**

★ చట్టం తీసుకొచ్చే ముందు దీనికి సంబంధించిన కొన్ని ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సి ఉంటుంది. అండర్ ట్రయల్‌లో ఎంత మంది బెయిల్ కోసం దరఖాస్తు చేస్తున్నారు? బెయిల్ దరఖాస్తులను ఏ నిష్పత్తిలో ఆమోదిస్తున్నారు? తిరస్కరిస్తున్నారు? అవి ఏ కారణాలపై తిరస్కరిస్తున్నారు? బెయిల్ తిరస్కరించడం కంటే బెయిల్ అనుమతించడమే పెద్ద సమస్యా? వంటి ప్రశ్నలకు సమాధానాలు దొరకాల్సి ఉంది.

Krishna Pradeep's 21st Century IAS

★ కాబట్టి, బెయిల్ చట్టం ప్రభావవంతంగా ఉండాలంటే.. ఆ చట్టం అండర్ ట్రయల్‌లో ఉన్న వారి సంఖ్య, వారు చేసిన నేరాలు, బెయిల్ ప్రక్రియ పూర్తి చేయడానికి సమయ పట్టిక వంటి విషయాలకు సంబంధించిన సమాధానాల పరస్పర సంబంధంపై ఆధారపడి ఉండాలి. అంతే కాకుండా, సామాజిక-ఆర్థిక, నిర్మాణాత్మక అడ్డంకులను కూడా పరిష్కరించాలి.

★ ఏది ఏమైనప్పటికీ, ప్రస్తుత బెయిల్ చట్టం పేదలకు అందుబాటులో లేదు. అట్టడుగు నేపథ్యాల నుంచి వచ్చిన వారిపై ఈ చట్టం అసమాన భారాన్ని మోపుతోంది. అందువల్ల, ఈ చట్టానికి సంబంధించి సంస్కరణలు తీసుకొచ్చి, సమగ్ర చట్టాన్ని రూపొందించడమే దీనికి పరిష్కారం.

## జమిలి ఎన్నికలు

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించే అంశాన్ని బాగా పరిశీలించి, ఆచరణీయ ప్రణాళిక రూపొందించాల్సిందిగా 'లా కమిషన్'కు సూచించినట్లు న్యాయశాఖ మంత్రి లోక్‌సభకు చెప్పారు.

### జమిలి ఎన్నికల గురించి:

★ జమిలి ఎన్నికలు అంటే లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలను సమకాలీకరించే విధంగా ఎన్నికలు నిర్వహించడం. ఇక్కడ ఎన్నికలను సమకాలీకరించడం అంటే.. దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే రోజు ఓటింగ్ జరగాలని ఏమీ కాదు. ప్రస్తుతం జరుగుతున్నట్టుగానే దశల వారీగా నిర్వహించడం.

### భారత్‌లో జమిలి ఎన్నికల చరిత్ర:

★ 1951-52లో తొలి సాధారణ ఎన్నికలు జరిగినప్పుడు లోక్‌సభ, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి జరిగాయి. 1957, 1962, 1967 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికలు కూడా ఆ పద్ధతిలోనే నిర్వహించారు. అయితే, 1968, 1969లో కొన్ని శాసనసభలను ముందస్తుగా రద్దు చేయడం వల్ల, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంలో అంతరాయం ఏర్పడింది.

### జమిలి ఎన్నికలు - అనుకూల వాదనలు:

#### ఆర్థికపరమైన వాదనలు:

★ వివిధ దశల్లో ఎన్నికలు నిర్వహించడం వలన అయ్యే అధిక ఖర్చును, జమిలి ఎన్నికల వల్ల తగ్గించవచ్చు. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థపై అదనపు భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వలన రాజకీయ పార్టీల ఖర్చును కూడా గణనీయంగా తగ్గించవచ్చు. ఈ పద్ధతి వలన నల్లధనం, మనీలాండరింగ్ వంటివి కూడా తగ్గుతాయి.

★ రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు వేరు వేరుగా ఎన్నికలు జరిగినప్పుడు ఎవరి ఖర్చును వారే భరించాల్సి ఉంటుంది. అనగా.. అసెంబ్లీ ఎన్నికలకైతే రాష్ట్ర ప్రభుత్వాలు, లోక్‌సభ ఎన్నికలకైతే కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. అయితే, రెండింటికీ ఒకేసారి ఎన్నికలు జరిగితే, ఆ ఖర్చును కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చెరిసగం పంచుకోవచ్చని పార్లమెంటరీ ప్యానెల్ సలహా ఇచ్చింది.

#### పాలనాపరమైన వాదనలు:

★ జమిలి ఎన్నికల వలన అధికార పార్టీలు పాలనపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం దొరుకుతుంది. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వలన ప్రజల్లో సమైక్యతా భావం పెంపొందుతుంది. జమిలి ఎన్నికలు జాతీయ పార్టీలను బలోపేతం చేస్తాయి. దీని వలన ప్రాంతీయత ఆధారంగా పుట్టుకొచ్చే పార్టీలు గణనీయంగా తగ్గుతాయి.

★ కేంద్రానికి, రాష్ట్రాలకూ ఒకేసారి ఎన్నికలు జరగడం వలన రాష్ట్ర ప్రభుత్వాలు తమ అసెంబ్లీని రద్దు చేయడం అంత సులభం కాదు. కాబట్టి, రాష్ట్రపతి పాలన (ఆర్టికల్ 356) ద్వారా రాష్ట్రాలపై ప్రభావం చూపే వచ్చే విపరీత ధోరణులను అడ్డుకోవచ్చు.

### సామాజికపరమైన వాదనలు:

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి వలన అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకాలు తగ్గుతాయి. తరచూ దేశంలో ఏదో ఒక చోట ఎన్నికలు జరగడం వలన అధికార పార్టీలు పాలనపైనా, విధానాల రూపకల్పనపైనా, వాటి అమలుపైనా దృష్టి సారించలేకపోతున్నాయి. జమిలి ఎన్నికల వలన ఆ సమస్య సమసిపోతుంది.
- ఎన్నికల సమయంలో బయటపడే కుల, మత అల్లర్లు, ద్వేషాలకు అవకాశం తగ్గుతుంది. ఎన్నికల ప్రక్రియలో ఎక్కువగా పాల్గనేది ఉపాధ్యాయులే కాబట్టి, దేశ విద్యావ్యవస్థపై అనుకూల ప్రభావం చూపుతుంది. జమిలి ఎన్నికలు ప్రజల్లో ప్రాంతీయ భావానికి బదులుగా, జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది. దేశ సమైక్యతకు ఇది ముఖ్యం.

### జమిలి ఎన్నికలు - వ్యతిరేక వాదనలు:

### ఆర్థిక పరమైన వాదనలు:

- దేశంలో ఎన్నికలకు అయ్యే ఖర్చును జమిలి ఎన్నికలు ఖచ్చితంగా తగ్గిస్తాయని నమ్మకం ఏమీ లేదు. అలాగే, నల్లధనాన్ని నిరోధిస్తుందనీ, మనీలాండరింగ్‌ను, అవినీతిని ఇది అడ్డుకుంటుందనీ నమ్మకమూలేదు.

### పాలనపరమైన వాదనలు:

- బ్రిటన్‌లాగానో, ఏదైనా ఇతర ఏకీకృత దేశంగానో భారత్ ఉన్నట్టయితే.. "ఒక దేశం, ఒక ఎన్నిక" అనేది అర్థవంతంగా ఉంటుంది. కానీ, భారత్ సమాఖ్య దేశం కాబట్టి.. "ఒక దేశం, ఒకే ఎన్నికలు" అనేది ప్రజాస్వామ్య విరుద్ధం. అంతేకాక, ఇది భారతదేశ ప్రత్యేకత అయిన ప్రాంతీయ వైవిధ్యాన్ని విస్మరించి, జాతీయ సమస్యలకు మాత్రమే ప్రాధాన్యమిస్తుంది.
- జమిలి ఎన్నికల కోసం రాష్ట్రాలను బలవంతం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శకులు అంటున్నారు. ఎందుకంటే ఎన్నికలను కృత్రిమంగా అమలు చేయడానికి ప్రయత్నించడం, ఓటర్ల ఎంపిక అవకాశాన్ని పరిమితం చేయడం సరైనది కాదని వారు వివరిస్తున్నారు.

### సామాజికపరమైన వాదనలు:

- జమిలి ఎన్నికల వలన ప్రాంతీయ సమస్యలు పక్కనపడిపోతాయి. రాష్ట్రాల ఎన్నికల్లో కూడా జాతీయ సమస్యల గురించి ఆలోచించి ఓటు వేసే విధంగా ప్రజలను ప్రభావితం చేయవచ్చు. జమిలి ఎన్నికల వలన ప్రభుత్వంలో జవాబుదారీతనం తగ్గిపోతుంది.
- ఐడీఎఫ్‌సీ అనే సంస్థ చేసిన విశ్లేషణ ప్రకారం.. కేంద్ర, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరిగినప్పుడు, ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలు రెండింటికీ ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులకే ఓటు వేసేందుకు 77 శాతం అవకాశం ఉంది.

### జమిలి ఎన్నికలు - ఇతర సమస్యలు

- ఎన్నికల ఫలితాలను వెలువరించడంలో ఆలస్యం సహా ఈవీఎంల కొరత, బలగాల తరలింపు, మోహరింపులో ఇబ్బందులు వంటి అనేక సమస్యలు జమిలి ఎన్నికలకు ఆటంకంగా ఉన్నాయి. అంతేకాకుండా, జనాభాపరంగానూ, వైశాల్యంపరంగానూ భారీగా ఉండే భారత్ వంటి దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం అనుకున్నంత సులభం కాదు.

### జమిలి ఎన్నికలు - అవసరమయ్యే రాజ్యాంగ సవరణలు:

- దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలంటే.. దానికి అవసరమైన కొన్ని రాజ్యాంగ సవరణలు, చట్ట సవరణలు ప్రభుత్వం చేయాల్సి ఉంది. అవి..
  - పార్లమెంటు సభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ - 83
  - లోక్‌సభను రద్దు చేయడం గురించి వివరించే ఆర్టికల్ - 85
  - రాష్ట్ర శాసనసభల కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ - 172
  - రాష్ట్ర అసెంబ్లీలను రద్దు చేయడం గురించి వివరించే ఆర్టికల్ - 174
  - రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన గురించి చెప్పే ఆర్టికల్ - 356

★ పార్లమెంటు, అసెంబ్లీల్లో పదవీకాల స్థిరత్వం తీసుకొచ్చే నిబంధనలను రూపొందించడానికి చేసిన ప్రజాప్రాతినిధ్య చట్టం - 1951

**భవిష్యత్ కార్యచరణ:**

★ జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగ, న్యాయ, సవరణలు చేయాల్సి వస్తే.. రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని ఏమాత్రం దెబ్బతీయకుండా ఆ సవరణలు చేయాలి. 'ఒక దేశం ఒకే ఎన్నిక' అనేది దేశానికి మంచిదే అయినప్పటికీ.. దానిలో భాగస్వాములయ్యే వారందరితో కలిసి, దాని సాధ్యాసాధ్యాలు, సమస్యల గురించి చర్చించి వాటిని పరిష్కరించాలి.

★ ఎన్నికల ఖర్చును తగ్గించేందుకు జమిలి ఎన్నికలే ఏకైక మార్గం అనకుండా.. ఇతర దారులను కూడా అన్వేషించాలి. జమిలి ఎన్నికల లక్ష్యం నెరవేరాలంటే.. కొన్ని శాసనసభల పదవీకాలం పొడిగించాలి, మరికొన్నింటి పదవీకాలం కుదించాలి. అయితే, ఇది చేయాలంటే.. ప్రజలు, రాజకీయ పార్టీల మద్దతు అత్యంత కీలకం.

★ లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని భారత లా కమిషన్ కూడాసిఫార్సు చేసింది. లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల తరువాతి ఆరు నెలల్లో పదవీకాలం ముగిసే శాసనసభల ఎన్నికలను ఒకదానితో ఒకటి కలపాలని కూడా కమిషన్ సూచించింది. భారత ఎన్నికల సంఘం కూడా జమిలి ఎన్నికల నిర్వహణకు సూత్రప్రాయంగా అంగీకరించింది.

★ ప్రపంచ వ్యాప్తంగా కూడా.. స్వీడన్, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, స్పెయిన్, పోలాండ్, అల్బేనియా, స్లోవేనియా, బెల్జియం, హంగేరీ వంటి దేశాలు జమిలి ఎన్నికలను నిర్వహిస్తున్నాయి.

**ప్రాక్టీసు ప్రశ్న**

భారత దేశంలో జమిలి ఎన్నికల అంశాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషించండి.

## అంటార్కిటికాపై భారతీయ బిల్లు - 2022

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ భారతీయ కోర్టుల పరిధిని అంటార్కిటికా కూడా వర్తింపజేసేందుకు తీసుకొచ్చిన **అంటార్కిటికాపై భారతీయ బిల్లు - 2022**ను లోక్‌సభ ఇటీవలే ఆమోదించింది. అంటార్కిటికాకు సంబంధించి భారత్ చేసిన తొలి చట్టం ఇదే.

**బిల్లులో ముఖ్యాంశాలు:**

★ అంటార్కిటికా, దాని అనుబంధ, ఆధార పర్యావరణ వ్యవస్థను రక్షించేందుకు భారత్‌కు సొంతంగా జాతీయ ప్రణాళికలను కలిగి ఉండేలా చేయడం ఈ బిల్లు లక్ష్యం.

★ సైనికీకరణ నిర్మూలన, అక్రమ మైనింగ్ సహా చట్టవిరుద్ధ కార్యకలాపాల నుంచి అంటార్కిటికాకు విముక్తి కల్పించడం ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. అక్కడ ఎలాంటి పేలుళ్లు, అణుపరీక్షలు నిర్వహించకుండా పర్యవేక్షించాలని కూడా ఇది లక్ష్యంగా పెట్టుకుంది.

★ అంటార్కిటిక్ ఒప్పందానికి, మాడ్రిడ్ ప్రోటోకాల్‌కు, అంటార్కిటిక్ సముద్ర జీవన వనరుల పరిరక్షణకు సంబంధించిన ఒప్పందాల ప్రకారం ఈ బిల్లు చేశారు.

★ అంటార్కిటిక్‌లో భారతదేశ కార్యకలాపాలకు సుస్థిరమైన చట్టపరమైన యంత్రాంగాల ద్వారా సామరస్యపూర్వకమైన విధానాన్ని, నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. అంటార్కిటిక్‌లో భారత్ ప్రోగ్రామ్ సంబంధించిన కార్యకలాపాలలో సహాయపడుతుంది.

★ అంటార్కిటిక్‌లో పర్యాటకం నిర్వహణ, అక్కడి జలాల్లో మత్స్య వనరుల స్థిరమైన అభివృద్ధి, వాటి నిర్వహణలో భారతదేశ ప్రయోజనాలు, ప్రమేయాన్ని ఈ బిల్లు సులభతరం చేస్తుంది. అంటార్కిటికా గురించి తీసుకొచ్చిన ఈ బిల్లు అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్టను మరింత పెంచుతుంది. తద్వారా ఇతర రంగాల్లో ప్రపంచ దేశాల సహకారం లభించే అవకాశం ఉంటుంది.

★ ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ కింద **ఇండియన్ అంటార్కిటిక్ అథారిటీ (ఐఏఏ)**ని ఏర్పాటు చేయాలని కూడా బిల్లు ప్రతిపాదించింది. అంటార్కిటికాలో భారత కార్యకలాపాలకు సంబంధించి ఈ సంస్థ అత్యున్నత నిర్ణయాధికార సంస్థగా ఉంటుంది. అంటార్కిటిక్‌లో పరిశోధన, యాత్రలు సహా పర్యవేక్షణ జవాబుదారీ ప్రక్రియను ఈ సంస్థ అందిస్తుంది. అంటార్కిటిక్ కార్యక్రమాల్లో నిమగ్నమైన భారతీయ పౌరులు అక్కడి నియమాలు, అంతర్జాతీయంగా అంగీకరించబడిన ప్రమాణాలతో కట్టుబడి ఉండేలా చూస్తుంది. ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ సంస్థకు అధ్యక్షులుగా ఉంటారు. ఇతర భారత మంత్రిత్వ శాఖల నుంచి అధికారిక సభ్యులు ఉంటారు.

★ అంటార్కిటికా సందర్శనలు, కార్యకలాపాలను ఈ బిల్లు నియంత్రిస్తుంది. అలాగే అక్కడ తలెత్తే వివాదాల పరిష్కారం కోసం ప్రాథమిక నియమాలను నిర్దేశిస్తుంది.

★ భారతీయ న్యాయస్థానాల అధికార పరిధిని ఈ బిల్లు అంటార్కిటికా వరకు విస్తరింపజేస్తుంది.

★ భారతీయ పౌరులుగానీ, భారతీయ యాత్రల్లో భాగమైన, అక్కడి భారతీయ పరిశోధనా కేంద్రాల ఆవరణలో ఉండే విదేశీ పౌరులుగానీ నేరాలకు పాల్పడితే వారికి శిక్ష విధించే నిబంధనలను ఈ బిల్లు నిర్దేశిస్తుంది. నిబంధనల ప్రకారం.. సభ్యదేశాల వ్రాతపూర్వకమైన అనుమతి లేకుండా అంటార్కిటికాలో ప్రైవేట్ పర్యటనలు, యాత్రలు చేయకూడదు.

★ ప్రభుత్వ అధికారులు నౌకలను, పరిశోధన పరిసరాలను తనిఖీ చేసేందుకు బిల్లు ఒక ప్రక్రియను ఏర్పాటు చేస్తుంది. అంతే కాకుండా, అంటార్కిటిక్ పర్యావరణాన్ని రక్షించేందుకుగానూ **'అంటార్కిటిక్ ఫండ్'** అనే ఒక నిధిని ఏర్పాటు చేస్తుంది.

★ అంటార్కిటిక్‌లో పరిశోధనలు చేసేందుకు దృఢ నిశ్చయంతో ఉన్న భారత శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు నానాటికీ పెరుగుతుండటం, అంటార్కిటికా ఒప్పందంలో భారత్ సభ్యునిగా ఉండటం వలన వారి కార్యకలాపాల కోసం ఓ చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. అంటార్కిటికాలో జరిగే ఏదైనా వివాదం, నేరం వంటి వాటిని ఎదుర్కోవడానికి భారతదేశ న్యాయస్థానాలకు అధికారం ఉంటుంది.

## అంటార్కిటికాలో భారత్ పరిశోధనలు:

★ భారత్ తొలిసారిగా అంటార్కిటికా పర్యటన చేపట్టినప్పుడు 1981లో భారతీయ అంటార్కిటిక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిని ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో చేపట్టారు.

★ ఇప్పటి వరకూ అంటార్కిటికాలో భారత్ మూడు పరిశోధన స్థావరాలను (దక్షిణ గంగోత్రి – 1984, మైత్రి – 1989, భారతి – 2012) ఏర్పాటు చేసింది. వాటిలో ప్రస్తుతం దక్షిణ గంగోత్రి పనిచేయనందున భారత్‌కు ప్రస్తుతం రెండు పరిశోధన కేంద్రాలు మాత్రమే ఉన్నాయి.

★ ఆర్కిటిక్ ప్రాంతంలో 'హిమాద్రి' పరిశోధన స్థావరాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ధృవపు ప్రాంతాల్లో పరిశోధన సంస్థలను కలిగి ఉన్న అరుదైన దేశాల జాబితాలో భారత్ కూడా చేరింది.

## అంటార్కిటికా - అంతర్జాతీయ ఒప్పందాలు:

### The Antarctic Treaty (1959):

★ పన్నెండు దేశాల మధ్య జరిగిన ఈ ఒప్పందం 1959 వాషింగ్టన్‌లో జరిగింది. అంటార్కిటికాను సైనిక రహిత ప్రదేశంగా చేసి శాస్త్ర పరిశోధనలకు మాత్రమే పరిమితం చేసే ఉద్దేశ్యంతో ఈ ఒప్పందం జరిగింది. ప్రస్తుతం 54 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. దీనిలో భారత్ 1983లో చేరింది.

★ **The Conve tion on the Conservation of Antarctic Marine Living Resources (1980):**అంటార్కిటికా పర్యావరణాన్ని సంరక్షించడానికి ఈ ఒప్పందం జరిగింది. మరీ ముఖ్యంగా అంటార్కిటికాలో ఉన్న సముద్ర జీవులను కాపాడటం

దీని లక్ష్యం. భారత్ దీనిని 1985లో ఆమోదించింది. అంతేకాకుండా ఈ ఒప్పందం ప్రకారం ఏర్పాటు చేసిన కమిషన్‌లో సభ్య దేశంగా కూడా ఉంది.

★ **The Protocol on E vironme tal Protection to the Antarctic Treaty (Madrid protocol):** అంటార్కిటికా ఒప్పంద వ్యవస్థను బలోపేతం చేయడానికి; అంటార్కిటికా, దాని అనుబంధ పర్యావరణ రక్షణకు సమగ్రమైన ప్రణాళిక రూపొందించడానికి 1991లో ఈ ఒప్పందం జరిగింది. భారత్ 1998లో దీనిపై సంతకం చేసింది. అంటార్కిటికాలో పర్యటించే సందర్శకులను ఈ ఒప్పందంలో భాగమైన సభ్య దేశాల సమ్మతి మేరకే అనుమతించడం అంటార్కిటికాను రక్షించే మార్గాల్లో ఒకటి.

**ప్రాముఖ్యత:**

★ అత్యల్ప ఉష్ణోగ్రతలతో ఉండే ఈ అంటార్కిటిక్ ప్రాంతం విలువైన ఖనిజ నిల్వలకు నెలవు. దీనిపై ఏ దేశానికీ ప్రత్యేక సార్వభౌమాధికారమూ లేకపోవడం వలన ఇక్కడి ఖనిజ నిక్షేపాలకు విపరీతమైన పోటీ ఉండే అవకాశం లేకపోలేదు. ఇక్కడ మైనింగ్ చేయడానికి చైనా ఇప్పటికే ఆసక్తి కనబరుస్తోంది. యాంటిమోనీ, క్రోమియం, రాగి, బంగారం, మాలిబ్డినం, టిన్, యురేనియం, జింక్, సీసము వంటివి ఇక్కడ దొరుకుతాయి. ప్రపంచ వాతావరణ మార్పును అర్థం చేసుకోవడానికి కూడా అంటార్కిటికా అత్యంత కీలకం. ఇక్కడి పరిస్థితులు మహాసముద్రాల గమనాన్ని ప్రభావితం చేయగలవు. అంతేకాకుండా, సముద్రపు ఆహార గొలుసును నిలబెట్టగలిగేంత మత్స్య సంపద ఇక్కడ ఉందని పరిశోధకులు చెబుతున్నారు. అందువల్లనే అంటార్కిటికా ప్రాంతం భారత్ సహా ప్రపంచ దేశాలన్నింటికీ ఎంతో కీలకంగా మారింది.

**ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ :**

★ ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ (భారత నవీన ఆవిష్కరణ సూచీ)ని ఇటీవలే నీతి ఆయోగ్ విడుదల చేసింది.

**ముఖ్యాంశాలు:**

★ నీతి ఆయోగ్ విడుదల చేసిన ఈ సూచీలో కర్ణాటక, మణిపూర్, చండీగఢ్‌లు రాష్ట్రాలు వాటి సంబంధిత విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచాయి.

★ పెద్ద రాష్ట్రాల విభాగంలో కర్ణాటక మళ్లీ అగ్రస్థానంలో ఉండగా, 'ఈశాన్య రాష్ట్రాలు, పర్వత ప్రాంత రాష్ట్రాల' విభాగంలో మణిపూర్ ముందంజలో ఉండగా.. 'కేంద్రపాలిత ప్రాంతాలు, నగర రాష్ట్రాల' విభాగంలో చండీగఢ్ తొలి స్థానంలో ఉంది.

**ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ గురించి:**

★ నీతి ఆయోగ్ మరియు ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్ ద్వారా తయారు చేయబడింది. దేశంలో ఆవిష్కరణల స్థితిగతులు, ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థ ఎలా ఉందనే విషయాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల మధ్య ఆరోగ్యకరమైన పోటీని పెంపొందించడానికి వాటి ఆవిష్కరణ పనితీరు ఆధారంగా ర్యాంకులు ఇస్తుంది.

**ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ - 2021 ర్యాంకులు:**

★ **పెద్ద రాష్ట్రాల కేటగిరీ:**

| | |
|---|---|
| 1. కర్ణాటక | 2. తెలంగాణ |
| 3. హరియాణ | 4. మహారాష్ట్ర |
| 5. తమిళనాడు | 6. పంజాబ్ |
| 7. ఉత్తర ప్రదేశ్ | 8. కేరళ |
| 9. ఆంధ్రప్రదేశ్ | 10. జార్ఖండ్ |
| 11. పశ్చిమ బెంగాల్ | 12. రాజస్థాన్ |
| 13. మధ్య ప్రదేశ్ | 14. గుజరాత్ |
| 15. బిహార్ | 16. ఒడిశా |
| 17. ఛత్తీస్‌గఢ్ | |

★ **ఈశాన్య, పర్వత ప్రాంత రాష్ట్రాల కేటగిరీ:**

| | |
|---|---|
| 1. మణిపూర్ | 2. ఉత్తరాఖండ్ |
| 3. మేఘాలయ | 4. అరుణాచల్ ప్రదేశ్ |
| 5. హిమాచల్ ప్రదేశ్ | 6. సిక్కిం |

7. మిజోరం 8. త్రిపుర

9. అసోం 10. నాగాలాండ్

★ **కేంద్రపాలిత ప్రాంతాలు, నగర రాష్ట్రాల కేటగిరీ:**

1. చండీఘడ్ 2. ఢిల్లీ

3. అండమాన్, నికోబార్ దీవులు

4. పుదుచ్చేరి 5. గోవా

6. జమ్ము కశ్మీర్

7. దాద్రా అండ్ నగర్ హవేలీ, డామన్ అండ్ డయ్యూ

8. లక్షద్వీప్ 9. లడఖ్

**ప్రాముఖ్యత:**

★ స్థిరమైన మరియు సమ్మిళిత వృద్ధికి ఆవిష్కరణ అనేది అత్యంత కీలకం. ఈ కాలంలో ఎదురయ్యే అతిపెద్ద సవాళ్లను పరిష్కరించడంలో ఆవిష్కరణలు సహాయపడతాయి.

★ లక్షల మందిని పేదరికం నుండి బయటకు తీసుకురావడం, జీవనోపాధి అవకాశాలను సృష్టించడం సహా ఆత్మనిర్భర్ భారత్‌కు మార్గం సుగమం చేస్తుంది.

★ దేశ స్థితిస్థాపకత మరియు స్వావలంబనను ప్రోత్సహించడంలో ఆవిష్కరణ కీలకం. ఈ ఇండెక్స్ భారత్‌లోని అన్ని రాష్ట్రాలలో ఆవిష్కరణల వికేంద్రీకరణను సూచిస్తుంది.

★ అంతర్జాతీయంగా ఎలాంటి పోకడలు ఉన్నాయో, భారత్ వాటికి అనుగుణంగా ఉందా? లేదా? అన్న విషయాలను తెలుసుకొనేందుకు కూడా ఈ ఇండెక్స్ తోడ్పడుతుంది.

## గర్భస్రావ (అబార్షన్) చట్టాలు

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, ఓ మహిళ తాను అబార్షన్ చేయించుకోవడానికి చేసిన అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ రూల్స్ -2003లోని రూల్ నం. 3 ను కూడా సుప్రీంకోర్టులో ఆమె సవాలు చేసింది. ఈ రూల్.. 20-24 వారాల గర్భాన్ని అబార్షన్ చేయించుకొనే అవకాశం కొన్ని వర్గాల స్త్రీలకు మాత్రమే ఇస్తుంది.

★ ఆ మహిళ వేసిన ఈ కేసు పునరుత్పత్తి హక్కుల ఫ్రేమ్‌వర్క్, భారతదేశంలో స్త్రీ స్వయంప్రతిపత్తి వంటి విషయాలపై కీలకమైన ప్రశ్నలను లేవనెత్తింది.

**కేసు నేపథ్యం:**

★ 23 వారాల 5 రోజుల గర్భాన్ని తొలగించుకొనేందుకు 25 ఏళ్ల మహిళ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆ మహిళ తన ఇష్టపూర్వకంగానే గర్భందాల్చినప్పటికీ.. ఇప్పుడు తన భాగస్వామి తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడనీ, ఫలితంగా సమాజంలో ఒంటరి, అవివాహిత మహిళలకు ఎదురయ్యే ఇబ్బందులను తాను భరించలేననీ, అందుకే అబార్షన్ చేయించుకోవాలన కుంటున్నాననీ కోర్టుకు వివరించింది. అయితే, ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆమె గర్భ తొలగింపునకు అనుమతి నిరాకరించింది.

**అబార్షన్ - భారత చట్టాలు:**

★ భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)-1860లోని సెక్షన్ 312 ప్రకారం.. గర్భంతో ఉన్న మహిళ సమ్మతితోనే గర్భస్రావం జరిగినప్పటికీ.. అలా చేయడం నేరం. అయితే, దీనికి ఒక మినహాయింపు ఉంది. అదేమంటే.. గర్భంతో ఉన్న మహిళ ప్రాణాలకు ముప్పు ఉన్నప్పుడు మాత్రమే అబార్షన్ చేయడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. అంటే.. అబార్షన్ చేయించుకున్న మహిళ, చేసిన వైద్యులు సహా దానిలో పాల్గన్న ప్రతి ఒక్కరిపైనా కేసు నమోదు చేయవచ్చు.

★ అబార్షన్‌ను ఐపీసీ సెక్షన్ - 312 నేరంగా పరిగణిస్తున్నందున, గర్భస్రావం కోసం ప్రయత్నించే మహిళలు అక్రమ మార్గాల్లో అందుబాటులో ఉండే అసురక్షితమైన, ప్రమాదకరమైన పద్ధతులను ఉపయోగిస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నందున.. భారత ప్రభుత్వం 1971లో మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఈ చట్టం, గర్భం రెండు దశల్లో ఉన్నప్పుడు మాత్రమే అబార్షన్ చేయడానికి అనుమతించింది.

- తొలి దశ గర్భం దాల్చినప్పటి నుంచి 12 వారాల లోపు కాగా, మరో దశ 12 నుంచి 20 వారాల వయసు ఉన్న గర్భం. వీటిలో తొలి దశలో ఉన్నప్పుడు అబార్షన్ చేయాలంటే ఒక వైద్యుడి సలహా సరిపోతుంది. అయితే, రెండో దశలో ఉన్నప్పుడు అబార్షన్ చేయాలంటే మాత్రం ఇద్దరు వైద్యుల అభిప్రాయం తప్పనిసరి. రెండో దశలో అబార్షన్ చేయాలంటే.. మహిళ గర్భాన్ని కొనసాగించడం వలన ఆమెకు శారీరకంగాగానీ, మానసికంగాగానీ ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిర్ధరించాలి.
- ఈ చట్టంలోని నియమాలు రెండో దశలో అబార్షన్ చేయించుకొనేందుకు కొన్ని కేటగిరీ మహిళలను మాత్రమే అనుమతించింది. ఆ కేటగిరీల్లో ఉండే మహిళలు ఎవరంటే..
  - లైంగిక వేధింపులు లేదా అత్యాచారం నుంచి బయటపడినవారు
  - మైనర్లు
  - గర్భంతో ఉన్నప్పుడు భర్త చనిపోవడం, విడాకులు తీసుకోవడం వంటివి జరిగి వైవాహిక స్థితి మారినవారు
  - శారీరక వైకల్యాలున్న మహిళలు (వికలాంగుల హక్కుల చట్టం, 2016 కింద నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ప్రధాన వైకల్యం)
  - మానసిక ఆరోగ్యం సరిగా లేనివారు
  - పిండం వైకల్యంతో ఉండటం, బిడ్డ జన్మించినట్లయితే తీవ్రమైన వైకల్యానికి దారితీసి అసాధారణ బాధలకు గురయ్యే అవకాశం ఉన్న గర్భంతో ఉన్నవారు.
  - ప్రభుత్వం ప్రకటించిన విపత్కర పరిస్థితుల్లో గర్భంతో ఉన్న మహిళలు.
- మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ - 1971ను 2021లో సవరించారు. ఇంతకు ముందు చట్టం ఒక డాక్టరు సలహాతో 12 వారాల్లోపు గర్భాన్ని మాత్రమే అబార్షన్ చేసే అవకాశం ఉండగా.. సవరణ చేసిన తరువాత ఆ పరిమితి 20 వారాలకు పొడిగించారు. ఇద్దరు డాక్టర్ల సలహాతో 20 వారాల్లోపు అబార్షన్ చేయడానికి పాత చట్టం అనుమతించగా.. ఆ పరిమితిని సవరించిన చట్టం 24 వారాలకు పెంచింది. వైకల్యం ఉన్న పిండాలను తొలగించేందుకు మాత్రం ఎలాంటి పరిమితి విధించలేదు. అయితే, అవి తొలగించేందుకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వైద్య నిపుణుల కమిటీ ఆమోదంతోనే ఆ వైకల్యం ఉన్న పిండాలను తొలగించాలి.
- విడాకులు, వితంతువుల విషయంలోనే వైవాహిక స్థితిలో మార్పు ఆధారంగా రెండో దశలో అబార్షన్ చేయడానికి మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ అనుమతించింది. అయితే, అవివాహిత మహిళ గర్భం ధరించి, రెండో దశలో ఉండగా అబార్షన్ చేయించుకోవాలనుకున్నప్పుడు ఏంచేయాలన్న విషయాన్ని ఈ చట్టం విస్మరించింది. ఇప్పుడు ఈ పిటిషనర్ ఈ అంశాన్నే సుప్రీంకోర్టులో ప్రశ్నించింది.

**అబార్షన్ - ప్రపంచ దేశాలు:**

- ప్రపంచంలో కొన్ని దేశాలు అబార్షన్‌ను పూర్తిగా నిషేధించగా.. మరికొన్ని దేశాలు షరతులు, ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే అబార్షన్‌కు అనుమతినిస్తున్నాయి. ప్రస్తుతం 24 దేశాల్లో అబార్షన్ చేయడం చట్ట విరుద్ధం. వీటిలో కొన్ని సెనెగల్, మౌరిటానియా ఈజిప్ట్, లావోస్, ఫిలిప్పీన్స్, ఎల్ సాల్వడార్, హెూండురాస్, పోలాండ్, మాల్టా.
- మరో 50 దేశాలు.. గర్భంతో ఉన్న మహిళ ఆరోగ్యం ప్రమాదంలో ఉంటే అబార్షన్‌కు అనుమతి ఇస్తున్నాయి. వాటిలో కొన్ని లిబియా, ఇండోనేషియా, నైజీరియా, ఇరాన్, వెనిజులా వంటి దేశాలు. ఇంకొన్ని దేశాలు అత్యాచారం, లైంగిక దాడి వలన గర్భధారణ జరిగినా, పిండ వైకల్యం అసాధారణంగా ఉన్నా అబార్షన్ చేసేందుకు అనుమతి ఇస్తున్నాయి. అలాంటి దేశాల్లో బ్రెజిల్ ముందు వరుసల్లో ఉంది.

★ కెనడా, ఆస్ట్రేలియా సహా ఐరోపాలోని చాలా దేశాల్లో అబార్షన్‌ను సులభంగానే అనుమతిస్తున్నారు. కెనడాలో 34 సంవత్సరాల వయసు వచ్చే వరకూ గర్భం ఏ దశలో ఉన్నప్పటికీ అబార్షన్ చేసేందుకు అనుమతి ఇస్తున్నారు.

## GOAL PROGRAMME (GOAL 2.0)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ గిరిజన యువతలో డిజిటల్ నైపుణ్యాలను పెంచే లక్ష్యంతో గోల్ ప్రోగ్రామ్ (గోల్ 2.0) రెండో దశను ప్రారంభించారు.

**'గోల్' గురించి:**

**GOAL (Going Online as Leaders):**

★ సలహాలు, సూచనలు ఇచ్చే 'మెంటార్'; వాటిని తీసుకొనే **'మెంటీ'** అనే కొత్త భావన ద్వారా గిరిజన యువత, మహిళల్లో సాధికారతను తీసుకొచ్చేందుకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మెటా (గతంలో ఫేస్‌బుక్) కలిసి ప్రారంభించిన కార్యక్రమం.

★ దీని తొలి దశను 2020 మే నెలలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. అది 2021 డిసెంబరు నాటికి పూర్తయింది. మొదటి దశలో ఉన్న మెంటీలకు మూడు విభాగాల్లో 40 గంటల శిక్షణ అందించారు. ఆ మూడు విభాగాలు ఏవంటే..

- కమ్యూనికేషన్, జీవన నైపుణ్యాలు
- డిజిటల్ కార్యకలాపాలు ప్రారంభించడం
- నాయకత్వం, వ్యవస్థాపకత

★ ఈ కార్యక్రమానికి అవసరమైన నిధులను మెటా సంస్థ సమకూరుస్తుంది. తొలి దశలో భాగంగా.. 23 రాష్ట్రాలకు చెందిన 176 మంది గిరిజన యువతను ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ద్వారా మెంటీలుగా ఎంపిక చేసి; వారికి స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ కనెక్టివిటీ కూడా అందించారు.

★ **గోల్ ప్రోగ్రామ్ (గోల్ 2.0)** రెండవ దశను జూన్ 2022లో ప్రారంభించారు. డిజిటల్ సాంకేతికతపై అవగాహన, నైపుణ్యాలను పెంచడం ద్వారా గిరిజన యువతకు మెరుగైన అవకాశాలను అందించడం, వారిలో ఆంత్రప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడం వంటివి ఈ దఫా లక్ష్యాలుగా నిర్దేశించారు.

★ ఫేస్‌బుక్ ప్రత్యక్ష ప్రసారాలు, మెటా బిజినెస్ కోచ్ (మెటా లెర్నింగ్ టూల్) ద్వారా గిరిజన యువతలో నైపుణ్యం పెంచడం ఈ ప్రోగ్రామ్ లక్ష్యం. 50,000 వందన్ స్వయం సహాయక సంఘాలలో 10 లక్షల మందికి పైగా సభ్యులపై ప్రత్యేక దఅష్టి సారించి; మార్కెట్ డిమాండ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్ సహా వారి ఉత్పత్తుల మార్కెటింగ్ చేసుకొనేలా వారికి డిజిటల్ శిక్షణ ఇస్తారు.

★ ఈ కార్యక్రమం పూర్తిగా మెటా సంస్థ నిధులతోనే అమలవుతుంది. దీనిలో గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయదు.

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, పంటల బీమా పథకం అయిన ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజనలో మళ్లీ చేరాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించుకుంది. 2019-20లో ఈ పథకం నుంచి బయటకు వచ్చేసింది. ఈ పథకాన్ని ఇప్పటి వరకూ ఆరు రాష్ట్రాలు అమలు చేయడం లేదు. వాటిలో ఒకటి ఆంధ్రప్రదేశ్ కాగా.. మిగిలినవి.. బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ.

**పథకం లక్ష్యాలు:**

★ ఊహించని ఘటనల వల్ల పంటను నష్ట పోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం.

★ రైతులు వ్యవసాయాన్ని కొనసాగించేలా వారి ఆదాయాన్ని స్థిరీకరించడం.

★ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించేలా రైతులను ప్రోత్సహించడం.

★ రైతుల రుణ అర్హతను నిర్ధారించడం సహా పంటల వైవిధ్యం, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం. వీటితోపాటు పోటీతత్వాన్ని పెంపొందించడం, ఉత్పత్తి ప్రక్రియలో ఎదురయ్యే ప్రమాదాల నుండి రైతులను రక్షించడం.

**లబ్ధిదారులు:**

★ గుర్తించిన ప్రాంతాల్లో, గుర్తించిన పంటలను సాగు చేస్తూ.. పంటకు బీమా చేయాలనే ఆసక్తి ఉన్న రైతులంతా ఈ పథకానికి అర్హులే. అంతేకాక, సహకార వ్యవసాయం చేసే రైతులు, కౌలు రైతులు కూడా దీనికి అర్హులే.

★ ఈ పథకాన్ని ప్రారంభించిన కొత్తలో వ్యవసాయం రుణం తీసుకున్న రైతులు తప్పనిసరిగా దీనిలో చేరాల్సి ఉండేది. అయితే, ఇప్పుడు దీనిని రైతులు స్వచ్ఛందంగా తీసుకొనే అవకాశం కల్పించారు. రుణం తీసుకున్న రైతులు దీనిలో తప్పనిసరిగా చేరాలన్న నిబంధనలు ఏమీ లేవు.

**పథకం గురించి ముఖ్యాంశాలు:**

★ ఇది 2016లో ప్రారంభించబడింది. వ్యవసాయం మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ దీనిని నిర్వహిస్తోంది.

★ ఇది కేంద్ర ప్రాయోజిత పథకం. జాతీయ వ్యవసాయ బీమా స్కీము స్థానంలో దీనిని ప్రవేశపెట్టారు.

★ **ఏయే పంటలకు వర్తిస్తుంది:**

- ఆహార పంటలు (తృణధాన్యాలు, మినుములు మరియు పప్పుధాన్యాలు)
- నూనె గింజలు
- వార్షిక వాణిజ్య/ వార్షిక ఉద్యాన పంటలు

**ఏ ప్రమాదాలకు వర్తిస్తుంది, మినహాయింపులు:**

★ **ప్రాథమిక వర్తింపు:** పంట వేసిన దగ్గర నుంచి కోత కోసే వరకూ ఈ కేటగిరీలో ఉన్న ప్రమాదాలు ఎదురైతే వాటికి బీమా తప్పనిసరిగా వర్తిస్తుంది. అయితే, ప్రాంతీయత ఆధారంగా ఇది ఉంటుంది. కరువు, వరదలు, ఉప్పెనలు, విస్తతమైన తెగుళ్లు, కొండచరియలు విరిగిపడటం, పిడుగులు పడటం వలన సంభవించే సహజ అగ్నిప్రమాదాల వలన నష్టం ఏర్పడిన పంటలకు బీమా అందిస్తారు.

★ **యాడ్-ఆన్ కవరేజ్:** ఈ కేటగిరీలో ఉన్న ప్రమాదాల వలన పంట నష్టం ఏర్పడితే బీమా తప్పనిసరిగా అందించాల్సిన అవసరం లేదు. స్థానికంగా సంభవించే విపత్తుల వలన కలిగిన పంట నష్టాన్ని అంచనా వేయడానికి రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీల సిఫారసుల మేరకు బీమా కవరేజీని అందిస్తారు. పంట వేసిన తరువాత వచ్చే ప్రతికూలతలు, పంట అనంతర నష్టాలు, అడవి జంతువుల దాడి వలన పంట నష్టం జరిగితే వాటికి ఈ కేటగిరీలో బీమా అందించవచ్చు.

★ **మినహాయింపులు:** యుద్ధం, అణు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలు, నివారించదగ్గ ప్రమాదాల వలన కలిగే హానికరమైన నష్టం వంటి వాటిని ఈ బీమా పథకం నుంచి మినహాయించారు.

★ **రైతులు చెల్లించాల్సిన ప్రీమియం రేటు:**

- ఖరీఫ్ సీజన్‌కైతే బీమా చేసిన మొత్తంలో 2.0% గానీ, బీమా అధికారి లెక్కించిన మొత్తంగానీ, ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని రైతులు ప్రీమియంగా చెల్లించాలి.
- రబీ సీజన్‌కైతే బీమా చేసిన మొత్తంలో 1.5% గానీ, బీమా అధికారి లెక్కించిన మొత్తంగానీ, ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని ప్రీమియంగా చెల్లించాలి.
- వాణిజ్య/ ఉద్యాన పంటలకైతే బీమా మొత్తంలో 5% గానీ, బీమా అధికారి లెక్కించిన మొత్తంగానీ, ఏది తక్కువైతే అది ప్రీమియంగా చెల్లించాలి.

★ **కేంద్ర సబ్సిడీ:** ఈ పథకాన్ని ప్రారంభించిన కొత్తలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 50:50 ప్రాతిపదికన అమలు చేసేవారు. అయితే, ఇది 2020లో సవరించారు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం మారింది. అది ఎలా ఉందంటే..

- నీటిపారుదల లేని ప్రాంతాల్లో పంటలకు 30%.
- నీటిపారుదల ఉన్న ప్రాంతాల్లో పంటలకు 25% (50% కంటే ఎక్కువ నీటిపారుదల ఉన్న ప్రాంతాలను నీటిపారుదల ప్రాంతాలుగా పరిగణిస్తారు.)
- ఈశాన్య రాష్ట్రాలకు 90%.
- ఈ పథకం కింద షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళా రైతులకు గరిష్ట కవరేజీని అందించేందుకు ప్రయత్నించాలి.
- బీమా కంపెనీలకు చెల్లించాల్సిన ప్రీమియం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వాలు గడువులోపు చెల్లించకపోతే, తరువాతి సీజన్‌లో ఈ పథకాన్ని అమలు చేసేందుకు ఆ రాష్ట్రాలను కేంద్రం అనుమతించదు.
- క్లెయిమ్ చేసిన బీమా సొమ్మును గడువులోపు చెల్లించని బీమా కంపెనీలు, బ్యాంకులు, రాష్ట్రాలకు జరిమానాలు విధించడంతోపాటు సకాలంలో చెల్లించే వాటికి ప్రోత్సాహకాలను అందించాలి.
- ఈ పథకం అమలు కోసం రాష్ట్రాలు తమ సొంత బీమా కంపెనీలను ఏర్పాటు చేసుకొనేందుకు కేంద్రం అనుమతిచ్చింది.

**సమస్యలు :**

- రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే ఆర్థిక పరిమితులు, సాధారణ సీజన్లలో తక్కువ క్లెయిమ్‌లు వంటివి ఈ పథకాన్ని రాష్ట్రాలు అమలు చేయకపోవడానికి ప్రధాన కారణాలు.
- బీమా కంపెనీలు కేంద్రం, రాష్ట్రం, రైతుల నుంచి వసూలు చేసిన ప్రీమియం కంటే అవి చెల్లించే క్లెయిమ్ మొత్తం చాలా తక్కువ ఉంటోంది. ఈ పరిస్థితిని రాష్ట్రాలు ఎదుర్కోలేకపోతున్నాయి.
- నిర్ణీత గడువులోపు నిధులు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతుండటం వలన బీమా పరిహారాన్ని విడుదల చేయడంలో కూడా జాప్యానికి కారణమవుతోంది. ఇది రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందించాలన్న ఈ పథకపు ముఖ్య ఉద్దేశ్యాన్నే దెబ్బతీస్తోంది.
- చాలా మంది రైతులు పరిహారం మొత్తం, చెల్లింపులలో జాప్యంపై అసంతృప్తితో ఉన్నారు.
- ఈ పథకం అమలు, విజయం సాధించడంలో బీమా కంపెనీల పాత్ర చాలా ముఖ్యమైనది. అయితే, చాలా క్లెయిముల్లో స్థానిక విపత్తులను పరిగణనలోకి తీసుకోవడం లేదు.

**భవిష్యత్ కార్యచరణ:**

- ఈ పథకం చుట్టూ అల్లుకొని పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ వేగవంతంగా, సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమగ్రంగా ఆలోచించడం అవసరం. అప్పుడు మాత్రమే ఈ పథకం ద్వారా రైతులు లబ్ధి పొందుతారు.

**ప్రాక్టీసు ప్రశ్న**

**ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకంలో ముఖ్యమైన అంశాలను వివరించండి.**




# అంతర్గత భద్రత

## క్రిప్టోకరెన్సీ క్రైమ్

★ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ నడుపుతున్న వజీర్ ఎక్స్ అనే కంపెనీకి చెందిన 65 కోట్ల రూపాయల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్తంభింపజేసింది.

### క్రిప్టోకరెన్సీ క్రైమ్ గురించి:

★ క్రిప్టోకరెన్సీ అనేది డిజిటల్ లేదా వర్చువల్ రూపంలో ఉండే కరెన్సీ. ఈ లావాదేవీలను సురక్షితంగా ఉంచడానికి క్రిప్టోగ్రఫీని ఉపయోగిస్తుంది. క్రిప్టోకరెన్సీలకు ప్రభుత్వ అనుమతిగానీ, నియంత్రణగానీ లేదు.

★ క్రిప్టోకరెన్సీలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మరింత సామర్థ్యాన్ని అందించే సాంకేతిక అయినప్పటికీ.. మనీలాండరింగ్, అక్రమ వస్తువులు, సేవల ఆన్‌లైన్ వ్యాపారం వంటి నేర స్వభావం కలిగిన కార్యకలాపాలకు కూడా ఉపయోగిస్తున్నారు. క్రిప్టోకరెన్సీలను ఉపయోగించేందుకు నేరస్థులు వివిధ కొత్త మార్గాలు అభివృద్ధి చేసుకుంటున్నారు.

### క్రిప్టోకరెన్సీల సమాచారం:

★ 2022 మార్చి నాటికి మొత్తం క్రిప్టోకరెన్సీలు 17,697 పైబడి ఉండగా.. క్రిప్టో ఎక్స్ఛేంజీలు 462 ఉన్నాయి.

★ క్రిప్టోకరెన్సీ ఆధారిత నేరాలు 2021లో గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దీని ద్వారా జరిగిన అక్రమ లావాదేవీల విలువ 2020లో 7.8 బిలియన్ డాలర్లు కాగా.. అది 2021 నాటికి 14 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

### నేరాలూ క్రిప్టోకరెన్సీ:

★ **మనీలాండరింగ్:** క్రిప్టోకరెన్సీలు నేరపూరిత కార్యకలాపాలు మరియు మనీలాండరింగ్‌కు ఎక్కువ అవకాశం ఇస్తాయి. క్రిప్టోకరెన్సీల ద్వారా జరిగే లావాదేవీలు ఏ వ్యక్తికీ నేరుగా సాగవు. అవి పబ్లిక్ కీ ద్వారా జరుగుతాయి. ఆ 'కీ'లు ఎవరికీ నేరుగా ఏ వ్యక్తికీ లింక్ చేయబడవు. కాబట్టి, ఆ లావాదేవీలు జరిపిన వారి వివరాలు దర్యాప్తు సంస్థలకు దొరకవు. అందువలన మనీలాండరింగ్ చేసేవారికి ఇవి అత్యంత అనుకూలంగా ఉంటాయి.

★ **ఆర్థిక మోసం:** క్రిప్టోకరెన్సీలపై అధికారిక నియంత్రణ ఉండదు. అంతేకాకుండా వాటి లావాదేవీల స్వభావం ఎట్టి పరిస్థితుల్లోనూ మారదు. కాబట్టి, ఆర్థిక మోసాలకు పాల్పడే వారికి క్రిప్టోకరెన్సీలు గొప్ప సాధనమనే చెప్పొచ్చు.

★ **మాదకద్రవ్యాల అక్రమ రవాణా :** ప్రపంచపు చీకటి వ్యాపారమైన మాదకద్రవ్యాల వ్యాపారానికి క్రిప్టోకరెన్సీ లావాదేవీలు మరింత ఊతమిస్తున్నాయి. విదేశాల నుంచి మాదక ద్రవ్యాలను కొనుగోలు చేయడానికి, దానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను నడపడానికి క్రిప్టోకరెన్సీలు తోడ్పడుతున్నాయి.

★ **మానవ అక్రమ రవాణా:** మానవ అక్రమ రవాణా చేసేవారు కూడా ఆర్థిక లావాదేవీల కోసం క్రిప్టో, వర్చువల్ కరెన్సీలనే వాడుతున్నారు. ఎందుకంటే, లావాదేవీలు ఎవరు చేశారో తెలియకుండా చేసే ఈ లావాదేవీలు చేయవచ్చు. అంతేకాక, లావాదేవీలు జరిపిన వారి వివరాలను పట్టుకోవడానికి కూడా దర్యాప్తు సంస్థలకు చాలా కష్టం.

### తీవ్రవాదం:

★ తీవ్రవాద సంస్థలకు ఆర్థిక పరిపుష్టినిచ్చే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం డార్క్ నెట్‌లో క్రిప్టోకరెన్సీలను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. అల్-ఖైదా, ఇస్లామిక్ స్టేట్, హమాస్ మరియు మెర్సిఫుల్ హ్యాండ్స్‌తో సహా ఇతర తీవ్రవాద సంస్థలు క్రిప్టోకరెన్సీని ఉపయోగించే గత సంవత్సరం తమ కార్యకలాపాలను పూర్తి

చేసుకున్నాయని చైనాలసిస్ నివేదిక పేర్కొంది.

★ ఇవే కాకుండా, బాలల పోర్నోగ్రఫీ వర్తకానికి, సైబర్ దోపిడీలు వంటి నేరాలకు కూడా క్రిప్టోకరెన్సీలను ఉపయోగిస్తున్నారు.

**నేర కార్యకలాపాల్లో క్రిప్టోకరెన్సీ - అనుకూలత:**

★ బ్లాక్‌చెయిన్ సాంకేతికతలో జరిగే అన్ని లావాదేవీలు పబ్లిక్ రికార్డ్‌లో ఉంటాయి. వీటిని ఎవరైనా సమీక్షించవచ్చు. అయితే, లావాదేవీలు జరిపినవారి గుర్తింపు వివరాలు మాత్రం తెలియవు.

★ క్రిప్టోకరెన్సీల బదిలీలకు లావాదేవీలు జరిపే ఇరువురి మధ్య ఎలాంటి పూర్వ పరిచయం ఉండాల్సిన అవసరం లేదు. మధ్యవర్తి అవసరమూ లేదు. కాబట్టి, మాదకద్రవ్యాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, టెర్రర్ ఫండింగ్ వంటి వాటికోసం నేరస్థులు క్రిప్టోకరెన్సీని ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు.

★ దీనిని ఉపయోగించడానికి కేవలం ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే సరిపోతుంది. దాంతో, ప్రపంచంలో ఎక్కడికైనా డబ్బును బదిలీ చేయవచ్చు.

★ క్రిప్టో వాలెట్ సమాచారం నిల్వ చేసేందుకు భౌతిక ఫైళ్లుగానీ, స్థలం అవసరం లేదు. ఫలితంగా ఈ లావాదేవీల రికార్డులు అధికారులు, దొంగలు, నేరస్థులు వంటివారికి దొరకవు. అంతేకాకుండా, క్రిప్టోకరెన్సీలు స్వాధీనం చేసుకునే ప్రమాదం లేకుండా స్థానికంగానూ, అంతర్జాతీయంగానూ బదిలీ చేయడం కూడా సులభం.

★ క్రిప్టోకరెన్సీలను ఒక క్రిప్టో చిరునామా నుండి మరొక క్రిప్టో చిరునామాకు సులభంగా బదిలీ చేయవచ్చు. తద్వారా అంతర్జాతీయ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిని నేరస్థులు తమకు అనుకూలంగా మలచుకొని మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణా, తీవ్రవాద కార్యకలాపాలు వంటి వాటికి పాల్పడుతున్నారు.

**క్రిప్టోకరెన్సీలు - భారత్:**

★ క్రిప్టోకరెన్సీలను చట్టబద్ధమైన కరెన్సీలుగా భారత ప్రభుత్వం పరిగణించడంలేదు. అంతే కాకుండా, క్రిప్టోకరెన్సీలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు ఫైనాన్స్ చేయకుండానూ, చెల్లింపు వ్యవస్థలో భాగం కాకుండానూ అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలనూ తీసుకొంటుందని 2018–19 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రకటించారు.

★ దేశ ప్రయోజనాలను పరిరక్షించాలనే ఉద్దేశ్యంతో, భారత రిజర్వు బ్యాంకు క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్‌ను నిషేధిస్తూ.. ఏప్రిల్ 6, 2018న ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక సేవల సంస్థలు వర్చువల్ కరెన్సీ, క్రిప్టోకరెన్సీలలో వర్తకం చేయకుండా రిజర్వు బ్యాంకు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు 2020లో రద్దు చేసింది.

★ దేశీయ డిజిటల్ కరెన్సీని సృష్టించడానికి, దేశంలో ఇతర ప్రైవేటు క్రిప్టోకరెన్సీల వాడకాన్ని నిషేధించానికి భారత ప్రభుత్వం 2021లో 'క్రిప్టోకరెన్సీ, అధికారిక డిజిటల్ కరెన్సీ నియంత్రణ బిల్లును తీసుకొచ్చింది.

**భవిష్యత్ కార్యాచరణ:**

★ తీవ్రమైన సమస్యలను నివారించడానికి, క్రిప్టోకరెన్సీలు దుర్వినియోగం కాకుండా చూడటానికి, అధిక లాభాల అత్యాశతో తెలియకుండానే స్కాముల్లో ఇరుక్కొనే పెట్టుబడిదారులను రక్షించడానికి నియంత్రణ అవసరం.

★ బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెట్ మార్గదర్శకాల ప్రకారం, స్వాధీనం చేసుకున్న వర్చువల్ డిజిటల్ ఆస్తులను భద్రపరచడానికి దర్యాప్తు సంస్థలు సొంతంగా క్రిప్టో వాలెట్‌ని కలిగి ఉండాలి. అనుమానితుల వాలెట్‌ను బ్లాక్ చేసేందుకు, 'కీ'లను రీసెట్ చేసేందుకుగానూ దర్యాప్తు సంస్థలు క్రిప్టో ఎక్స్ఛేంజీలతో అనుసంధానం కావాలి.

★ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న క్రిప్టోకరెన్సీ, వర్చువల్ ఆస్తుల నుంచి పొంచి ఉన్న ప్రమాదాన్ని తగ్గించేందుకుగానూ నియంత్రణ సంస్థలను ఏర్పాటు చేయాలి.

★ క్రిప్టోకరెన్సీలపై పూర్తి నిషేధానికి బదులుగా, క్రిప్టోకరెన్సీల ట్రేడింగ్‌ను కఠినమైన 'కేవైసీ' నిబంధనలు,

రిపోర్టింగ్, విధింపు వంటి వాటితో ప్రభుత్వం నియంత్రించాలి.

- ★ క్రిప్టోకరెన్సీ నేరాలను నియంత్రించడానికి, వాటిని ఎదుర్కోవడానికి భారతదేశంలో క్రిప్టోకరెన్సీ నియంత్రణ బిల్లు తక్షణమే తీసుకురావాలి.
- ★ క్రిప్టోకరెన్సీ వలన కలిగే ప్రయోజనాలు, దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి.

**వర్చువల్ కరెన్సీ - సుభాష్ చంద్ర గార్గ్ కమిటీ సిఫారసులు:**

- ★ అన్ని రకాల ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను నిషేధించాలి.
- ★ క్రిప్టోకరెన్సీలను ఉపయోగించిన వారికి రూ. 25 కోట్ల వరకు జరిమానా, 10 ఏళ్ల జైలు శిక్ష విధించాలి.
- ★ దేశంలో అధికారిక డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలి.
- ★ ఏది ఏమైనప్పటికీ.. ప్రస్తుతం డిజిటల్ విప్లవం శిఖరాగ్రంలో ఉంది. కాబట్టి, నేరసంబంధిత కార్యకలాపాలకు ఆవాసంగా మారి సామాజిక స్థితిగతులను దెబ్బతీసే ఎలాంటి సాంకేతికతలను చొరబడకుండా చూసుకోవాలి. అంతేకాకుండా, బ్లాక్‌చెయిన్ సాంకేతికత, క్రిప్టో ఆస్తుల వ్యాపారం నేరగాళ్లకు బలమైన ఆయుధాలుగా మారకుండా, వాటిపై కఠినమైన నియంత్రణ చర్యలు తీసుకొంటే.. అవి ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అంతర్భాగంగా మారి నాలుగో పారిశ్రామిక విప్లవానికి బాటలు వేయగలవు.

## చట్టవిరుద్ధ కార్యకలాపాలు (నివారణ) చట్టం (UAPA)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ ఇటీవల అసోంకు చెందిన ఓ విద్యార్థిని తన ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో అప్‌డేట్ చేసిన పోస్టును సుమోటుగా స్వీకరించిన అక్కడి పోలీసులు చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద అభియోగాలు మోపారు. నిషేధిత సంస్థ ఉల్ఫా-ఐకి ఆ పోస్టు ద్వారా ఆమె మద్దతు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం 1967:**

- ★ భారతదేశ సార్వభౌమత్వాన్ని మరియు సమగ్రతకు భంగం కలిగించేందుకు పాల్పడే చట్టవిరుద్ధ కార్యకలాపాలను అడ్డుకోవడానికి ఉగ్రవాద నిరోధక చట్టంగా అభివృద్ధి చేసిన చట్టమిది. మారుతున్న ఉగ్రవాద సాంకేతికతలను చేర్చడానికి అనేక సందర్భాల్లో దీనిని సవరించారు.

**సమాచారం**

- ★ ది ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్ అండ్ పీస్ గ్లోబల్ టెర్రరిజం ఇండెక్స్ - 2022 నివేదికలో భారతదేశం 12వ స్థానంలో ఉంది.
- ★ కేంద్ర హోంశాఖ ప్రకారం, 2015తో పోలిస్తే 2019లో ఊపా కింద చేసిన అరెస్టుల సంఖ్య 72% పెరిగాయి.
- ★ 2014 నుంచి 2020 మధ్య ఏటా 985 కేసులు ఊపా చట్టం కింద నమోదయ్యాయి.

**ఊపా - 2019 సవరణలు:**

- ★ **ఛార్జ్-షీట్ లేకుండా అరెస్టు:** అరెస్టు చేసిన వెంటనే ఛార్జిషీటు దాఖలు చేయవలసిన అవసరం లేదు. దాదాపు 180 రోజుల వరకూ ఛార్జ్ షీట్ దాఖలు చేసుకోవచ్చు. అంతేకాకుండా, కోర్టులకు తెలియజేసి, ఆ వ్యవధిని మరింత పొడిగించుకోవచ్చు.
- ★ భారతీయులు, విదేశీ పౌరులు అనే తేడా లేకుండా ఇద్దరికీ ఈ చట్టం ఒకేలా వర్తిస్తుంది. ఈ చట్టం ప్రకారం నేరం విదేశీ గడ్డపై చేసినప్పటికీ అరెస్టు చేస్తారు.
- ★ దీని ప్రకారం నేరం రుజువైన వారికి గరిష్ఠంగా జీవితఖైదు, మరణశిక్ష కూడా విధించవచ్చు.
- ★ ఈ చట్టం ద్వారా తీవ్రవాదం అంటే ఏమిటో, ఏ సంస్థలు తీవ్రవాద సంస్థలు అనే విషయాలను వివరించింది. తీవ్రవాద చర్యలకు పాల్పడే, పాల్గనే, ప్రోత్సహించే సంస్థలను తీవ్రవాద సంస్థలుగా కేంద్రం ముద్రవేస్తుంది.
- ★ ఈ చట్టం ద్వారా ఏదైనా కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారి దర్యాప్తు చేసి, ఆస్తిని స్వాధీనం చేసుకోవలసి వచ్చినప్పుడు ఆ సంస్థ డైరెక్టర్ జనరల్

ఆమోదం అవసరం.

★ ఈ చట్టం కింద నమోదయ్యే కేసులను జాతీయ దర్యాప్తు సంస్థ ఇన్‌స్పెక్టర్‌గానీ, అంతకంటే ఎక్కువ స్థాయి ఉన్న అధికారులు మాత్రమే దర్యాప్తు చేయాలి.

## UAPA సవరణల ప్రాముఖ్యత:

### జాతీయ భద్రత:

★ ఈ కాలంలోలో ఉగ్రవాదం కొత్త దారులు వెతుక్కొంటోంది. సైనికుల ముసుగులో శత్రు దేశాల ప్రోత్సాహంతో శిక్షణ, ఆయుధాలు పొందే ఉగ్రవాదులు చేసే వ్యవస్థీకృత నేరాలు భారత శిక్షాస్మృతి పరిధికి మించినవి. అటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను, వామపక్ష తీవ్రవాదాన్ని, ఈశాన్య భారత్‌లో తిరుగుబాట్లను ఎదుర్కొనడానికి ఊపా అవసరం. ఈ చట్టం ద్వారా ఎవరినైనా తీవ్రవాదిగా భారత్ ప్రకటించవచ్చు.

★ ఐక్యరాజ్య సమితి భద్రత మండలి తీర్మానాలు, భారత్ సభ్య దేశంగా ఉన్న సమావేశాలలో ఒప్పుకున్న అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చడంలో ఈ చట్టం సహాయపడుతుంది. ఇజ్రాయెల్, అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లోని తీవ్రవాద వ్యతిరేఖ చట్టాలను పోలి ఉంటుంది చట్టం.

★ ఒక వ్యక్తిని తీవ్రవాదిగా గుర్తించే అధికారాన్ని జాతీయ దర్యాప్తు సంస్థకు ఇవ్వడం అనేది అంతర్జాతీయంగా అనుసరిస్తున్న అత్యుత్తమ పద్ధతుల్లో ఒకటి.

★ ఈ చట్టం ఉగ్రవాద కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేసింది. గతంలో UAPA కేసుల్లో నిందితులను విచారించడానికి ముందు సంబంధిత రాష్ట్ర డీజీపీ అనుమతి తీసుకోవలసి ఉండేది. అంతే కాకుండా, ఊపా కేసులను ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి కూడా దర్యాప్తు చేసే అవకాశం కల్పించడంతో కేసుల పరిష్కారం త్వరితగతిన సాగుతోంది.

## UAPA –సవాళ్లు:

★ టాడా, పోటా చట్టాల్లో ఉన్నట్టుగా 'చట్టం అమలును నిర్ణీత కాలపరిమితి తరువాత చట్టం అమలు దానంతటదే ఆగిపోయే'లా చేసే నిబంధనలు ఏమీ ఊపాలో లేవు.

★ UAPA చట్టాన్ని అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో ఉన్నట్టుగానే కాపీ చేసి భారత్‌లో అమల్లోకి తీసుకొచ్చారు. అయితే, ఆ దేశాల స్థితిగతుల, ఇక్కడ ప్రజల స్థితిగతులు సమంగా లేనందున అచ్చంగా అక్కడ ఉన్న చట్టాన్ని పోలిన చట్టాన్నే భారత్‌లోనూ ప్రవేశ పెట్టడం ఎంతమాత్రమూ సరైనది కాదు.

★ ఈ చట్టంలో త్రీవవాదానికి నిర్వచనం ఇచ్చినప్పటికీ.. అది ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నిర్వచనానికి భిన్నంగా ఉంది.

★ UAPA కేసులు నానాటికీ పెరుగుతున్నందున విచారణ ఖైదీలు (అండర్ ట్రయల్) కూడా భారీగానే ఉంటున్నారు. దానికి తోడు విచారణ ఖైదీలకు బెయిల్ కూడా దొరకకపోవడం వలన ఎక్కువకాలమే జైళ్లలో గడపాల్సి వస్తోంది. UAPA కింద అరెస్టయి, 5 సంవత్సరాలకు పైగా జైలులో గడిపిన తరువాత ఒక నిందితుడికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడమే అందుకు పెద్ద ఉదాహరణ.

★ 2016 – 19 మధ్య ఊపా కింద నమోదైన కేసుల్లో కేవలం 2.2% కేసుల్లో మాత్రమే నేరం నిరూపితమైంది. దీనిని బట్టి ఊపా చట్టం కింద నమోదైన కేసుల్లో సింహభాగం బూటకపు కేసులేనని స్పష్టమవుతోంది.

★ UAPA లోని సెక్షన్ 43(డి)(5) ప్రకారం.. ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు దానికి సహేతుకమైన కారణాలు ఉన్నాయని పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసినట్లయితే, నిందితులకు బెయిల్ ఇవ్వడానికి కోర్టులు నిరాకరించవచ్చు.

★ ఎలాంటి ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్, విచారణ లేకుండానే ఓ వ్యక్తినిపైగానీ సంస్థపైగానీ ఉగ్రవాద ముద్ర వేసే విచక్షణాధికారం ప్రభుత్వానికి ఉంది.

★ ఈ చట్టం జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పుగా

పరిణమించింది. ఎందుకంటే.. ఎలాంటి విచారణ చేయకుండానే ఒక వ్యక్తిపై ఉగ్రవాద ముద్ర వేయడం, అతడిని అరెస్టు చేసి దోషిగా నిలబెట్టడం సహజ న్యాయ సూత్రానికి విరుద్ధం.

★ అమాయకత్వాన్ని విశ్వవ్యాప్త మానవ హక్కుగా గుర్తించే పౌర మరియు రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికను ఈ చట్టం ఉల్లంఘించింది.

★ బెదిరింపులు మరియు వేధింపుల ద్వారా అసమ్మతిని అణచివేయడానికి, బహిరంగ చర్చ ఉనికిని, పత్రికా స్వేచ్ఛను హరించడం వంటి వాటికి ప్రభుత్వం UAPA ను ఉపయోగిస్తోందని విమర్శకుల వాదన.

★ పోలీసు అంశం రాష్ట్రాల జాబితాలోనిది. అయితే, ఉగ్రవాద కేసుల్లో రాష్ట్ర పోలీసుల అధికారాన్ని ఈ చట్టం విస్మరించినందున సమాఖ్య వ్యవస్థకు భంగం కలిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంది.

**భవిష్యత్ కార్యాచరణ:**

★ వ్యక్తులను తీవ్రవాదులుగా పేర్కొనే ప్రక్రియను, కేసుల దర్యాప్తును పర్యవేక్షించడానికి సమీక్షా కమిటీని ఏర్పాటు చేయాలి.

★ చట్టంలోని అధికారాలను దుర్వినియోగం చేసే అధికారులను కఠినంగా శిక్షించాలి.

★ ఈ చట్టం కింద నమోదయ్యే కేసుల్లో న్యాయవ్యవస్థ పెద్ద పాత్ర పోషిస్తుంది. కాబట్టి, ఈ చట్టానికి సంబంధించిన కేసుల్లో కోర్టులు న్యాయమైన విచారణపై దృష్టి సారించాలి.

★ ఈ చట్టం కింద దాఖలు చేసిన కేసుల విచారణను ఆరు నెలల్లోపే ముగించేలా కాల పరిమితి ఉండాలి. బెయిల్‌కు సంబంధించి నిబంధనలు చాలా కఠినంగా ఉండకూడదు. పార్లమెంటు చట్టం ద్వారా సమగ్ర సాక్షుల రక్షణ కార్యక్రమాన్ని రూపొందించాలి.

**ప్రాక్టీసు ప్రశ్న?**

★ UAPAతో ప్రాముఖ్యత మరియు దాని సవాళ్ల గురించి చర్చించండి.

## వామపక్ష తీవ్రవాదం (నక్సలిజం)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని విడుదల చేశారు.

**కీలక సమాచారం వివరాలు:**

★ దేశంలో వామపక్ష తీవ్రవాద సంబంధిత హింసాత్మక ఘటనల సంఖ్య గత దశాబ్దంలో గణనీయంగా తగ్గింది. 2009లో 2258 ఘటనలు జరుగగా.. అది 2021 నాటికి 77% తగ్గి 509కి చేరుకున్నాయి.

★ అదేవిధంగా, వామపక్ష తీవ్రవాద ఫలిత మరణాలు 85 శాతం తగ్గాయి. 2010లో 1005 మంది మరణించగా.. ఆ సంఖ్య 2021 నాటికి 147 తగ్గడం విశేషం.

★ గత రెండేళ్లలో హింసాత్మక ఘటనలు 24 శాతం, వాటి ఫలితంగా కలిగే మరణాలు 27 శాతానికి తగ్గాయి.

**వామపక్ష తీవ్రవాదం అంటే ఏమిటి?**

★ భారతీయ రాష్ట్రాల్లో తిరుగుబాటుకు అధికారిక పేరే ఈ వామపక్ష తీవ్రవాదం. దీనిని 'నక్సలిజం' లేదా 'మావోయిజం' అని కూడా పిలుస్తారు. ఈ సమస్య దేశంలోని అతిపెద్ద అంతర్గత భద్రతా సవాలు అని 2006లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2006లో అభివర్ణించారు.

**భారత్‌లో వామపక్ష తీవ్రవాద దశలు:**

**తొలి దశ 1967-75 :**

★ 1967లో నక్సల్బరీ తిరుగుబాటు రైతులు, భూస్వాముల మధ్య వర్గ వివాదంగా ప్రారంభమైంది.

★ 1969లో చారు మజుందార్ నాయకత్వంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్)ని స్థాపించారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రభావంతో ఏర్పడినది. ఈ పార్టీ ఎన్నికల ప్రక్రియను పూర్తిగా వ్యతిరేకించింది. తన రాజకీయ లక్ష్యాలను సాకారం చేసుకునే ఏకైక సాధనంగా హింసాత్మక విప్లవాన్ని సమర్థించింది.

**రెండో దశ 1975-2000:**

- 1975లో ఎమర్జెన్సీ సమయంలో భారీగా వామపక్ష పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడంతో కాస్తంత నెమ్మదించిన ఉద్యమం, ఆ తరువాత కొద్ది రోజులకే 'సుదీర్ఘమైన యుద్ధం' వ్యూహంతో దాని పునాదిని విస్తృతం చేసుకోవడం ప్రారంభించింది. పశ్చిమ బెంగాల్ నుంచి బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వరకు తన స్థావరాలను ఏర్పాటు చేసుకుంది.
- ఈ దశలోనే 1980లో ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రభావవంతమైన నక్సలైట్ నాయకులలో ఒకరైన కొండపల్లి సీతారామయ్య పీపుల్స్ వార్ గ్రూప్ ఏర్పాటు చేయడం మావోయిస్టు హింసకు బాటలు వేసింది.

**మూడో దశ 2000 తరువాత:**

- పీపుల్స్ గెరిల్లా ఆర్మీ స్థాపనతో మూడవ దశ ఉద్యమం ప్రారంభమైంది.
- 2004లో పీపుల్స్ వార్ గ్రూప్‌ను మావోయిస్టు కమ్యూనిస్ట్ సెంటర్‌తో విలీనం చేయడంతో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) (సీపీఐ - ఎం) ఏర్పడింది. దీనిని చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం - 1967 తీవ్రవాద సంస్థల జాబితాలో చేర్చారు.
- భారత్‌లో నక్సలైట్ ఉద్యమం సుమారు 20 రాష్ట్రాల్లోని 233 జిల్లాల్లో విస్తరించింది.

**భారత్‌లో నక్సలిజం కొనసాగడానికి కారణాలు:**

- **చారిత్రక కారణాలు:** మారుతున్న ఈ కాలానికి అనుగుణంగా ఆదివాసీల వంటి గిరిజన, వెనుకబడిన వర్గాల ప్రత్యేక సంస్కృతిని సరిగా పట్టించుకోకపోవడం.
- **ఆర్థిక కారణాలు:** భారత్‌లో అభివృద్ధి దేశమంతా ఒకేలా ఉండటం లేదు. ఫలితంగా ప్రాంతాల అభివృద్ధిలో భేదాలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు వంటివి కొత్త సమస్యలు పుట్టుకొస్తున్నాయి.
- ల్యాండ్ సీలింగ్ వంటి భూ సంస్కరణల అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందడం. ఐదో ఐదవ షెడ్యూల్‌లో ప్రస్తావించిన ప్రాంతాలలోని గిరిజనుల భూమిని గిరిజనేతరులకు బదిలీ చేయడాన్ని నిషేధించే చట్టాలను సరిగా అమలు చేయడకపోవడం.
- ప్రభుత్వ భూములు, నీటివనరులు వంటి సామాజిక ఆస్తులను సమాజంలోని శక్తివంతమైన వర్గాలుఆక్రమించుకోవడం. భూమిలేని పేదలు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూమిపై వారికి హక్కు లేకపోవడం.

**సామాజిక కారణాలు:**

- సామాన్యులు, బలహీన వర్గాల వారిని గౌరవించడానికి నిరాకరించడం, అరాచకాల నివారణ, పౌర హక్కుల పరిరక్షణ వంటి వాటిపై ప్రత్యేక చట్టాలను అత్యంత పేలవంగా అమలు చేయడం.
- వామపక్ష తీవ్రవాద గ్రూపులకు రిక్రూట్‌లు చేయబడిన వారిలో ఎక్కువ శాతం మంది అణగారిన వర్గాలకు చెందినవారు, అభివృద్ధి అనేది దేశంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైందన్న అసంతృప్తితో ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు.
- గిరిజనులను పరాయివారిగా చూడటం కూడా నక్సలిజం పెరగడానికి మరో ప్రధాన కారణం.

**పాలన సంబంధిత కారణాలు:**

- సరైన సమర్థత లేని సిబ్బంది, సరిగా శిక్షణ పొందని సిబ్బంది ప్రభుత్వంలో ఎక్కువగా ఉండటంతోపాటు వారు ఉద్యోగం చేసే ప్రాంతానికి దూరంగా నివసించడం వలన ప్రభుత్వ సేవలు ప్రజలు సరిగా చేరడం లేదు.
- పోలీసులు తమ అధికారాలను దుర్వినియోగం చేయడం, చట్టాలను ఉల్లంఘించడం వంటివి జరుగుతున్నాయి.
- ఎన్నికలు సక్రమంగా జరగకపోవడం, స్థానిక ప్రభుత్వ సంస్థల పనితీరు సంతృప్తికరంగా లేకవపోవడం.
- ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, విద్య సహా మౌలిక సేవలు ప్రజలకు సక్రమంగా అందకుండా అవినీతి పెరిగిపోవడం.
- ప్రజా ప్రయోజన ప్రాజెక్టుల పేరిట భూసేకరణ చేసినప్పుడు అక్కడి ప్రజలకు తగిన పరిహారం, పునరావాసం కల్పించకుండానే వారిని ఖాళీ చేయించడం.

**భద్రతపరమైన కారణాలు:**

★ స్థానిక పోలీసుల నుంచి పెద్దగా మార్గదర్శకత్వం లేకుండానే సీఆర్‌పీఎఫ్ వంటి కేంద్ర బలగాలు నక్సలిజం పట్ల పనిచేస్తున్నాయి. నక్సలిజంపై పోరాడేందుకు సరైన జాతీయ విధానం లేకపోవడం కూడా ఒక లోపం. ఈ విషయంలో కేంద్రం, రాష్ట్రాలు వేరువేరు విధానాలను అనుసరిస్తున్నాయి. నక్సల్స్‌తో పోరాడే బలగాలకు ఆధునిక ఆయుధాలు, వ్యవస్థలు అందుబాటులో లేకపోవడం.

**నక్సల్స్ సంబంధిత కారణాలు:**

★ నక్సల్స్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ కార్యకలాపాల కోసం వినియోగించడం. 2019లో, పారా మిటలరీ స్థావరాలపై డ్రోన్లను ఉపయోగించడమే దీనికి నిదర్శనం. రాజకీయ నాయకులు మరియు మావోయిస్టు నాయకుల మధ్య అనుబంధాలు ఉండటం కూడా భారత్‌లో నక్సలిజం కొనసాగడానికి కారణమవుతోంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కొందరు నేతలను అరెస్టు చేయడమే దీనికి ఉదాహరణ. ఉద్యమానికి సైద్ధాంతిక పునాదులు ఉండటం కూడా ఇది కొనసాగడానికి ఒక కారణం.

**మహిళా పోరాట యోధుల కారణాలు:**

★ **లైంగిక వేధింపులు:** దేశంలోని ఏ ప్రాంతాల్లో అయితే లైంగిక వేధింపులు, మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయో అక్కడి మహిళలు మావోయిజం వైపు ప్రభావితం అవుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం వైపు నుంచి, మరోవైపు తిరుగుబాటుదారుల నుంచి మహిళలు లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ వారికి న్యాయం చేసే సంస్థలు కరువయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, అణగారిన వర్గాల మహిళలు ఆ వర్గాల్లోని పురుషుల కంటే చాలా దారుణ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అందువల్ల, చాలా మంది మహిళలు పేదరికం, నిరుద్యోగం నుంచి ఉపశమనం కల్పించే మార్గంగా మావోయిజాన్ని చూస్తున్నారు.

★ భౌగోళిక పరిస్థితులు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు అనుకూలంగా ఉంటుండగా.. నక్సలిజాన్ని అంత చేసేందుకు రాజకీయంగా నాయకులు నిబద్ధతను చూపకపోవడం కూడా వామపక్ష తీవ్రవాదం ఇంకా కొనసాగడానికి మరో కారణం.

**ప్రభుత్వ చర్యలు:**

**భద్రత మరియు సంస్థాగత చర్యలు:**

★ **ఆపరేషన్ స్టీపుల్‌చేజ్ -1971:** ఇది ఆర్మీ-సీఆర్‌పీఎఫ్ పోలీసుల ఉమ్మడి ఆపరేషన్. ఈ ఆపరేషన్ ద్వారా చాలా మంది నక్సలైట్లను అణిచివేశారు.

★ **ఆపరేషన్ గ్రీన్-హంట్ -2009:** ప్రభుత్వం నక్సల్స్‌పై పోరాడేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన కోబ్రా బలగాలను మోహరించింది. దీనిని ఆపరేషన్ గ్రీన్ హంట్ అని పిలుస్తారు.

★ చత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మధ్య గూఢచర్యం ద్వారా సమాచార సేకరణ, సమాచార భాగస్వామ్యం, పోలీసు ప్రతిస్పందనలు వంటి వాటిలో అంతర-రాష్ట్ర సమన్వయం కోసం ప్రభుత్వం ఒక ఏకీకృత కమాండ్‌ను 2010లో ఏర్పాటు చేసింది.

**రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు:**

★ **బ్లాక్ పాంథర్ పోరాట దళం:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రేహౌండ్స్ యూనిట్ తరహాలో ఛత్తీస్‌గఢ్‌కు ఉండే ప్రత్యేకమైన నక్సల్ వ్యతిరేక పోరాట దళం ఇది.

★ **బస్తరియా బెటాలియన్:** ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ ప్రభావిత జిల్లాల నుండి తీసుకున్న 500పైబడి గిరిజన యువకులతో కొత్తగా ఏర్పాటు చేసిన సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఇది. ఈ బెటాలియన్‌లో మహిళలకు కూడా తగిన ప్రాతినిధ్యం ఉంది.

★ **గ్రేహౌండ్:** వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసుకున్న ప్రత్యేకమైన గ్రేహౌండ్ కమాండో ఫోర్స్ ఇది.

★ నక్సలిజం కేసులను దర్యాప్తు చేయడానికి, పరిష్కరించడానికి జాతీయ దర్యాప్తు సంస్థ ఒక ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించాలని చూస్తోంది.

★ ఇంటెలిజెన్స్ బ్యూరో, జాతీయ దర్యాప్తు సంస్థ, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి సంస్థల అధికారులతో ప్రత్యేక బృందాలను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది. మావోయిస్టు సంస్థలకు వచ్చే ఆర్థిక ప్రవాహాన్ని అడ్డుకోవడానికి ఈ బృందాలు ప్రయత్నిస్తాయి.

★ **భద్రతా సంబంధిత వ్యయం పథకం:** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను కలిగిన 11 రాష్ట్రాల పోలీసుల బలగాలకు ప్రత్యేక శిక్షణ, భద్రతత అవసరాల కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేసే సొమ్మును ఈ పథకం కింద కేంద్రం రీయింబర్స్ చేస్తుంది.

★ **ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్ల పథకం:** ప్రభావిత 10 రాష్ట్రాల్లో 400 ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్ల నిర్మాణాన్ని మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది.

## నైపుణ్యాభివృద్ధి చర్యలు:

★ **రోష్ని:** ఇది పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద తీసుకున్న ప్రత్యేక చొరవ. ఇది 27 వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాల నుండి గ్రామీణ పేద యువతకు శిక్షణనిచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది.

★ వామపక్ష తీవ్రవాద ప్రభావిత 34 జిల్లాల్లో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## మౌలిక సదుపాయాల అభివృద్ధి:

★ మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల డిమాండుపై కేంద్రం ప్రత్యేక మౌలిక సదుపాయాల పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో పటిష్ట పోలీసు స్టేషన్‌ల నిర్మాణంతో పాటు పోలీసు బలగాల ఆధునికీకరిస్తారు.

★ నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో రోడ్ కనెక్టివిటీని పెంచడం కోసం రోడ్ రిక్వైర్‌మెంట్ ప్లాన్ – 1 పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లోని 34 నక్సలైట్ ప్రభావిత జిల్లాల్లో రోడ్ కనెక్టివిటీని మెరుగుపరచడం కోసం ఈ పథకం అమలు చేయబడుతోంది. ఈ పథకంలోనే రెండో ప్లాన్‌ను కూడా ప్రభుత్వం ఆమోదించింది.

★ వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మొబైల్ కనెక్టివిటీని మెరుగుపరచడం కోసం మొబైల్ టవర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆమోదించింది. దీనిలో భాగంగా 2335 మొబైల్ టవర్లను ఇప్పటికే ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి చర్యలు:

★ **అటవీ హక్కుల చట్టం, 2006:** ఇది షెడ్యూల్డ్ తెగలు, అటవీ నివాసుల హక్కులను గుర్తిస్తుంది.

★ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సాధారణంగా జరిపే కేటాయింపులేకాక కేంద్ర ప్రభుత్వం అదనంగా సహాయం అందిస్తుంది.

★ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక ప్రజలు, భద్రతా దళాల మధ్య సఖ్యతను పెంపొందించడానికి **'సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్'**ను ప్రారంభించారు.

★ నక్సలైట్ ప్రాబల్యం ఉన్న రాష్ట్రాల్లోని 96 జిల్లాలలో మొబైల్ సేవలను అందించడంలో తోడ్పాటు అందించడానికి **'యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్'** పథకాన్ని ప్రారంభించారు.

★ నక్సలిజాన్ని సమర్థంగా ఎదుర్కోవడం కోసం సెంట్రల్ సంస్థలకు ప్రత్యేక సహాయం అందించే పథకాన్ని ప్రారంభించారు. హెలికాప్టర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి, వాటి అద్దె ఛార్జీల కోసం సెంట్రల్ ఏజెన్సీలకు సహాయం అందించనున్నారు.

★ వామపక్ష తీవ్రవాదం అధికంగా ఉన్న ప్రాంతాల్లో పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం, వసతి గృహాలు మంజూరు చేసే రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.

★ నక్సల్స్ లొంగిపోయి, జన జీవన స్రవంతిలో కలిసిపోయేలా ప్రోత్సహించేందుకు బస్తర్‌లోని దంతేవాడ

జిల్లాలో 'లోన్ వరట్టు' (ఇంటికి తిరిగి) ప్రచారాన్ని ప్రారంభించారు.

**భవిష్యత్ కార్యచరణ:**

ఎ) మావోయిస్టు హింసను నియంత్రించే అంశంపై రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉండటం చాలా ముఖ్యం. ఈ విషయంలో కేంద్రం ముందుండాలి.

బి) హింసను విస్మరించడానికి నక్సల్స్ గ్రూపులు సిద్ధంగా ఉంటే మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు నక్సల్ గ్రూపులతో శాంతి చర్చలు జరపాలి.

సి) ప్రజా ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు వీలుగా మరింత ప్రతిస్పందనాత్మకంగా, పారదర్శకంగా పరిపాలనా యంత్రాంగాన్ని బలోపేతం చేయాలి.

★ ఏది ఏమైనప్పటికీ.. వామపక్ష తీవ్రవాదం ముప్పును పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ విధానాన్ని, కార్యాచరణ ప్రణాళిక 2015ని అమలు చేస్తోంది. భద్రతా చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు సహా స్థానిక కమ్యూనిటీలకు హక్కుల కల్పన వంటి బహుముఖ విధానాలను ఈ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు జరుపుతోంది.




# అంతర్జాతీయ సంబంధాలు

## భారత్ - బ్రిటన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ భారతదేశం - బ్రిటన్ ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా 2030 నాటికి ఇరు దేశాల మధ్య వాణిజ్యం రెంటింపు అవుతుందని బిటన్ మీట్స్ ఇండియా రిపోర్ట్ 2022 వెల్లడించింది. ఇటీవల, రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మరియు యునైటెడ్ కింగ్‌డమ్ (ఇండియా-యుకె) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల మధ్య ఐదవ దఫా చర్చలు ముగిశాయి.

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంటే ఏమిటి?**

★ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనేది రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాలు లేదా వాణిజ్య సంఘాల మధ్య జరిగే ఒప్పందాలు. ఈ ఒప్పందాలు వాణిజ్యానికి అడ్డంకిగా ఉన్న కస్టమ్స్ సుంకం మరియు సుంకేతర నిబంధనలను సడలించడానికి లేదా తొలగించడానికి ఉద్దేశించినవి.

★ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు సాధారణంగా వస్తువులలో (వ్యవసాయ లేదా పారిశ్రామిక ఉత్పత్తుల వంటి) లేదా సేవలలో వాణిజ్యాన్ని (బ్యాంకింగ్, నిర్మాణం, వ్యాపారం వంటివి) కలిగి ఉంటాయి.

★ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు మేధో సంపత్తి హక్కులు, పెట్టుబడి, ప్రభుత్వ సేకరణ మరియు పోటీ విధానం మొదలైన ఇతర అంశాలను కూడా కలిగి ఉండవచ్చు.

**స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలు ఏమిటి?**

★ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వలన దేశాల మధ్య వాణిజ్య సరళీకరణ జరుగుతుంది. ఒప్పందం చేసుకున్న దేశాల మధ్య వర్తకం, మిగిలిన దేశాలతో పోలిస్తే లాభసాటిగా ఉంటుంది. ఉదాహరణకు ఆసియాన్ సంఘంలో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. కానీ, కెనడాతో ఈ ఒప్పందం లేదు. ఆసియాన్ దేశాలకు చేసే బూట్ల ఎగుమతులకు కస్టమ్స్ సుంకం 20% ఉండగా.. భారత్ నుంచి ఎగుమతి చేసే బూట్లకు దీనిని మినహాయించారు. అందువలన కెనడాతో పోలిస్తే.. భారత ఎగుమతులు ఆసియాన్‌కు చేరే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

★ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా విదేశీ కంపెనీల పోటీ నుంచి స్థానిక ఎగుమతిదారులను రక్షించవచ్చు.

★ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వలన విదేశీ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంటుంది.

**భారత్ - బ్రిటన్ వాణిజ్యం:**

★ బ్రిటన్‌లో అత్యధికంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టే దేశాల్లో భారత్ ఒకటి. యూకేలో పనిచేస్తున్న భారతీయ సంస్థల సంఖ్య 2017- 18 సంవత్సరంలో 800 ఉండగా.. 2019 - 20 నాటికి 850కి పెరిగింది. అలాగే, భారత్‌లో 618 యూకే కంపెనీలు 4.66 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ కంపెనీలు మొత్తంగా 3,634 వేల కోట్ల రూపాయలు టర్నోవరును కలిగి ఉన్నాయి.

★ భారత్‌కు వచ్చే నగదు (రెమిటెన్స్)ల యూకే వాటా యూరోపియన్ దేశాలన్నింటిలోకెల్లా అత్యధికం.

★ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2009-10 ఆర్థిక సంవత్సరం నుంచి 2020-2021 నాటికి 22.7 శాతం పెరిగి 13.1 బిలియన్ డాలర్లకు చేరింది.

★ భారత్‌కు యూకే ఏడవ-అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానం.

★ యూకే నుండి భారతదేశ దిగుమతులు 2010లో సుమారు 5.2 బిలియన్ డాలర్ల నుండి 2020 నాటికి 4.7 బిలియన్ డాలర్లకు తగ్గాయి.

★ 2020లో రెడీమేడ్ వస్త్రాలు, ఔషధాలు, శుద్ధి చేసిన నూనె, ఇతర లోహాలను భారత్ నుంచి యూకే గరిష్ఠంగా

దిగుమతి చేసుకుంది.

★ యూకేతో భారతదేశం యొక్క వస్తువులు మరియు సేవల వ్యాపారం 2015లో 19.51 బిలియన్ డాలర్లు ఉండగా.. 2022 నాటికి అది 31.34 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

★ యూకేకి భారత్ 10వ అతిపెద్ద సేవా వాణిజ్య భాగస్వామి.

★ భారత్ – యూకే యొక్క ప్రపంచ సేవల ఎగుమతుల్లో 1.3% వాటాను కలిగి 20వ అతిపెద్ద ఎగుమతి గమ్యస్థానంగా ఉంది.

★ యూకే ప్రపంచ సేవల దిగుమతులలో భారత్ వాటా 3.5%.

**ఈ ఒప్పందం ఎందుకు?**

★ బ్రెగ్జిట్ అనంతర కాలంలో, యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడటాన్ని తగ్గించడానికి మరియు ఈయూ వెలుపల ఇతర దేశాలతో వాణిజ్య సంబంధాలను నెలకొల్పడానికి యూకేకి భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కీలకమైనది. మరోవైపు, భారతదేశం **"మేక్ ఇన్ ఇండియా"** కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి యూకే ప్రధానంగా ఉన్న రక్షణ, సైబర్ భద్రత, పరిశోధనల మరియు అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ రంగాలలో వ్యూహాత్మక ఒప్పందాలను పొందేందుకు ఉపయోగించుకోవచ్చు.

★ భారతదేశం మరియు యూకే మధ్య ఎఫ్‌టిఎ ప్రస్తుత వాణిజ్య అడ్డంకులు మరియు రెండు దేశాల మధ్య వస్తువులు మరియు సేవల బదిలీపై పరిమితులను తగ్గించడంలో గణనీయంగా సహాయపడుతుంది. అంతేకాక ఈ రంగాలలో పెట్టుబడులు, ఎగుమతులు మరియు దిగుమతులను పెరిగే అవకాశం ఉంది.

★ భారత్ ఒక సాంకేతిక దిగ్గజంగా అవతరించడంతోపాటు అనేక అంకుర సంస్థలు మరియు మధ్య తరహా కంపెనీలు యూకే మార్కెట్లో ప్రవేశించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుంది. మరోవైపు ఇండో పసిఫిక్ ప్రాంతంలో యూకే మరింత విస్తృతమైన మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది.

★ అంతేకాకుండా, యూకేలో భారత్ కీలక పెట్టుబడిదారిగా ఉన్నందున ఈ ఒప్పందం మరిన్ని ఉద్యోగాల-కల్పనకు దోహద పడుతుంది. సుంకాల తొలగింపుతో ఆటోమొబైల్స్ మరియు ఫార్మా వంటి పరిశ్రమలలో పోటీని పెరగడానికి దారి తీస్తుంది.

★ మద్య పానీయాలపై సుంకం రాయితీలు మరియు నిపుణుల పరస్పర బదిలీల ద్వారా ఎఫ్‌టిఏ రెండు దేశాలకు గణనీయమైన ప్రయోజనాలను కలిగిస్తుంది.

★ భారత్‌కి ప్రయోజనం చేకూర్చే అంశం, యూకే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా ఉండటం వలన చైనాతో ప్రతిష్టంభన వంటి సందర్భాల్లో భారత్‌వైపు నిలిచే అవకాశం ఉంటుంది.

**భారత్ - యూకే, ఇతర భాగస్వామ్యాలు:**

**వ్యూహాత్మక సంబంధాలు**

★ <u>**భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశం:**</u> యూకే భారతదేశం యొక్క ముఖ్యమైన భాగస్వామ్య దేశం. అందువలన ఇందులో భద్రతా మండలి నిర్ణయాలను దేశం ప్రభావితం చేయగలదు.

★ యూఎన్ భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వ డిమాండ్‌కు యూకే మద్దతిస్తుంది.

★ 2010 నుండి పౌర అణు సహకార ఒప్పందం భారతదేశం యొక్క ఇంధన భద్రత మరియు బాధ్యతాయుతమైన అణు శక్తిగా ప్రపంచ గుర్తింపునకు సాయపడుతుంది.

★ భారత్ మరియు యూకే బహుపాక్షిక సంబంధాలకు మద్దతు ఇస్తున్నాయి.

**రక్షణ సంబంధాలు:**

★ <u>**ఉమ్మడి విన్యాసాలు:**</u> అజేయ వారియర్ (ఉమ్మడి ఆర్మీ విన్యాసాలు), కొంకణ్ (ఉమ్మడి నావికాదళం) మరియు ఇంద్రధనుష్ (ఉమ్మడి వైమానిక దళాలు)

★ వార్షిక ద్వైపాక్షిక రక్షణ సంప్రదింపుల బృందం

★ రక్షణ స్థావరాలు మరియు వైమానిక స్థావరాల పరస్పర వినియోగం కోసం రక్షణ రవాణా అవగాహన ఒప్పందం చర్చల దశలో ఉంది.

**పర్యావరణం మరియు సాంకేతికత సంబంధాలు:**

★ పునరుత్పత్తి ఇంధన వనరుల అభివృద్ధికి ఇండియా - యుకె ఉద్దేశించిన గ్రీన్ గ్రోత్ ఈక్విటీ ఫండ్.

★ శాస్త్రీయ పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహించడానికి 'న్యూటన్-భాభా ఫండ్'

**సాంస్కృతిక సంబంధాలు:**

★ రెండు దేశాల మధ్య చారిత్రక సంబంధాలు.

★ కామన్వెల్త్ దేశాలలో భారతదేశం సభ్యదేశంగా ఉన్నందున కామన్వెల్త్ దేశాలతో దృఢమైన సంబంధాలు.

★ యూకేలో 15 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు.

**భారతదేశం-యుకె సంబంధాల ప్రాముఖ్యత:**

★ **వ్యూహాత్మక భాగస్వామి:** బ్రెగ్జిట్ తర్వాత ఇండో పసిఫిక్ ప్రాంతంలో కీలకంగా ఉన్న భారత్‌తో మైత్రి యూకేకి ప్రధానం.

★ **సైబర్ భద్రత:** ఈ రంగంలో ఒక కొత్త సైబర్-క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేయడంలో భారత్‌కు యూకే సహాయం చేస్తుంది.

★ యూకే సారథ్యంలో డి - 10 దేశాల బృందం 5జి సాంకేతికతను అభివృద్ధి చేస్తోంది. దానిలో భారత్ కూడా సభ్యదేశంగా ఉంది.

★ ఉమ్మడి టీకా అభివృద్ధి మరియు వైద్య పర్యాటకం వంటి రంగాలలో రెండు దేశాల మధ్య ఆరోగ్య సంరక్షణ సహకారం ఉంది.

**సవాళ్లు:**

★ యూకే వలస విధానం వలన యూకేలో భారతీయ విద్యార్థులు, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది.

★ **టోటలైజేషన్ అగ్రిమెంటు:** ఈ ఒప్పందం వలన భారతీయ వృత్తి నిపుణులు అత్యధిక సామాజిక భద్రత పన్నులు చెల్లించాల్సి వస్తోంది.

★ మద్యం మరియు ఖరీదైన కార్లపై సుంకాలను తగ్గించాలని యూకే కోరుతోంది.

★ పరిమితంగా ఆయుధాల కొనుగోలు మరియు ఒప్పందాలు.

**వాతావరణ రక్షణ కార్యకలాపాలపై అమెరికా కొత్త బిల్లు**

★ ఇటీవల, అమెరికా సెనేట్ ద్రవ్యోల్బణం తగ్గింపు చట్టం-2022 పేరుతో ఒక బిల్లును ఆమోదించింది. ఈ బిల్లు ద్రవ్యోల్బణాన్ని పరిష్కరించేందుకు వాతావరణం, ఆరోగ్య సంరక్షణ మరియు పన్ను నిబంధనలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ బిల్లు అధ్యక్షుడు జో బైడెన్ యొక్క బిల్డ్ బ్యాక్ బెటర్ విధానాన్ని పరిమితం చేసేట్లుగా ఉంది.. బైడెన్ ప్రతిపాదించిన బిల్డ్ బ్యాక్ బెటర్ విధానం అమెరికా సెనేట్ ఆమోదం పొందలేదు.

**బిల్లులోని వాతావరణ మార్పు నిబంధనలు**

★ హరిత ఇంధన రంగంలో అమెరికాను అగ్రగామిగా నిలపడానికి అవసరమైన 369 బిలయన్ డాలర్ల పెట్టుబడులను పెట్టేందుకు ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.

★ ఇది తక్కువ మరియు మధ్య-ఆదాయ కుటుంబాలకు విద్యుత్తును అందించడానికి, గృహ సంబంధ విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించడానికి దోహదం చేస్తుంది.

★ హీట్ పంపులు మరియు క్లిష్టమైన దేశీయ ఖనిజాల ఉత్పత్తిని పెంచడం కూడా దీనిలో భాగం.

★ వెనుకబడిన, అల్ప ఆదాయ వర్గాలు మరియు గిరిజన సంఘాలకు, గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలను తగ్గించే, వాతావరణ కాపాడే, విపరీతమైన వేడి నుండి వచ్చే నష్టాలను తగ్గించే జీరో-ఎమిషన్ టెక్నాలజీల నుండి ప్రయోజనం పొందేందుకు తగిన నిధులను వెచ్చించడం ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.

★ ఈ బిల్లు పవన మరియు సౌర శక్తి ప్రాజెక్టులు మరియు ఎలక్ట్రిక్ వాహనాలకు భారీ పన్ను రాయితీ ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో గణనీయమైన పెట్టుబడిని అందిస్తుంది.

★ అదనంగా, సంవత్సరానికి 40,000 డాలర్ల కంటే తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలపై ఎలాంటి పన్నులు విధించకుండా, అతిపెద్ద మరియు అత్యంత లాభదాయకమైన కంపెనీలపై పన్ను విధించేలా ఈ

బిల్లు సవరణలను ప్రతిపాదించింది.

- ★ చమురు మరియు గ్యాస్ వెలికితీత నుండి విడుదలయ్యే మీథేన్‌పై జరిమానా విధించాలని ప్రతిపాదించింది.
- ★ అదే సమయంలో, ఈ బిల్లు శిలాజ ఇంధనాలపై మరిన్ని పెట్టుబడులను ఆకర్షించాలని కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఇది చమురు మరియు గ్యాస్ డ్రిల్లింగ్‌ను విస్తరించడానికి ప్రతిపాదనలు చేస్తోంది.

**వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో అమెరికా ఎందుకు పెట్టుబడి పెట్టాలనుకుంటోంది?**

- ★ అమెరికా ప్రస్తుతం తీవ్ర వాతావరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇందులో వడగాలులు, కార్చిచ్చులు, తుఫానులు, వరదలు, హరికేన్‌లు గత కొన్ని సంవత్సరాల నుంచి తరచుగా సంభవిస్తున్నాయి.
- ★ భారీ వర్షాల కారణంగా కెంటకీలో కొనసాగుతున్న భారీ వరదలు మరియు కాలిఫోర్నియాలో చెలరేగిన కార్చిచ్చుల వలన ఆ దేశంలో ఆందోళనలు చెలరేగాయి.
- ★ అదనంగా, అధ్యక్షుడు జో బిడెన్ కొన్ని వాతావరణ నిబంధనలను విధించారు. ఆయన అధికారంలోకి వచ్చినప్పటి నుండి వాతావరణ చర్యలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. 2030 నాటికి ఉద్గారాలను 2005 స్థాయిల కంటే 50-52% తగ్గించాలనే కొత్త ప్రతిష్ఠాత్మక లక్ష్యానికి కట్టుబడి, చమురు మరియు గ్యాస్ పరిశ్రమ నుండి మీథేన్ ఉద్గారాలను అరికట్టడానికి కొత్త మీథేన్ ఒప్పందంపై 2021లో ఆయన సంతకం చేశారు.
- ★ వాతావరణాన్ని పరిరక్షించే ఉద్దేశ్యంతో బిల్డ్ బ్యాక్ బెటర్ ప్రణాళికను బైడెన్ ప్రవేశపెట్టారు.

**రిపబ్లికన్లు బిల్లును ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?**

- ★ ఈ చట్టం రిపబ్లికన్ల నుండి మాత్రమే కాకుండా కొందరు డెమొక్రాట్ల నుంచి, శిలాజ ఇంధన మద్దతుదారులు నుండి కూడా విమర్శలను ఎదుర్కొంది.
- ★ ఈ బిల్లు ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంలో విఫలమైందని పేర్కొంటూ.. రిపబ్లికన్లు ఈ బిల్లులో అనేక సవరణలను ప్రతిపాదించారు. అయితే, సెనేటర్ జాన్ థూన్ ప్రవేశపెట్టిన, కనీస కార్పొరేట్ పన్ను నుంచి కొన్ని వ్యాపారాల మినహాయింపు సవరణ మినహా మిగిలిన సవరణలన్నీ వీగిపోయాయి.
- ★ శిలాజ ఇంధన మద్దతుదారులు తమ ఆదాయం కోసం శిలాజ ఇంధన పరిశ్రమపై ఆధారపడిన వర్గాలను పరిగణనలోకి తీసుకోనందున బిల్లును విమర్శిస్తున్నారు.
- ★ గ్లోబల్ వార్మింగ్‌కు కారణమైన చమురు మరియు గ్యాస్ డ్రిల్లింగ్‌కు భూమిని లీజుకు ఇస్తున్నందున వాతావరణ ఉద్యమకారులు ఈ బిల్లును విమర్శిస్తున్నారు.

**అమెరికా వాతావరణ లక్ష్యాలను సాధించడంలో బిల్లు ఎలా సహాయపడుతుంది?**

- ★ అమెరికా చరిత్రలోనే వాతావరణ సంక్షోభాన్ని నివారించడానికి అమెరికా తీసుకొచ్చిన అత్యధిక పెట్టుబడి ప్రణాళిక ఇది. 2030 నాటికి కర్బన ఉద్గారాలను 2005 నాటితో పోలిస్తే.. 50-52% తగ్గించాలన్న లక్ష్యాన్ని సాధించానికి ఇది చాలా కీలకం.
- ★ రోడియం గ్రూప్ అంచనా ప్రకారం, ఈ బిల్లులోని పెట్టుబడులు 2030 నాటికి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను 31 నుండి 44% వరకు తగ్గించగలవు.
- ★ సౌరశక్తి ఉత్పత్తిలో చైనా అగ్రగామిగా ఉన్నందున పునరుత్పాదక ఇంధన పరంగా చైనాతో అమెరికా పోటీ పడేందుకు ఈ బిల్లు సహాయపడటమే కాకుండా, దేశీయ ఉద్యోగాలను కూడా సృష్టిస్తుంది.
- ★ ప్రపంచవ్యాప్తంగా గ్రీన్‌హౌస్ వాయువులను అత్యధికంగా విడుదల చేసే దేశాలలో అమెరికా ఒకటి కాబట్టి, ఈ బిల్లు ప్రపంచ వాతావరణ మార్పులను అరికట్టడంలో కీలకమైన చర్యగా భావించవచ్చు.
- ★ అయితే, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులను అరికట్టడానికి అవసరమైన ప్రపంచ పర్యావరణ నిధులను అందించడంలో ఈ బిల్లు విఫలమైంది. ప్రతిష్ఠాత్మక పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 2 పేర్కొన్న విధంగా.. ప్రపంచ ఉష్ణోగ్రతలను 2 సెల్సియస్ డిగ్రీలు తగ్గించడానికి అవసరమైన చర్యల్లో ఇది తొలి అడుగు మాత్రమే.

★ వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఈ బిల్లు సరిపోనప్పటికీ, గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో ఇతర ప్రపంచ దేశాలు ఇటువంటి చారిత్రాత్మక కార్యక్రమాలు మరిన్ని చేపట్టడానికి ఇది ప్రేరేపించవచ్చు.

**ఇలాంటి వాతావరణ ప్యాకేజీలను ఇతర దేశాలు ప్రకటించాయా?**

★ మే 2022లో, జపాన్ తన 'ఇన్వెస్ట్ ఇన్ కిసిడా' ప్లాన్‌ను ప్రకటించింది. ఇది జపాన్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి 1.1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడిని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళికలో భాగంగా, 2030 నాటికి హరిత ఇంధనానికి మారాలని మరియు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలలో 46% తగ్గింపును సాధించాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది.

★ జూన్ 2021లో, 2030 నాటికి ఉద్గారాలను 55% తగ్గించడానికి ఇదే విధమైన 'ఫిట్ ఫర్ 55' ప్రణాళికను యూరోపియన్ యూనియన్ ప్రతిపాదించింది.

★ ప్రపంచంలో అధిక ఉద్గారాలకు కారణమైన అమెరికా మరియు ఈయూలు కర్బన ఉద్గారాలను తగ్గించడంలో ప్రముఖ పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది.

## ఇరాన్ అణు ఒప్పందం

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, జాయింట్ కాంప్రెహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (జేసీపీఓఏ)గా పిలిచే 2015 నాటి అణు ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి వియన్నాలో ఇరాన్ యొక్క అణు కార్యక్రమంపై తాజాగా చర్చలు జరిగాయి. ఇరాన్ సహా వివిధ దేశాల అధికారులు మార్చి 2022 తర్వాత మొదటిసారిగా సమావేశమయ్యారు.

**ఇరాన్ అణు ఒప్పందం**

★ జేసీపీఓఏ అనేది ఇరాన్ మరియు పీ - 5+1 (చైనా, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా, యూకే, యూఎస్)ల మధ్య 2015లో కుదిరిన ఒప్పందం. ఈ అణు ఒప్పందాన్ని ఐరాస భద్రత మండలి ఆమోదించింది. (కౌన్సిల్ రిజల్యూషన్ నంబర్ 2231).

★ డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడైన తరువాత ఈ ఒప్పందాన్ని భయంకర మరియు ఏకపక్ష ఒప్పందమని పేర్కొంటూ ఈ ఒప్పందం నుండి అమెరికా వైదొలిగింది.

**2015 ఇరాన్ అణు ఒప్పందం**

★ **లక్ష్యం:** అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) పర్యవేక్షణలో అణు ఇంధన పరిశ్రమనుశాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించడం మరియు అణుబాంబుల తయారీని నిరోధించడం.

**జేసీపీఓఏ - అమలు ప్రణాళిక:**

★ **2015:** జూలై 14న, ఇరాన్ మరియు పీ- 5+1 దేశాలు సంతకాలు చేశాయి.

★ **2016:** ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షల ఎత్తివేత ప్రారంభం.

★ **2020:** ఇరాన్‌పై ఆయుధ నిషేధం తొలగింపు.

★ **2023:** ఇరాన్‌కు చెందిన బాలిస్టిక్ క్షిపణుల విడి భాగాలపై నిషేధం తొలగింపు.

★ **2025:** అణు సెంట్రిఫ్యూజ్‌ల సంఖ్యపై ఉన్న పరిమితి ఎత్తివేత. సున్నితమైన అణు పదార్థాల సేకరణపై ఉన్న నియంత్రణల తొలగింపు.

★ **2030:** ఆంక్షల సంపూర్ణ తొలగింపు

శుద్ధి చేసిన యురేనియం నిల్వలపై పరిమితి తొలగింపు.

సైనికీకరణతో ముడిపడి ఉన్న కార్యకలాపాలపై నిషేధం తొలగింపు.

భార జల రియాక్టర్ల అభివృద్ధిపై నిషేధం తొలగింపు.

★ **2040:** ఐఏఈఏ ద్వారా అదనపు తనిఖీల నుంచి విముక్తి.

★ అయితే, మే 8, 2018న అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒప్పందం నుండి వైదొలగడంతో.. ఇరాన్‌పై మళ్లీ ఆర్థిక ఆంక్షలను విధించారు.

**జేసీపీఓఏ నియమనిబంధనలు:**

★ **యురేనియం శుద్ధీకరణను పరిమితం చేయడం:** 2015లో 20,000 సెంట్రిఫ్యూజ్‌ల సంఖ్యను 2026 నాటికి 5,060కు తగ్గించడానికి ఇరాన్ అంగీకరించింది.

★ **అణుబాంబు తయారీపై నిషేధం:** అణు బాంబు అభివృద్ధికి దోహదపడే పరిశోధన మరియు అభివృద్ధితో

సహా కార్యకలాపాలలో పాల్గనబోమని ఇరాన్ ప్రకటించింది.

★ **ప్లూటోనియం ఇంధన నిల్వలను పరిమితం చేయడం:** ఆయుధ గ్రేడ్ ప్లుటోనియంను ఉత్పత్తి చేయకుండా ఇరాన్ తన అరక్ రియాక్టర్ సామర్థ్యాన్ని తగ్గించింది.

★ **ఐఏఈఏ తనిఖీలు:** ఇరాన్ ఐఏఈఏ భద్రతా ఒప్పందానికి అదనపు ప్రోటోకాల్‌ను అమలు చేయడానికి అంగీకరించింది. దీని ద్వారా ఐఏఈఏ ఎప్పుడైనా ఇరాన్ దేశంలో ఎక్కడైనా తనిఖీలు నిర్వహించే అధికారాన్ని పొందింది.

★ **ఇరాన్‌పై ఆంక్షల ఎత్తివేత:** ఇరాన్‌కు చెందిన దాదాపు 100 బిలియన్ డాలర్ల విదేశీ ఆస్తులను వినియోగించుకోవడానికి అవకాశం లభించింది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు అమ్మకాలను తిరిగి ప్రారంభించగలగడమే కాకుండా.. ప్రపంచ వాణిజ్యంలో భాగం కావడానికి ఇది దోహద పడింది.

## జేసీపీఓఏ ప్రాముఖ్యత:

★ **ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలపరచడం:** ఆర్థికవృద్ధికి ప్రతిబంధకంగా ఉన్న వివిధ ఆంక్షల నుంచి ఉపశమనం పొందిన ఇరాన్.. ప్రతిగా, యురేనియం శుద్ధీకరణను నిలిపివేయడం మరియు దాని అణు కేంద్రాలలో పారదర్శకతను పాటించాలనే షరతులకు లోబడి ఉంటుంది.

★ **ఇరాన్ అణ్వాయుధాలను తయారు చేయకుండా నిరోధించడం:** అమెరికా, ఇజ్రాయెల్ మరియు సౌదీ అరేబియా దేశాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా చూడటమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్నాయి.

★ **ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సుసంపన్నం చేయడం:** అనేక యూరోపియన్ దేశాలు ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలను కలిగి ఉన్నాయి. దక్షిణాసియా దేశాలు మరియు పశ్చిమాసియా దేశాలు ఇరాన్ నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్నాయి. దీని వలన ప్రాంతీయ మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది.

★ **ప్రాంతీయ స్థిరత్వం:** ఇది ఇరాన్ యొక్క అణ్వాయుధ కార్యక్రమం పునరుద్ధరణను నిరోధించడంతోపాటు.. ఇరాన్, ఇజ్రాయెల్ మరియు సౌదీ అరేబియాల మధ్య ప్రాంతీయ ప్రత్యర్థుల మధ్య ప్రత్యక్ష యుద్ధ అవకాశాలను తగ్గిస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

★ **భౌగోళిక రాజకీయ సమతుల్యతను పాటించడం:** ఒప్పందం నుండి అమెరికా నిష్క్రమణ తరువాత రష్యా మరియు చైనా వంటి ఇతర దేశాలతో ఇరాన్‌కు మెరుగైన సంబంధాలు ఏర్పడ్డాయి. ఉదాహరణకు, 2019 లో, రష్యా, ఇరాన్ మరియు చైనా గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో సంయుక్త నావికాదళ విన్యాసాలు నిర్వహించాయి.

## ఒప్పందం నుండి అమెరికా వైదొలగడానికి కారణాలు:

★ **ట్రంప్ ఎన్నికల వాగ్దానం:** 2015 అణు ఒప్పందం నుండి వైదొలగి అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఎన్నికల ప్రచార హామీని నెరవేర్చారు.

★ **పరిమితమైన ఒప్పందం:** ఇది మధ్యంతర ప్రణాళిక మాత్రమేననీ, ఇరాన్ యొక్క అణ్వాయుధ రహిత ఆయుధాలు మరియు క్షిపణి కార్యకలాపాలను ఈ ఒప్పందంలో చేర్చలేదని విమర్శకుల వాదన.

★ **అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలు:** ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఇజ్రాయెల్‌తో అమెరికా మైత్రి, ఈ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడానికి ప్రధాన కారణం.

★ **అమెరికా అంతర్గత రాజకీయాలు:** ఈ ఒప్పందం అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా యొక్క గొప్ప విదేశాంగ విధాన విజయంగా విమర్శకులు గుర్తించారు. పదవిలో ఉన్న మొదటి సంవత్సరంలోనే ఒబామా కాలంలో వచ్చిన చాలా చట్టాలు మరియు విధానాలను ట్రంప్ రద్దు చేశారు.

## జేసీపీఓఏతో ముడిపడిన సమస్యలు

★ **ప్రాంతీయ ఉద్రిక్తతలు :** ఇరాన్, సౌదీ అరేబియా మధ్య ప్రాంతీయ ప్రచ్ఛన్న యుద్ధం: ఇరాన్‌కు వ్యతిరేకంగా పనిచేయడానికి మధ్య ఆసియాలో అమెరికాకి కీలక దేశంగా ఉన్న సౌదీ అరేబియాతో తన సంబంధాన్ని

బలోపేతం చేసుకోవడానికి, రెండు ప్రాంతీయ ప్రాంతీయ ప్రత్యర్థుల మధ్య శాంతిని కొనసాగించడం అమెరికాకు అతిపెద్ద సవాలు.

**భౌగోళిక రాజకీయాల్లో అమెరికా పాత్ర:**

★ అస్థిరమైన అమెరికా విధానం: ఇరాన్ ఈ ఒప్పందానికి కట్టుబడి ఉన్నప్పటికీ, అమెరికా ఏకపక్షంగా వైదొలిగి, ఇరాన్‌పై అన్ని ఆంక్షలను తిరిగి విధించింది.

★ ప్రశ్నార్థకమైన విశ్వసనీయత: అమెరికా ఏకపక్ష నిష్క్రమణ, ఒప్పందంలోని ఇతర సభ్యుల మధ్య విశ్వాసనీయతను సవాలు చేసింది.

**ఇరాన్ ప్రతిఘటన:**

★ **'పటిష్ఠ ప్రతిఘటన' విధానం:** 2018లో యుఎస్ ఈ ఒప్పందం నుండి వైదొలిగి, ఎత్తివేసిన ఆంక్షలను తిరిగి విధించినప్పుడు కలిగిన బిలియన్ల డాలర్ల ఆర్థిక నష్టాలను యుఎస్ చెల్లించాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది.

★ **ఇరాన్ ఉల్లంఘనలు:** యురేనియం నిల్వలపై అంతర్జాతీయ పరిమితులకు తాము కట్టుబడి ఉండబోమని ఇరాన్ 2019లో ప్రకటించింది.

★ అమెరికా నిష్క్రమణ తరువాత యురేనియం నిల్వలపై పరిమితులను ఇరాన్ ఉల్లంఘిస్తోంది. ఒప్పందం ద్వారా నిర్ణయించిన పరిమితి కంటే.. యురేనియం నిల్వలు 8 రెట్లు ఎక్కువగా ఉన్నాయని ఐఏఈఏ గుర్తించింది.

**విధాన సమస్యలు**

★ **అసంపూర్ణ విధానాలు:** అమెరికా మరియు దాని మిత్ర దేశాల విధానాలతో ఇరాన్ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

★ **తాత్కాలిక ఒప్పందం:** ఒప్పందం యొక్క సన్‌సెట్ నిబంధన దీనిని 2026 వరకు పరిమితం చేస్తుంది. ఆ తర్వాత సెంట్రిఫ్యూజ్ పరిమితులు మరియు ఇరాన్ యురేనియం నిల్వలపై పరిమితులు మొత్తం ఎత్తివేయబడతాయి.

★ **ఇరాన్ యొక్క బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమం ఒప్పందంలో లేకపోవడం:** ఇరాన్ యొక్క బాలిస్టిక్ క్షిపణి ప్రోగ్రామ్‌ను పరిగణనలోకి తీసుకోవడంలో ఒప్పందం విఫలమైంది. ఇది ఇజ్రాయెల్ మరియు సౌదీ అరేబియాకు ఆందోళన కలిగిస్తుంది.

**భారతదేశానికి ఒప్పందం యొక్క ప్రాముఖ్యత**

★ **ప్రాంతీయ అనుసంధానానికి ఊతం:** ఇరాన్‌పై ఆంక్షలను తొలగించడం వల్ల చాబహార్ పోర్టు, బందర్ అబ్బాస్ పోర్ట్ మరియు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను భారత్ యథావిధిగా చేపట్టవచ్చు. ఇది పాకిస్తాన్‌లోని గ్వాదర్ పోర్ట్‌లో చైనాను ఎదుర్కోవడానికి కీలకమైనది.

★ **అంతర్జాతీయ అనుసంధానానికి ప్రోత్సాహం:** చాబహార్‌తో పాటు, ఇరాన్ మీదుగా నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ నార్త్–సౌత్ ట్రాన్సిట్ కారిడార్ (ఐఎన్ఎస్‌టీసీ)పై భారతదేశపు ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయి.

★ **ఇంధన భద్రత:** కాట్సా ఆంక్షల కారణంగా ఇరాన్ నుంచి చమురు దిగుమతులను భారత్ నిలిపివేసింది. యుఎస్ మరియు ఇరాన్ మధ్య సంబంధాల పునరుద్ధరణ వలన ఇరాన్ చమురును చౌకగా కొనుగోలు చేయడంతోపాటు ఇంధన భద్రతను సాధించడానికి భారత్‌కు అవకాశం ఉంటుంది.

★ విదేశాంగ విధానానికి సంబంధించి, ఇరాన్‌తో అణు ఒప్పందంలో మళ్లీ చేరతామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హామీ ఇచ్చారు. అయితే, ఈ ఒప్పంద పునరుద్ధరణ చాలా సవాళ్లతో కూడుకొని ఉంది. ఈ నేపథ్యంలో సభ్యదేశాల మధ్య శాంతి వెల్లివిరిసేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

## చైనా డెట్ ట్రాప్ డిప్లొమసీ

**డెట్ ట్రాప్ డిప్లొమసీ (రుణ ఉచ్చు దౌత్యం)**

★ డెట్ ట్రాప్ దౌత్యం అనేది దేశాలు తిరిగి చెల్లించలేని విధంగా చాలా కష్టతరమైన నిబంధనలపై ప్రాజెక్ట్‌లకు రుణాలను అందించడాన్ని సూచిస్తుంది. తద్వారా చిన్న దేశాలు రుణాలు తిరిగి చెల్లించలేకపోతాయి. చివరికి రాజకీయ లేదా ఆర్థిక రాయితీలకు అంగీకరించేలా

ఈ డెట్ ట్రాప్ దౌత్యం వారిని బలవంతం చేస్తుంది. ఈ పదాన్ని భారతీయ విద్యావేత్త బ్రహ్మ చెల్లానీ 2017 ప్రారంభంలో తొలసారి వివరించారు.

**ఈ దౌత్యం వెనుక లక్ష్యాలు:**

★ బెల్ఫర్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఇంటర్నేషనల్ అఫైర్స్, హార్వర్డ్ యూనివర్సిటీ 2018 ప్రకారం..

★ ముత్యాలసరాల వ్యూహం (స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్): చైనాకు భౌగోళిక సవాలుగా ఉన్న 'మలక్కా సంశయాన్ని'ను ఎదుర్కొనడానికి వ్యూహాత్మకంగా దక్షిణాసియాలోని పోర్టులను చేజిక్కించుకొంటోంది.

★ అమెరికాను ఎదుర్కోవడం: దక్షిణ చైనా సముద్రంలో అమెరికా నేతృత్వంలోని ప్రాంతీయ కూటమిని విచ్ఛిన్నం చేయడం.

★ సెకెండ్ ఐలాండ్ చైన్: చైనా పీపుల్స్ లిబరేషన్ నేవీ 'సెకండ్ ఐలాండ్ చైన్' వ్యూహం ద్వారా దక్షిణ చైనా సముద్రంలో కృత్రిమంగా దీవులను సృష్టిస్తోంది.

**డెట్ ట్రాప్ డిప్లొమసీలో భాగంగా చైనా చేపట్టిన పద్ధతులు:**

★ వాణిజ్య ఒప్పందాల ముసుగులో వ్యూహాత్మక లక్ష్యాలు: శ్రీలంకలోని హంబన్‌తోతా పోర్టును రుణ నిబంధనలను సడలించకుండా చైనా ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీకి 99 సంవత్సరాలపాటు లీజుకు ఇచ్చారు.

★ అలాగే, వాణిజ్యపరమైన ఒప్పందాలకు భిన్నంగా ఇంటెలిజెన్స్ మరియు వ్యూహాత్మక ప్రయోజనాలు ఈ ఒప్పందాల్లో అంతర్లీనంగా ఉన్నాయని న్యూయార్క్ టైమ్స్ పరిశోధన పత్రం వెల్లడించింది.

**ద్వైపాక్షిక ఒప్పందాలలో సందేహాస్పద నిబంధనలు:**

★ బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ యొక్క ప్రకటిత విధానాలు ఒప్పందంలోని నియమాలు పోలిక లేకుండా ఉన్నాయి.

★ ఉదాహరణకు ఒక రహదారి నిర్మించడానికి 800 మిలియన్ యూరోల రుణ ఒప్పందాన్ని చైనాతో మోంటెనెగ్రో కుదుర్చుకుంది. అయితే, రుణాలను చెల్లించడంలో మోంటెనెగ్రో విఫలమైతే.. ఆ దేశానికి చెందిన భూమి చైనా హస్తగతం అయ్యేలా ఒప్పందంలో నిబంధనలను చైనా రూపొందించింది. ప్రస్తుతం, మోంటెనెగ్రిన్ రుణం దాని జీడీపీలో 65.9 శాతంగా ఉంది. మరియు చైనా నుంచి తీసుకున్న రుణాలు జీడీపీలో 25 శాతంగా ఉన్నాయి.

★ సరైన మార్గదర్శక విధానాలు లేకపోవడం: అంతర్జాతీయ ద్రవ్యనిధి లేదా ప్రపంచ బ్యాంకు నిర్దేశించిన మార్గదర్శకాలకు భిన్నంగా చైనా ప్రతి దేశంతోనూ ప్రత్యేకంగా రుణ ఒప్పందాలను కుదుర్చుకొంటోంది.

★ **రుణ మంజూరులో అస్పష్టత:** చైనా రుణ పద్ధతులు పారదర్శకత మరియు ఒక నిర్దిష్ట నియమనిబంధనలకు లోబడి ఉండకుండా.. అంతర్జాతీయ ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నాయి.

★ **సహజ వనరుల కోసం నగదు ఇవ్వజూపడం (రెంటియర్ మోడల్ డెవలప్‌మెంట్):** రుణాల రీషెడ్యూల్‌కు బదులుగా సైనికపరమైన వ్యూహాత్మక ఆస్తులను, ప్రాథమిక వనరులను చైనా చేజిక్కించుకొంటోంది.

★ ఉదాహరణకు చైనా తన మొదటి సైనిక స్థావరాన్ని జిబౌటీలో నిర్మించింది. అలాగే అంగోలా ముడి చమురు రూపంలో చైనా బకాయిలను తిరిగి చెల్లిస్తోంది.

★ **అధిక వడ్డీ రేట్లు:** చైనా రుణ నిబంధనలు మరియు అధిక వడ్డీ రేట్లు కూడా డెట్ ట్రాప్ దౌత్యాన్ని సూచిస్తాయి.

★ **లాభసాటి కాని ప్రాజెక్టులు:** చైనా తరచూ ఆర్థికంగా లాభసాటి కాని ప్రాజెక్టులకు నిధులు సమకూరుస్తున్నందున ఆ ప్రాజెక్టులు నిరుపయోగంగా మారి రుణ చెల్లింపులు కష్టతరమవుతోంది.

★ ఉదాహరణకు, హంబన్‌టోటా పోర్ట్, మట్టల విమానాశ్రయం నిర్మాణం కోసం శ్రీలంక విపరీతంగా రుణాలు తీసుకోవడం ఆ దేశం ఆర్థిక దయనీయ స్థితికి ఒక కారణం.

**చైనా డెట్ ట్రాప్ దౌత్యం - సమస్యలు:**

**భారత్:**

★ **ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబి) పై నియంత్రణ:** ఏఐఐబి నుంచి భారత్ రుణాలను

పొందుతోంది. అయితే, ఇందులో చైనా అధిక వాటాదారుగా ఉన్నందున కీలక నిర్ణయాలపై వీటో అధికారాన్ని ఆ దేశం కలిగి ఉంది.

★ **భారతీయ మార్కెట్‌లోకి ప్రవేశం:** భారత్‌కు ఇచ్చిన రుణాలు చైనా సంస్థలు భారతీయ ఇన్‌ఫ్రా మార్కెట్‌లోకి ప్రవేశించడానికి మార్గం సుగమం చేస్తాయి.

★ **పొరుగు దేశాలు:** భారతదేశం యొక్క చాలా పొరుగు దేశాలు ఒన్ బెల్ట్ ఒన్ రోడ్ ఇనిషియేటివ్‌లో భాగమయ్యాయి. తద్వారా ఆ దేశాల్లో భారత పరపతి ప్రమాదంలో పడింది.

### చైనా

★ రుణాలను వ్యూహాత్మక అవసరాలకు వాడుకోవడం: విదేశాలలో తన ఆర్థిక, రాజకీయ, సైనిక ప్రయోజనాలకు రుణాలను అనుకూలంగా మలుచుకొంటోంది.

### అప్పుల ఊబిలో కూరుకుపోతున్న దేశాలు

★ **గోప్యత:** కొన్ని ఒప్పందాలు గోప్యత నిబంధనలను కలిగి ఉండటం వలన రుణం తీసుకున్న దేశం రుణ ఉనికిని కూడా గోప్యంగా ఉంచడానికి కారణమవుతోంది. తద్వారా ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే ప్రాథమిక సూత్రానికి ఇది వ్యతిరేకం.

★ **చైనాపై ఆధారపడటం:** చైనా నుంచి రుణం తీసుకున్న తరువాత ఆ రుణాన్ని తీర్చడానికి ఏ ఇతర అంతర్జాతీయ సంస్థా కలుగజేసుకొనే అవకాశం లేకుండా చైనా కఠిన నిబంధనలను విధిస్తోంది. అందువలన రుణం తీసుకున్న దేశం పూర్తిగా చైనాపై ఆధారపడాల్సి వస్తోంది.

★ **ఆర్థిక భాగస్వామిగా మారిపోవడం:** ఒక పెద్ద ఆర్థిక వ్యవస్థతో భాగస్వామి కావడం వలన చిన్నదేశాలు చైనా విధానాలను అనుసరించి తీరాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

### ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సవాలు:

★ **బహుపాక్షిక సహకారానికి విఘాతం:** రుణాలు లేదా ఆర్థిక సంక్షోభాల సందర్భాల్లో బహుపాక్షిక సహకారానికి ఇది సవాలుగా మారవచ్చు. ఎందుకంటే చైనా అనుసరిస్తున్న విధానాలు బహుపాక్షిక విధానాలకు, దీర్ఘకాలంగా ఉన్న పద్ధతులకు, అంతర్జాతీయ సంస్థాగత విధానాలకు విరుద్ధంగా ఉన్నాయి.

### భవిష్యత్ కార్యచరణ:

★ వాషింగ్టన్‌లోని మేధోమథన సంస్థ అయిన సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ప్రకారం.. ప్రపంచ బ్యాంకు మరియు ఇతర అంతర్జాతీయ బ్యాంకులు బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో భాగస్వామిగా ఉండి అందులోని రుణ ప్రమాణాలను అంతర్జాతీయ విధానాలకు అనుగుణంగా నిర్దేశించాల్సిన అవసరం ఉంది.

## ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సి)

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ అక్టోబరులో ఢిల్లీ మరియు ముంబైలలో ఉగ్రవాదంపై ప్రత్యేక సమావేశాలకు చైనా, రష్యా మరియు అమెరికా సహా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని మొత్తం 15 దేశాల దౌత్యవేత్తలు, అధికారులకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.

★ యుఎన్ఎస్‌సిలో సభ్యదేశంగా 2022 సంవత్సరానికిగానూ భారత్ అధ్యక్షత వహిస్తున్న ఉగ్రవాద వ్యతిరేక కమిటీ (కౌంటర్-టెర్రరిజం కమిటీ – (సిటిసి)) సమావేశంలో ఉగ్రవాదానికి నిధులు, సైబర్ సెక్యూరిటీ, డ్రోన్‌ల దుర్వినియోగం వంటి సవాళ్లపై భారత్ ప్రధానంగా చర్చించనుంది.

### యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్:

★ యూఎన్ఎస్‌సి 1945లో యూఎన్ చార్టర్ ద్వారా స్థాపించబడింది.

★ ఇది ఐక్యరాజ్యసమితిలోని ఆరు ప్రధానాంగాల్లో ఒకటి.

★ అంతర్జాతీయ శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేయడం దీని ప్రాథమిక బాధ్యత.

★ అంతేకాకుండా సమితి యొక్క ప్రధాన నిర్ణయాధికార సంస్థ.

Krishna Pradeep's 21st Century IAS

★ సభ్య దేశాలపై చట్టబద్ధంగా కట్టుబడి ఉండే బాధ్యతలను విధించే అధికారాన్ని కలిగి ఉంది.

**యూఎన్ఎస్‌సి విధులు మరియు అధికారాలు**

★ **శాంతి భద్రతలు:** ఐక్యరాజ్యసమితి సూత్రాలు మరియు ప్రయోజనాలకు అనుగుణంగా అంతర్జాతీయ శాంతి భద్రతలను పరిరక్షించడం.

**అంతర్జాతీయ వివాదాలకు సంబంధించి:**

★ అంతర్జాతీయ ఘర్షణకు దారితీసే ఏదైనా వివాదం లేదా పరిస్థితిని సమీక్షించడం.

★ అటువంటి వివాదాలను పరిష్కరించడానికి నిబంధనలు మరియు పద్ధతులను సిఫారసు చేయడం.

★ మధ్యవర్తిత్వం వహించడం, ప్రత్యేక దూతలను నియమించడం, ఐరాస మిషన్‌ను పంపడం లేదా వివాదాన్ని పరిష్కరించమని యూఎన్ సెక్రటరీ జనరల్‌ను అభ్యర్థించడం ద్వారా దేశాల మధ్య శాంతి స్థాపనకు కృషి చేయడం.

★ మిషన్ ఆదేశాలను పొడిగించడానికి, సవరించడానికి లేదా ముగించడానికి కూడా దీనికి అధికారం ఉ ంటుంది.

**దుందుడుకు చర్యల నివారణ:**

★ **దురాక్రమణ చర్యలు:** దేశాల దురాక్రమణ చర్యలను నిరోధించడానికి తగిన సిఫారసులు చేయడం, దురాక్రమణ చేసిన దేశాలపై సైనిక చర్యలకు దిగడం.

★ **ఆంక్షల విధింపు:** దుందుడుకు చర్యలను నిరోధించడానికి లేదా ఆపడానికి ఆర్థిక ఆంక్షలు మరియు ఇతర చర్యలను సభ్య దేశాలకు సిఫారసు చేయడం.

★ **సభ్యత్వం:** కొత్త సభ్యుల ప్రవేశాన్ని సిఫార్సు చేయడం.

★ **ట్రస్టీషిప్ ఫంక్షన్:** "వ్యూహాత్మక ప్రాంతాలలో" ఐక్యరాజ్యసమితి యొక్క ట్రస్టీషిప్ విధులను అమలు చేయడం.

**నియామకాలు:**

★ **సెక్రటరీ జనరల్:** సెక్రటరీ జనరల్ నియామకాన్ని జనరల్ అసెంబ్లీకి సిఫార్సు చేయడం.

★ **అంతర్జాతీయ న్యాయస్థానానికి న్యాయమూర్తుల నియామకం:** యూఎన్ అసెంబ్లీతో కలిసి అంతర్జాతీయ న్యాయస్థానానికి న్యాయమూర్తులను ఎన్నుకోవడం.

★ **శాంతి మిషన్లు:** సెక్రటరీ జనరల్ మరియు కౌన్సిల్ సమావేశాల నుంచి నివేదికల ద్వారా ఐరాస శాంతి కార్యకలాపాల పనిని యూఎన్ఎస్‌సి పర్యవేక్షిస్తుంది. సభ్య దేశాలు అమలు చేయాల్సిన ఈ కార్యకలాపాలకు సంబంధించి యూఎన్ఎస్‌సి మాత్రమే నిర్ణయాలు తీసుకోగలదు.

**యూఎన్ఎస్‌సి - సవాళ్లు:**

**శాశ్వత సభ్యత్వం – నిబంధనలు:**

★ **అధికారాల కేంద్రీకరణ:** ఐక్యరాజ్యసమితిలోని 193 మంది సభ్యులలో, కేవలం 5 మంది సభ్యులు మాత్రమే శాశ్వత సభ్యత్వాన్ని కలిగి ఉన్నారు.

★ **రెండో ప్రపంచ యుద్ధ నాటి సంస్థ:** యూఎన్ఎస్‌సి సభ్యత్వం మరియు అది ఆచరించే పద్ధతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేవు. 1945 తరువాత భౌగోళిక రాజకీయాలు మారినప్పటికీ.. ఆనాటి యుద్ధ విజేతలు తమకు తాము శాశ్వత వీటో అధికారాలను దఖలు పరుచుకొని కొత్త సభ్యుల ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారు.

★ **కొత్త అధికార కేంద్రాల ఆవిర్భావం:** యూఎన్ఎస్‌సి ఏర్పడిన సమయంలో ఆనాటి ప్రపంచ శక్తులకు అపరిమిత అధికారాలు ఇవ్వబడ్డాయి. ముఖ్యమైన ఆర్థిక వ్యవస్థలుగా జి-4 కూటమి (భారతదేశం, బ్రెజిల్, జర్మనీ మరియు జపాన్), ఎదుగుతున్న మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దేశాలు ఈ విధానాల్లో మార్పును కోరుతున్నాయి.

★ **అపరిమిత అధికారాలు:** అంతర్జాతీయ ఆంక్షలను అమలు చేయడానికి సైనిక చర్యకు సహితం దిగడానికి యూఎన్ఎస్‌సి శాశ్వత సభ్య దేశాలకు అధికారం ఉంది.

★ **వీటో అధికారం:** మెజారిటీ సభ్యుల నిర్ణయాలకు వ్యతిరేకంగా నిర్ణయాలను వీగిపోయేలా చేసే అధికారం పి – 5 దేశాలకు మాత్రమే ఉంది.

★ **విరుద్ధ ప్రయోజనాలు:** కొన్ని శాశ్వత సభ్య దేశాల (అమెరికా, రష్యా, ఫ్రాన్స్) ఆయుధ వ్యాపారాలు ప్రపంచ శాంతికి ప్రధాన అవరోధంగా మారుతున్నాయి.

**ప్రాంతీయ ప్రాతినిధ్యంతో సమస్యలు:**

**భౌగోళిక ప్రాతినిధ్యం:**

★ **అధిక ప్రాతినిధ్యం:** 30 దేశాలతో కూడిన యూరోప్ కౌన్సిల్ 2 శాశ్వత స్థానాలను (ఫ్రాన్స్, యూకే) కలిగి ఉంది.

★ **తక్కువ ప్రాతినిధ్యం:** 2 సీట్లతో 50 దేశాలను కలిగి ఉన్న ఆసియా.. కేవలం 2 సీట్లను మాత్రమే కలిగి ఉంది. మరోవైపు, ఆఫ్రికా మరియు సౌత్ అమెరికా దేశాలకు యూఎన్ఎస్‌సీలో అసలు ప్రతినిధ్యమే లేదు.

★ **ఆర్థిక శక్తులు:** జపాన్, జర్మనీ, ఇండియా, బ్రెజిల్ మొదలైన ఆర్థిక శక్తులు శాశ్వత సభ్యులు కానందున మారిన ప్రపంచ పరిస్థితులను యూఎన్ఎస్సి ప్రతిబించడం లేదు.

**యూఎన్ఎస్సి పనితీరుపై విమర్శలు:**

★ **పారదర్శకత లేకపోవడం:** శాశ్వత సభ్యులు వ్యక్తిగతంగా సమావేశమై పూర్తి కౌన్సిల్‌కు తమ తీర్మానాలను అందజేస్తారు. ఇది కొన్నిసార్లు అస్పష్టతకు దారి తీస్తుంది.

★ **అంతర్-ప్రభుత్వ చర్చల విధానాలు:** ప్రభుత్వాల మధ్య అంతర్గత చర్చలను పర్యవేక్షించే అధ్యక్ష మరియు ఉపాధ్యక్ష ఎంపిక ప్రక్రియ అత్యంత సంక్లిష్టంగా ఉంది.

★ **శాంతి పరిరక్షక దళాలు:** పి-5లో ప్రాతినిధ్యం లేని దేశాల్లో శాంతి పరిరక్షక దళాలు చర్యలు చేపట్టినప్పటికీ.. వాటిని ఎక్కడికి పంపాలో నిర్ణయించే అధికారం పి-5 దేశాలకు మాత్రమే ఉంది. ఈ దళాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలు పెద్ద ఎత్తున ఆర్థిక మరియు రవాణా మద్దతునిస్తున్నప్పటికీ.. నిర్ణయాధికారం ఈ దేశాలకు లేదు.

**వీటో అధికారంతో సమస్యలు:**

★ ప్రపంచంపై కొన్ని దేశాల అజమాయిషీ రెండో ప్రపంచ యుద్ధ తరువాత అప్పటి శక్తిమంతమైన దేశాలకు వీటో అధికారం ఇప్పటికీ కొనసాగించడం 21 శతాబ్దపు విలువలైన ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం.

★ **విఫల సంస్థ:** పి-5 దేశాలు వీటో అధికారాన్ని పోటాపోటీగా వినియోగించడం వలన యూఎన్ఎస్సి ప్రాథమిక లక్ష్యం నెరవేరడం లేదు.

★ **సంస్కరణలకు అడ్డంకి:** యూఎన్ఎస్సిని సంస్కరించడానికి ఉన్న ప్రధాన అడ్డంకి పి-5 దేశాల వీటో అధికారమే.

★ **తాత్కాలిక సభ్యులకు అధికారాలు లేకపోవడం:** అంతర్జాతీయ ఆందోళనలకు సంబంధించి తాత్కాలిక సభ్య దేశాలకు తగిన నిర్ణయాధికారాలు లేకపోవడం.

**ఇతర సమస్యలు**

★ **సంక్షోభాలను ఎదుర్కోవడంలో వైఫల్యాలు:** సిరియా, గాజా మరియు ఇటీవలి ఉక్రెయిన్ సంక్షోభాలను పరిష్కరించడంలో యూఎన్ఎస్సి విఫలమైంది. పెరుగుతున్న ఉగ్రవాద ముప్పును తగిన విధంగా ఎదుర్కొనే పరిస్థితిలో కూడా లేదు.

★ **చట్టబద్ధత మరియు విశ్వసనీయతపై సవాళ్లు:** కౌన్సిల్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సంస్కరణలు, యూఎన్ఎస్సి సంకుచిత నాయకత్వం మరియు విశ్వసనీయత లోటును స్పష్టంగా ఎత్తి చూపుతున్నాయి.

**భవిష్యత్ కార్యాచరణ:**

★ మారిన పరిస్థితులకు అనుగుణంగా వివక్షాపూరిత నిబంధనలను సడలించి అందరిపై కొందరిపాలనకు ముగింపు పలకాలి. మధ్య ఆదాయ మరియు వెనుకబడిన దేశాలతో సహా అభివృద్ధి చెందిన దేశాల వాణిని ఎప్పటిలాగే భారత్ వినిపించడానికి కృషి చేయాలి.

## కార్గిల్ విజయ్ దివస్

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ కార్గిల్ విజయ్ దివస్ యొక్క 23 వార్షికోత్సవాన్ని జూలై 26 తేదీన నిర్వహించారు. ఆ రోజును కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు అంకితం చేశారు. కార్గిల్ యుద్ధం

1999 మే 3 నుంచి జూలై 26 మధ్య జమ్ము కశ్మీర్‌లోని కార్గిల్ జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి జరిగింది. దీనిలో భారత్ విజయం సాధించింది.

**నేపథ్యం:**

★ 1971 ఇండో-పాక్ యుద్ధం తరువాత అనేక సైనిక ఘర్షణలు భారత్, పాక్‌ల మధ్య చోటు చేసుకున్నాయి.

★ 1998లో రెండు దేశాలూ అణు పరీక్షలు నిర్వహించడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

**యుద్ధం ఎలా మొదలైంది:**

★ కశ్మీర్ సమస్యను శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవడానికి 1999లో భారత్ మరియు పాకిస్థాన్ దేశాలు లాహోర్ ఒప్పందం చేసుకున్నాయి. అయినప్పటికీ.. ఆపరేషన్ బదర్ పేరిటనియంత్రణ రేఖ వెంబడి భారత భూభాగంలోకి పాకిస్థాన్ సైనికులు చొరబడ్డారు.

★ కశ్మీర్, లద్దాఖ్‌లను వేరుచేయడం, సియాచిన్ నుంచి భారత బలగాలను ఉపసంహరించేలా చూడటం, తద్వారా కశ్మీర్ సమస్యను పరిష్కరించే వ్యూహంలో భాగంగా పాకిస్థాన్ ఈ చర్యలకు దిగింది.

★ పాక్ యొక్క 12 నార్తర్న్ లైట్ ఇన్‌ఫాంట్రీ, తీవ్రవాదుల వలే మారువేషంలో ఉన్న ఎలైట్ స్పెషల్ సర్వీసెస్ గ్రూప్‌లు నియంత్రణ రేఖ వెంబడి భారత్‌లోకి చొరబడ్డారు.

★ పాకిస్థాన్ దళాలు కొన్ని వారాల వ్యవధిలో 132 విభిన్న ప్రదేశాల్లో స్థావరాలను ఏర్పాటు చేసుకున్నాయి. చొరబాటును గుర్తించిన స్థానిక గొర్రెల కాపరులు భారత గస్తీ బృందాలకు సమాచారం అందించారు.

★ భారత ప్రభుత్వానికి దీని గురించి సమాచారం అందడంతో భారత భూభాగాన్ని ఆక్రమించిన చొరబాటు దారులను తిప్పికొట్టడానికి భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను చేపట్టింది.

★ భారత వైమానిక దళం ఆపరేషన్ 'సఫేద్ సాగర్'ను ప్రారంభించింది.

★ వైమానిక దళాలు పాకిస్థాన్ బలగాల సరఫరా మార్గాలను నాశనం చేశాయి. దాంతో వారికి అందాల్సిన ఇంధనాలు, ఆయుధాలు అందలేదు.

★ చొరబాట్ల గురించి పాకిస్థాన్ ప్రభుత్వానికి తెలియనప్పటికీ.. అప్పటి పాక్ ఆర్మీ చీఫ్ ఆదేశంతోనే చొరబాటు జరిగింది.

★ భారత నౌకాదళం వైపు నుంచి 'ఆపరేషన్ తల్వార్'లో భాగంగా పాకిస్థాన్ నౌకాశ్రయాలను దిగ్బందించి సరఫరా మార్గాలను అడ్డుకున్నారు.

★ జూలై 4న భారత బలగాలు 5307 మీటర్ల ఎత్తులో ఉన్న, వ్యూహాత్మకంగా ముఖ్యమైన టైగర్ కొండలను స్వాధీనం చేసుకోవడంతో ఈ యుద్ధం కీలక మలుపు తిరిగి భారత్ విజయానికి దారి తీసింది.

★ అప్పటి నుంచి ఏటా జూలై 26 తేదీని కార్గిల్ విజయ్ దివస్‌గా పాటిస్తున్నారు.

**భారత్ - పాక్ ప్రస్తుత సంబంధాలు:**

**ఆర్థిక సంబంధాలు:**

★ ద్వైపాక్షిక వాణిజ్యం 2021-22లో 514 మిలియన్ డాలర్లుగా ఉంది.

**వాణిజ్య సంబంధాలు:**

★ పుల్వామా ఘటన తరువాత పాకిస్థాన్‌కు ఉన్న మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాను భారత్ ఉపసంహరించుకుంది.

★ ఆర్టికల్ 370 నిర్వీర్యం చేయాలన్న నిర్ణయం తరువాత ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పాకిస్థాన్ నిలిపివేసింది.

★ పాకిస్థాన్ మొత్తం వాణిజ్యంలో భారత్ వాటా 3 శాతం.

★ అఫ్ఘన్, మధ్య ఆసియాలకు భారత్ వాణిజ్యాన్ని అడ్డుకొనేలా పాకిస్థాన్ తన భూభాగాన్ని భారత వాణిజ్యానికి మూసివేసింది.

**ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు:**

★ **చరిత్ర:** ఉమ్మడి చరిత్ర, భాష మరియు వంటకాల పరంగా రెండు దేశాల మధ్య చారిత్రక సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి.

★ **సాంస్కృతిక కట్టడాలు:** పుణ్యక్షేత్రాలను పరస్పరం సందర్శించుకోవడానికి ద్వైపాక్షిక విధానాలు ఉన్నాయి.

ఉదాహరణకు, హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా (ఢిల్లీ), గురుద్వారా శ్రీ నంకనా సాహిబ్ (రావల్పిండి), కర్తార్‌పూర్ కారిడార్ (సిక్కు తీర్థయాత్ర).

★ **తీర్థయాత్రలకు ప్రత్యేక విమానాలు:** సరిహద్దుకు ఇరువైపులా ఉన్న మతపరమైన ప్రదేశాలకు యాత్రికుల కోసం పరస్పర విమానాలను నడపాలన్న పాకిస్థాన్ ప్రతిపాదనకు భారత్ సానుకూల స్పందనను ఇచ్చింది.

## వ్యూహాత్మక సంబంధాలు

★ **కాల్పుల విరమణ ఒప్పందం 2021:** నియంత్రణ రేఖ మరియు అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి కాల్పుల విరమణ ఒప్పందాలను ఖచ్చితంగా పాటించేందుకు ఇరు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్‌లు ఒప్పందంపై సంతకం చేశారు.

★ సింధు జల ఒప్పందం అమలుపై ఇరు దేశాల అధికారులు చర్చలు ప్రారంభించారు.

## సవాళ్లు:

### భద్రతా ఆందోళనలు

★ **సీమాంతర ఉగ్రవాదం:** కాశ్మీరీ వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వడం మరియు లోయలో ఘర్షణలు సృష్టించే ఉగ్ర బృందాలకు శిక్షణ ఇవ్వడం.

★ **కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనలు:** నియంత్రణ రేఖ వెంబడి 2020లో 5130 సార్లు పాకిస్థాన్ కాల్పులకు పాల్పడింది. తద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది.

★ **ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం:** వివిధ ఉగ్రవాద సంబంధిత కేసుల్లో భారత్‌కు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న దావూద్ ఇబ్రహీం మరియు హాఫీజ్ సయీద్‌లను పాకిస్థాన్ రక్షిస్తోంది.

★ **ఖలిస్తాన్ అజెండా:** పంజాబ్‌లో వేర్పాటువాద ఉద్యమానికి నిధులు సమకూర్చడం మరియు ప్రోత్సహించడం.

★ **తాలిబాన్‌కు మద్దతు:** తాలిబాన్‌తో పాకిస్థాన్ మంచి సంబంధాలను కలిగి ఉండటం వలన అఫ్ఘన్ అభివృద్ధి విషయంలో భారత్ పాత్రను పరిమితం చేసే అవకాశం ఉంది.

★ **చైనా-పాకిస్తాన్ సంబంధాలు:** చైనా, పాకిస్థాన్‌లతో 'టు ఫ్రంట్ వార్' భారత రక్షణకు పెను సవాలు విసురుతోంది.

★ **మనీలాండరింగ్/హవాలా నెట్‌వర్క్ సమస్య:** భారత ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపేందుకు పాకిస్థాన్‌లో నకిలీ కరెన్సీని ఉత్పత్తి చేస్తున్నారు.

★ **ప్రాదేశిక వివాదాలు:** సియాచిన్ హిమానీనదం, కశ్మీర్, గిల్గిట్-బలుచిస్థాన్, సర్ క్రీక్ వివాదాలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగానే ఉన్నాయి.

## వ్యూహాత్మక సవాళ్ళు:

★ **చైనా - పాకిస్థాన్ ఆర్థిక నడవా:** భారత భూభాగమైన గిల్గిట్ - బలుచిస్థాన్ గుండా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వలన భారత ప్రాదేశిక సమగ్రత ప్రమాదంలో పడింది.

★ **గిల్గిట్-బలుచిస్థాన్:** జమ్ముకశ్మీర్‌లో భాగమైన దీనిని చౌరబాటు ద్వారా పాకిస్తాన్ ఆక్రమించుకుంది.

★ **అఫ్ఘనిస్తాన్ శాంతి తీర్మానం:** హక్కానీ నెట్‌వర్క్ వంటి ఉగ్రమూకలకు పాక్ సాయం చేయడం భారత భద్రతకు సవాలు విసురుతోంది.

★ **సన్నగిల్లిన దౌత్య సంబంధాలు:** భారత్-పాకిస్థాన్‌లు ఇరు దేశాల్లోని తమ దౌత్య సిబ్బందిని 50%మేర కుదించాయి.

## భారత్ - పాక్ సత్సంబంధాల వల్ల కలిగే ప్రయోజనాలు:

### ఆర్థిక

★ **అఫ్ఘనిస్తాన్ మరియు మధ్య ఆసియాతో అనుసంధానం:** ఇది అఫ్ఘనిస్తాన్ అభివృద్ధికి తోడ్పడటంతోపాటు మధ్య ఆసియాతో ఆర్థిక సంబంధాలు మెరుగుపడతాయి.

★ **వాణిజ్య అవకాశాలు:** రెండు దేశాల మధ్య 40 బిలియన్ డాలర్ల వాణిజ్య అవకాశాలు ఉన్నాయి. అయితే, ద్వైపాక్షిక సంబంధాలు సరిగా లేనందునే ఈ విషయంలో పురోగతి సాధించలేకున్నాయి.

★ **వర్తక ఖర్చులలో తగ్గుదల:** పాకిస్తాన్, దుబాయ్ / హాంకాంగ్ ద్వారా భారతీయ ఉత్పత్తులను ఎక్కువ ధరకు దిగుమతి చేసుకోవలసి వస్తోంది.

★ **సైనిక వ్యయంలో తగ్గుదల:** ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడితే.. భారత రక్షణ బడ్జెట్ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

భద్రత

★ **పరస్పర సహకారం:** గుజరాత్ భూకంపం (2001), పాకిస్తాన్ భూకంపం (2005) సమయంలో రెండు దేశాల పరస్పరం సహకరించుకున్నాయి.

★ **ఉమ్మడి అభివృద్ధి:** పాకిస్తాన్‌లో రాజకీయ స్థిరత్వం దక్షిణాసియా అభివృద్ధికి దోహద పడుతుంది.

★ **ఇంధన భద్రత:** సింధు నది మీదుగా వివిధ ఉమ్మడి ప్రాజెక్టుల ద్వారా ఇరు దేశాలకు ఇంధన భద్రత సాకారమవుతుంది.

## పాకిస్థాన్ కొత్త భద్రతా విధానం:

★ డిసెంబరు 28, 2021న, పాకిస్తాన్ క్యాబినెట్ తన రక్షణ మరియు విదేశాంగ విధానాలకు మార్గనిర్దేశం చేసే లక్ష్యంతో మొదటి జాతీయ భద్రతా విధానాన్ని ప్రకటించింది.

## దానిలోని ముఖ్యాంశాలు:

★ **భారత్‌తో శాంతిని కొనసాగించడం:** ఈ విధానం ప్రకారం, భారత్‌తో తన సంబంధాన్ని మెరుగుపరచుకోవాలని పాకిస్థాన్ కోరుకుంటోంది.

★ **జమ్ము కశ్మీర్ సమస్య పరిష్కారం:** జమ్మూ మరియు కాశ్మీర్ సమస్యకు న్యాయమైన మరియు శాంతియుత పరిష్కారం అవసరమని ఇది పేర్కొంది.

★ **ఆర్థిక భద్రత:** పాకిస్తాన్ పౌరుల భద్రత, గౌరవం జాతీయ భద్రత యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొంది. పౌర–కేంద్రీకృత భద్రతా విధానాన్ని ఆమోదించింది.

## భారత్-పాకిస్థాన్ సంబంధాలపై ప్రభావం:

★ **బలమైన సైన్యం:** పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వానికి వాస్తవ అధికారం లేదు. సైన్యం చేతిలో అది కీలు బొమ్మగా మనుగడ సాగిస్తోంది.

★ **కశ్మీర్‌పై మారని వైఖరి:** ఈ సమస్యపై పాక్ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు.

★ **భారత ప్రభుత్వంపై అహేతుక విమర్శలు:** భారతదేశ నాయకత్వం పాకిస్తాన్ పట్ల పోరాట విధానాన్ని రాజకీయంగా వినియోగించుకుంటోందంటూ.. పాక్ అసంబద్ధ వాదనలు చేస్తోంది.

## కొత్త భద్రతా విధానం భారత్‌పై పాకిస్థాన్ వైఖరిలో మార్పును సూచిస్తుందా?

### అనుకూలంగా వాదనలు:

★ **ప్రాంతీయ శాంతి స్థాపన:** కొత్త భద్రతా విధానం ప్రకారం.. భారతదేశం సహా ఇతర పొరుగు దేశాలతో శాంతిని నెలకొల్పడానికి పాక్ సిద్ధంగా ఉంది. ఇది భారత్‌తో వాణిజ్యానికి తలుపులు తెరిచింది.

★ **ఆర్థిక సహకారం:** ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న పాక్.. ఆర్థిక సహకారం కోసం సరిహద్దు వివాదలను పక్కనబెట్టే అవకాశాలు ఉన్నాయి.

★ **సైన్యం వైఖరిలో మార్పు:** భారత్‌కు సంబంధించినంత వరకూ పాక్‌లోని పౌర మరియు సైనిక అధికారులు ఏకాభిప్రాయంతో ఉండటంతో.. భారత్ – పాకిస్తాన్ తమ ద్వైపాక్షిక సంబంధాలను పునర్నిర్మించడానికి అవకాశం ఉంది. భారత్‌తో నిరంతం ఘర్షణలు పాక్‌ను దివాళా అంచున నిలబెట్టాయని ఆర్మీ గ్రహించినట్టు కొందరు చెబుతున్నారు.

### వ్యతిరేక వాదనలు:

★ **కశ్మీర్ సమస్య:** ఆర్టికల్ 370 విషయంలో పాకిస్తాన్ పాత పాటనే అందుకొని భారత్‌పై విమర్శల వైఖరిని కొనసాగించింది.

★ **భారత ప్రభుత్వంపై అసంబద్ధ విమర్శలు:** భారత ప్రభుత్వం మెజారిటీ ప్రజల అజెండాను అమలు చేస్తూ.. మైనారిటీలను అణచివేస్తోందని పాక్ అసంబద్ధంగా వాదిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడటం అసాధ్యం.

★ **భారత సైన్యంపై విమర్శలు:** “అధునాతన ఆయుధాలు, అణ్వస్త్ర శక్తి కలిగిన భారత ఆర్మీ నుంచి తమ దేశ భద్రతకు ప్రమాదం ఉందని పాక్ నిందిస్తోంది.

★ **భారత భద్రతా విధానంపై విమర్శలు:** భారత అణ్వస్త్ర సామర్థ్యాలు, కొత్త సాంకేతికతను సమకూర్చుకోవడం ద్వారా దక్షిణాసియాలో ఆయుధపోటీకి భారత్ తెర తీస్తోందని పాక్ వాదిస్తోంది.

# భారత్ – చైనా

## వార్తల్లో ఎందుకు ఉంది?

★ ఇటీవల, చైనా యుద్ధ విమానాలు వాస్తవాధీన రేఖ వద్ద 10 కిలోమీటర్ల నో-ఫ్లై జోన్‌ను ఉల్లంఘిస్తూ.. భారత భూభాగానికి దగ్గరగా వచ్చాయి.

★ సైనిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారత రక్షణ వ్యవస్థపై నిఘా సమాచారాన్ని సేకరించడానికి చైనా ఇటీవల కాలంలో ప్రయత్నిస్తోంది.

## ప్రస్తుత సంబంధాలు

### ఆర్థిక:

★ **వాణిజ్య సంబంధాలు:** భారత్ 72.9 బిలియన్ల వాణిజ్య లోటును కలిగి ఉంది.

★ **చైనాకు అత్యధిక ఎగుమతులు:** ఎలక్ట్రికల్ మెషినరీ, మినరల్ ఆయిల్స్.

★ **చైనా నుండి అత్యధిక దిగుమతులు:** ఎలక్ట్రికల్ యంత్రాలు, భారీ యంత్రాలు, ఔషధ పరిశ్రమకు ముడిపదార్థాలు.

## వ్యూహాత్మక సరిహద్దు వివాదాలు:

★ **అరుణాచల్‌లో సరిహద్దు వివాదం:** అరుణాచల్ ప్రదేశ్ మొత్తాన్ని చైనా తన భూభాగమని వాదిస్తోంది.

★ **తూర్పు సరిహద్దు:** అక్సాయ్ చిన్ ఆక్రమణ మరియు లడఖ్‌లోని కొన్ని ప్రాంతాలపై వివాదం.

★ **చుంబి లోయ:** ఇండియా-భూటాన్-చైనా ట్రై-జంక్షన్ వద్ద తరచుగా చోటు చేసుకుంటున్న సైనిక ప్రతిష్టంభన.

## సరిహద్దు ఒప్పందాలు:

★ **1993నాటి సరిహద్దు శాంతి ఒప్పందం (అగ్రిమెంట్ ఆన్ ది మెయింటెనెన్స్ ఆఫ్ పీస్ అండ్ ట్రాంక్విలిటి):** ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని నిర్ణయించాయి.

★ **అగ్రిమెంట్ ఆన్ కాన్ఫరెన్స్ బిల్డింగ్ మెజర్స్:** బలప్రయోగాన్ని నివారించి పరస్పర సహకారం మరియు శాంతిపూర్వక చర్యలను ప్రోత్సహించడం.

★ **సరిహద్దు వివాద పరిష్కారానికి మార్గదర్శక సూత్రాలు - 2005:** సరిహద్దుల వద్ద ఘర్షణలు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను ప్రభావితం చేయరాదు.

★ **భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయం 2012:** సరిహద్దు పరిస్థితి మరియు దుర్ఘటనలపై సకాలంలో సమాచారం అందించడం.

★ **బోర్డర్ డిఫెన్స్ కోఆపరేషన్, 2015:** ఇది సమాచార మార్పిడి, సైనిక విన్యాసాలు మరియు అక్రమ సరిహద్దు వాణిజ్యాన్ని అరికట్టడం గురించి తీసుకొచ్చింది.

★ **చైనీస్ వ్యూహాత్మక విస్తరణ:** జిబౌటీలో తొలి విదేశీ స్థావరం ఏర్పాటు, గ్వాదర్, హంబన్‌టోటలో పాగా వేయడం, ఒన్ బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టులతో చైనా విస్తరణ వాదాన్ని ప్రదర్శిస్తోంది.

★ **ద్వైపాక్షిక సహకారం:** షాంఘై సహకార సంస్థ కింద ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారత్ మరియు చైనా రీజినల్ యాంటీ టెర్రరిజం స్ట్రక్చర్‌లో ఇరు దేశాలూ పాలుపంచుకుంటున్నాయి.

★ **చైనా పాకిస్తాన్ ఆర్థిక నడవా:** పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఈ ప్రాజెక్టును నిర్మిస్తూ.. భారత ప్రాదేశిక సమగ్రతను ప్రశ్నిస్తోంది.

★ **పాకిస్తాన్‌కు చైనా మద్దతు:** కశ్మీర్ విషయంలో మరియు ఉగ్రవాదులపై ఆంక్షలు విధించకుండా చైనా అడ్డుకొంటోంది.

★ **డోక్లామ్ ప్రతిష్టంభన 2017:** భారతదేశం, చైనా మరియు భూటాన్ ట్రైజంక్షన్ వద్ద చుంబి లోయ విషయంలో ప్రతిష్టంభన ఏర్పడింది.

★ **గల్వాన్ లోయ ఘర్షణ - 2020:** భారత భూభాగాన్ని ఆక్రమించే ఉద్దేశ్యంతో చైనా సైనికులు సరిహద్దు దాటి రావడంతో చెలరేగిన ఘర్షణల్లో 20 మంది భారత సైనికులు సహా 43 మంది చైనా సైనికులు చనిపోయారు.

★ **జల వివాదాలు:** టిబెట్‌లో ప్రవహిస్తున్న బ్రహ్మపుత్ర నదిపై చైనా ఆనకట్టలు నిర్మిస్తోంది.

**సాంస్కృతిక సంబంధాలు:**

**పర్యాటకం:**

- భారత్‌ను అధికంగా సందర్శించే 10 దేశాల జాబితాలో చైనా కూడా చోటు సంపాదించుకుంది. అదే విధంగా చైనాను సందర్శించే భారత పర్యాటకులు 70 శాతం వరకూ పెరిగారు.

**వలసదారులు:**

- బ్రిటీష్ కాలం నుండి భారత్‌లో 5000-7000 వరకూ చైనీయులు నివసిస్తున్నారు.
- చైనాలో 15,000 వరకూ భారతీయులు నివసిస్తున్నారు.
- భారతీయ సినిమాలకు ఇప్పుడు చైనా ఒక మంచి మార్కెట్‌గా అవతరించింది.
- **సాంస్కృతిక సంస్థలు:** చైనాలో 10,000 వరకూ భారతీయ యోగా పాఠశాలలను ఏర్పాటు చేశారు.
- **కన్ఫ్యూషియస్ ఇన్‌స్టిట్యూట్‌లు:** చైనీస్ భాష మరియు సంస్కృతిని అధ్యయనం చేయడానికి భారతదేశంలో 3 కన్ఫ్యూషియస్ ఇన్‌స్టిట్యూట్‌లు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.

**భద్రత మరియు ఇంధనం:**

- **చమురు మరియు గ్యాస్ రంగంలో సహకారం:** రెండూ ఇంధన దిగుమతులపై ఆధారపడి ఉన్నందున పరస్పర సహకారం ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరుస్తుంది.
- **ఓఎన్‌జీసీ మరియు సీఎన్‌పీసీ:** ఇతర దేశాల్లో ఇంధన వనరులను అన్వేషించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.
- **ఇంధన పోటీ:** మయన్మార్‌లో చైనా పైప్‌లైన్ మరియు చాబహార్ మరియు గ్వాదర్ పోర్టులలో చైనా ప్రమేయం.
- **డిఫెన్స్:** వార్షిక రక్షణ సంప్రదింపులు.
- భారతదేశం, చైనా, జపాన్ గల్ఫ్ ఆఫ్ అడెన్‌లో నౌకాదళ ఆస్తులను పంచుకొనేలా పైరసీ అగ్రిమెంటు కుదిరింది.

**బహుపాక్షిక సంస్థల్లో సభ్యత్వం:**

- షాంఘై సహకార సంస్థ
- జి 20
- బ్రిక్స్
- సార్క్‌లో చైనాకు పరిశీలక హోదా
- ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్
- ద్వైపాక్షిక ఆర్థిక మరియు వాణిజ్య బంధాలను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో ఏర్పాటైన చైనా- రష్యా- ఇండియా ఫోరమ్.
- వుహాన్‌లో వాణిజ్యం మరియు ఆర్థిక సహకారంపై ఉన్నత-స్థాయి యంత్రాంగం.
- ఆర్థిక సంబంధాలు, సైన్స్ మరియు టెక్నాలజీపై జాయింట్ గ్రూప్.
- వ్యూహాత్మక ఆర్థిక సంప్రదింపులు.
- నీతి ఆయోగ్ - డెవలప్‌మెంట్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ చైనాల మధ్య సంప్రదింపులు - డైలాగ్ (2015)
- ఇండియా-చైనా ఫైనాన్షియల్ డైలాగ్ (2019)
- **రైల్వే రంగంలో సహకారం:** రైల్వే రంగంలో సహకారంపై అవగాహన ఒప్పందం సెప్టెంబర్ 2014లో ఇరు దేశాలూ సంతకం చేశాయి.

**భారత్-చైనా సంబంధాల ప్రాముఖ్యత**

**ఆర్థిక ప్రాముఖ్యత:**

- **వస్తువుల మార్పిడి:** భారత వ్యాపారుల సమాఖ్య ప్రకారం 500 ఉత్పత్తులకు వస్తువుల మార్పిడి చేసుకోవడం ద్వారా భారత్ వాణిజ్య లోటును గణనీయంగా తగ్గించుకోగలదు.
- **ఉపాధి:** చైనా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెడితే.. ఉద్యోగాలను సృష్టి జరుగుతుంది.
- **సాంకేతక సహకారం:** చైనా నుండి సాంకేతికత బదిలీ వలన దిగుమతి తగ్గించుకొని భారత్‌లో తయారీకి దోహద పడుతుంది.
- **అమెరికా - చైనా ఉద్రిక్తతలు:** యుఎస్-చైనా వాణిజ్య యుద్ధం నుంచి భారత్ ప్రయోజనం పొందవచ్చు.
- **ఐటీ ఎగుమతులు:** భారతీయ ఐటీ మరియు సాఫ్ట్‌వేర్ ఎగుమతులకు చైనా మంచి మార్కెట్‌గా ఉంది.
- **చైనీస్ ఎఫ్‌డీఐ:** భారతీయ స్టార్ట్-అప్‌లు మరియు కంపెనీల్లో చైనా ఎఫ్‌డీఐలు పెట్టే అవకాశం ఉంది.

### వ్యూహాత్మక ప్రాముఖ్యత

- **పాకిస్తాన్:** పాకిస్తాన్‌ను అదుపులో ఉంచడానికి చైనా సహకరించవచ్చు.
- **సముద్రదోపిడీ వ్యతిరేక కార్యకలాపాలు:** హిందూ మహాసముద్రంలో పైరసీకి వ్యతిరేకంగా ఇరుదేశాలూ సహకరించుకోవచ్చు.
- **ఆఫ్రికా:** ఉమ్మడి అభివృద్ధి ప్రయత్నాల ద్వారా ఆఫ్రికాలో మౌలిక సదుపాయాల కల్పన భాగస్వాములందరికీ ప్రయోజనం చేకూరుస్తుంది.
- **అఫ్ఘనిస్తాన్ నుండి అమెరికా ఉపసంహరణ:** అఫ్ఘన్ దౌత్యవేత్తలు మరియు సైనికులకు భారతదేశం, చైనాలు శిక్షణ ఇచ్చాయి. ఇది మూడు దేశాలకూ ప్రయోజనం చేకూరుస్తుంది.
- **2+1 డైలాగ్:** నేపాల్ మరియు ఇతర దేశాలతో 2+1 త్రైపాక్షిక చర్చలు ద్వారా ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపడి పరస్పర విశ్వాసం పెంపొందుతుంది.
- **సరిహద్దుల్లో శాంతి:** పరస్పర సహకారం మరియు సరిహద్దుల్లో శాంతి స్థాపన ద్వారా భారత్ ఆర్థిక అభివృద్ధిపై శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుంది.

### సాంస్కృతిక ప్రాముఖ్యత

- **చారిత్రక సంబంధాలు:** బౌద్ధమతం నుండి నెహ్రూ-ఎన్లాయ్ చర్చల వరకూ ఈ రెండు దేశాల మధ్య చారిత్రక సంబంధాలు ఉన్నాయి.
- **సాంస్కృతిక సంబంధాలు:** బాలీవుడ్ సినిమాల విడుదల మరియు ఇతర సాంస్కృతిక రంగాల సహకారం ఇరు దేశాల ప్రజల మధ్య సత్సంబంధాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుంది.

### బహుపాక్షిక (మల్టీలేటరల్) ప్రాముఖ్యత

- **ప్రపంచీకరణ:** ప్రపంచ వాణిజ్య సంస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల వాణిని బలంగా వినిపించడంతోపాటు పాశ్చాత్య దేశాలు అనుసరిస్తున్న రక్షణాత్మక ఆర్థిక విధానాలను ఎదుర్కొవడానికి చైనా సహకారం అవసరం.
- **వాతావరణ మార్పులు:** శిలాజ ఇంధన ఉద్గారాలను అరికట్టడానికి అవసరమైన సాంకేతికతను ఇరు దేశాలూ అభివృద్ధి చేసే అవకాశం ఉంది.
- **ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు:** అమెరికా పెత్తనం అధికంగా ఉన్న ప్రపంచ బ్యాంకుకు ప్రత్యామ్నాయంగా ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు అవతరించే అవకాశం ఉంది.
- **బ్రిక్స్:** అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడంలో 'న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (బ్రిక్స్ బ్యాంకు)' సాయపడుతుంది.
- **అంతర్జాతీయ సంస్థలు:** ఐఎమ్ఎఫ్ మరియు ప్రపంచ బ్యాంకుల్లో ఇరు దేశాలూ ఒకే రకమైన లక్ష్యాలను కలిగి ఉన్నాయి.
- **షాంఘై సహకార సంస్థ:** భారత్ సభ్య దేశంగా ఉండటంతో.. ఇది ప్రాంతీయ మరియు ద్వైపాక్షిక సమస్యలపై చర్చించడానికి సమర్థవంతమైన వేదిక కాగలదు.

## ఇండో-చైనా సంబంధాలతో సమస్యలు

### ఆర్థిక సమస్యలు

- **డంపింగ్:** చౌకైన చైనీస్ ఉత్పత్తులు భారతీయ మార్కెట్లను ముంచెత్తుతుండటంతో.. కొన్ని దేశీయ సంస్థల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది.
- **ఓబీఓఆర్:** ఈ ప్రాజెక్ట్ ద్వారా చైనా యొక్క ఆర్థిక దోపిడీ, ముఖ్యంగా ఓబీఓఆర్‌లో చేరిన పొరుగు దేశాలతో భారత వాణిజ్య సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉంది.
- **ఆఫ్రికాలో పోటీ:** ఆఫ్రికాలో మరియు ఇతర ప్రాంతాలలో గనులు మరియు సహజ వనరులను చైనా చేజిక్కించుకొంటోంది.
- **చైనా దిగుమతులపై ఆధారపడటం:** క్లిష్టమైన విద్యుత్ యంత్రాలు మరియు ఫార్మా ముడి సరుకు కోసం భారత్ ఎక్కువగా చైనాపైనే ఆధారపడుతోంది.
- **వాణిజ్య లోటు:** చైనాతో భారత్ అధిక వాణిజ్య లోటును

కలిగి ఉంది. ఇది మన ఆర్థిక సార్వభౌమత్వానికి ఇది పెను ముప్పు.

★ **ఔషధ రంగం:** భారత్ దిగుమతి చేసుకొనే యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రిడియంట్స్ (ఏపీఐ)70%పైగా చైనా నుండే దిగుమతి అవుతున్నాయి. అందువలన భారతీయ ఔషధ పరిశ్రమ కూడా చైనాపై ఎక్కువగా ఆధారపడి ఉంది. ఉదాహరణ: కోవిడ్ సమయంలో చైనా నిత్యావసర వస్తువులను రవాణా చేసే కార్గో విమానాలను నిలిపివేసింది.

★ **చైనా మార్కెట్ భారత్‌కు ప్రవేశం నిరాకరణ:** చైనాలోని ఐటీ మరియు ఫార్మాస్యూటికల్ రంగాల్లో చైనా నిబంధనలు భారతీయ కంపెనీల ప్రయోజనాలకు విరుద్ధం.

★ **వ్యవసాయ మార్కెట్ పరిమితులు:** భారత వ్యవసాయ ఎగుమతులను చైనా అడ్డుకొంటోంది.

**వ్యూహాత్మక సమస్యలు**

★ **సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు:** బలగాల తరలింపు సులభతరం చేసేలా చైనా తన సరిహద్దు మౌలిక సదుపాయాలన ఆధునికీకరిస్తోంది. ఉదాహరణ: సిలిగురి కారిడార్‌కు దగ్గరగా ఉన్న డోక్లామ్‌లోని చుంబి లోయ గుండా చైనా కొత్త రహదారిని నిర్మిస్తోంది.

★ **సలామీ స్లైసింగ్ వ్యూహం:** ఈ విధానం ద్వారా సరిహద్దుల్లో కృత్రిమ గ్రామాలను నిర్మించడానికి చైనా ప్రయత్నిస్తోంది.

★ **ముత్యాల సరాళ వ్యూహం (స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్):** భారత్‌ను చుట్టిముట్టేలా దక్షిణాసియాలో వివిధ పోర్టులను చేజిక్కించుకొంటోంది.

★ **పాకిస్తాన్‌కు మద్దతు:** అంతర్జాతీయ తీవ్రవాదులకు ఉగ్ర ముద్ర పడనీయకుండా ఐరాస భద్రతా మండలిలో చైనా అడ్డుకొంటోంది.

★ **ప్రపంచ సంస్థల్లో సభ్యత్వానికి అవరోధాలు:** న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్, యూఎన్ఎస్‌సీలో భారత సభ్యత్వానికి చైనా అడ్డుపడుతోంది.

★ **తీవ్రవాదంపై మెతక వైఖరి:** కశ్మీర్‌లోని తీవ్రవాదులకు మరియు పాక్‌లోని తీవ్రవాద సంస్థలకు మద్దతునిస్తోంది.

★ **భారత పొరుగు దేశాల్లో పాగా:** చవకైన ఆర్థిక రుణాలు మరియు అభివృద్ధి సహాయం ద్వారా నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లలో చైనా భారత్ పాత్రను సవాలు చేస్తోంది. ఉదాహరణ: 2014లో నేపాల్‌కు అతిపెద్ద ఎఫ్‌డిఐ వనరుగా ఉన్న భారత్‌ను చైనా అధిగమించింది.

★ **జీవ ఆయుధాలు:** కరోనా వైరస్ మూలానికి సంబంధించి చైనాపై ప్రపంచ వ్యాప్తంగా అనుమానాలు ఉన్నాయి.

★ **సైబర్ దాడులు:** చైనా బలమైన సైబర్ విభాగాన్ని స్థాపించి, భారత్ యొక్క డిజిటల్ మౌలిక సదుపాయాల రక్షణను సవాలు చేస్తోంది. ఉదాహరణ: గతంలో ముంబైలోని పవర్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌పై చైనా సైబర్ దాడులు చేసినట్టు వాషింగ్టన్‌లోని ఓ సంస్థ పేర్కొంది.

★ **సరిహద్దు వెంబడి మోహరింపులు:** గత రెండేళ్లలో ఎస్-400 యాంటీ-ఎయిర్‌క్రాఫ్ట్ క్షిపణి వ్యవస్థలను కష్గర్, హోటాన్, గర్గున్సా, షిగాట్సేలో భారత భూభాగానికి చాలా దగ్గరగా మోహరించింది.

★ చైనా 17 దేశాలతో సముద్ర వివాదాలను కలిగి ఉంది.

★ **ఉదాహరణ...**

- ♦ స్ప్రాట్లీ ద్వీపాలు: చైనా మరియు వియత్నాం.
- ♦ సెంకాకు దీవులు: చైనా మరియు జపాన్.
- ♦ నేపాల్ హుమ్లా జిల్లా: మే 2020లో చైనా ఆక్రమించింది.

## చైనా-తైవాన్

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ తైవాన్ యొక్క ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లో చైనా తరచూ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. అవసరమైతే తైవాన్‌ను బలవంతంగానైనా సరే చైనాలో విలీనం చేసుకుంటామని బెదిరిస్తోంది.

**చైనా మరియు తైవాన్ మధ్య వివాదం (నేపథ్యం):**

★ 1949లో అంతర్యుద్ధం కారణంగా చైనా మరియు తైవాన్

విడిపోయాయి. అయితే, తైవాన్ తమ దేశంలో అంతర్భాగమేనని చైనా వాదిస్తోంది. కానీ తైవాన్ తమది స్వతంత్ర దేశమని ప్రకటిస్తోంది.

★ దశాబ్దాలపాటు ఇరు దేశాలు మధ్య శత్రుత్వ ఉన్నప్పటికీ.. 'ఒక దేశంగా రెండు వ్యవస్థలు' అనేసూత్రాన్ని అనుసరించి తైవాన్ గనుక తమ దేశంలో విలీనమైతే దానికి గణనీయమైన స్వయంప్రతిపత్తి ఇస్తామంటూ చైనా ప్రతిపాదనలు పంపింది. అయితే, తైవాన్ ఆ ప్రతిపాదనలను తిరస్కరించింది.

★ 2020లో హాంకాంగ్‌లో చైనా జాతీయ భద్రతా చట్టాన్ని అమలు చేయడంతో తైవాన్ విషయంలో చైనా మరింత దూకుడుగా వ్యవహరించబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**చైనా ఆందోళనలు:**

★ ఒకే చైనా (వన్ చైనా) సూత్రాన్ని తైవాన్ సవాలు చేస్తోంది.

★ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా (ప్రధాన చైనా)తో దౌత్య సంబంధాలను కోరుకునే దేశాలు.. రిపబ్లిక్ ఆఫ్ చైనా (తైవాన్)తో అధికారిక సంబంధాలను కలిగి ఉండరాదని చైనా హెచ్చరిస్తోంది.

★ తైవాన్ ఇతర దేశాలతో దౌత్య సంబంధాలు, అంతర్జాతీయ సంస్థల్లో దానికి సభ్యత్వం 'వన్ చైనా' సూత్రానికి విరుద్ధం.

★ తైవాన్ 15 దేశాలతో అధికారిక దౌత్య సంబంధాలను కలిగి ఉంది. ఆస్ట్రేలియా, కెనడా, ఈయూ దేశాలు, జపాన్ మరియు న్యూజిలాండ్ వంటి అనేక ఇతర దేశాలతో మెరుగైన సంబంధాలను కలిగి ఉంది.

★ అంతేకాకుండా, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ మరియు సెంట్రల్ అమెరికన్ బ్యాంక్ ఫర్ ఎకనామిక్ ఇంటిగ్రేషన్‌తో సహా 38 అంతర్ ప్రభుత్వ సంస్థలు మరియు వాటి అనుబంధ సంస్థలలో తైవాన్ పూర్తి సభ్యత్వాన్ని కలిగి ఉంది.

**చైనాను ఎదుర్కోవడానికి ఒప్పందాలు/విన్యాసాలు:**

★ ఇటీవల బ్రిటన్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలు కలిసి 'ఆకస్' పేరుతో కొత్త ఇండో-పసిఫిక్ కూటమిని ఏర్పాటు చేశాయి. వీటి ఉమ్మడి లక్ష్యం చైనానే అన్నది బహిరంగ రహస్యం.

★ **మలబార్ విన్యాసాలు**: యుఎస్, జపాన్, ఇండియా మరియు ఆస్ట్రేలియా దేశాలు బలమైన ఇండో-పసిఫిక్ సంకీర్ణాన్ని నిర్మించే దిశగా మలబార్ విన్యాసాన్ని నిర్వహిస్తున్నాయి.

**తైవాన్‌కు యుఎస్ వ్యూహాత్మక మరియు రక్షణ మద్దతు:**

★ ఎఫ్-16 ఫైటర్ జెట్‌లు, సాయుధ డ్రోన్‌లు, రాకెట్ సిస్టమ్‌లు మరియు హార్పూన్ క్షిపణులు వంటి కీలక ఆయుధాలను తైవాన్‌కు అమెరికా సరఫరా చేస్తోంది.

★ అమెరికా యుద్ధ నౌక థియోడర్ రూజ్‌వెల్ట్ నేతృత్వంలోని అమెరికా విమాన వాహక బలందం దక్షిణ చైనా సముద్రంలోకి గస్తీ కాస్తోంది.

**చైనా తైవాన్ వివాదంపై భారత్ వైఖరి:**

★ 1949 నుండి, తైవాన్ మరియు టిబెట్‌లను చైనాలో భాగంగా అంగీకరించే **"వన్ చైనా"** సూత్రాన్ని భారత్ అంగీకరించింది. అయితే, భారత్ **'వన్ చైనా'** సూత్రానికి మద్దతివ్వాలంటే.. చైనా కూడా **'వన్ ఇండియా'** సూత్రానికి మద్దతివ్వాలి.

★ భారత్ మరియు తైవాన్‌ల మధ్య అధికారిక దౌత్య సంబంధాలు లేకపోయినప్పటికీ.. 1995 నుంచి ఇరు దేశాల్లోనూ రాయబార కార్యాలయాలుగా పనిచేసే ప్రతినిధి బృందాలు పనిచేస్తున్నాయి.

**భవిష్యత్ కార్యచరణ:**

★ తైవాన్‌ను బలవంతంగా విలీనం చేసుకొనే చైనా ప్రయత్నాలను భారత్ గట్టిగా వ్యతిరేకించాలి. ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకొనే తైవాన్‌ను ఏకపార్టీ, నియంతృత్వ దేశమైన చైనా ఆక్రమించుకోవడం ప్రపంచ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం.

## భారత్ -మయన్మార్

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ సైనిక తిరుగుబాటును నిరసిస్తూ.. సైన్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న నలుగురు ప్రజాస్వామ్య కార్యకర్తలను ఉరితీయడంతో అక్కడి ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. సైనిక తిరుగుబాటు, అణచివేత పాలనలు, పేదరికం, జాతి కలహాలు మొదలైనవి తరచుగా మయన్మార్‌లో పునరావృతం కావడం వలన అంతర్జాతీయ సమాజం ఆందోళనను వ్యక్తం చేస్తోంది.

### భారతదేశం-మయన్మార్ సంబంధాలు:

#### ఆర్థిక సంబంధాలు

★ **ద్వైపాక్షిక వాణిజ్యం:** 1.6 బిలియన్ డాలర్లు (2017-18)

★ **వాణిజ్య సంబంధాలు:** ఆసియాన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.

★ ఈశాన్య ప్రాంత అభివృద్ధి కోసం సరిహద్దు ప్రాంత ఆర్థిక వ్యవస్థలతో అనుసంధానం.

★ రైల్వే ప్రాజెక్టులు, సమాచార వ్యవస్థలో సహకారంతోపాటు లైన్ ఆఫ్ క్రెడిట్ సౌకర్యాన్ని కూడా మయన్మార్‌కు భారత్ కల్పిస్తోంది.

★ మౌలిక సదుపాయాలు: ఐఎమ్‌టి (ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్) త్రైపాక్షిక రహదారి, కలదన్ ప్రాజెక్ట్.

★ మయన్మార్ ఇంధన రంగంలో అత్యధిక భారతీయ పెట్టుబడులు.

#### వ్యూహాత్మక మరియు భద్రతా సంబంధాలు

★ **సిట్వే ఓడరేవు:** ఈ ఓడరేవు అభివృద్ధిలో భారత్ పాలుపంచుకోవడం ద్వారా చైనాను ఎదుర్కోవడానికి భారత్‌కు అవకాశం ఉంది.

★ **ఆగ్నేయాసియాకు ప్రధాన ద్వారం:** 'యాక్ట్ ఈస్ట్ పాలసీ' కింద ఆగ్నేయ ఆసియాన్ దేశాలతో భారతీయ సంబంధాలను పెంచుకోవడానికి మయన్మార్ కీలకమైన దేశం.

★ **ఉమ్మడి విన్యాసాలు:** ఐఎమ్ఎన్ఈఎక్స్ (ద్వైపాక్షిక నౌకాదళం), ఎమ్‌బీఈఎక్స్ (ద్వైపాక్షిక సైన్యం)

★ **ఈశాన్య రాష్ట్రాల సహకారం:** ఆపరేషన్ సన్‌షైన్ (ఇండో-మయన్మార్ సరిహద్దు వెంబడి తీవ్రవాదులకు వ్యతిరేకంగా సంయుక్త సైనిక చర్య).

#### సాంస్కృతిక సంబంధాలు

★ **ల్యాండ్ బోర్డర్ క్రాసింగ్ అగ్రిమెంటు:** సరిహద్దు వెంబడి ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించే వెసులుబాటు.

★ **పర్యాటకం:** బౌద్ధ సన్యాసులకు భారత్‌తో బలమైన సాంస్కృతిక సంబంధాలు.

★ **భారతదేశం మయన్మార్ ఫ్రెండ్‌షిప్ ప్రాజెక్ట్:** రఖైన్ రాష్ట్రంలోని శరణార్థులకు భారత్ నివాసాలను నిర్మించి విరాళంగా ఇచ్చింది.

#### వివిధ కూటముల్లో సహకారం:

★ ఎస్ఏఎస్ఈసీ ★ బిమ్‌స్టెక్

★ ఈస్ట్ ఆసియా సమ్మిట్

★ ఐఎమ్‌టి

★ భారతదేశం - ఆసియాన్ సమ్మిట్

★ మెకాంగ్ గంగా సహకారం

### ఇండో-మయన్మార్ సంబంధాల ప్రాముఖ్యత

#### ఆర్థిక

★ **కలాదన్ ప్రాజెక్ట్:** ఈశాన్య రాష్ట్రాలకు సరుకు రవాణాలో ఈ ప్రాజెక్టు కీలకమైనది.

★ **మార్కెట్ ప్రవేశం:** సరిహద్దు మౌలిక సదుపాయాలను పెంచడం ద్వారా ఆసియాన్‌తో మొత్తం వాణిజ్య లోటును తగ్గించడం.

★ **ఇంధన భద్రత:** మయన్మార్‌లో గ్యాస్ నిల్వలు ఉండటం వల్ల ఈశాన్య ప్రాంతాలకు ఇంధనం అందుబాటులోకి వస్తుంది.

★ **అభివృద్ధి:** భారతదేశం యొక్క ఈశాన్య ప్రాంతాలకు సిట్వే నౌకాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావడం.

#### వ్యూహాత్మక

★ భారతదేశం యొక్క యాక్ట్ ఈస్ట్ పాలసీకి మయన్మార్ కీలకమైనది.

★ భారత సముద్ర భద్రతకు మయన్మార్ సహకారం కీలకం.

★ ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు గ్రూపులను అణచివేయడం. ఉదాహరణకు నేషనల్ సోషలిస్ట్ కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్ తీవ్రవాద బృందాలు మయన్మార్‌లో తలదాచుకుంటున్నాయి.

**సవాళ్లు**

**ఆర్థిక:**

★ భారతదేశం మరియు మయన్మార్ మధ్య వాణిజ్యం ఆశించినంతగా లేదు.

★ సరిహద్దు వెంబడి మౌలిక సదుపాయాల కొరత.

★ ఇండియా - మయన్మార్ - థాయ్‌లాండ్ త్రైపాక్షిక రహదారి, కలాదన్ మల్టీమోడల్ ప్రాజెక్టుల అమల్లో జాప్యం.

**వ్యూహాత్మక**

★ **రోహింగ్యా శరణార్థులు:** దేశంలో మతపరమైన హింస విదేశాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

★ మయన్మార్ ఇంధన రంగంలో చైనా భారీ పెట్టుబడులు.

★ **తిరుగుబాటు బృందాలకు ఆశ్రయం:** భారత్‌లో హింసకు పాల్పడే తిరుగుబాటు బృందాలకు మయన్మార్ ఆశ్రయమిస్తోంది.

★ **సైనిక తిరుగుబాటు:** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని సైనిక చర్యతో కూల్చివేయడం ఇరు దేశాల మధ్య సంబంధాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

## ఇజ్రాయెల్, పాలస్తీనా – భారత్

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని యూదుల నివాసాలకు సమీపంలో జరిగిన ఘర్షణలో పదహారేళ్ల పాలస్తీనా బాలుడిని ఇజ్రాయెల్ దళాలు కాల్చి చంపాయి.

**ఇరుదేశాల మధ్య శాంతి స్థాపన - భారత్ చేస్తున్న కృషి:**

**వైఖరిలో మార్పు**

★ **2 స్టేట్ పాలసీ:** ఇజ్రాయెల్ మరియు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలన్న వాదానికి భారత్ మద్దతిస్తోంది.

★ **ఇజ్రాయెల్‌పట్ల సానుకూల దృక్పథం:** అయితే, కొన్ని సంవత్సరాలుగా ఇజ్రాయెల్‌తో సన్నిహిత బంధాలను నెరుపుతున్న భారత్.. ఆ దేశంపై మెతక వైఖరిని ప్రదర్శిస్తోంది.

★ **బ్రిక్స్ కూటమి ప్రతిపాదన:** 1967 జూన్ 4 నాటి సరిహద్దుల ఆధారంగా తూర్పు జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు భారత్ మద్దతిచ్చింది.

★ **ఓటింగ్‌కు గైర్హాజరు:** మార్చి 2016 మరియు మే 2021లో ఐరాస మానవహక్కుల సంఘం పెట్టిన తీర్మానంపై ఓటింగ్ జరిగినప్పుడు భారత్ గైర్హాజరైంది.

★ **జెరూసలేం:** భవిష్యత్ పాలస్తీనా దేశ రాజధానిగా తూర్పు జెరూసలేంను ప్రస్తావించకపోవడం వలన భారత్ వైఖరిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.

★ **అరబ్ దేశాల వైఖరిలో మార్పు:** మొరాకో, ఒమన్ మరియు యూఏఈ వంటి దేశాలు ఇజ్రాయెల్‌ను గుర్తించడం భారత్‌కు కలిసి వచ్చే అంశం.

**భారత్ - ఇజ్రాయెల్ సంబంధాల ప్రాముఖ్యత:**

★ **మెరుగైన ద్వైపాక్షిక సంబంధాలు:** గతానికి భిన్నంగా ఇజ్రాయెల్ - భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపడ్డాయి.

★ **డి-హైఫనేటెడ్ పాలసీ:** 2017లో ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించినప్పుడు అరబ్ దేశాలు దానిని వ్యతిరేకించలేదు. ఇది గుర్తించదగిన అంశం.

★ **టెక్నాలజీ మార్కెట్:** శాస్త్ర, సాంకేతిక, వ్యవసాయ రంగాల్లో ఇజ్రాయెల్ సహకారం భారత్‌కు అవసరం.

★ **రక్షణ సంబంధాలు:** రక్షణ మరియు ఇంధన రంగంలో ఇజ్రాయెల్‌తో భారతదేశ సంబంధాలు పాలస్తీనా కంటే చాలా ముఖ్యమైనవి. అయినప్పటికీ.. పాలస్తీనాలో తన దౌత్య కార్యాలయాన్నిభారత్ ఏర్పాటు చేసి ఐరాసలో పాలస్తీనాకు దేశం హోదా కల్పించడానికి మద్దతునిచ్చింది.

## భారత వైఖరి - సవాళ్లు

★ **భారత్ – ఇరాన్ సంబంధాలు:** ఇజ్రాయెల్ మరియు యుఎస్‌లతో సన్నిహిత సంబంధాల కారణంగా ప్రస్తుత పరిస్థితుల్లో ఇరాన్‌తో భారత్ యొక్క సంబంధాలు బలహీనపడే అవకాశం ఉంది.

★ **పాలస్తీనా విస్మరణ:** పాలస్తీనియన్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న ఇజ్రాయెల్‌తో సంత్సంబంధాల కారణంగా ముస్లిం దేశాలతో భారతదేశ సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉంది.

★ **భారత్ – అరబ్ సంబంధాలు:** భారతదేశం యొక్క ఇంధన భద్రత ఇప్పటికీ అరబ్ దేశాలపై ఆధారపడి ఉంది.

## భవిష్యత్ కార్యచరణ:

★ భారత విదేశాంగ విధానం పాలస్తీనా మరియు ఇజ్రాయెల్ ప్రయోజనాలకు అనుగుణంగా ఉంది. రక్షణ మరియు సాంకేతికతలలో భాగస్వామి అయిన ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు కొనసాగిస్తూనే పాలస్తీనా ప్రజలకు మన దేశ చారిత్రాత్మక మద్దతును కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# భారత్ – వియత్నాం

## వార్తల్లో ఎందుకు ఉంది?

★ భారత్ మరియు వియత్నాం ద్వైపాక్షిక దౌత్య సంబంధాలు ఇటీవలే 50 వసంతాలు పూర్తి చేసుకున్నాయి. ఇటీవల భారత రక్షణ మంత్రి వియత్నాం పర్యటన సందర్భంగా రక్షణ సహకారం మరింత పెరిగేలా పలు రక్షణ అంశాలపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు కుదిరాయి.

## పర్యటనలోని ముఖ్యాంశాలు:

★ **భారత్ – వియత్నాం రక్షణ భాగస్వామ్యం:** ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని పెంపొందించేందుకు '2030 విజన్ స్టేట్‌మెంట్'పై ఇరు దేశాల రక్షణ మంత్రులు సంతకాలు చేశారు.

★ **డిఫెన్స్ లైన్ ఆఫ్ క్రెడిట్:** వియత్నాంకు 500 మిలియన్ డాలర్ల డిఫెన్స్ లైన్ ఆఫ్ క్రెడిట్‌పై ఇద్దరు మంత్రులూ అంగీకరించారు.

★ వియత్నాం నావికాదళానికి శిక్షణతోపాటు ఇతర సహాయం చేయడానికి భారత్ అంగీకరించింది. ఉదాహరణకు, విశాఖపట్నంలోని ఐఎన్ఎస్ శాతవాహనలో వియత్నాం నావికులకు శిక్షణను అందిస్తున్నారు.

★ రక్షణ మంత్రి ఇటీవల భారత రక్షణ మంత్రి ఇటీవల వియత్నాంకు 12 హైస్పీడ్ బోట్‌లను అందజేసారు. ఖుక్రీ–క్లాస్ కార్వెట్‌ను కూడా త్వరలో అందజేయాలని భావిస్తున్నారు.

★ వియత్నాం కూడా 'మానవ రహిత వైమానిక వాహనాలు వంటి భారతీయ–తయారీ నిఘా పరికరాలను కొనుగోలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తోంది.

✓ పరస్పర రవాణా మద్దతు: ఇరు దేశాలూ మ్యూచువల్ లాజిస్టిక్స్ సపోర్ట్‌పై అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.

## సిమ్యులేటర్లు మరియు గ్రాంట్‌లు:

★ వియత్నామీస్ సాయుధ దళాల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ ట్రైనింగ్ స్కూల్‌లో లాంగ్వేజ్ మరియు ఐటి (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి భారతదేశం రెండు సిమ్యులేటర్‌లతోపాటు నగదును గ్రాంటుగా అందించింది.

## భారత్ - వియత్నాం సంబంధాల ప్రాముఖ్యత:

### రాజకీయ సంబంధాలు

★ **శాంతి ప్రక్రియ:** వియత్నాంలో శాంతి ప్రక్రియను సులభతరం చేయడానికి 1954 జెనీవా ఒప్పందం ప్రకారం ఏర్పడిన ఇంటర్నేషనల్ కమిషన్ ఫర్ సూపర్‌విజన్ అండ్ కంట్రోల్ (ఐసీఎస్‌సీ)కి భారతదేశం ఛైర్మన్‌గా ఉంది.

★ **సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం:** 2016లో ఇరు దేశాల సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం నుండి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెరిగాయి.

★ **సంయుక్త విజన్ ప్లాన్:** 2021 – 23 కాలానికి సంబంధించి సమగ్ర కార్యచరణ ప్రణాళికను ఇరు దేశాలూ విడుదల చేశాయి.

- ★ **వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం:** ఇండో – పసిఫిక్ ఓషియానిక్ ఇనిషియేటివ్ (ఐపీఓఐ) మరియు ఇండో – పసిఫిక్‌పై ఆసియాన్ ఔట్‌లుక్‌కు అనుగుణంగా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఇరు దేశాలూ అంగీకరించాయి.

## వాణిజ్యం మరియు ఆర్థిక సహకారం

- ★ **ద్వైపాక్షిక వాణిజ్యం:** 2000 సంవత్సరంలో 200 మిలియన్ డాలర్ల నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరం నాటికి ద్వైపాక్షిక వాణిజ్యం 27% వృద్ధిని నమోదు చేసి 14.14 బిలియన్ డాలర్లకు చేరుకుంది.
- ★ **ఎగుమతులు మరియు దిగుమతులు:** వియత్నాంకు భారతీయ ఎగుమతులు 6.70 బిలియన్ డాలర్లకు (34% పెరుగుదల) చేరగా, వియత్నాం నుండి భారతీయ దిగుమతులు 7.44 బిలియన్ డాలర్లకు (21% పెరుగుదల) చేరుకున్నాయి.

## పెట్టుబడులు:

- ★ **వియత్నాంలో భారత పెట్టుబడులు:** వియత్నాంలో భారతదేశం యొక్క పెట్టుబడులు సుమారు 1.9 బిలియన్ డాలర్లుగా అంచనా. డిసెంబర్ 2021 నాటికి, భారతదేశం వియత్నాంలో మొత్తం 910.4 మిలియన్ డాలర్ల పెట్టుబడితో 313 ప్రాజెక్ట్‌లను చేపట్టింది. భారత్ పెట్టుబడి పెట్టిన వాటిలో ప్రధాన రంగాలు.. ఇంధనం, ఖనిజాల అన్వేషణ, ఫుడ్-ప్రాసెసింగ్, చక్కెర, టీ, కాఫీ తయారీ, వ్యవసాయ రసాయనాలు, ఐటీ మరియు ఆటోమొబైల్ భాగాలు.
- ★ **భారతదేశంలో వియత్నాం పెట్టుబడులు:** 2021 నాటికి, వియత్నాం భారతదేశంలో మొత్తం 28.55 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఆరు ప్రాజెక్టులను చేపట్టింది. వీటిలో ప్రధానంగా ఫార్మాస్యూటికల్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కెమికల్స్ మరియు బిల్డింగ్ మెటీరియల్స్ రంగాలు ఉన్నాయి.
- ★ **అభివృద్ధి భాగస్వామ్యం:** మీకాంగ్ గంగా సహకారం-రివాల్వింగ్ ఫండ్: ఎమ్‌జీసీ ఫ్రేమ్‌వర్క్ కింద, ప్రజా సౌకర్యాల అభివృద్ధి కోసం వియత్నాంలో క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్ట్‌ల కోసం రివాల్వింగ్ ఫండ్‌లో భారత్ పెట్టుబడి పెట్టింది.
- ★ **గ్రాంట్ల మంజూరు:** వియత్నాంలోని నిన్‌తువాన్ ప్రావిన్స్‌లోని స్థానిక కమ్యూనిటీ ప్రయోజనం కోసం 1.5 మిలియన్ డాలర్ల సొమ్మును 'గ్రాంటుగా' భారత్ అందించింది.
- ★ **సాంకేతిక సహాయం:** వియత్నాంలోని క్వాంగ్ నామ్ ప్రావిన్స్‌లో ఉన్న చామ్ స్మారక చిహ్నాల పరిరక్షణ మరియు సంరక్షణ కోసం భారతదేశం 2.25 మిలియన డాలర్ల విలువైన సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది.

## సాంస్కృతిక సహకారం:

- ★ **సాంస్కృతిక కేంద్రాలు:** భారతదేశం గురించి సమగ్ర అవగాహనను పెంపొందించడానికి మరియు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలను పెంపొందించడానికి స్వామి వివేకానంద భారతీయ సాంస్కృతిక కేంద్రాన్ని హనోయిలో స్థాపించారు.
- ★ **సంస్థాగత సహకారం:** వియత్నాం ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇండియన్ అండ్ సౌత్-వెస్ట్ ఆసియన్ స్టడీస్ మరియు సెంటర్ ఫర్ ఇండియన్ స్టడీస్ వియత్నాంలో భారతీయ అధ్యయనాలపై పరస్పర అవగాహన ఒప్పందాలను చేసుకున్నాయి.

## పర్యాటకం మరియు ప్రజల మధ్య సంబంధాలు:

- ★ **పర్యాటక సంవత్సరం:** 2019 సంవత్సరాన్ని ఆసియాన్-భారత పర్యాటక సంవత్సరంగా జరుపుకున్నారు.
- ★ **టూరిజం రోడ్‌షోలు:** భారతీయ మిషన్ 2019లో హనోయి మరియు హో చి మిన్ సిటీలో రెండు ఇండియా-వియత్నాం టూరిజం రోడ్‌షోలను నిర్వహించింది.
- ★ **సరళీకృత వీసా విధానం:** వియత్నాంకు ప్రయాణించే భారతీయ పౌరులకు వియత్నాం ఇ-వీసా సౌకర్యాలను కల్పించింది. వియత్నాం పౌరుల కోసం భారతదేశం ఇ-టూరిస్ట్ వీసాలను ఇస్తోంది.

Krishna Pradeep's 21st Century IAS

★ **కనెక్టివిటీ:** అక్టోబర్ 2019లో, రెండు దేశాల మధ్య విమానాలు ప్రారంభమయ్యాయి. ఇది టూరిజంతో పాటు వాణిజ్యం మరియు వ్యాపార సంబంధాలను పెంచుతుందని భావిస్తున్నారు.

**కెపాసిటీ బిల్డింగ్, ట్రైనింగ్, స్కాలర్‌షిప్‌లు:**

★ **శిక్షణ:** వియత్నాం ఇండియన్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ ప్రోగ్రామ్ కింద శిక్షణా కార్యక్రమాలను భారత్ చేపట్టింది.

★ **స్కాలర్‌షిప్‌లు:** ఎడ్యుకేషన్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్/కల్చరల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కింద బౌద్ధ మరియు సంస్కృత అధ్యయనాల కోసం మెకాంగ్ గంగా సహకార స్కాలర్‌షిప్ పథకాన్ని ఐసీసీఆర్ అందిస్తోంది.

★ **పిహెచ్‌డి ఫెలోషిప్:** 2019లో, ఆసియాన్ దేశాలకు చెందిన 1000 మంది విద్యార్థుల కోసం 23 ఐఐటీల సహకారంతో భారత ప్రభుత్వం పిహెచ్‌డి ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.

**భారతదేశం-వియత్నాం సంబంధాల ప్రాముఖ్యత:**

★ **భారత్ – యాక్ట్ ఈస్ట్ పాలసీ:** వియత్నాం భారతదేశం యొక్క యాక్ట్ ఈస్ట్ పాలసీకి ముఖ్యమైన దేశం. మరియు ఇండో-పసిఫిక్ విజన్ మరియు సాగర్ పాలసీలో కీలక భాగస్వామ్య దేశం.

★ **రక్షణ సహకారం:** వియత్నాం బ్రహ్మోస్ మరియు ఆకాశ్ క్షిపణుల కొనుగోలు కోసం భారత్‌తో చర్చిస్తోంది.

★ **అంతర్జాతీయ సహకారం:** ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం పొందేందుకు మరియు అపెక్‌లో చేరడానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు వియత్నాం మద్దతు తెలిపింది.

**వ్యూహాత్మక సంబంధాలు:**

★ **చైనాను ఎదుర్కోవడం:** చైనా పొరుగునే ఉన్న వియత్నాం.. క్లిష్టమైన భౌగోళిక-వ్యూహాత్మక ప్రాంతంలో ఉంది. దక్షిణ చైనా సముద్రంలో చైనాతో వివాదాల కారణంగా భారతదేశం మరియు వియత్నాం మధ్య సహకారం అత్యంత సహజం.

★ **ఇంధన భద్రత:** దక్షిణ చైనా సముద్రంలో చమురు మరియు గ్యాస్ అన్వేషణలో భారత్‌కు వియత్నాం సహకారం అవసరం.

★ **సముద్ర భద్రత:** ఇండో పసిఫిక్‌లో తనది వ్యూహాత్మక స్థానం కారణంగా, ఈ ప్రాంతంలో సురక్షితమైన మరియు స్థిరమైన వాణిజ్య మార్గాలను నిర్వర్తించడంలో వియత్నాం కీలక పాత్ర పోషిస్తోంది.

★ **కీలక సహకార రంగాలు:** భారతదేశానికి ఐటీ సేవలు, ఔషధాలు మరియు చమురు, గ్యాస్ రంగాల్లో ఉన్న అనుభవం వలన వియత్నాం ప్రయోజనం పొందుతోంది. భారత్ నుంచి వియత్నాంకు జింక్, ఇనుము, ఉక్కు మరియు వస్త్ర ఎగుమతులకు అపారమైన అవకాశాలు ఉన్నాయి.

★ మయన్మార్ – భారత్ – వియత్నాం మధ్య రవాణా సదుపాయం కల్పిస్తే.. ఈశాన్య దేశాలతో వాణిజ్యం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

**భారతదేశం-వియత్నాం సంబంధాలలో సవాళ్లు:**

**ఆర్థిక**

★ **వాణిజ్యం:** రెండు దేశాలు 2020 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 15 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి, అయితే ఈ లక్ష్యం నెరవేరేలా కనిపించడం లేదు.

★ **ఆర్‌సీఈపీ నుంచి భారత్ నిష్క్రమణ:** వియత్నాంతో వాణిజ్య సంబంధాలు మరియు ప్రాంతీయ సరఫరా గొలుసులలో భారత భాగస్వామ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందన్న వాదన ఉంది.

★ **చైనా:** దక్షిణ చైనా సముద్రంలో భారతదేశం చమురు మరియు సహజ వాయువుల అన్వేషణ చేపడితే.. భారత్-చైనా సంబంధాలు మరింత క్షీణించే అవకాశం ఉంది.

★ **భౌగోళిక అనుసంధానం లేకపోవడం:** భారతదేశం మరియు వియత్నాం పర్యాటకం, వాణిజ్యం మరియు వ్యాపార రంగాల్లో ఆశించినంత పెరుగుదల కనిపించడం లేదు.

**రక్షణ మరియు భద్రతా సవాళ్లుక:**

★ **క్వాడ్‌తో ఆందోళనలు:** వియత్నాం క్వాడ్ గ్రూప్ ఏర్పాటును వ్యతిరేకించింది.

★ **బ్రహ్మోస్ సరఫరా:** వియత్నాం నుండి సరైన స్పందన లేకపోవడంతో, బ్రహ్మోస్ క్షిపణి అమ్మకాలు నిలిచిపోయాయి.

## ఇస్లామిక్ సహకార సంస్థ
## ORGANISATION OF ISLAMIC COOPERATION (OIC)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, ఇస్లామిక్ సహకార సంస్థ (ఓఐసీ) విదేశాంగ మంత్రుల 48వ సెషన్ "ఐక్యత, న్యాయం మరియు అభివృద్ధి కోసం భాగస్వామ్యాలను నిర్మించడం" అనే థీమ్‌తో ఇస్లామాబాద్‌లో జరిగింది.

**ఓఐసీ గురించి:**

★ ఇది నాలుగు ఖండాల్లో విస్తరించి ఉన్న 57 దేశాల సభ్యత్వంతో ఐరాస తరువాత ప్రపంచంలో రెండో అతిపెద్ద అంతర ప్రభుత్వ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం సౌదీ అరేబియాలోని జెద్దాలో ఉంది.

★ ఓఐసీ ముస్లిం ప్రపంచపు సామూహిక స్వరంగా తనను తాను అభివర్ణించుకుంటుంది. **"ప్రపంచంలోని వివిధ ప్రజల మధ్య అంతర్జాతీయ శాంతి మరియు సామరస్యాన్ని పెంపొందించే స్ఫూర్తితో ముస్లిం ప్రపంచం యొక్క ప్రయోజనాలను రక్షించడం"** లక్ష్యంగా ఇది పనిచేస్తుంది.

★ దీనిలో సభ్యత్వం ముస్లిం మెజారిటీ దేశాలకు మాత్రమే పరిమితమైంది. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, రష్యా, థాయిలాండ్, బోస్నియా, హెర్జెగోవినా, టర్కిష్ సైప్రస్ దేశాలు పరిశీలకుల హోదాను కలిగి ఉన్నాయి.

★ ఓఐసీ 1969లో మొరాకోలోని రబాత్‌లో జరిగిన మొదటి ఇస్లామిక్ సమ్మిట్ కాన్ఫరెన్స్ ద్వారా స్థాపించారు.

**భారత్ - ఓఐసీ సంబంధాలు:**

★ ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ముస్లిం సమాజం ఉన్న దేశంగా, 1969లో రబాత్‌లో జరిగిన సమావేశానికి భారతదేశాన్ని ఆహ్వానించారు. కానీ పాకిస్తాన్ ఒత్తిడితో ఆ ఆహ్వానాన్ని వెనక్కి తీసుకున్నారు.

★ లౌకిక దేశమైన భారత్.. మతపరమైన దేశాల కూటమిలో చేరడానికి నిరాకరించింది.

★ ఓఐసీ ప్రధానంగా సౌదీ అరేబియాచే నియంత్రించబడుతుండగా.. అణ్వాయుధాలను కలిగి ఉన్న ఏకైక ఇస్లామిక్ దేశం హోదాలో పాకిస్తాన్.. ఈ సంస్థలో కీలక పాత్ర పోషిస్తోంది.

★ 2019లో ఓఐసీ విదేశాంగ మంత్రుల సమావేశంలో "గౌరవ అతిథి"గా భారతదేశం తొలిసారి పాల్గొంది.

**ఓఐసీ ప్రాముఖ్యత:**

★ **సహకారం:** భారత్ దాదాపు అన్ని సభ్య దేశాలతోనూ మంచి సంబంధాలను కలిగి ఉంది. ముఖ్యంగా యూఏఈ మరియు సౌదీ అరేబియాతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

★ **వివిధ రంగాల్లో సహకారం:** ఓఐసీలో భారతదేశం పొరుగు దేశాలైన బంగ్లాదేశ్ మరియు మాల్దీవులు కూడా ఉన్నాయి.

★ **భారతదేశ అంతర్గత విషయాలపై జోక్యం:** 76వ ఐరాస జనరల్ అసెంబ్లీ సమావేశాల సమయంలో జమ్మూ మరియు కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఓఐసీ భారతదేశాన్ని కోరింది. ఆ ప్రతిపాదనను భారత్ తిరస్కరించింది.

**ఓఐసీలో భారతదేశ సభ్యత్వానికి అనుకూలంగా వాదనలు:**

★ **ఇంధన భద్రత:** చమురు సంపన్న దేశాలు ఓఐసీలో సభ్యులుగా ఉండటంతో.. ఇంధన భద్రతకు సంబంధించి ఆ దేశాల సహకారం భారత్‌కు అత్యంత అవసరం.

★ **భారత వ్యతిరేక తీర్మానాలను అడ్డుకోవడం:** కశ్మీర్ సమస్యపై భారతదేశానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి పాకిస్తాన్ ఓఐసీని ఉపయోగించుకుంటుంది. దీనిలో భారత్ సభ్య దేశంగా ఉంటే.. తన ప్రయోజనాలను కాపాడుకొనే అవకాశం లభిస్తుంది.

- **ఆర్థిక ప్రయోజనాలు:** ఓఐసీ దేశాలు దాదాపు 6 మిలియన్ల మంది భారతీయులకు ఉపాధిని అందిస్తున్నాయి.
- **రెండవ అతిపెద్ద ముస్లిం కమ్యూనిటీ:** భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ముస్లిం కమ్యునిటీ ఉన్న దేశంగా ఓఐసీలో సభ్యత్వానికి అర్హత కలిగి ఉంది.

### ఓఐసీలో భారత సభ్యత్వానికి వ్యతిరేక వాదనలు:

- **లౌకిక సూత్రాలకు విరుద్ధం:** ఓఐసీ అనేది ప్రపంచంలో ఉన్న ముస్లింల ప్రయోజనాలను మాత్రమే పరిరక్షించడానికి స్థాపించిన సంస్థ. దీనిలో చేరడం భారత దేశపు లౌకికవాదం, సమానత్వ సూత్రాలకు విరుద్ధం.
- **వివక్షతతో వ్యవహరించడం:** ఇరాన్ మరియు టర్కీ వంటి అనేక సభ్య దేశాలకు పాకిస్తాన్ వ్యూహాత్మకంగా కీలకం కావడంతో.. ఓఐసీలో భారత్ కంటే పాక్ మాటకే ఓటు వేసే అవకాశాలు ఎక్కువ.
- **భిన్నమైన భావజాలం:** సైద్ధాంతిక కారణాల వల్ల పాకిస్తాన్, సంప్రదాయవాద అరబ్ రాచరిక దేశాలతో భారత భాగస్వామ్యం అసంబంద్ధం.
- **పాకిస్తాన్:** పరిశీలకుల హోదాను పొందాలనుకునే ఏ దేశమైనా ఓఐసీ సభ్య దేశంతో ఎలాంటి వివాదంలోనూ పాల్గొనరాదని పేర్కొంటూ, భారత్ ప్రవేశాన్ని పాక్ అడ్డుకొంటోంది.
- **ఇజ్రాయెల్‌పై వైఖరి:** ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలు ఓఐసీలో భారత్ ప్రవేశానికి ప్రధాన అడ్డంకి.

## నార్డ్ స్ట్రీమ్ 1 గ్యాస్ పైప్‌లైన్

### వార్తల్లో ఎందుకు ఉంది?

- రష్యా నుంచి జర్మనీకి గ్యాస్ సరఫరా చేసే నార్డ్ స్ట్రీమ్ 1 పైపులైను జూలై నెలలో 10 రోజులపాటు నిర్వహణ పనుల కోసం తాత్కాలికంగా మూసివేశారు.
- రష్యాపై విధించిన ప్రస్తుత ఆంక్షలకు ప్రతీకారంగా రష్యా గ్యాస్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తుందని యూరోపియన్ దేశాలలో ఆందోళన చెందుతున్నాయి.

### నార్డ్ స్ట్రీమ్ 1 అనగా..

- నార్డ్ స్ట్రీమ్ 1 అనేది వాయువ్య రష్యాలోని వైబోర్గ్ నుండి బాల్టిక్ సముద్రం ద్వారా ఈశాన్య జర్మనీలోని లుబ్మిన్ వరకు 1,224 కి.మీ పొడవైన గ్యాస్ పైప్‌లైన్. ఇది రష్యా ఇంధన దిగ్గజం గాజ్‌ప్రోమ్ యాజమాన్యంలో ఉంది.
- ఇది సంవత్సరానికి 55 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్‌ను సరఫరా చేస్తుంది. దీనిలో ఎక్కువ భాగం నేరుగా జర్మనీకి, మిగిలినది పశ్చిమం మరియు దక్షిణం వైపు ఇతర దేశాలకు సరఫరా అవుతుంది.

### యూరప్ ఆందోళన:

- యూరోపియన్ దేశాలకు శాతాకాలంలో రష్యా గ్యాస్ అత్యవసరం. అయితే, ఉక్రెయిన్ వివాదం కారణంగా.. రష్యాపై ఆంక్షలు విధించినందుకు ప్రతిగా సహజ వాయువు ఎగుమతులు నిలిపి వేయవచ్చని ఆందోళన చెందుతున్నాయి. నార్డ్ స్ట్రీమ్ 1 పైపులైను పున:ప్రారంభించకపోతే.. యూరోపియన్ దేశాలు సహజ వాయువు కొరతతో కష్టాలు భరించక తప్పదు.

### యూరోప్ యొక్క ప్రత్యామ్నాయ ఇంధన వనరులు:

- ఐరోపా దేశాలు అమెరికా నుంచి నౌకల ద్వారా వచ్చే సహజ వాయువు మీద ఆధార పడుతున్నాయి. అయితే, ఈ గ్యాస్ చాలా ఖరీదైనది కాబట్టి, నార్వే మరియు అజర్‌బైజాన్ నుండి రష్యాయేతర పైప్‌లైన్ ద్వారా గ్యాస్‌ను దిగుమతి చేసుకొనే ప్రయత్నాలు ఆరంభించాయి.
- ఐరోపా దేశాలు శిలాజ ఇంధనాలను దశలవారీగా తొలగించి, పునరుత్పాదక ఇంధనాలకు మారాలని ప్రణాళికలు రచిస్తుండగా.. ఇప్పుడు ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి మళ్లీ బొగ్గు మీదనే ఆధారపడవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 2030 నాటికి బొగ్గును పూర్తిగా నిషేధించడానికి ప్రయత్నించినప్పటికీ.. జర్మనీ పార్లమెంటు విద్యుదుత్పత్తి కోసం తమ పాత బొగ్గు ప్లాంట్లను మళ్లీ తెరవడానికి అత్యవసర చట్టాలను తీసుకొచ్చింది.

# సామాజిక సమస్యలు

## SMILE-75 INITIATIVE

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ భిక్షాటనలో ఉన్న వ్యక్తులకు పునరావాసాన్ని కల్పించేందుకు 75 మునిసిపల్ కార్పొరేషన్లను ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా.. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ గుర్తించింది. దీనికి "SMILE-75 Initiative" అని నామకరణం చేశారు.
- ★ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ 2025-26 వరకు రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ అమలు కోసం మొత్తం రూ. 100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.
- ★ ఈ ప్రాజెక్ట్ ద్వారా, భిక్షాటనలో ఉన్న వారి సంపూర్ణ పునరావాసం కోసం ఒక సహాయక యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.
- ★ భిక్షాటన చేసేవారి ప్రాథమిక అవసరాలను తీర్చి, ఎవరూ బలవంతపు భిక్షాటన చేయని విధంగా భారత్‌ను నిర్మించాలని మంత్రిత్వ శాఖ భావిస్తోంది.
- ★ ఇది ప్రధానంగా పునరావాసం, వైద్య సౌకర్యాల ఏర్పాటు, కౌన్సెలింగ్, అవగాహన, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక సంబంధాలు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో కలయిక మొదలైన వాటిపై దృష్టి సారిస్తుంది.

**భారత్‌లో భిక్షాటన:**

- ★ పేదరికం మరియు నిరుద్యోగం సమస్యలతో ముడిపడి ఉంది.
- ★ ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారీ పరిమాణంలో ఉంది. అంతేకాక దేశాన్ని ఆందోళన పెట్టే సామాజిక సమస్య ఇది.
- ★ భిక్షాటన అనేది సమాజానికి ఒక సమస్య అయినప్పటికీ.. భిక్షాటన చేసేవారు ఎక్కువగా ఉండటం అంటే.. దేశంలో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకోలేకపోవడమే.
- ★ 2011 జనాభా లెక్కల ప్రకారం, భారతదేశంలో మొత్తం బిచ్చగాళ్ల సంఖ్య 4,13,670. గత జనాభా లెక్కలతో పోలిస్తే.. ఇది గణనీయంగా పెరిగింది.
- ★ 2011 జనాభా లెక్కల ప్రకారం.. భిక్షాటన చేసేవారి సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ అగ్రస్థానంలో ఉండగా, ఉత్తరప్రదేశ్ మరియు బీహార్ వరుసగా రెండు మూడు స్థానాల్లో ఉన్నాయి. అయితే, ఇదే లెక్కల ప్రకారం.. లక్షద్వీప్‌లో ఇద్దరు మాత్రమే ఉండటం విశేషం.
- ★ ఓ అంచనా ప్రకారం, దేశమంతటా.. 3 లక్షల మంది పిల్లలు భిక్షాటన చేస్తున్నారు. వ్యసనం నుండి మాదకద్రవ్యాల వరకు, హింసాత్మక బెదిరింపులు, కొట్టడం వరకు ప్రతిదానిని వారితో భిక్షాటన చేయించేందుకు ఉపయోగిస్తున్నారు.
- ★ భారతదేశంలో ప్రతి సంవత్సరం 40,000 మంది పిల్లలు అపహరణకు గురవుతున్నారని భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ నివేదించింది.

**భిక్షాటన - చట్టాలు:**

- ★ భారతదేశంలో, భిక్షాటన చేసేవారిని శిక్షించే కేంద్ర ప్రభుత్వ చట్టం లేదు. అయినప్పటికీ, 22 రాష్ట్రాలు (కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలతో సహా) యాచక నిరోధక చట్టాలను కలిగి ఉన్నాయి.

**బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్, 1959:**

- ★ యాచిస్తున్నట్టుగా తొలిసారి నేరం రుజువైతే 3 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ జైలు శిక్ష విధించాలని చట్టం నిర్దేశిస్తుంది.

★ అదే విషయంలో మరోసారి నేరం రుజువైతే.. ఆ వ్యక్తిని 10 సంవత్సరాల పాటు నిర్బంధించవచ్చు.

★ వారెంట్ లేకుండానే యాచకులను అరెస్టు చేసే అధికారాన్ని పోలీసులకు కట్టబెట్టింది చట్టం.

## క్రిమినల్ లా (సవరణ) చట్టం, 2013:

★ ఇది బిచ్చమెత్తుకునే దోషికి (10 సంవత్సరాలు) జైలు శిక్ష విధిస్తుంది.

★ బిచ్చగాళ్లను వారెంట్ లేకుండా అరెస్టు చేయవచ్చు.

★ విచారణ లేకుండానే వారికి జైలు శిక్ష విధించబడవచ్చు లేదా షెల్టర్ హోమ్‌లు/సర్టిఫైడ్ సంస్థలకు పంపబడవచ్చు.

★ బిచ్చగాడికి 3-10 సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించవచ్చు.

★ బిచ్చగాడిపై ఆధారపడిన వ్యక్తులను కూడా కోర్టు నిర్బంధించవచ్చు.

★ భిక్షాటన చేయడానికి పురిగొల్పిన వ్యక్తులకు జరిమానాను విధిస్తుంది.

## భిక్షాటనకు కారణాలు

★ భారతదేశంలో అంధులు, చెవిటి, మూగ లేదా శారీరక వికలాంగులకు చికిత్స మరియు సామాజిక పునరావాసం కోసం తగిన సదుపాయాలు లేవు. ఎటువంటి ప్రత్యామ్నాయం లేకపోవడం వలన ఆ వ్యక్తులు భిక్షాటన చేయవలసి వస్తుంది.

★ కుటుంబం, సమాజం నుండి మద్దతు లేకపోవడం తరచుగా చివరి ఎంపికగా భిక్షాటన మార్గాన్ని ఆశ్రయించవలసి వస్తుంది.

★ సాధారణంగా ప్రజలను భిక్షాటన చేయడానికి ప్రేరేపించేవి ఆర్థిక అంశాలే. వీటిలో పేదరికం, నిరుద్యోగం, ఉపాధి లేకపోవడం వంటివి ముఖ్యమైనవి.

★ డబ్బు లేకపోవటం వలన వారు ఆకలి బాధ నుంచి బయటపడటానికి యాచన చేయక తప్పడం లేదు.

★ వంశపారంపర్య వృత్తి, కుటుంబ అస్తవ్యస్తత మరియు వైధవ్యం కూడా భిక్షాటనకు కారణాలు.

★ కుటుంబం యొక్క సామాజిక-ఆర్థిక పరిస్థితుల కారణంగా పిల్లలు తరచుగా యాచకవృత్తిలోకి జారుకుంటున్నారు.

★ భారతదేశంలో దాతృత్వం మరియు ఆహారాన్ని ఇవ్వడం అనేది ఒక మతపరమైన ఆచారంగా అనుసరించ-బడుతుంది. దీని కారణంగా ప్రజలు తరచుగా ఆ సమర్పణలను తీసుకొంటూ.. సులభంగా జీవించే మార్గాన్ని ఆశ్రయిస్తారు.

★ ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే నష్టాలు కలగడంతోపాటు వారు వలస పోవడానికీ, వలస వెళ్లిన ప్రాంతంలో పని దొరక్కపోవడం వంటి కారణాలతో భిక్షాటన చేయవలసి వస్తుంది.

★ నిరాశ, పని చేయడానికి ఇష్టపడకపోవడం, ఒంటరిగా ఉండే ధోరణి వంటివి భిక్షాటనకు దారి తీస్తున్నాయి.

★ మద్యపానం మరియు మాదకద్రవ్యాల వినియోగం వల్ల ప్రజలు తమ వద్ద ఉన్నదంతా పోగొట్టుకొని, భిక్షాటన చేసుకొని బతికే స్థితికి దిగజారుతున్నారు.

## యాచకుల వల్ల సమస్యలు:

★ భిక్షాటన అనేది మానవ అక్రమ రవాణాకు ప్రధాన వనరుగా మారింది. మానవ అక్రమ రవాణా చేసేవారు నిరాశ్రయులను కిడ్నాప్ చేసి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. వారి కోసం ఎటువంటి ఫిర్యాదులు నమోదు కానందున ఈ పిల్లలను ఎవరూ గుర్తించడం లేదు.

★ స్మగ్లర్లు మరియు మాఫియాలు తమ వ్యవస్థీకృత నేరాలను పూర్తి చేయడానికి భిక్షాటనలో ఉన్న పిల్లలను తరచుగా ఉపయోగించుకుంటారు.

★ భిక్షాటనలో పాల్గనే పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. అందువలన, భవిష్యత్తులో వారు తరచుగా నేర కార్యకలాపాలలో మునిగిపోతారు.

★ చిన్నపిల్లలు మరియు బాలికలను కిడ్నాప్ చేసి వ్యభిచారం కోసం ఇతర దేశాలకు రవాణా చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇది దానితో పాటు డ్రగ్ సరఫరా వంటి ఇతర వ్యవస్థీకృత నేరాలకు దారి తీస్తుంది.

## ముఖ్యమైన తీర్పులు

### రామ్ లఖన్ వర్సెస్ స్టేట్:

- ★ ఈ కేసు 'యాచక నిరోధక చట్టం'తో వ్యవహరిస్తుంది.
- ★ ఈ కేసును విచారించిన ఢిల్లీ హైకోర్టు.. భిక్షాటనను దూషించడానికి దూరంగా ఉంది. దాని అవసరం మరియు ఒత్తిడికి సంబంధించిన సాధారణ న్యాయ సిద్ధాంతాలపై తులనాత్మక ప్రసంగం, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం మరియు స్వేచ్ఛ యొక్క సూత్రాల ద్వారా దాని చట్టబద్ధతను సమర్థించింది.
- ★ భిక్షాటనపై అసమంజసమైన నిషేధాలు రాజ్యాంగ విరుద్ధమనీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, ఆర్టికల్ 19(1)(ఎ) ప్రాథమిక హక్కులను హరించడమేనని పేర్కొంది.
- ★ హర్ష్ మందర్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కర్ణికా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో.. ఢిల్లీ హైకోర్టు 'బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గరీ యాక్ట్ - 1959లోని కొన్ని సెక్షన్లు ఢిల్లీలో కూడా అమలు చేయడానికి ప్రయత్నించినప్పుడు అది రాజ్యాంగ విరుద్ధమని బెగ్గింగ్ చట్టాన్ని కొట్టివేసింది.
- ★ **సుహైల్ రషీద్ భట్ వర్సెస్ జమ్మూ కశ్మీర్ మరియు ఇతరులు (2019):** జమ్మూ మరియు కాశ్మీర్ హైకోర్టు బిచ్చగాళ్లపై ఆ రాష్ట్రం చేసిన చట్టాన్ని కొట్టివేసింది.

## ప్రభుత్వ చర్యలు:

- ★ **స్మైల్ స్కీమ్:** భిక్షాటనలో ఉన్న వ్యక్తులకు సమగ్ర పునరావాసం కల్పిస్తుంది.
- ★ భిక్షాటనలో ఉన్న వ్యక్తులకు ఆహారం, షెల్టర్ హోమ్‌లు, వైద్య సదుపాయాలు, కౌన్సెలింగ్, పునరావాసం మరియు ప్రాథమిక డాక్యుమెంటేషన్, విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు ఆర్థిక సంబంధాలు వంటి ప్రాథమిక అవసరాలను అందించడంపై ఈ పథకం దఅష్టి సారించింది.
- ★ **నిరాశ్రయుల అభ్యున్నతి మరియు పునరావాస విధానం-2021:** విధానంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వం బిచ్చగాడు రహిత పథకాన్ని రాష్ట్రంలోని అన్ని డివిజన్‌లకు విస్తరించడానికి నిబంధనలను రూపొందిస్తుంది.
- ★ తద్వారా వారు స్వయం సమఅద్ధి సాధించడానికి, స్వతంత్రంగా బతికేందుకు ఉద్యోగ అవకాశాలను సృష్టించడానికి ప్రయత్నిస్తుంది.
- ★ **స్కిల్ డెవలప్‌మెంట్:** పైలట్ ప్రాజెక్టు ప్రాతిపదికన యాచకులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం కోసం నేషనల్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులు విడుదల చేసింది.
- ★ **ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్:** భిక్షాటన చేస్తున్న పిల్లలతో సహా సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు సురక్షితమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడం కోసం ఇది మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖచే అమలు చేయబడుతోంది.

## భవిష్యత్ కార్యచరణ:

- ★ **పేదరిక నిర్మూలన:** పేదరిక నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. పేదరికం కారణంగా చాలా మంది భిక్షాటనకు పూనుకున్నప్పటికీ అది పెనుముప్పుగా మారింది.
- ★ **పునరావాసం:** చిన్న చిన్న ఆశ్రయాలను ఏర్పాటు చేయాలి. వారికి ఉద్యోగాలు కల్పించడంలో సహాయపడే నైపుణ్యాలను అందించాలి.
- ★ **అవగాహన కార్యక్రమాలు:** భిక్షాటన చేయడం ఎంత అవమానకరమో పేదలకు తెలియజేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
- ★ **జాతీయ చట్టం:** భిక్షాటన చేసేవారికి జరిమానాలు విధించే బదులు వారి గౌరవాన్ని గౌరవించే చట్టం అవసరం.
- ★ వ్యభిచార గృహాల యజమానులు మరియు ట్రాఫికర్‌లు ఒక వ్యక్తిని లైంగికంగా దోపిడీ చేసినందుకు వారిని శిక్షించే చట్టాలు తీసుకురావడం చాలా ముఖ్యం.

★ **దోపిడీకి గురైన వారి సంక్షేమానికి చర్యలు:** దోపిడీకి గురైన వారికి ప్రత్యామ్నాయాలను చూపడం, ఉద్యోగం, ఉపాధిని సృష్టించడం, అవసరమైన విద్య మరియు నైపుణ్యాలను వారికి అలవర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.

★ వీధి బాలలు, ట్రాఫిక్ పోలీసులు, ఎన్జీవోలతో కలిసి పనిచేసి యాచక వృత్తిని నిర్మూలించడానికి కృషి చేయాలి.

## గిరిజనుల ఆరోగ్యంపై జాతీయ నివేదిక, 2018

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ ప్రపంచంలోని ఆదివాసీల హక్కులను పరిరక్షించేందుకు, అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీల అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

★ 2018లో ఇదే రోజున, గిరిజన ప్రజల ఆరోగ్యంపై ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ భారత ప్రభుత్వానికి మొదటి జాతీయ నివేదికను సమర్పించింది.

★ 13 మంది సభ్యుల కమిటీని ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు భారత ప్రభుత్వం గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నియమించాయి.

### నివేదిక వివరాలు:

★ భారతదేశంలోని 809 బ్లాకులలో గిరిజన ప్రజలు ఉన్నారు. అటువంటి ప్రాంతాలు షెడ్యూల్డ్ ప్రాంతాలుగా పేర్కొనబడ్డాయి.

★ అయితే, దాదాపు ఐదున్నర కోట్ల మంది షెడ్యూల్డ్ ప్రాంతాల వెలుపల, చెల్లాచెదురుగా మరియు అట్టడుగున ఉన్న మైనారిటీలుగా నివసిస్తున్నారు.

★ గత 25 ఏళ్లలో గిరిజన ప్రజల ఆరోగ్య స్థితి ఖచ్చితంగా మెరుగుపడింది.

★ అయితే, ఇతరులతో పోలిస్తే ఐదేళ్లలోపు వయసు పిల్లలు చనిపోవడం గిరిజనుల్లో కాస్తంత పెరగడం ఆందోళన కలిగించే విషయం.

★ ఇతరులతో పోలిస్తే.. గిరిజన పిల్లలలో పిల్లల పోషకాహార లోపం 50% ఎక్కువ.

★ గిరిజనులలో మలేరియా మరియు క్షయవ్యాధి మూడు నుండి 11 రెట్లు ఎక్కువ.

★ జాతీయ జనాభాలో గిరిజనులు 8.6% మాత్రమే ఉన్నప్పటికీ, భారతదేశంలో మొత్తం మలేరియా మరణించేవారిలో సగం మంది గిరిజనులే ఉంటున్నారు.

★ పోషకాహార లోపం, మలేరియా మరియు మరణాలు గిరిజన ప్రజలను పీడిస్తూనే ఉన్నాయి.

★ క్రమంగా, రక్తపోటు మరియు మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధులకు చికిత్స చేయడం చాలా కష్టం మారింది. ఇవి గిరిజన పెద్దల ఆరోగ్యానికి, మనుగడకు ముప్పు కలిగిస్తున్నాయి.

★ గిరిజన ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆసుపత్రుల వంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ప్రజారోగ్య సంరక్షణ సంస్థలపై ఎక్కువగా ఆధారపడతారు.

★ గిరిజన ప్రాంతాల్లోని ప్రజారోగ్య సంస్థల్లోని సౌకర్యాలలో 27% నుండి 40% లోటు ఉంది. వైద్యులలో 33% నుండి 84% లోటు ఉంది. గిరిజనులకు ప్రభుత్వ వైద్యం కోసం నిధులతో పాటు మానవ వనరుల కొరత ఏర్పడింది.

★ గిరిజనులకు ఆరోగ్య సంరక్షణ ప్రణాళిక రూపకల్పన చేయడంలో గిరిజన ప్రజల భాగస్వామ్యం చాలా తక్కువ. ఇది ఏ స్థాయిలోనైనా (స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయి) అలాగే ఉంది.

★ రాష్ట్రంలోని గిరిజన జనాభా శాతానికి సమానమైన ఎస్టీ సబ్ ప్లాన్‌లో భాగంగా అదనపునిధులను కేటాయించి ఖర్చు చేయాలి. అయితే, దాదాపుగా అన్ని రాష్ట్రాలూ దీనిని ఉల్లంఘించాయి.

★ 2015-16 అంచనా ప్రకారం, గిరిజనుల ఆరోగ్యంపై ఏటా 15,000 కోట్లు అదనంగా ఖర్చు చేయాలి. కానీ, దీనికి సంబంధించిన ఖాతాలుగానీ, జవాబుదారీగానీ ఇప్పటి వరకూ లేదు.

**ఈ నివేదిక చేసిన ముఖ్యమైన సిఫార్సులు:**

- ★ రాబోయే 10 సంవత్సరాలలో గిరిజనుల ఆరోగ్య స్థితిని సంబంధిత రాష్ట్ర సగటులతో సమానంగా తీసుకొచ్చే లక్ష్యంతో జాతీయ గిరిజన ఆరోగ్య కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించాలి.
- ★ 10 ముఖ్యమైన ఆరోగ్య సమస్యలు, ఆరోగ్య సంరక్షణ అంతరం, మానవ వనరుల అంతరం మరియు పాలనాపరమైన సమస్యలను పరిష్కరించడానికి కమిటీ దాదాపు 80 చర్యలను సూచించింది.
- ★ అదనపు నిధుల కేటాయించాలి. తద్వారా గిరిజన ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం చేసే వ్యయం జాతీయ ఆరోగ్య విధానం (2017) పేర్కొన్న లక్ష్యానికి సమానంగా మార్చాలి.

## ఆహార బలవర్ధకం (ఫుడ్ ఫోర్టిఫికేషన్)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ ఇటీవల, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పోషన్ 2.0 కింద దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలకు 100 శాతం బలవర్ధకమైన బియ్యం పంపిణీ చేస్తున్నట్టు తెలిపింది.

**ఆహార బలవర్ధకం అనగా..**

- ★ ఆహారాన్ని బలవర్ధకం (ఫోర్టిఫికేషన్) చేయడం అంటే.. ఆహారంలో పోషకాల నాణ్యతను మెరుగుపరచడానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సూక్ష్మపోషకాల (విటమిన్లు మరియు ఖనిజాలు)ను ఉద్దేశపూర్వకంగా పెంచడం.

**బలవర్ధక ఆహారం ప్రాముఖ్యత:**

- ★ **సూక్ష్మపోషకాలు:** ఇతర ఆహార వనరుల నుండి సులభంగా అందుబాటులో లేని సూక్ష్మపోషకాలను అందించడంలో ఫోర్టిఫికేషన్ సహాయపడుతుంది.
- ★ **పోషకాహార లోపాన్ని పరిష్కరించడం:** ఫోర్టిఫికేషన్‌లో భాగంగా సామాజిక మరియు పోషకాహార భద్రతా కార్యక్రమాలు భారత్‌లో పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించున్నాయి.
- ★ **వ్యాధులను తగ్గిస్తుంది:** వివిధ విటమిన్లు మరియు పోషకాలను అందించడం వలన ప్రజలను వ్యాధులకు దూరంగా ఉంచి, వైద్య ఖర్చులను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రపంచవ్యాప్తంగా.. వ్యాధుల సంభవించడానికి 7.3% సూక్ష్మపోషకాల లోపమేనని అంచాలు ఉన్నాయి.
- ★ **తక్కువ ఖర్చు:** ప్రస్తుతం ఉన్న సాంకేతికత మరియు డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించుకొంటే.. ఫుడ్ ఫోర్టిఫికేషన్‌ను చాలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని రాబట్ట వచ్చు. అంచనాల ప్రకారం ప్రతి 1 రూపాయి పటిష్టత కోసం ఖర్చు చేస్తే 9 రూపాయల విలువైన ప్రయోజనాలు కలుగుతాయి.
- ★ **సామాజికంగా ఆమోదయోగ్యమైనది:** దీనిని అలవాటు చేసేందుకు ప్రజల ఆహారపు అలవాట్లలో ఎలాంటి మార్పులు అవసరం లేదు.
- ★ పోషకాహార లోపాలు చిన్న ఆర్థిక వ్యవస్థల్లో ఎక్కువగా కనిపిస్తాయి. అయితే, ఫుడ్ ఫోర్టిఫికేషన్ ద్వారా కొన్ని నివారించదగిన లోపాలు తలెత్తకుండా చూసుకోవచ్చు.

**ప్రతికూలతలు:**

- ★ **అధిక పోషకాహారం:** ఆహారాన్ని బలపరచడం వల్ల శరీరంలో పోషకాలు అదనంగా చేరే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఉదాహరణ: హైపర్విటమినోసిస్
- ★ **రైతు సమస్యలు:** ఫోర్టిఫికేషన్ భారతీయ రైతులు, రైస్ మిల్లులు వంటి ఆహార సంబంధిత వ్యవస్థలకు హానికలిగిస్తుంది. అంతేకాకుండా.. కొద్ది పరిమాణంలో ఉండే బహుళజాతి సంస్థలకు మాత్రమే ఇది ప్రయోజనం చేకూరుస్తుంది.
- ★ **సేంద్రీయ పరిశ్రమకు సవాలు:** భారతదేశంలో సేంద్రీయ ఆహార వినియోగం పెరుగుతోంది. అయితే, ఫుడ్ ఫోర్టిఫికేషన్ అనేది.. సేంద్రీయ ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు కూడా ఇబ్బందులను తీసుకురానుంది.

★ **తక్కువ పోషకాహారం:** ఇవి సహజమైన సంపూర్ణ పోషకాహారాల వలె పూర్తి పోషకమైనవి కావు.

★ **విషపూరితం:** కొన్ని సింథటిక్ రసాయన విటమిన్లు మరియు ఖనిజాలను జోడించడం పెద్ద పరిమాణంలో ఉన్న పోషకాహార సమస్యను పరిష్కరించదు. పోషకాహార లోపం ఉన్న జనాభాలో ఇది విషపూరితం కావచ్చు.

**ప్రభుత్వ చర్యలు:**

★ **జాతీయ పోషకాహార మిషన్:** 2018లో, ప్రధాన మంత్రి కార్యాలయం జాతీయ పోషకాహార మిషన్‌ను ప్రారంభించింది. తక్కువ ఖర్చుతో ఆహారాన్ని ఫోర్టిఫికేషన్ చేయడం ద్వారా.. విటమిన్ మరియు ఖనిజ లోపాలను నియంత్రించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

★ **మధ్యాహ్న భోజనం పథకం:** 2021 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవలు మరియు మధ్యాహ్న భోజన పథకాల ద్వారా బలవర్ధకమైన బియ్యాన్ని పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

★ **మిల్క్ ఫోర్టిఫికేషన్ ప్రాజెక్ట్:** ఇది 2017లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రపంచ బ్యాంక్ మరియు టాటా ట్రస్ట్‌ల సహకారంతో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్ ద్వారా ప్రారంభించబడింది. ఇది వినియోగదారులలో విటమిన్ లోపాన్ని పరిష్కరించడానికి ఉద్దేశించబడింది.

**FSSAI నిబంధనలు 2016:**

★ గోధుమ పిండి మరియు బియ్యం (ఐరన్, విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్‌తో),

★ పాలు మరియు ఎడిబుల్ ఆయిల్ (విటమిన్ ఎ, డిలతో),

★ డబుల్ ఫోర్టిఫైడ్ సాల్ట్ (అయోడిన్ మరియు ఐరన్ తో),

★ FSSAI ప్రకారం, 1 కిలో బలవర్ధకమైన బియ్యంలో ఐరన్ (28 మి.గ్రా - 42.5 మి.గ్రా),

★ ఫోలిక్ యాసిడ్ (75-125 మైక్రోగ్రామ్) మరియు విటమిన్ బి-12 (0.75-1.25 మైక్రోగ్రామ్) ఉంటాయి.

**భవిష్యత్ కార్యచరణ:**

★ జాతీయ ఆహార భద్రతా చట్టం కింద పౌరుల హక్కులు తప్పనిసరిగా బియ్యం మరియు గోధుమలను మించి మిల్లెట్‌లు, పప్పులు, నూనెలు, గుడ్లు మరియు పాలను కవర్ చేయాలి.

★ ఆహారాన్ని బలవర్ధకం చేసే కొత్త పద్ధతులను అన్వేషించడానికి మరిన్ని పరిశోధనలు జరగాలి.

★ బలవర్ధకమైన ఆహారాలలో పోషక స్థాయిలు తగ్గకుండానూ, పరిమితి దాటకుండానూ చూసుకోవడానికి తగినంత తనిఖీ వ్యవస్థ ఉండాలి.

## కుల గణన

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ కుల గణన వివరాలను తప్పించి సామాజిక ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) - 2011 వివరాలను, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు విడుదల చేశాయి. అయితే, కులగణన వివరాలను ఇప్పట్లో విడుదల చేసే ప్రతిపాదనేదీ లేదని సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ తెలిపింది.

★ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ భారత ప్రభుత్వం జనాభా గణన చేసిన ప్రతిసారీ ఎస్సీ, ఎస్టీలను తప్ప ఇతర కులాల వారిని లెక్కించలేదు. లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.

**కుల గణన అనగా..**

★ కులం అనేది ఒక సామాజిక వాస్తవికత. ఇది ఒకరి సామాజిక స్థితిని, సామాజిక సంబంధాల పరిమితులను నిర్ణయిస్తుంది. అంతేకాక ఒక వ్యక్తి జీవితంలో పురోగతికి అవకాశాలను కూడా నిర్ణయిస్తుంది.

**ఇప్పుడు తెరపైకి రావడానికి కారణాలు:**

★ **ఆంధ్రప్రదేశ్:** 2021 జాతీయ జనాభా గణనలో ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ)ను కూడా లెక్కించేందుకు

కుల ఆధారిత జనాభా గణనను చేపట్టాలంటూ కేంద్రాన్ని అభ్యర్థించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

★ **బీహార్:** 2021 జనాభా గణనలో కుల గణనను కూడా నిర్వహించాలని బీహార్ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్కడ కొన్ని రాజకీయ పార్టీలు కూడా కుల గణనను నిర్వహించడానికి అనుకూలంగా ఉన్నాయి.

★ **మహారాష్ట్ర:** వెనుకబడిన తరగతుల కుల గణన అనేది పరిపాలనాపరంగా కష్టంగా ఉందని, గజిబిజి ప్రాజెక్టు అని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. 2021 జనాభా గణనను నిర్వహిస్తున్నప్పుడు రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల కులాల డేటాను సేకరించాలని మహారాష్ట్ర దాఖలు చేసిన రిట్ పిటిషన్‌కు ప్రతిస్పందనగా ప్రభుత్వం ఈ అఫిడవిట్‌ను దాఖలు చేసింది.

★ **కేంద్ర ప్రభుత్వ తిరస్కరణ:** జనాభా గణనలో ఎస్సీ, ఎస్టీలకు కాకుండా ఇతర కులాల వారీగా జనాభాను లెక్కించకూడదని భారత ప్రభుత్వం విధాన పరంగా నిర్ణయించింది.

**కుల గణన - అనుకూల వాదనలు:**

★ ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ స్థాయిలకు మద్దతివ్వడానికి న్యాయస్థానాలు 'క్వాంటిఫైయబుల్ డేటా'ను కోరుకుంటున్నాయనకుంటే.. కుల గణన అనేది చట్టపరమైన అవసరం కూడా కావచ్చు.

★ అస్పష్టమైన అంచనాల ఆధారంగా ప్రజా విధానాలను రూపొందించకూడదు. విద్య మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్లు వంటి విధానాలతో మెరుగైన ఫలితాలను రాబట్టడానికి జనాభా యొక్క కుల కూర్పుపై ఖచ్చితమైన డేటా అవసరం.

★ కనీసం 30 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు గరిష్ట పరిమితిని దాటినందున క్షేత్ర స్థాయిలో ఖచ్చితమైన అంచనా వేయడానికి కుల ఆధారిత జనాభా గణన అవసరం.

★ మన రాజ్యాంగం కూడా కుల గణనను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు: ఆర్టికల్ 340 సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన వారి స్థితిగతులను అంచనా వేయడానికి మరియు ఏ చర్యలు తీసుకోవాలో ప్రభుత్వాలకు సిఫార్సులను అందించడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చింది.

★ కుల ఆధారిత నిశ్చయాత్మక కార్యాచరణ కార్యక్రమాలు లేదా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది.

★ సమకాలీన భారతీయ సమాజాన్ని మరియు అసమానతలను అర్థం చేసుకోవడానికి, వాటిని సరిదిద్దడానికి ఇది అవసరమని కొంతమంది భావిస్తున్నారు.

★ కులం అనేది ప్రతికూలతకు మూలం మాత్రమే కాదు. ఇది మన సమాజంలో హక్కులు మరియు ప్రయోజనాలకు చాలా ముఖ్యమైన మూలం కూడా.

★ **సచార్ కమిటీ సిఫార్సు:** భారతదేశ ముస్లిం ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిని పరిశోధించడానికి స్థాపించబడింది. మైనారిటీల సాపేక్ష ప్రతికూలతను నొక్కి చెప్పడంలో మతపరమైన డేటా లభ్యత సహాయకరంగా ఉందని కమిటీ పేర్కొంది. తత్ఫలితంగా, కులాల్లోని అనుమానిత విభాగాలను గుర్తించడానికి ఇలాంటి కుల డేటా అవసరం.

**కుల గణన - వ్యతిరేక వాదనలు:**

★ జనాభా గణనలో కులాల వారీగా గణన 1951 నుండి ఒక విధానంగా ఇవ్వబడింది. కుల గణన చేయడానికి జనాభా గణన అనువైన సాధనం కాదు. ఎందుకంటే చాలా మంది ప్రజలు గణనలో కులాన్ని నమోదు చేసుకోవడం లేదు.

★ సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలతో ఒక కొత్త ఓటు బ్యాంకును సృష్టించేందుకు రాజకీయ పార్టీలకు కుల గణన సహాయం చేస్తుంది.

- ★ ఉద్యోగాలు మరియు విద్యలో ప్రస్తుత 27 శాతం కంటే ఎక్కువ కోటాల కోసం రాజకీయ మరియు సామాజిక గందరగోళాన్ని రేకెత్తిస్తుంది. ఉదాహరణకు: పటేళ్లు, గుజ్జర్లు, జాట్‌లు మరియు ఇతర కులాలు రిజర్వేషన్లు డిమాండ్ చేస్తున్నాయి.
- ★ భారతదేశం కులాన్ని తొలగించడానికి, దాని ప్రభావాన్ని తగ్గించడానికి ప్రయత్నిస్తుండగా, కుల గణన కుల విభజనలను బలోపేతం చేస్తుంది.
- ★ కుల గుర్తింపు వివిధ తరగతుల మధ్య ఘర్షణకు దారి తీస్తుంది. ఇది కుల శత్రుత్వాన్ని పెంచుతుంది.
- ★ మత సమూహాల నుండి వ్యతిరేకత: కుల గణనకు హిందువుల మాత్రమే కాక, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు కూడా భయపడుతున్నారు. ఎందుకంటే ఈ వర్గాలలో కూడా కులాలు ఉన్నాయి.

**కుల గణన - ప్రయోజనాలు:**

- ★ దారిద్ర్య రేఖ సమాచారం దేశంలో ఎంత మంది పేదలు ఉన్నారో తెలియజేస్తుంది. అయితే, ఎస్ఈసీసీ డేటా ఆ పేదలు ఎవరో చెబుతుంది. సరైన వ్యక్తి ప్రయోజనం పొందేలా చేయడంలో ఇది మరింత ఉపయోగపడుతుంది.
- ★ కుల గణన ద్వారా అందించబడిన డేటా.. వికేంద్రీకృత పాలన, ప్రణాళిక, అభివృద్ధి కోసం ఉపయోగించబడుతుందని భావిస్తున్నారు.
- ★ కుల గణన ఒక వైపు, మానవ శాస్త్ర వాస్తవాలను ముందుకు తెస్తుంది. మరోవైపు, సామాజిక న్యాయానికి అవసరమైన పటిష్టమైన అభివృద్ధి విధానాలను రూపొందించడానికి ఆధారాన్ని అందిస్తుంది.
- ★ ప్రజలు రాజకీయంగా సంఘటితమయ్యేలా చేయడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సంఖ్యాబలం ఉందని, వారి సామూహిక గుర్తింపు గుర్తించబడుతుందని ప్రజలు గ్రహించినప్పుడు, దాని ఆధారంగా సామాజిక ఉద్యమాలు మొదలవుతాయి.
- ★ ఏయే జాతుల అభివృద్ధి చెందలేదో కులగణన తెలుపుతుంది.
- ★ ఎన్ఎస్ఎస్ డేటా ప్రకారం, అగ్రశ్రేణి కులాల్లోని దిగువ నాలుగు వర్గాలు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నాయి. దళితులలో తొలి సగంలో ఉండే వారి కంటే ఆ దిగువ నాలుగు వర్గాల్లో ఉండే వారే పేదవారు.
- ★ ఇండియా హ్యూమన్ డెవలప్‌మెంట్ సర్వే ప్రకారం.. 8-11 సంవత్సరాల వయస్సు గల దళిత పిల్లలలో 56% మంది చదవలేకపోతుంటే.. అయితే 32% మంది అగ్రవర్ణాల పిల్లలు, 47% ఓబీసీ పిల్లలు చదవలేకపోతున్నారు. అందువల్ల, ప్రస్తుత పరిస్థితిని ప్రతిబింబించే డేటాను సేకరించడానికి ఇదే సరైన సమయం.

**స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ చర్యలు:**

- ★ **కాకా కలేకర్ కమిషన్:** 1953లో కాకా కలేకర్ కమిషన్ (ఆర్టికల్ 340 ప్రకారం) భారతదేశ భూభాగంలోని సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితులను పరిశోధించడానికి ఏర్పాటు చేయబడింది.
- ★ **బి.పి. మండల్ కమిషన్:** 1979లో మండల్ కమిషన్ (ఆర్టికల్ 340 ప్రకారం), భారతదేశంలోని "సామాజికంగా లేదా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించే" ఉద్దేశ్యంతో స్థాపించబడింది.
- ★ **ఇంద్ర సాహ్నీ కేసు:** 1992లో, ఇతర వెనుకబడిన తరగతుల సమూహాలు, విభాగాలను చేర్చడం మరియు చేర్చకపోవడం వంటి అంశాలను పరిశీలించడానికి ఒక శాశ్వత సంస్థను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.
- ★ **రాజ్యాంగ సంస్థగా ఎన్‌సీబీసీ:** 2018లో, ఎన్‌సీబీసీ (నేషనల్ కమీషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్)ను రాజ్యాంగ సంస్థగా చేశారు. (102వ సవరణా 2018తో రాజ్యాంగ సంస్థగా మార్చబడింది).
- ★ **రాజ్యాంగ సవరణ:** 102వ రాజ్యాంగ సవరణ చట్టం కొత్త ఆర్టికల్స్ 338 (బి), 342 (ఎ)ను చేర్చారు.
- ★ **ఆర్టికల్ 338 (బి):** సామాజికంగా మరియు

విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఫిర్యాదులు మరియు సంక్షేమ చర్యలను పరిశీలించడానికిఎన్‌సీబీసీకి అధికారాన్ని అందిస్తుంది.

★ **ఆర్టికల్ 342 (ఎ):** వివిధ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి రాష్ట్రపతికి అధికారం ఇస్తుంది.

★ **రోహిణి కమిషన్:** ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఉప-వర్గీకరణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి రోహిణి కమిషన్‌ను అక్టోబర్ 2017లో (రాజ్యాంగంలోని ఆర్టికల్ 340) ఏర్పాటు చేశారు. ఇటీవల, కేంద్రం ఈ కమిషన్ గడువుని జనవరి 31, 2023 వరకు పొడిగించింది.

## BRAIN DRAIN IN INDIA

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, ప్రభుత్వం భారత పౌరసత్వాన్ని వదులుకుంటున్న వారి డేటాను విడుదల చేసింది.

**ముఖ్యాంశాలు:**

★ గత మూడేళ్లలో 3.9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. భారతీయ వలసదారులు స్థిరపడిన 103 దేశాలలో అమెరికా అగ్రస్థానంలో నిలిచింది.

★ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకారం, 2021లోనే 1.63 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. వారిలో 78,000 మందికి పైగా అమెరికా పౌరసత్వం తీసుకున్నారు.

★ 2019లో 1.44 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకోగా, 2020లోఆ సంఖ్య 85,256కి పడిపోయి, 2021లో మళ్లీ పెరిగింది.

**బ్రెయిన్ డ్రెయిన్ అనగా..**

★ విద్యావంతులు, అధిక నైపుణ్యం ఉన్న వ్యక్తులు మెరుగైన పని పరిస్థితులన కల్పించడమే కాకుండా ఎక్కువ డబ్బు సంపాదించే అవకాశం కల్పించే దేశానికి తరలిపోవడాన్ని బ్రెయిన్ డ్రెయిన్‌గా నిర్వచించవచ్చు.

★ 2021 మొదటి తొమ్మిది నెలల్లో 1,00,000 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని, గత ఐదేళ్లలో ఆ సంఖ్య 6,00,000 కంటే ఎక్కువని నివేదించబడింది.

**ప్రధాన కారణాలు:**

★ భారతీయ అర్హతలతో.. భారతదేశంలో వచ్చే జీతాల కంటే అమెరికా, ఇతర యూరోపియన్ దేశాలలో అధిక జీతాలను పొందవచ్చు.

★ పరిశోధన మరియు స్కాలర్‌షిప్‌లను కొనసాగించాలనుకునే వారిని ప్రోత్సహించడానికి సరైన వ్యవస్థ భారతదేశంలో లేదు. భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిలో పరిశోధన మరియు అభివృద్ధిపై ఖర్చు పెట్టేది 1% కంటే తక్కువగా ఉంటుంది. అయితే దక్షిణ కొరియా 4.23% కంటే ఎక్కువగానూ, చైనా 2.11%ను ఖర్చు చేస్తున్నాయి.

★ సీట్లు, ఖాళీల కోసం భారత్‌లో విపరీతమైన పోటీ ఉంటున్నందున విద్యార్థులు పోటీ తక్కువగా ఉన్న విదేశాలకు వెళ్తున్నారు.

★ భారతీయ విశ్వవిద్యాలయాలు ముఖ్యంగా వైద్య రంగంలో, అనేక తూర్పు ఐరోపా దేశాలలో కంటే అధిక రుసుములను వసూలు చేస్తాయి. ఉదాహరణకు, ఉక్రెయిన్, బెలారస్ మరియు పోలాండ్‌లలో అధిక సంఖ్యలో భారతీయ విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారు.

★ ఒక వ్యక్తికి విద్యాపరమైన లేదా విజయాలు ఉన్నప్పటికీ తగినంత కీర్తిని వారికి రావడం లేదు. కాబట్టి, ప్రతిభావంతులైన వ్యక్తులు తమ ప్రతిభను గుర్తించి గౌరవించే మంచి ప్రదేశాలకు వెళ్తున్నారు.

★ భారత సమాజం ఒక పనిని భారత్‌లో చేస్తున్న వ్యక్తికి గౌరవించినప్పటికీ.. అదే పనిని విదేశాల్లో చేస్తున్న వారిని అంతకంటే ఎక్కువగా గౌరవిస్తుంది.

- ★ పశ్చిమ దేశాల్లోని జీవన ప్రమాణాలు చాలా మంది భారతీయులను ఆకర్షించాయి.
- ★ భారతదేశంలోని అనేక ప్రాంతాలు తగినంతగా అభివృద్ధి చెందలేదు. అందువల్ల వారు విదేశాలలో అవకాశాలను వెతుక్కుంటున్నారు.
- ★ అనేక దేశాలు వలస జనాభాకు అనుకూలంగా ఉండే విధానాలను ప్రారంభించాయి. ఉదాహరణకు, వృద్ధాప్య జనాభా ఎక్కువగా ఉన్న స్కాండినేవియన్ దేశాలు వలసదారులకు ద్వారాలు తెరుస్తున్నాయి.

**బ్రెయిన్ డ్రెయిన్ ప్రభావం:**

- ★ బ్రెయిన్ డ్రెయిన్ కుటుంబాలు విడిపోవడానికి కారణమవుతుంది.
- ★ ఆర్థిక వ్యవస్థకు భంగం కలిగిస్తుంది.
- ★ కరెన్సీ విలువ తగ్గింపు, కఠినమైన ఇమ్మిగ్రేషన్ విధానాలకు సంబంధించి విదేశాల్లో మార్పులు.. ఆయా దేశాల్లో భారతీయ విద్యార్థులు పెట్టిన పెట్టుబడిని వారు తిరిగి పొందడానికి అడ్డంకిగా మారతాయి. కొంతమంది కన్సల్టెంట్ల ప్రకారం, 80% పైగా విద్యా రుణాలు వ్యక్తిగత గృహాలను తాకట్టు పెట్టి తీసుకోబడ్డాయి.
- ★ మెరుగైన ఉపాధ్యాయులు మరియు నిపుణులు వలస వెళ్లడం వల్ల దేశీయంగా విద్య నాణ్యత దెబ్బతింటుంది.
- ★ భారతీయ ప్రతిభావంతులు వారి నైపుణ్యంతో విదేశాలకు సహాయం చేస్తున్నారు. ఫలితంగా.. భారతదేశం గుర్తింపును, దాని వలన కలిగే ప్రయోజనాలు రెండింటినీ కోల్పోతుంది. ఉదాహరణకు, అభిజీత్ బెనర్జీ, అమర్త్యసేన్, హర్ గోవింద్ ఖోరానా వంటి నోబెల్ గ్రహీతలు భారతీయ సంతతికి చెందినవారు అయినప్పటికీ.. వారు నోబెల్ ప్రైజ్‌లను విదేశీ పౌరులుగానే గెలుపొందారు.
- ★ ఇంజనీర్లు, ఆరోగ్య నిపుణులు భారీ సంఖ్యలో వలసపోయినప్పుడు కీలక కార్యకలాపాలలో మానవ వనరుల కొరత ఏర్పడుతుంది. ఉదాహరణకు, అనేక దశాబ్దాలుగా, భారతదేశంనుంచి అభివృద్ధి చెందిన దేశాలకు ఆరోగ్య రంగ నిపుణులు, నైపుణ్యం ఉన్నవారు ఎక్కువగా వలస వెళుతున్నారు. ఫలితంగా భారత్‌లో నర్సులు మరియు వైద్యుల కొరత ఉంది.
- ★ ఓటర్ల సంఖ్యలో భారీ తగ్గుదల. అధిక అర్హత కలిగిన వ్యక్తులను రాజకీయాల్లోకి రాకుండా చేస్తుంది.

**ప్రభుత్వ చర్యలు:**

- ★ **రామానుజన్ ఫెలోషిప్:** భారతదేశం వెలుపల ఉన్న తెలివైన భారతీయ శాస్త్రవేత్తలు భారతదేశంలో శాస్త్రీయ పరిశోధనలు చేపట్టడం కోసం ఉద్దేశించబడింది.
- ★ **రామలింగస్వామి రీ-ఎంట్రీ ఫెలోషిప్:** విదేశాల్లోని లైఫ్ సైన్సెస్, మోడరన్ బయాలజీ బయోటెక్నాలజీ మరియు ఇతర సంబంధిత రంగాలలో పని చేస్తూ.. తమ పరిశోధనా ఆసక్తులను కొనసాగించేందుకు స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారత శాస్త్రవేత్తలను ప్రోత్సహించే కార్యక్రమం.
- ★ **విజిటింగ్ అడ్వాన్స్‌డ్ జాయింట్ రీసెర్చ్ (వజ్రా) ఫ్యాకల్టీ స్కీమ్‌ను సందర్శించడం:** విదేశాల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, విద్యావేత్తలను (ఎన్‌ఆర్‌ఐలు సహా) ప్రభుత్వ నిధులతో నడుస్తున్న సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేసేందుకుగానూ భారత్‌కు తీసుకొచ్చే కార్యక్రమం ఇది.

**భవిష్యత్ కార్యచరణ:**

- ★ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ రంగంలో పెట్టుబడిని జీడీపీలో 2%కి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం విధానాలను రూపొందించాలి. మేధావులను భారతదేశానికి తిరిగి ఆకర్షించడానికి, ప్రభుత్వం మరిన్ని అత్యాధునిక పరిశోధనా సంస్థలను నిర్మించాలి.
- ★ భారతదేశంలో స్థిరపడటానికి అవసరమైన వృత్తి అనుకూల పన్ను ప్రోత్సాహకాలను అందించాలి.
- ★ పాశ్చాత్య దేశాలతో సమానంగా ప్రొఫెసర్లు మరియు

ఇతరుల జీతాలను ఇవ్వడం వలన ప్రతిభావంతులు దేశంలో మిగులుతారు.

★ సర్క్యులర్ మైగ్రేషన్ మరియు రిటర్న్ మైగ్రేషన్‌ను ప్రోత్సహించే విధానాలను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి, అంటే, విదేశాలకు వెళ్లిన భారతీయులు వారి శిక్షణ లేదా అధ్యయనాలు పూర్తయిన తర్వాత స్వదేశానికి తిరిగి వచ్చేలా ఆకర్షించే విధానాలు.

★ భారతదేశంలో పన్నుల విధానం వలన ప్రజలు పొదుపు చేసుకొనేందుకు మిగిలేది చాలా తక్కువని చాలా మంది ఆర్థికవేత్తలు నమ్ముతున్నారు.

**ప్రాక్టీసు ప్రశ్న:**

★ భారతదేశంలో బ్రెయిన్ డ్రెయిన్‌కు ప్రధాన కారణాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి? దానిని అరికట్టడానికి కొన్ని చర్యలను సూచించండి?



# సైన్స్ అండ్ టెక్నాలజీ

## ట్రాన్స్ ఫ్యాట్స్

★ ట్రాన్స్‌ఫ్యాట్స్ లేదా ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ అనేవి ఒక రకమైన అసంతృప్త కొవ్వు పదార్థాలు. ఇటీవల ఇవి ప్రజల్లో తీవ్ర అనారోగ్యానికి కారణమవుతున్నాయి. వీటిని హైడ్రోజినేషన్ ప్రక్రియ ద్వారా కృత్రిమంగా తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా.. ద్రవరూప కూరగాయల నూనెను అర్ధఘన (సెమి సాలిడ్) పదార్థంగా మారుస్తారు.

### ట్రాన్స్‌ఫ్యాటీ యాసిడ్స్ - ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం

★ **ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న మరణాలు:** ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. కృత్రిమ ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ తీసుకోవడం వలన ప్రపంచ వ్యాప్తంగా సుమారు 5.4 లక్షల మరణాలు సంభవిస్తున్నాయి.

★ **భారత్‌లో మరణాలు:** దేశంలో గుండె జబ్బుల కారణంగా ఏటా దాదాపు 15 లక్షల కంటే ఎక్కువ మంది మరణిస్తున్నారు. ఈ మరణాల్లో దాదాపు 5% (71,000) మంది ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ వలన మృత్యువాత పడుతున్నారు.

★ **ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) నియమాలు:** ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాల ప్రకారం.. అన్ని రకాల వంట నూనెలు, వనస్పతి, బేకరీ పదార్థాలు, వెన్న, కూరగాయల నుంచి తయారు చేసే కొవ్వు పదార్థాలు మొదలైన వాటిని ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ జనవరి 2021 నాటికి 3% కంటే తక్కువగా, జనవరి 2022 నాటికి 2% కంటే తక్కువ ఉండాలి.

★ **ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ నిర్మూలన:** 2023 నాటికి కృత్రిమంగా తయారు చేసే ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లను ఆహారాల నుంచి పూర్తిగా తొలగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది.

★ **ట్రాన్స్‌ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే పదార్థాలు:**

◆ హైడ్రోజినేటెడ్ నూనె లేదా వనస్పతి.

◆ చిప్స్, బిస్కెట్ల వంటి చిరుతిళ్లు.

◆ చికెన్, ఉల్లిపాయ వేపుళ్లు.

★ వంట నూనెలను మళ్లీ మళ్లీ వాడడం వలన ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్ల గాఢత ఆహారంలో అధికమవుతుంది.

### ఆరోగ్యంపై చూపే చెడు ప్రభావాలు:

★ **గుండె జబ్బులు:** ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి మంచి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. అందువలన ట్రాన్స్ ఫ్యాట్స్‌తో కూడిన ఆహారం వలన గుండె జబ్బుల ప్రమాదం 27% అధికంగా ఉంటుంది.

★ నాడీ వ్యవస్థ అభివృద్ధికి మరియు సాధారణ కంటి చూపుకు అవసరమైన ఆవశ్యక ఫ్యాటీ ఆమ్లాలపై చెడు ప్రభావం చూపి శరీర ఎదుగుదలపై ప్రభావం చూపుతాయి.

★ **పెద్దపేగు కేన్సర్:** 67 ఏళ్లు పైబడిన వ్యక్తుల్లో అధికంగా ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు తీసుకొని, నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ (ఎన్ఎస్ఏఐడీ) ఉపయోగించని వారిలో పెద్ద పేగు కేన్సర్ వచ్చే అవకాశం 50% పైనే.

★ **మధుమేహం:** ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు మధుమేహానికి ఎంత మేర కారణమవుతాయో స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే, 80 వేల మంది అధికంగా ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు తీసుకున్న మహిళల్లో పరిశోధనలు చేసినప్పుడు వారికి మధుమేహ ముప్పు 40% మేర అధికంగా ఉందని తేలింది.

★ **స్త్రీలలో అనారోగ్య సమస్యలు:** ట్రాన్స్ ఫ్యాట్స్ తీసుకొనే మహిళల్లో రొమ్ము కేన్సర్ ముప్పు అధికం అని తేలింది.

★ **గర్భస్థ శిశువు ఎదుగుదల లోపాలు:** ట్రాన్స్‌ఫ్యాట్స్‌ను అధికంగా తీసుకోవడం వలన పిండంలోని నాడీ వ్యవస్థ మరియు కంటి చూపు మందగించి ఎదుగుదల లోపాలు ఏర్పడవచ్చు.

★ **పిల్లలు:** ట్రాన్స్ ఫ్యాట్స్ వలన ఎదిగే పిల్లల్లో అలెర్జీ సంబంధిత వ్యాధులు అధికంగా సంభవిస్తున్నాయి.

★ **పోషకాహార లోపం:** ట్రాన్స్ ఫ్యాట్స్ ఆవశ్యక కొవ్వుల అభివృద్ధిని అడ్డుకుంటాయి. దాంతో పోషకాహార లోపం ఏర్పడి పిల్లల్లో మేధోవికాసం కుంటుపడుతుంది.

**ట్రాన్స్ ఫ్యాట్స్ మరియు ప్రభుత్వ చర్యలు:**

★ **హార్ట్ ఎటాక్ రీవైండ్:** 2022 నాటికి భారత్‌లో ట్రాన్స్ ఫ్యాట్లను తొలగించాలన్న ఎఫ్ఎస్ఎస్ఏఐ లక్ష్యాన్ని ప్రచారం చేసే 30 సెకన్ల ప్రభుత్వ ప్రకటన.

★ **లోగో:** 'ట్రాన్స్ ఫ్యాట్ రహిత ఆహారం' లోగోను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ప్రారంభించారు.

★ **ఈట్ రైట్ ఇండియా:** భారత్‌లో ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడం, జీవనశైలి వ్యాధులను అరికట్టడంతోపాటు పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం తెచ్చిన ప్రజా చైతన్య కార్యక్రమం.

## ఎస్ఎస్ఎల్‌వీ – డీ1 / ఈఓఎస్ – 2 ప్రయోగం

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇస్రో ఇటీవల చేపట్టిన ఎస్ఎస్ఎల్‌వీ – డీ 1/ఈఓఎస్ – 2 ప్రయోగం విఫలమైంది. రాకెట్ ప్రాథమిక దశ విజయవంతమైనా.. ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ – 2 (135 కిలోలు), ఆజాదీ శాట్ (8 కిలోలు) ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టలేక పోయారు.

**ప్రయోగ లక్ష్యాలు:**

★ పై రెండు ఉపగ్రహాలను భూమధ్య రేఖకు 350 కి.మీ. ఎత్తులో వృత్తాకార భూకక్ష్య (లో ఎర్త్ ఆర్బిట్)లో ప్రవేశ పెట్టడం.

★ ఈఓఎస్ – 2 అధునాతన రిమోట్ సెన్సింగ్ (భూ పరిశీలన) కార్యకలాపాలకు ఉద్దేశించింది. ఇది పరారుణ స్థాయిలో వాతావరణ అధ్యయనాలకు, భూమిని పర్యవేక్షించడం వంటి కార్యకలాపాలకు ఉద్దేశించినది.

**ఆజాదీ శాట్:**

★ ఇది ఒక్కొక్కటీ 50 గ్రాముల బరువున్న 75 చిన్న పేలోడ్ల సముదాయం. ఇది పూర్తిగా విద్యార్థులచే అనుసంధానించబడింది.

★ దీనిని కక్ష్యలోని అయనీకరణ ధార్మికత (ఐనైజేషన్ రేడియేషన్) కొలవడానికి మరియు 'హమ్' రేడియో ఫ్రీక్వెన్సీలో పనిచేసే ట్రాన్స్ పాండర్స్ ఔత్సాహిక ఆపరేటర్లు ఉపయోగించడానికి తయారు చేశారు.

**ప్రయోగం ఎంతవరకూ సఫలమైంది? ఎక్కడ విఫలమైంది?:**

★ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వీ) లోని మూడు ఘన ఇంధన దశలు సజావుగా పనిచేశాయి. అయితే, ఉపగ్రహాలు కక్ష్యలోకి ప్రవేశపెట్టే దశలో లోపం వలన ఉపగ్రహాలను పూర్తిగా పోగొట్టుకోవలసి వచ్చింది.

★ సెన్సార్లు సరిగా పని చేయకపోవడం వలన ఉపగ్రహాలను వృత్తాకార కక్ష్యలో కాకుండా దీర్ఘవృత్తాకార కక్ష్యలో (ఎల్లిప్టికల్) ప్రవేశపెట్టడం జరిగింది.

**ఉపగ్రహాలను ఎందుకు కోల్పోవలసి వచ్చింది?**

★ ఉపగ్రహాలను భూమికి అత్యంత సమీపం దూరంలో (కేవలం 76 కిలోమీటర్లు) ప్రవేశ పెట్టడం వలన అవి వాతావరణ ప్రభావానికి లోనయ్యాయి.

★ వాతావరణ ప్రభావానికి లోనైనప్పుడు తగిన ఇంధనాన్ని మండించి 'థ్రస్ట్' ఇవ్వకపోతే భూమి యొక్క గురుత్వాకర్షణ వలన ఘర్షణకు లోనై మండిపోతాయి.

**ప్రయోగంలో ఎక్కడ పొరపాటు జరిగింది?**

★ రాకెట్ గమనం నిర్దేశిత మార్గం నుంచి తప్పినట్లయితే.. ఆ సమాచారాన్ని ప్రయోగ కేంద్రానికి చేరవేసే సెన్సార్లు ఉంటాయి. వాటి నుంచి వచ్చే సమాచారం ఆధారంగా రాకెట్ గమనాన్ని సరిచేసే అవకాశం ఉంటుంది.

★ ఇటువంటి అనేక సెన్సార్లు రాకెట్లో ఉండటం వలన ఏదైనా కారణం వలన కొన్ని సెన్సార్లు పనిచేయకపోతే.. మిగిలిన సెన్సార్లు ఆ సమాచారాన్ని భూమికి చేరవేస్తాయి.

★ ఈ ప్రయోగ విఫలానికి సెన్సార్లు విఫలమైనట్లు గుర్తించకపోవడం మరియు తగు తక్షణ చర్యలు

చేపట్టకపోవడమే కారణమని ఇస్రో ఒక ప్రకటనలో వెల్లడించింది.

**పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ వంటి రాకెట్లు విజయవంతంగా పనిచేస్తున్నప్పుడు ఎస్ఎస్ఎల్వీ రాకెట్ల అవసరం ఏమిటి?**

★ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్, జియో సింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్లు అధిక పేలోడ్ సామర్థ్యాన్ని కలిగి అధిక ఇంధనాన్ని వినియోగిస్తాయి. తక్కువ భూకక్ష్యలో ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడానికి అంత సామర్థ్యం, ఇంధనం అవసరం లేదు.

★ ఎస్ఎస్ఎల్వీ తక్కువ ఖర్చుతో 10 కిలోల నుంచి 500 కిలోల వరకూ చిన్న మరియు మధ్యస్థ ఉపగ్రహాల ప్రయోగానికి అనువుగా ఉంటుంది.

★ ఎస్ఎస్ఎల్వీలో మూడు దశల్లోనూ ఘన ఇంధనాలను ఉపయోగించడం వలన ప్రయోగం సులభం అవుతుంది. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీలోని ద్రవ ఇంధన దశల వలన రాకెట్ ప్రయోగాలు అత్యంత సంక్లిష్టంగా ఉంటాయి.

## భారత్‌లో సౌర విద్యుత్

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ 2030 నాటికి భారత్ దాదాపు 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. దీనిని అందుకోవాలంటే.. 2030 నాటికి ఏటా దాదాపు 30 గిగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయవలసి ఉంటుంది.

**భారత్‌లో సౌర విద్యుత్ పరిశ్రమ - సవాళ్లు:**

★ **దేశంలో సౌర ఫలకాల తయారీ లేకపోవడం:** దేశీయ సోలార్ తయారీ పరిశ్రమ 2019లో 3.1 గిగావాట్ల కన్నా తక్కువగా ఉంది.

★ **సామర్థ్య కొరత:** దేశీయ తయారీదారులు చైనా కంపెనీలతో పోటీ తట్టుకోవడానికి సాంకేతికంగా, ఆర్థికంగా తగిన సామర్థ్యం లేదు.

★ **దిగుమతులపై అధికంగా ఆధారపడటం:** సౌర విద్యుత్ పరిశ్రమ అధికంగా దిగుమతుల మీదే ఆధారపడుతోంది. ఫోటో వోల్టాయిక్ సెల్స్, మాడ్యూల్స్ మరియు అనుబంధ ఉత్పత్తులు చైనా నుంచి అధికంగా దిగుమతి అవుతున్నాయి.

★ **చైనా నుంచి డంపింగ్:** చైనా నుంచి చౌక ఉత్పత్తులు వచ్చి పడుతుండటంతో.. స్థానిక తయారీ దారులు మార్కెట్‌ను కోల్పోతున్నారు.

★ **డొమెస్టిక్ కంటెంట్ రిక్వయిర్‌మెంట్ – అమల్లో సమస్యలు:** ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల వలన స్థానిక తయారీ దారుల నుంచి కొనుగోళ్లకు ఆటంకం కలుగుతోంది.

★ **నైపుణ్యాల కొరత :** ప్రభుత్వ విధానాల్లో నైపుణ్య అవసరాలను గుర్తించినప్పటికీ.. ఈ రంగంలో నైపుణ్య కొరత చాలా తీవ్రంగా ఉంది.

★ **సోలార్ కంపెనీలకు నిధుల కొరత:** సోలార్ ప్రాజెక్టుల నుంచి ఆశించినంత రాబడి లేకపోవడంతో.. ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న బ్యాంకింగ్ రంగం ఈ ప్రాజెక్టులకు రుణాలు ఇవ్వడానికి ఆసక్తి చూపడం లేదు.

★ **తక్కువ టారిఫ్‌లు:** భారత్‌లో సోలార్ చార్జీలు ప్రపంచంలోనే అత్యల్పంగా ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని మరింత తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇది భారత్‌లో సౌర పరిశ్రమ అభివృద్ధికి ప్రధాన అవరోధంగా మారింది. ఉదాహరణ: రాష్ట్రాలు ఒక యూనిట్ సౌర విద్యుత్‌కు 2.5 – 2.8 రూపాయల మాత్రమే చెల్లించానికి ముందుకొస్తున్నాయి.

**సౌర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు:**

★ **జాతీయ సౌరశక్తి మిషన్ (నేషనల్ సోలార్ మిషన్):** భారత్ ఇంధన భద్రతను కాచుకొంటూ.. పర్యావరణ పరంగా సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుంటున్నాయి.

★ **ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఐఆర్ఈడీఏ):** పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల కోసం టర్మ్ లోన్లను అందించడానికి న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఈ నాన్ బ్యాంకింగ్

ఫైనాన్సింగ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు.

- ★ **నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ:** న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ మంత్రిత్వ శాఖ పరిధిలోని స్వతంత్ర సంస్థ. ఇది దేశంలోని ప్రధాన పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్&డీ) సంస్థ.
- ★ **సస్టెయినబుల్ రూఫ్‌టాప్ ఇంప్లిమెంటేషన్ ఫర్ సోలార్ ట్రాన్స్‌ఫిగరేషన్ ఆఫ్ ఇండియా (సృష్టి):** దేశంలో రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్లు స్థాపించడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తోంది.
- ★ **సోలార్ పార్క్ స్కీము:** పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎమ్ఎన్ఆర్ఈ) వివిధ రాష్ట్రాలలో దాదాపు 500 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ పార్కులను ఏర్పాటు చేయడానికి ఈ పథకాన్ని రూపొందించింది. కొత్త సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనను సులభతరం చేయడానికి, సోలార్ పార్కులను స్థాపించడానికి భారత ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించాలని ఈ పథకం ప్రతిపాదిస్తుంది.
- ★ **అల్ట్రా మెగా రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ పార్కుల ఏర్పాటు:** ఇది ఇప్పటికే ఉన్న సోలార్ పార్క్ పథకం కింద అల్ట్రా మెగా రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ పార్క్‌లను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన పథకం.
- ★ **పీఎమ్ కుసుమ్:** ఈ పథకం గ్రిడ్‌కు కనెక్ట్ చేసిన పునరుత్పాదక ఇంధన విద్యుత్ ప్లాంట్లు (0.5 – 2 మెగావాట్లు)/సోలార్ వాటర్ పంపులు/గ్రిడ్ కనెక్ట్ చేయబడిన వ్యవసాయ పంపులకు ఉద్దేశించబడింది. దీని ద్వారా రైతులకు సోలార్ విద్యుత్ ఆధారిత మోటార్లను పంపిణీ చేస్తారు.
- ★ **అటల్ జ్యోతి యోజన (అజయ్):** సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేసే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని 2016 సెప్టెంబరులో ప్రారంభించారు.

## సోలార్ విద్యుత్ తయారీని ప్రోత్సహించే కార్యక్రమాలు:

- ★ **ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం:** భారత్‌లో సోలార్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఎగుమతులను పెంచడానికి అధిక సామర్థ్యం గల సోలార్ ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కల్పించడం.
- ★ **సూర్య మిత్ర కార్యక్రమం:** సౌర శక్తి రంగంలో నైపుణ్యాలను కలిగిన శ్రామిక శక్తిని తయారు చేయడం.
- ★ **నేషనల్ స్కిల్ ఇండియా మిషన్:** యువతకు అవసరమైన నైపుణ్యాలను పెంచడానికి వివిధ నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టడం.
- ★ **దిగుమతుల అడ్డగింపు:** కేంద్ర ప్రభుత్వం సోలార్ పరికరాల దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తోంది. అంతేకాకుండా, వీటిపై అదనపు కస్టమ్స్ సుంకాన్ని కూడా విధించాలని యోచిస్తోంది.
- ★ **వడ్డీ రాయితీ పథకం:** సోలార్ మాడ్యూల్స్, సెల్స్, బ్లాక్స్, వేఫర్స్ తయారీ సంస్థలకు ఇచ్చిన రుణాలకు వడ్డీ రాయితీ పథకాన్ని కేంద్రం ప్రారంభించాలని యోచిస్తోంది.
- ★ **డొమెస్టిక్ కంటెంట్ రిక్వయిర్‌మెంట్:** దేశంలో బలమైన తయారీ పరిశ్రమను ప్రోత్సహించడానికి దీనిని తీసుకొచ్చారు.

## అంతర్జాతీయ కార్యక్రమాలు

- ★ **అంతర్జాతీయ సౌరకూటమి:** భారత్ స్థాపించిన ఈ కూటమిలో 122 దేశాలు సభ్యులుగా చేరాయి. వీటి ప్రధాన లక్ష్యం సౌర విద్యుత్ ఉత్పత్తిలో అంతర్జాతయ సహకారం.
- ★ **వన్ సన్ – వన్ వరల్డ్ – వన్ గ్రిడ్:** పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలో ప్రధానంగా సౌర శక్తి రంగంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యం.

## క్రిటికల్ మినరల్స్ మరియు మినరల్ సెక్యూరిటీ పార్టనర్‌షిప్ (ఎమ్ఎస్‌పీ)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ మినరల్ సెక్యూరిటీ పార్టనర్‌షిప్‌లో భారత్‌కు చోటు దక్కకపోవడంపై ప్రభుత్వంలో ఆందోళన పెరుగుతోంది.

**మినరల్ సెక్యూరిటీ పార్టనర్‌షిప్ అనగా..**

★ చైనా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో, కీలకమైన ఖనిజ సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి అమెరికా నేతృత్వంలో ఏర్పడ్డ ప్రతిష్టాత్మక భాగస్వామ్యం.

★ దీనిలో అమెరికా సహా పది సభ్యదేశాలు ఆస్ట్రేలియా, కెనడా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, స్వీడన్, యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ కమిషన్.

**లక్ష్యం:**

★ సభ్యదేశాల ఆర్థికాభివృద్ధికి అవసరమైన కీలకమైన ఖనిజాలను ఉత్పత్తి చేయడం, శుద్ధి చేయడం, రీసైకిల్ చేయడం.

★ కోబాల్ట్, నికెల్, లిథియం మరియు 17 అరుదైన ఖనిజాల మీద ఈ కూటమి ప్రధానంగా దృష్టి సారించింది.

**ప్రాముఖ్యత:**

★ అధిక పర్యావరణ, సామాజిక మరియు పాలనా ప్రమాణాలకు కట్టుబడి ఉండే.. వ్యూహాత్మక సరఫరా గొలుసులో ప్రభుత్వ మరియు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి ఎమ్ఎస్‌పీ సహాయం చేస్తుంది.

**క్రిటికల్ మినరల్స్ అంటే ఏమిటి?**

★ సాంకేతికతలను ఉపయోగించడానికి అవసరమైన కీలక ముడి పదార్థాలు. వీటి సరఫరాలో అంతరాయం కలిగితే.. కీలక సాంకేతికతల లభ్యత నిలిచిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ ఖనిజాలను మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల తయారీ నుంచి బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెళ్లు, పవన విద్యుత్ టర్బైన్ వంటి హరిత సాంకేతికతల వరకూ ప్రతి చోటా ఉపయోగిస్తున్నారు.

★ హరిత ఇంధన, ఇతర సాంకేతికతలకు అవసరమైన కీలకమైన ఖనిజాల కోసం డిమాండు రాబోయే దశాబ్దాల్లో గణనీయంగా పెరుగుతుందని అంచనా..

★ వివిధ దేశాలు వాటి అవసరాలు మరియు వ్యూహాత్మక లక్ష్యాల ఆధారంగా సొంత ఖనిజాల జాబితాను రూపొందించుకుంటాయి.

★ అయితే, విద్యుత్ వాహనాల తయారీలో వినియోగించే గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ ఖనిజాలు, కంప్యూటర్ చిప్‌ల తయారీలో, సోలార్ ప్యానెళ్ల తయారీలో కీలకమైన సిలికాన్, అయస్కాంతాల తయారీలో ఉపయోగించే అరుదైన ఖనిజాల వంటి వాటి మీదే ప్రధానంగా ప్రపంచ దేశాలు దృష్టి సారిస్తున్నాయి.

★ ఏరోస్పేస్, సమాచార మరియు రక్షణ పరిశ్రమలకు కూడా యుద్ధ విమానాలు, డ్రోన్‌లు, రేడియో సెట్లు మరియు ఇతర క్లిష్టమైన పరికరాల తయారీలో ఇటువంటి ఖనిజాలనే ఉపయోగిస్తాయి.

**ఈ వనరులు ఎందుకు కీలకమైనవి?**

★ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరియు హరిత ఇంధనాల వైపు మారుతుండటంతో.. ఈ వనరులు వాటి ఆర్థిక వ్యవస్థలకు ప్రాణాధారంగా పరిణమిస్తున్నాయి.

★ ఏదైనా కారణం చేత ఈ ఖనిజాల లభ్యత దెబ్బతింటే.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దీని ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది.

**ఎమ్ఎస్‌పీ భారత్‌కు ఎందుకు కీలకం**

★ రవాణాకు సంబంధించి పెద్ద ఎత్తున విద్యుత్ వాహనాలకు మారే లక్ష్యంతోపాటు ఎలక్ట్రానిక్స్ తయారీకి భారత్ కృషి చేస్తున్నందున అందుకు అవసరమైన ముడి పదార్థాల సరఫరాల అత్యంత కీలకం.

★ అరుదైన మూలకాలను తేలిక మూలకాలు మరియు భార మూలకాలుగా వర్గీకరించారు. ఇప్పటి వరకూ 17రకాల మూలకాలను అరుదైన భూ మూలకాలు (రేర్ ఎర్త్ మెటల్స్)గా గుర్తించారు.

- లాంథనం, సెరియం, నియోడైమియం, ప్రాసియోడైమియం, సమారియం వంటి మూలకాలు భారత్‌లోనే లభిస్తున్నప్పటికీ.. డిస్ప్రోజియం, టెర్బియం, యూరోపియం వంటి మూలకాలు భారత్‌లో లభించడం లేదు. అందువలన ఈ ఖనిజాలను భారత్ దిగుమతి చేసుకొంటోంది.
- భారత్‌కి అరుదైన మూలకాల అన్వేషణ, మైనింగ్, ప్రాసెసింగ్ తదితర అంశాలపై తగిన నైపుణ్యం లేకపోవడమే ఎమ్ఎస్‌పీలో భారత్‌కు చోటు దక్కలేదని విమర్శకుల వాదన.

### క్రిటికల్ మినరల్స్ విషయంలో భారత్ చర్యలు:

- **లిథియం ఒప్పందం:** అర్జెంటీనా దేశంలో లిథియంను ఉత్పత్తి చేయడానికి ఆ దేశ కంపెనీతో భారత్ 2020లో ఒప్పందం కుదుర్చుకుంది.
- **ఖనిజ్ బిదేశ్ ఇండియా లిమిటెడ్ (కబిల్):** భారత దేశీయ మార్కెట్‌కు కీలకమైన, వ్యూహాత్మక ఖనిజాల సరఫరా కోసం మూడు ప్రభుత్వ సంస్థల జాయింటు వెంచర్‌గా కబిల్‌ను కేంద్రం ఏర్పాటు చేసింది. ఖనిజాల సరఫరా మాత్రమేకాక దిగుమతులపై పూర్తిగా ఆధారపడటం తగ్గించడం దీని లక్ష్యం.
- **ఇండియా – ఆస్ట్రేలియా క్రిటికల్ మినరల్స్ ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్‌నర్‌షిప్:**_ ఆస్ట్రేలియాకు చెందిన క్రిటికల్ మినరల్స్ ఫెసిలిటేషన్ ఆఫీస్ మరియు కబిల్ ఇటీవల ఖనిజాల సరఫరాపై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. భారత అంతరిక్ష మరియు రక్షణ పరిశ్రమలకు మరియు సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీలు, విద్యుత్ వాహనాల తయారీకి అవసరమైన ఖనిజాలు ఆస్ట్రేలియాలో విరివిగా లభిస్తున్నాయి.

## లంపీ స్కిన్ డిసీజ్ (ఎల్ఎస్‌డీ)

### వార్తల్లో ఎందుకు ఉంది?

- గత కొన్ని వారాలుగా రాజస్థాన్ మరియు గుజరాత్‌లలో లంపీ స్కిన్ డిసీజ్ కారణంగా దాదాపు 3 వేల పశువులు చనిపోయాయి. 2019 నుంచి ఆసియాలో ఈ వ్యాధి ఎక్కువగా వ్యాపిస్తోంది.

### లంపీ స్కిన్ డిసీజ్ అంటే ఏమిటి?

- గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యునైజేషన్ నివేదిక ప్రకారం.. ఎల్ఎస్‌డీ వ్యాధి కాప్రి పాక్స్ వైరస్ వలన వస్తుంది. ఇది జన్యు పరంగా గోట్ పాక్స్, షీప్ పాక్స్ వైరస్ కుటుంబానికి చెందినది.
- ఎల్ఎస్‌డీ పశువులకు ప్రధానంగా కీటకాల వంటి వాహకాల ద్వారా సోకుతుంది. వ్యాధి సంక్రమించిన పశువుల్లో గడ్డల వలే కనిపించే వృత్తాకార కణుపులు చర్మంపై ఏర్పడతాయి.

### ఇతర లక్షణాలు:

- బరువు తగ్గడం, పాల దిగుబడి తగ్గడం, జ్వరం, నోట్లో పుండ్లు, అధికంగా లాలాజలం స్రవించడం.
- గర్భంతో ఉన్న ఆవులు, గేదెలు ఈ వ్యాధి వలన గర్భస్రావానికి గురవుతాయి. కొన్ని పశువులు చనిపోతున్నాయి.

### భారత్‌లో ఈ వ్యాధి చరిత్ర:

- సెప్టెంబరు 2020లో మహారాష్ట్రలో ఈ వైరస్‌ను గుర్తించారు. గుజరాత్‌లో కూడా గత కొన్ని సంవత్సరాలుగా అడపాదడపా కేసులు నమోదవుతున్నాయి. అయితే, ప్రస్తుతం పశు మరణాల సంఖ్య అధికంగా ఉండటం ఆందోళన కలిగించే విషయం.
- దీంతో ఈ వ్యాక్సిన్ పంపిణీ అత్యవసరంగా విస్తరించాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- ఈ ఏడాది మే నెలలో పాక్‌లోని పంజాబ్‌లో కూడా ఎల్ఎస్‌డీ కారణంగా 300 పైగా ఆవులు మరణించాయి.
- ఈ వ్యాధి చాలా ఆఫ్రికన్ దేశాల్లో సాధారణమే. అయితే, 2012 నుంచి ఆగ్నేయ ఐరోపా మరియు పశ్చిమాసియా, మధ్య ఆసియాల్లో వేగంగా విస్తరించింది. 2019 నుంచి ఆసియాలో ఎల్ఎస్‌డీ వ్యాప్తి అధికంగా కనిపిస్తోంది.

### మానవులకు ప్రమాదం ఉందా?

- ★ ఈ వ్యాధి జూనోటిక్ వ్యాధి కాదు. అంటే.. ఇది జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందదు.
- ★ ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ ప్రకారం.. వ్యాధి సోకిన పశువుల్లో 1 నుంచి 5 % మరణాల రేటును సాధారణమైనదిగా పరిగణించవచ్చు.
- ★ వ్యాధి సోకిన జంతువుల పాలు మరగబెట్టడం లేదా పాశ్చరైజేషన్ తరువాత వినియోగించుకోవచ్చు.

**ప్రభుత్వ చర్యలు:**

- ★ గుజరాత్ ప్రభుత్వం 14 ప్రభావిత జిల్లాల నుంచి పశువుల రవాణాను నిషేధించింది. దాదాపు 11 లక్షల పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు.
- ★ జాతీయ డైరీ డెవలప్‌మెంటు బోర్డు 28 లక్షల డోసుల గోట్‌పాక్స్ వ్యాక్సిన్‌ను గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలకు సరఫరా చేసింది.
- ★ పశువుల కాపరులకు, పాడిరైతులకు ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మార్గదర్శనం చేసేందుకు టోల్ ఫ్రీ నంబరు 1962ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

**వ్యాధి వ్యాప్తిని అరికట్టడం:**

- ★ క్రిమి సంహారక రసాయనాలను పిచికారీ చేసి పశువుల కొట్టాలను శుభ్రం చేయాలి.
- ★ వ్యాధి సోకిన పశువులను వెంటనే సాధారణ పశువుల నుంచి వేరు చేసి వైద్యులను సంప్రదించాలి.
- ★ వ్యాధి వ్యాప్తిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం ద్వారా వేగవంతంగా టీకాలను ప్రభుత్వం నుంచి పొందవచ్చు.

**ప్రపంచ జంతు ఆరోగ్య సంస్థ ప్రకారం..**

- ★ ఎల్ఎస్‌డీ నియంత్రణ మరియు నిర్మూలన అనేవి వ్యాధిని ముందస్తుగా గుర్తించడంపైనే ఆధారపడి ఉంటాయి. తద్వారా టీకాల ద్వారా ఇతర జంతువులకు సోకకుండా అడ్డుకోవచ్చు.
- ★ చనిపోయిన పశువులను తొలగించడం మరో సవాలు. ఎందుకంటే.. కళేబరాలను సరిగా తొలగించకపోతే.. అనారోగ్య, పారిశుధ్య సమస్యలు తలెత్తుతాయి.
- ★ మృతి చెందిన పశువులను దహనం చేయడం శ్రేయస్కరం.

## రీప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ ఇటీవల భారత్ రీప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ (ఆర్ఎల్ఎఫ్) సాధించిందనీ, దేశంలోని 31 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం సంతానోత్పత్తి రేటు 2.1 లేదా అంత కంటే తక్కువగానే ఉందని భారత ప్రభుత్వం నివేదించింది.
- ★ భారత ప్రభుత్వం భారత దేశ కుటుంబ నియంత్రణ 2030 విజన్ డాక్యుమెంటును కూడా ఆవిష్కరించింది.

**రీప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ అనగా..**

- ★ జనాభాను ఒక తరం నుంచి మరొక తరానికి సరిగ్గా భర్తీ చేసే సంతానోత్పత్తి రేటును **రీప్లేస్‌మెంట్ లెవెల్ ఫెర్టిలిటీ రేటు** అంటారు.
- ★ ప్రపంచ జనాభా అంచనా 2022 నివేదిక ప్రకారం.. 2023లో భారత్ చైనాను అధిగమించి అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరిస్తుంది.

**టోటల్ ఫెర్టిలిటీ రేటు అనగా..**

- ★ ఒక మహిళకు ఆమె జీవిత కాలంలో పుట్టిన లేదా పుట్టే అవకాశం ఉన్న మొత్తం పిల్లల సంఖ్యను **టోటల్ ఫెర్టిలిటీ రేటు (టీఎఫ్ఆర్)** అంటారు.
- ★ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే – 5 ప్రకారం.. భారత టీఎఫ్ఆర్ 2015 – 16లో 2.2 ఉండగా.. 2019 – 21 నాటికి 2.0కి తగ్గింది.

**భారత కుటుంబ నియంత్రణ విజన్ - 2030**

**ప్రాధాన్యతలు:**

- ★ **యుక్త వయసులో సంతానం మరియు బాల్య వివాహాలు:** జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే – 4 నుంచి 5 వరకూ యుక్త వయసులో సంతానోత్పత్తి క్షీణత చాలా తక్కువగా ఉంది. ఇది 2015–16లో 7.9% ఉండగా.. 2019–21లో 6.8%గా నమోదైంది.
- ★ **వలసలు మరియు గర్భనిరోధక సాధనాలు అందుబాటులో లేకపోవడం:** సరైన వైద్య సదుపాయాలు లేకపోవడం

మరియు గర్భ నిరోధక సాధనాల మీద సరైన అవగాహన లేకపోవడం. గర్భ నిరోధక అవగాహన కార్యక్రమాల్లో పురుషుల భాగస్వామ్యం లేకపోవడం.

**రీప్లేస్‌మెంట్ ఫెర్టిలిటీ రేటును భారత్ ఎలా సాధించింది?**

- ★ తాజా నివేదిక సంతానోత్పత్తి, కుటుంబ నియంత్రణ, వివాహ వయస్సు మరియు మహిళా సాధికారతకు సంబంధించి అనేక విషయాల్లో గణనీయమైన పురోగతిని సూచిస్తోంది. ఇవన్నీ టీఎఫ్ఆర్ తగ్గడానికి దోహదపడ్డాయి.
- ★ 2012-20 మధ్య భారత్‌లో గర్భనిరోధక సాధనాలను వాడే వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. (దాదాపు 1.5 కోట్లు)
- ★ పిల్లల మధ్య ఎడం పాటించడం, కుటుంబ నియంత్రణ చికిత్సలను ప్రోత్సహించడానికి వేతన పరిహారాలను అందించడం, కొన్ని సందర్భాల్లో చిన్న కుటుంబాల షరతులను విధించడం వంటి చర్యల వలన మంచి ఫలితాలు వచ్చాయి.

**ప్రభుత్వ కార్యక్రమాలు:**

- ★ **మిషన్ పరివార్ వికాస్:** 146 అధిక సంతానోత్పత్తి జిల్లాల్లో, 3 లేదా అంతకంటే ఎక్కువ టీఎఫ్ఆర్ ఉన్న ఏడు రాష్ట్రాల్లో గర్భనిరోధక సాధనాలు మరియు కుటుంబ నియంత్రణ సేవలను గణనీయంగా పెంచడం కోసం ప్రభుత్వం 2015లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- ★ **నేషనల్ ఫ్యామిలీ ప్లానింగ్ ఇన్‌డెమ్నిటీ స్కీము:** ఈ పథకాన్ని 2005లో ఆరంభించారు. దీని కింద లబ్ధిదారులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల వలన మరణించిన లేదా అనారోగ్య సమస్యలు వచ్చినా లేదా చికిత్స వైఫల్యం సంభవించినా బీమా చేయబడుతుంది.
- ★ **కుటుంబ నియంత్రణ చికిత్సలకు అంగీకరించేవారికి ప్రోత్సాహకాలు:** ఈ పథకం కింద ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 2014 నుంచి లబ్ధిదారులకు మరియు వైద్య బృందాలకు ప్రోత్సాహకాలు అందిస్తోంది.

**ఇతర చర్యలు:**

- ★ భారత్ ప్రపంచంలోనే తొలిసారి 1952లో కుటుంబ నియంత్రణ కోసం జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించింది.
- ★ జనాభాపై జాతీయ కమిషన్ ఏర్పాటు (2000 సంవత్సరంలో).
- ★ కుటుంబ నియంత్రణ - 2030 అనే ప్రపంచ స్థాయి కార్యక్రమంలో భారత్ పాలుపంచుకొంటోంది.

## మంకీపాక్స్ వ్యాధి

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ మంకీపాక్స్ వ్యాధి వ్యాప్తిని అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది.
- ★ ప్రధానంగా మానవుల నుంచి మానవులకు వ్యాపించడం వలన ఈ వ్యాధికి సంబంధించి 75 దేశాల్లో 16 వేలకుపైగా కేసులు నమోదయ్యాయి.
- ★ ఇటీవల అంతర్జాతీయ ప్రయాణం చేయని 34 సంవత్సరాల ఢిల్లీ నివాసిలో మంకీపాక్స్ వ్యాధిని గుర్తించారు.

**అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి అనగా...**

- ★ అంతర్జాతీయ వ్యాధి వ్యాప్తి ద్వారా ప్రజారోగ్యానికి ముప్పు కలిగిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసే హెచ్చరిక.
- ★ దీనిని ఎదుర్కొనడానికి అంతర్జాతీయ సహకారంతో తక్షణ చర్యలు చేపట్టవలసి ఉంటుంది.
- ★ ఈ ప్రకటన వలన వ్యాధి మహమ్మారిగా మారకముందే.. దాని వ్యాప్తిని అరికట్టడానికి అంతర్జాతీయ ప్రయత్నాలను వేగవంతం చేస్తుంది.
- ★ ఈ హెచ్చరిక వలన ప్రపంచ దేశాలు వ్యాక్సిన్లు, రోగ నిర్ధరణ పరీక్షల కిట్లు మరియు అత్యవసర మందులు సమకూర్చుకోవడం వంటి చర్యలు తీసుకుంటాయి.

## మంకీపాక్స్ - ప్రధానాంశాలు:

- మంకీపాక్స్ అనేది జూనోటిక్ వైరస్. అనగా.. ఎలుకలు, కోతుల వంటి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. దీనిని తొలిసారి 1958లో కనుగొన్నారు.
- దీనిని మనుషుల్లో తొలిసారిగా 1970లో డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో గుర్తించారు. అప్పటి నుంచి సెంట్రల్, వెస్ట్ ఆఫ్రికా దేశాల్లో తరచూ జంతువుల ద్వారా మనుషులకు సంక్రమిస్తోంది.
- మంకీపాక్స్ మశూచిని కలిగించే వేరియోలా వైరస్ ఫ్యామిలీకి చెందినది. మశూచిలో కనిపించే లక్షణాలు ఈ వ్యాధిలో కూడా కనిపిస్తాయి.
- **ఈ వ్యాధి లక్షణాలు...**
  - జ్వరం; తలనొప్పి; కండరాల నొప్పి; నీరసం; ముఖం, చేతులు, నోరు, ఇతర ప్రదేశాల్లో దద్దుర్లు రావడం;
  - దద్దుర్లు 2-3 వారాలపాటు ఉంటాయి.
- ఈ వ్యాధి ప్రాణాంతకం కానప్పటికీ.. ఇది పిల్లలు మరియు బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో మరణాలకు కారణమవుతోంది.
- ఈ వ్యాధి వలన నిమోనియా, సెకండరీ స్కిన్ ఇన్ఫెక్షన్లు, సెప్సిసిస్, ఎన్సెఫాలిటిస్ వంటి సమస్యలతోపాటు కార్నియాలో ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు అంధత్వానికి దారితీయవచ్చు.
- చాలా సందర్భాల్లో ఇది ఎటువంటి చికిత్స అవసరం లేకుండానే నయమవుతుంది.
- వ్యాధి వలన మరణాల రేటు 0-11 శాతం వరకూ ఉండవచ్చు.

## వైరస్ సంక్రమణ:

- వైరస్ జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది.
- వ్యాధి సోకిని జంతువుల రక్తం, ఇతర స్రావాలను తాకడం వలన మనుషులకు సోకుతుంది.
- వ్యాధి సోకిన మనుషులతో కలసిమెలసి ఉండటం వలన కూడా మనుషుల్లో ఇది వ్యాపిస్తోంది.

## ప్రస్తుత వ్యాప్తి గతానికి భిన్నంగా ఉందా?

- ఆఫ్రికాలో 1970లో ఈ వ్యాధిని గుర్తించగా.. దాని వెలుపల 2003లో అమెరికాలో దీనిని గుర్తించారు.
- 2022 మే నెలలో పలు దేశాల్లో మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఆశ్చర్యకరంగా యూరోప్ మరియు ఉత్తర అమెరికాలకు ప్రయాణం చేసిన వ్యక్తుల్లో ఈ వ్యాధిని గుర్తించారు.
- 2022లో ప్రపంచవ్యాప్తంగా నమోదైన కేసుల్లో ఎక్కువగా యూరోప్‌లోనే వెలుగు చూశాయి. యూరోప్ దేశాల్లో ఇది వ్యాప్తి చెందడానికి మూలం, వైరస్ కొత్త ఉత్పరివర్తనాలపై సరైన సమాచారం లేదు.

## మంకీపాక్స్ నివారణ - చికిత్స:

- మంకీపాక్స్ వైరస్ స్మాల్‌పాక్స్ వైరస్ వలే ఆర్థోపాక్స్ వైరస్ కుటుంబానికి చెందినది. అందువలన స్మాల్‌పాక్స్ వ్యాక్సిన్లు మరియు మందులు మంకీపాక్స్ వైరస్‌పై ప్రభావం చూపుతున్నాయి.
- స్మాల్‌పాక్స్ చికిత్సలో వాడే టెకోవెరిమట్ ఔషధాన్ని మంకీపాక్స్ చికిత్సలో విరివిగా ఉపయోగిస్తున్నారు.
- అమెరికాలో స్మాల్‌పాక్స్ వైరస్ నిర్మూలనకు ఉపయోగించిన జిన్నేయస్, ఏసీఏఎమ్ - 2000 వ్యాక్సిన్లు మంకీపాక్స్ నివారణలో ఉపయోగిస్తున్నారు.
- ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. స్మాల్‌పాక్స్ వ్యాక్సిన్లు మంకీపాక్స్ నివారణలో 85% వరకూ సమర్థవంతంగా పనిచేస్తున్నాయి.

# అంతరిక్ష పర్యాటకం

## వార్తల్లో ఎందుకు ఉంది?

- అంతరిక్ష పర్యాటకాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఇస్రో, లో ఎర్త్ ఆర్బిట్‌లో మానవసహిత అంతరిక్ష యాత్రలకు అవసరమైన రాకెట్ల తయారీని చేపడుతోంది.

## అంతరిక్ష పర్యాటకం అనగా...

- వినోదం పొందడానికి వ్యక్తులు చేసే అంతరిక్ష యాత్ర. ఈ పర్యటనలు భూకక్ష్యతోపాటు చంద్రమండలం వైపు కూడా ఉండవచ్చు.

### అంతరిక్ష పర్యాటకంలో పెరుగుదలకు కారణాలు:

- ★ **తగ్గుతున్న ఖర్చులు:** అంతరిక్ష యాత్ర ఖర్చులు గత కొన్ని సంవత్సరాలుగా గణనీయంగా తగ్గుతున్నాయి.
- ★ **సాంకేతికతల అభివృద్ధి:** వినూత్న సాంకేతికతను అభివృద్ధి చేయడం ద్వారా అంతరిక్ష యాత్ర మరింత సులభమవుతోంది.
- ★ **పునర్వినియోగ వాహనాలు:** పునర్వినియోగానికి ఉపయోగపడే రాకెట్లను అభివృద్ధి చేయడం వలన లాభాల రేటు అధికంగా ఉండవచ్చు.
- ★ **వాణిజ్య సేవలు:** వర్జిన్ గెలాక్టిక్ ఇప్పటికే 600 కంటే ఎక్కువ టికెట్ రిజర్వేషన్లను కలిగి ఉన్నట్లు తెలిపింది. ఒక్కో టికెట్ ధర 2.50 లక్షల డాలర్లు. 2022లో పూర్తిస్థాయి వాణిజ్య సేవలను ప్రారంభించాలని ఈ కంపెనీ భావిస్తోంది.
- ★ **నిధుల సమీకరణ:** వాణిజ్య సేవలు కల్పించడం వలన తమ ఇతర ప్రాజెక్టుల కోసం కంపెనీలు నిధులను సేకరించవచ్చు.

### అంతరిక్ష పర్యాటకం - సమస్యలు:

- ★ **అనారోగ్య సమస్యలు:** అంతరిక్ష యాత్రికులు సూర్యుడి నుంచి వచ్చే హానికరమైన రేడియేషన్లకు గురయ్యే ప్రమాదం ఉంది.
- ★ **విస్తృత ప్రయోజనాలు:** కీలకమైన అంతరిక్ష సాంకేతికతలు మరియు ఇంధన వనరులను విస్తృత ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాల్సి ఉంది.
- ★ **తగిన నిబంధనలు లేకపోవడం:** ఈ పరిశ్రమ ప్రారంభ దశలో ఉన్నందున భద్రతకు సంబంధించి సరైన నియంత్రణ లేకపోవడం.
- ★ **ప్రమాదకర ప్రయాణం:** కొన్నిసార్లు ప్రయోగం విఫలమైతే.. ప్రాణనష్టం జరిగే అవకాశం చాలా ఎక్కువ.
- ★ **దీర్ఘకాలిక ఆరోగ్య ప్రభావం:** గురుత్వాకర్షణలేమి పరిస్థితుల్లో ఎక్కువ సమయం గడపడం వలన వ్యక్తి గుండె, కండరాల వ్యవస్థలకు ప్రమాదం ఏర్పడుతుంది. పర్యాటకులు ప్రమాదవశాత్తూ అధిక శక్తి ఉన్న అయనీకరణ కిరణాలకు గురైతే అది కేన్సర్‌కు దారి తీయవచ్చు.
- ★ **పర్యావరణ ప్రభావం:** మానవ కార్యకలాపాలు లేదా వాణిజ్య విమానయానంతో పోలిస్తే.. అంతరిక్ష విమానాల నుంచి కర్బన ఉద్గారాలు తక్కువగా ఉన్నప్పటికీ.. అంతరిక్ష నౌకల నుంచి ముఖ్యంగా ఓజోన్ పొరకు కర్బన ఉద్గారాల వలన దీర్ఘకాలిక హాని కలిగించే అవకాశం ఉంది.
- ★ **అంతర్జాతీయంగా సరైన మార్గదర్శకాలు లేకపోవడం:** ఏ అంతర్జాతీయ అంతరిక్ష చట్టం కూడా అంతరిక్ష పర్యాటకుల గురించి ప్రస్తావించడం లేదు. ఔటర్‌స్పేస్ ట్రీటీ, రెస్క్యూ అగ్రిమెంట్ మొదలైన ప్రస్తుత అంతరిక్ష ఒప్పందాలు వ్యోమగాములకు మాత్రమే వర్తిస్తాయి.




# ఆర్థిక వ్యవస్థ

## డిజిటల్ వాణిజ్యం – ఓపెన్ నెట్‌వర్క్ OPE NETWORK FOR DIGITAL COMMERCE (ONDC)

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ దేశంలోని చిన్న వ్యాపారులు, మామ్ అండ్ పాప్ స్టోర్‌లను ఈ – కామర్స్ ప్లాట్‌ఫారంపైకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చేపట్టిన 'ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్' ప్రాజెక్టులోకి మైక్రోసాఫ్ట్ ప్రవేశించింది.

### ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ అంటే ఏమిటి?

★ ప్లాట్‌ఫారమ్ కేంద్రంగా నడుస్తున్న ఈ–కామర్స్‌ను కొనుగోలుదారులు, అమ్మకందారులు అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రూపొందించిందే ఈ ఒపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్.

★ ప్రస్తుతం ఉన్న ఈ–కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల వలే కాకుండా ఇది విక్రేతలు, వినియోగదారులందరికీ సమాన అవకాశాలను కల్పిస్తుంది.

★ ఇది ఒక నిర్దిష్ట ప్లాట్‌ఫారమ్‌తో సంబంధం లేకుండా ఓపెన్ స్పెసిఫికేషన్‌లు, ఓపెన్ నెట్‌వర్క్ ప్రోటోకాల్‌లను ఉపయోగించి నడుస్తుంది.

★ భారతీయ ఇ–కామర్స్ మార్కెట్‌లో కొనసాగుతున్న అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థల ఆధిపత్యానికి కౌంటర్‌గా ఇది అభివృద్ధి చేయబడుతోంది.

### ప్రయోజనాలు:

★ చిన్న వ్యాపారులు డిజిటల్ మార్కెట్‌ను అందిపుచ్చుకోవడానికి.

★ దేశంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు డిజిటల్ మార్కెట్లో తమ స్థానాన్ని విస్తృత పరచుకోవడానికి.

★ ఇప్పటికే డిజిటల్ మార్కెట్ రంగంలో గుత్తాధిపత్యం చెలాయిస్తున్న కంపెనీలకు పోటీదారులను తయారు చేయడం.

★ వ్యాపారులందరూ ఒకే ప్లాట్‌ఫారమ్ మీదుగా తమ ఉత్పత్తులను విక్రయిస్తున్నప్పుడు కొనుగోలుదారులు ఎంపిక చేసుకోవడానికి ఎక్కువ అవకాశాలు దొరుకుతాయి.

### ONDC ఎలా పని చేస్తుంది?

★ కొనుగోలుదారులు, అమ్మకందారుల వద్ద ఉండే ఇంటర్‌ఫేస్‌ల మధ్య ఈ ఓఎన్‌డీసీ ఉంటుంది. ప్రస్తుతం అయితే వినియోగదారుల ఇంటర్‌ఫేస్‌గా పేటీఎమ్, అమ్మకందారుల ఇంటర్‌ఫేస్‌గా గోఫ్రగల్ మొదలైనవి ఇంటర్‌ఫేస్‌గా వ్యవహరిస్తున్నాయి.

★ కొనుగోలుదారుడు పేటీఎమ్ యాప్‌లో ఏదైనా వస్తువు కోసం వెతికినప్పుడు, ఆ యాప్ ఓఎన్‌డీసీ ప్లాట్‌ఫారమ్‌కు కనెక్ట్ చేయబడుతుంది. ఆ ఓఎన్‌డీసీ యాప్ కొనుగోలుదారుడు కొనాలనుకున్న వస్తువును విక్రయించే కంపెనీలన్నీ ఉండే విక్రేత వైపు ఇంటర్‌ఫేస్‌కు కనెక్ట్ చేస్తుంది. అక్కడి నుంచి కొనుగోలుదారుడు తమకు కావలసిన వస్తువును కొనుక్కోవచ్చు.

### సవాళ్లు:

★ ఈ – కామర్స్ మార్కెట్‌లో ఇప్పటికే పాతుకుపోయిన భారీ కంపెనీలను పోటీదారులను తయారు చేయాలంటే చాలా పెద్ద మొత్తంలో పెట్టుబడి అవసరం.

★ చిన్నమొత్తంలో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు సాగించే వ్యాపారస్తులు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి భారీ సంస్థలు అందించేంత డిస్కౌంట్‌లు ఇవ్వలేకపోవచ్చు. దీనికి వారి వద్ద ఉన్న వనరులు సరిపోకపోవచ్చు.

★ ఈ రెండు కంపెనీలు కలిసి 24 బిలియన్ డాలర్లు ఖర్చు చేసి భారీగా డిస్కౌంట్లు ఇచ్చి భారత్‌లో 80%

ఆన్‌లైన్ రిటైల్ మార్కెట్‌ని స్వాధీనం చేసుకున్నాయి.

★ చెల్లింపుల గేట్‌వే విషయంలో అన్ని ప్లాట్‌ఫారమ్‌లు ఒకేలా ఉండకపోవచ్చు. అన్ని ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అన్ని రకాల చెల్లింపు విధానాలను అంగీకరించకపోతే ఇబ్బందులు లేని లావాదేవీల లక్ష్యం నెరవేరకపోవ్చు.

★ వివిధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల నిబంధనలు ఓన్‌డీసీకి ఎలా వర్తిస్తాయన్న విషయం ఇప్పటికీ అస్పష్టంగానే ఉంది.

★ ఉత్పత్తుల నాణ్యతకు సంబంధించి వినియోగదారుడు ఏదైనా సమస్యను ఎదుర్కొన్నప్పుడు దాని బాధ్యతను ఎవరు తీసుకుంటారన్నది ఇప్పుడు సమాధానం వెతకాల్సిన ప్రశ్న.

**భవిష్యత్ కార్యచరణ:**

★ ఆధిపత్యంతో నిండిపోయిన ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను అధిగమించడానికి ప్రభుత్వం మెరుగైన డిజిటల్ స్థలాన్ని ఈ - కామర్స్ కోసం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. దీనితో పాటు, వినియోగదారులు మరియు విక్రేతలకు అనుకూలంగా ఉండటం కోసం వివిధ భాషలు అందించే సరైన డిజిటల్ విద్యా విధానాన్ని రూపొందించడం చాలా ముఖ్యం.

## ఇంధనంగా హైడ్రోజన్

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, పెట్రోలియం మరియు సహజ వాయువు శాఖ సహాయ మంత్రి రాజ్యసభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానం ఇస్తూ.. ప్రభుత్వం 2021 సంవత్సరంలోనే జాతీయ హైడ్రోజన్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్)ను ప్రకటించిందనీ, దీనిలో భాగంగా హైడ్రోజన్‌ను రవాణా ఇంధనంగా అభివృద్ధి చేయడం కూడా ఉంటుందని తెలిపారు.

★ హైడ్రోజన్‌ను రవాణా ఇంధనంగా వాడేందుకు అనుగుణంగా అభివృద్ధి చేసే పరిశోధనల కోసం నిధులు అందించేందుకుగానూ హైడ్రోజన్ కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు.

**హైడ్రోజన్ ఎకానమీ**

★ ఏదేశమైనా తన ఇంధన అవసరాల్లో సింహభాగం హైడ్రోజన్‌ను ఉపయోగిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను హైడ్రోజన్ ఎకానమీ (ఆర్థిక వ్యవస్థ) అనవచ్చు.

★ హైడ్రోజన్ అనేది ఆవర్తన పట్టికలో మొదటి మూలకం. ఇది తేలికైనది కూడా.

★ ప్రామాణిక ఉష్ణోగ్రత మరియు పీడనం వద్ద, హైడ్రోజన్ విషరహిత, లోహరహిత, వాసన లేని, రుచిలేని, రంగులేని, అత్యధికంగా మండే డయాటోమిక్ వాయువుగా వ్యవహరిస్తుంది.

**హైడ్రోజన్ గురించి సమాచారం:**

★ 2050 నాటికి మొత్తం ఇంధన వినియోగంలో హైడ్రోజన్ 6% వాటాను కలిగి ఉండనుంది.

★ ప్రతి సంవత్సరం దాదాపు 120 మిలియన్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి అవుతోంది. ఇది ప్రపంచ వ్యాప్త ఇంధన వినియోగంలో 4శాతానికి సమానం.

★ ఉత్పత్తి చేసిన హైడ్రోజన్‌లో హరిత హైడ్రోజన్ శాతం 1 కంటే తక్కువే ఉంటుంది.

★ భారతదేశం ప్రస్తుతం దాదాపు 5.5 మిలియన్ టన్నుల హైడ్రోజన్‌ను వినియోగిస్తోంది.

**హైడ్రోజన్ రకాలు:**

★ హైడ్రోజన్ ఉత్పన్నమయ్యే మూలాలు, ప్రక్రియలు ఆధారంగా వాటిని వర్గీకరిస్తారు.

1. **గ్రే హైడ్రోజన్:** శిలాజ ఇంధనాల నుండి ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్‌ను గ్రే హైడ్రోజన్ అంటారు. ప్రస్తుతం ఉత్పత్తి చేస్తున్న హైడ్రోజన్‌లో ఎక్కువ భాగం ఇదే.
2. **బ్లూ హైడ్రోజన్:** కార్బన్ సంగ్రహణ, నిల్వ ఆధారంగా శిలాజ ఇంధనాల నుండి ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్‌ను బ్లూ హైడ్రోజన్ అంటారు.
3. **గ్రీన్ హైడ్రోజన్:** పూర్తిగా పునరుత్పాదక విద్యుత్

వనరుల నుండి ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్‌ను గ్రీన్ హైడ్రోజన్ అంటారు.

**ప్రయోజనాలు:**

**1) పర్యావరణ ప్రయోజనాలు**

★ **డీకార్బనైజేషన్:** కర్బన ఉద్గారాలను తగ్గించడం కష్టమని భావించే సుదూర రవాణా, రసాయనాలు, ఇనుము మరియు ఉక్కు వంటి రంగాలను డీకార్బనైజ్ చేయడానికి హైడ్రోజన్ మార్గం సుగమం చేస్తుంది.

★ **గాలి నాణ్యతను మెరుగుపరచడం:** రవాణా, రసాయనాలు, ఇనుము మరియు ఉక్కు రంగం మొదలైన వాటి నుండి కర్బన ఉద్గారాలను బాగా తగ్గించి, గాలి నాణ్యతను మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది.

★ **బహుముఖత:** హైడ్రోజన్ అనేక వనరుల నుంచి ఉత్పత్తి చేయడం దగ్గర నుంచి దాని సరఫరా, ఉపయోగాలు వరకూ ఇది చాలా రకాలుగా ఉపయోగపడుతుంది.

**2) ఆర్థిక ప్రయోజనాలు**

★ **వృత్తాకార ఆర్థిక వ్యవస్థ:** గ్రీన్ హైడ్రోజన్ శక్తిని ఉత్పత్తి చేయడానికి, ఉపయోగించగల మార్గాలను బట్టి ఇది వృత్తాకార ఆర్థిక వ్యవస్థ (సర్క్యులర్ ఎకానమీ)ను రూపొందిస్తుంది.

★ **ఇంధన భద్రత:** చమురు దిగుమతులపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థలు వాటిపై ఆధారపడే అవసరాన్ని హైడ్రోజన్ తగ్గిస్తుంది. తద్వారా ఇంధన భద్రతను కల్పిస్తుంది.

**3) గ్రీన్ హైడ్రోజన్ ప్రయోజనాలు**

★ **అదనపు శక్తిని మళ్లించడం:** గ్రిడ్ ద్వారా నిల్వ చేయలేని, ఉపయోగించలేని పునరుత్పాదక శక్తిని మళ్లించి హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

★ **బొగ్గు ఆధారిత విద్యుత్ గ్రిడ్ భర్తీ:** భారతదేశ విద్యుత్ గ్రిడ్ ప్రధానంగా బొగ్గు ఆధారితమైనది. కాబట్టి, విద్యుత్ వాహనాలకు అవసరమైన విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లపై ఆధారపడవలసి వస్తోంది. అయితే, హైడ్రోజన్‌ను ఇంధనంగా అందుబాటులోకి తీసుకొస్తే.. ఆ సమస్య సమసిపోతుంది.

**4) రవాణా రంగంలో హైడ్రోజన్:**

★ **ప్రభావవంతమైన వాహనాలు:** హైడ్రోజన్ వాహనాలు ప్రభావవంతంగా ఉంటాయి. ముఖ్యంగా సుదూర ప్రాంతాలకు రవాణా చేసే వాహనాలు.

★ **భారీ బ్యాటరీల వినియోగాన్ని తగ్గింపు:** బొగ్గుతో ఉత్పత్తి చేసే విద్యుత్ ఆధారంగా పనిచేసే గ్రిడ్ మీద ఆధారపడిన భారత్ వంటి దేశాల్లో వాహనాలకు భారీ బ్యాటరీలను ఉపయోగిస్తే.. వాటికి ఛార్జింగ్ చేయడం భారీ సమస్యగా పరిణమిస్తుంది.

★ **పర్యావరణ అనుకూలమైనది:** హైడ్రోజన్ ఇంధన బ్యాటరీ కార్లు జీరో కార్బన్ విడుదల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

★ **ఇంధనంగా మెరుగైన సామర్థ్యం:** పెట్రోల్ మండించినప్పుడు విడుదలయ్యే శక్తి కంటే హైడ్రోజన్ మండించినప్పుడు విడుదలయ్యే శక్తి రెండు నుండి మూడు రెట్లు సమర్థవంతంగా పని చేస్తుంది.

**5) హైడ్రోజన్ బ్యాటరీ:**

★ **తక్కువ ఛార్జింగ్ సమయం:** సాధారణ బ్యాటరీతో నడిచే వాహనానికి ఛార్జింగ్ పెట్టడానికి పట్టే సమయంతో పోలిస్తే.. హైడ్రోజన్ బ్యాటరీతో నడిచే వాహనానికి ఛార్జింగ్ పెట్టడానికి అయ్యే సమయం చాలా తక్కువ. సాధారణ బ్యాటరీకి 30-45 నిమిషాల సమయం పడితే.. హైడ్రోజన్ బ్యాటరీకి కేవలం 5 నిమిషాల్లోనే ఛార్జ్ అవుతుంది.

★ **మెరుగైన నిల్వ సామర్థ్యం:** వినియోగదారులు ఒక యూనిట్‌కు పట్టే బరువు స్థానంలో దాదాపు ఐదు రెట్లు మెరుగైన శక్తి పొందుతారు. ఇది వాహనాల్లో ఇంధన నిల్వ స్థలాన్ని తగ్గించి, ఇతర సౌకర్యాలకు అవకాశం కల్పిస్తుంది.

**6) గ్రీన్ హైడ్రోజన్ ప్రయోజనాలు:**

★ **నిల్వ:** కంప్రెస్డ్ హైడ్రోజన్ ట్యాంకులు ఎక్కువ కాలం శక్తిని నిల్వ చేయగలవు. తేలికగా ఉండటం వలన లిథియం-అయాన్ బ్యాటరీల కంటే ఇవి సులభంగా నిర్వహించగలవు.

★ **లభ్యత:** గ్యాస్, బొగ్గు, గాలి, నీరు, బయోమాస్ మొదలైన వాటి నుండి ఉత్పత్తి చేయవచ్చు. కాబట్టి వీటి సలభ్యత సులభంగా ఉండటమే కాకుండా భారీ మొత్తంలో ఉత్పత్తి చేసినప్పుడు ధర కూడా తక్కువగా ఉంటుంది.

★ **భరించదగినది:** దహన సమయంలోగానీ ఉత్పత్తి సమయంలోగానీ గ్రీన్ హైడ్రోజన్ కాలుష్య వాయువులను విడుదల చేయదు కాబట్టి ఇది 100% భరించదగినది.

★ **బహుముఖత:** గ్రీన్ హైడ్రోజన్‌ను విద్యుత్ లేదా సింథటిక్ గ్యాస్‌గా మార్చవచ్చు. వాణిజ్య, పారిశ్రామిక ప్రయోజనాల కోసం కూడా ఉపయోగించవచ్చు.

**ఇంధనంగా హైడ్రోజన్ - సమస్యలు:**

★ హైడ్రోజన్ ఇతర మూలకాలతో కలిపి మాత్రమే ఉంటుంది. కాబట్టి దీనిని వివిధ సమ్మేళనాల నుండి సంగ్రహించాలి.

★ హైడ్రోజన్ స్వచ్ఛమైన అణువు అయినప్పటికీ, దానిని వెలికితీసే ప్రక్రియ శక్తితో కూడుకున్నది.

★ హైడ్రోజన్ దాదాపుగా సహజ వాయువు, బొగ్గు నుండి సరఫరా అవుతోంది. దీని ఉత్పత్తి చేసే ప్రక్రియలో కర్బన ఉద్గారాలు భారీగా విడుదలవుతున్నాయి.

★ ప్రస్తుతం, హైడ్రోజన్ ఉత్పత్తి, రవాణాలో గణనీయమైన నష్టాలు సంభవిస్తున్నాయి.

★ తక్కువ-కార్బన్ శక్తి నుండి హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడం ప్రస్తుతం ఖరీదైనది. కిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు ప్రస్తుత ధర 5-6 అమెరికా డాలర్లు ఉంటోంది. ఇది గ్రే హైడ్రోజన్ ఉత్పత్తి ధర కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ.

★ చిన్న మొత్తంలో హైడ్రోజన్‌ను తరలించడం కూడా చాలా ఖరీదైన విషయమే. ఆ కారణంగా హైడ్రోజన్ రవాణా, నిల్వ అనేవి దాదాపు అసాధ్యం.

★ హైడ్రోజన్ ఇంధన స్టేషన్లు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వీటి సంఖ్య 500 కంటే తక్కువగానే ఉంటుంది. వాటిలో ఎక్కువగా ఐరోపా, జపాన్ మరియు దక్షిణ కొరియాలోనూ ఉత్తర అమెరికాలో ఓ మోస్తరుగానూ ఉన్నాయి.

★ హైడ్రోజన్‌కు పేలుడు స్వభావం చాలా ఎక్కువ. కాబట్టి భద్రత పరంగా కూడా దీని విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

★ ఆటోమొబైల్స్ కోసం నాలుగు రకాల హైడ్రోజన్ సిలిండర్లు ఉన్నాయి. అయితే, ప్రస్తుతం భారత్ రెండురకాలన తయారు చేస్తోంది. అవి కూడా నాసిరకంగా ఉంటున్నాయి. అధిక ఒత్తిడితో కూడిన హైడ్రోజన్‌ను అవి నిల్వ చేయలేవు. మిగిలిన రెండు రకాల సిలిండర్లను భారత్ దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది.

★ నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విడదీసే ఎలక్ట్రోలైజర్లను భారత్‌లో ఏ పెద్ద సంస్థా తయారు చేయడంలేదు. ఫలితం ఎలక్ట్రోలైజర్లను భారత్ దిగుమతి చేసుకుంటోంది. దీని వలన ఆర్థిక వ్యవస్థపై భారీగా పడుతుంది.

**ప్రభుత్వ చర్యలు:**

**1) కేంద్రప్రభుత్వం**

★ **జాతీయ హైడ్రోజన్ మిషన్:** హరిత విద్యుత్ వనరుల నుండి హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి జాతీయ హైడ్రోజన్ మిషన్‌ను ప్రారంభించాలని 2021-22 బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

★ **మార్గదర్శకాలు:** హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్-ఆధారిత వాహనాలకు భద్రతా ప్రమాణాలను చేర్చడానికి సెంట్రల్ మోటారు వాహనాల నియమాలు - 1989కి సవరణలు చేయాలని ప్రతిపాదిస్తూ కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

★ **గ్రీన్ హైడ్రోజన్ పాలసీ:** ఈ పాలసీ కింద, తయారీ జోన్‌లను ఏర్పాటు చేయడానికి కేంద్ర ఆఫర్‌ను ప్రకటిస్తోంది. 2025 జూన్‌లోపు ఉత్పత్తి ప్లాంట్లను ప్రారంభించినట్లయితే 25 సంవత్సరాల పాటు ఉచిత ప్రసార ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

**2) రాష్ట్ర ప్రభుత్వాలు**

★ హైడ్రోజన్ -సీఎన్‌జీతో నడిచే బస్సులను 2020 అక్టోబరు నెలలో ఢిల్లీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

### 3) ప్రభుత్వ రంగ సంస్థలు

★ ఎన్టీపీసీ కంపెనీ లేహ్ మరియు ఢిల్లీలో 10 హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ ఆధారిత ఎలక్ట్రిక్ బస్సులు, ఫ్యూయల్ సెల్ ఎలక్ట్రిక్ కార్లను నడిపే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది.

★ ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఉన్న సాధ్యాసాధ్యాలను ఇది పరిశీలిస్తోంది.

### అంతర్జాతీయ కార్యక్రమాలు:

★ **గ్రీన్ హైడ్రోజన్ కాటాపుల్ట్:** ప్రపంచ వ్యాప్తంగా హరిత హైడ్రోజన్‌ను అభివృద్ధి చేసే 7 సంస్థల బృందం 2020 డిసెంబరులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని పెంచి, ధరను తగ్గించడం దీని లక్ష్యం.

★ **యూరోపియన్ యూనియన్:** 40 గిగా వాట్ల పునరుత్పాదక హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్‌లను వ్యవస్థాపించాలని యూరోపియన్ యూనియన్ 2020లో ప్రకటించింది. ఇది జరిగితే.. 2030 నాటికి 10 మిలియన్ టన్నుల వరకు పునరుత్పాదక హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయవచ్చు.

★ **సౌదీ అరేబియా:** గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి సౌదీ అరేబియా 5 బిలియన్ డాలర్ల సోలార్ మరియు విండ్ ఎనర్జీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. పూర్తయిన తర్వాత, ఈ ప్లాంట్ 650 టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్ సౌకర్యం అవుతుంది.

## భారత్‌లో చక్కెర పరిశ్రమ

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ 2022-23 (అక్టోబర్-సెప్టెంబర్) చక్కెర సీజన్‌లో చెరకు ధర క్వింటాల్‌కు రూ. 15 పెంచింది.

### చక్కెర పరిశ్రమ -ప్రాముఖ్యత

★ చక్కెర పరిశ్రమ దేశంలో రెండవ అతిపెద్ద వ్యవసాయ ఆధారిత పరిశ్రమ. ఇది దేశ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది.

★ ప్రపంచంలో చెరకును అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశం భారతదేశం.

★ 2021-22 సీజన్‌లో చక్కెర ఉత్పత్తిలో భారతదేశం బ్రెజిల్‌ను అధిగమించింది.

★ 2021 లెక్కల ప్రకారం.. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు అత్యధికంగా చెరకును ఉత్పత్తి చేస్తున్నాయి.

★ ఉత్పత్తి ప్రోత్సాహక విధానాలు, చెరకు కొనుగోలుకు హామీ, ప్రజా పంపిణీలో పంచదార ఇవ్వడం వంటి అంశాలు భారత్ అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారుగా మారడానికి సహాయపడ్డాయి.

★ బ్రెజిల్ తర్వాత భారతదేశం రెండవ అతిపెద్ద చక్కెర ఎగుమతిదారు.

★ భారతదేశం దేశీయ వినియోగం కోసం దాని అవసరాన్ని తీర్చడమే కాకుండా స్థిరంగా చక్కెరను ఎగుమతి చేసింది. ద్రవ్య లోటును తగ్గించడంలో ఇది సహాయపడింది.

★ ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో 1 ఆగస్టు 2022 వరకు సుమారు 100 మెట్రిక్ టన్నుల చక్కెర ఎగుమతి చేయబడింది. ఈ ఎగుమతులు 112 మెట్రిక్ టన్నులకు చేరుకునే అవకాశం ఉంది.

★ ఉపాధిని సృష్టించడంలోనూ చక్కెర పరిశ్రమ ప్రధాన రంగం. ఇది సుమారు 50 మిలియన్ల చెరకు రైతులు, చక్కెర మిల్లుల్లో నేరుగా ఉపాధి పొందుతున్న సుమారు 5 లక్షల మంది కార్మికుల గ్రామీణ జీవనోపాధిపై ప్రభావం చూపుతుంది.

★ ప్రస్తుతం భారతీయ చక్కెర పరిశ్రమ వార్షిక ఉత్పత్తి విలువ సుమారు రూ. 80,000 కోట్లు.

★ చక్కెర పరిశ్రమ కూడా చక్కెర, బయో-ఎలక్ట్రిసిటీ, బయో-ఇథనాల్, బయో-ఎరువు మరియు రసాయనాలను తయారు చేస్తున్నారు.

★ చెరకు నుండి వచ్చే మొలాసిస్‌లో అధిక పోషకాలు ఉ

ంటాయి. అందువలన దానిని పశువుల దాణాకు, ఆల్కహాల్ ఉత్పత్తికి ఉపయోగిస్తారు.

★ చక్కెర ఉత్పత్తి అనేది వ్యవసాయ-పారిశ్రామిక ప్రక్రియ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ఇతర భాగాలకు బదిలీ చేసే ఇంజనీరింగ్ నైపుణ్యాల అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.

★ "గ్రీన్ స్మార్ట్ షుగర్-అగ్రో కాంప్లెక్స్" వైపు పరివర్తన చెందడం, చక్కెర మాత్రమే కాకుండా గ్రీన్ ఎనర్జీ మరియు ఇతర బయో-ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడం అనేవి ప్రస్తుత చక్కెర కర్మాగారాల లక్ష్యాలు.

★ ఇంతకుముందు, చక్కెర మిల్లులు ఆదాయాన్ని సంపాదించడానికి ప్రధానంగా చక్కెర అమ్మకాలపై ఆధారపడి ఉండేవి. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా చక్కెర పరిశ్రమ స్వయం-స్థిరమైనదిగా మారింది.

★ 2013-14 నుండి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ఇథనాల్ అమ్మకం ద్వారా చక్కెర మిల్లులు 49,000 కోట్ల ఆదాయం సమకూర్చుకున్నాయి.

★ ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో ఇథనాల్‌ను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు విక్రయించడం ద్వారా చక్కెర మిల్లులు సుమారు 20,000 కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చుకున్నాయి.

### చక్కెర ఉత్పత్తి - ప్రభుత్వ ప్రోత్సాహం:

★ ఇథనాల్ బ్లెండెడ్ విత్ పెట్రోల్ ప్రోగ్రామ్ కింద చమురు దిగుమతులను తగ్గించి, ఇథనాల్‌ను పెట్రోల్‌తో కలపడం ద్వారా ముడి చమురు దిగుమతి బిల్లును తగ్గించాలని ప్రభుత్వం కోరుకుంటోంది.

★ ప్రస్తుత చక్కెర సీజన్ 2021-22లో, సుమారు 35 మెట్రిక్ టన్నుల చక్కెరను మళ్లించాలని అంచనా వేయబడింది. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 60 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ చక్కెరను ఇథనాల్‌కు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది అదనపు చెరకు సమస్యను కూడా పరిష్కరిస్తుంది. రైతులకు కూడా సకాలంలో చెల్లింపులు జరుగుతాయి.

### చక్కెర పరిశ్రమ - సమస్యలు

★ **అధిక వ్యయాలు :** చెరకు ధర పెరిగిపోవడం, పాతకాలంనాటి సాంకేతికత, ఉత్పత్తి ఖర్చు పెరగడం, భారీ ఎక్సైజ్ సుంకం ఫలితంగా చక్కెర తయారీకి అధిక వ్యయం అవుతుంది.

★ **తక్కువ దిగుబడి:** ప్రపంచంలోని కొన్ని ప్రధాన చెరకు ఉత్పత్తి చేసే దేశాలతో పోలిస్తే భారత్‌లో దిగుబడి చాలా తక్కువ. ఒక హెక్టారు భూమికి జావాలో 90 టన్నులు, హవాయిలో 121 టన్నులు ఉత్పత్తి అవుతుంటే.. భారత్‌లో మాత్రం 80 టన్నులే దిగుబడి వస్తోంది.

★ **షార్ట్ క్రషింగ్ సీజన్:** చక్కెర తయారీ అనేది ఏడాది పొడవునా ఉండదు. క్రషింగ్ సీజన్ సాధారణంగా సంవత్సరంలో 4 నుండి 7 నెలల వరకు ఉంటుంది. ఫలితంగా మిల్లులు, దాని కార్మికులు సంవత్సరంలో మిగిలిన కాలంలో పనిలేకుండా ఉంటారు. తద్వారా పరిశ్రమకు ఆర్థిక సమస్యలు ఏర్పడుతున్నాయి.

★ **అధిక నీటి వినియోగం:** తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో చెరకు పంట కోసం అధిక మొత్తంలో భూగర్భజలాలను వినియోగిస్తున్నారు. ఇది భూగర్భ జలాల క్షీణతకు దారి తీస్తుంది.

★ **ధరల అస్థిరత:** డిమాండు - సరఫరాల మధ్య అసమతుల్యత కారణంగా చక్కెర ధరలు పడిపోయి, చెరకు రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారు.

★ **మిల్లుల చిన్న పరిమాణం:** భారతదేశంలోని చాలా చక్కెర మిల్లులు రోజుకు 1,000 నుండి 1,500 టన్నుల సామర్థ్యంతో చిన్న పరిమాణంలో ఉన్నాయి. పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేటప్పుడు ఇవి ఆర్థికంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఫలితంగా చాలా మిల్లులు ఆర్థికంగా లాభసాటిగా లేవు.

★ **పాతకాలం నాటి యంత్రాలు:** భారతీయ చక్కెర కర్మాగారాల్లో, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ మరియు బీహార్‌లలో ఉపయోగించే చాలా యంత్రాలు పాతవి.

★ **చక్కెరకు ప్రత్యామ్నాయాలు:** భారత్‌లోకి చక్కెర పరిశ్రమ రాకముందే గ్రామీణ ప్రాంతాల్లో ఖండసారి, గుర్ తయారీ జరుగుతుండేది. ఖండసారి పరిశ్రమపై ఎక్సైజ్

సుంకం లేకపోవడం వలన ఇది చెరకు రైతులకు అధిక ధరలను అందించగలదు.

- ★ **ప్రాంతీయ అసమతుల్యత:** చక్కెర మిల్లులలో సగానికి పైగా మహారాష్ట్ర మరియు ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నాయి. ఉత్పత్తిలో 60 శాతం ఈ రెండు రాష్ట్రాల నుంచే వస్తుంది. అయితే, చాలా రాష్ట్రాల్లో చక్కెర పరిశ్రమ చెప్పుకోదగిన వృద్ధి సాధించలేదు.
- ★ **తక్కువ వినియోగం:** మార్కెట్లో చక్కెరకు డిమాండ తక్కువగా ఉండటం వలన అమ్మకాల్లో సమస్యలు ఉత్పన్నతమవుతున్నాయి. అమెరికాలో తలసరి చక్కెర వినియోగం 48.8 కిలోలు కాగా.. భారత్‌లో అది 19 కిలోలకే పరిమితమైంది.
- ★ **చెల్లించని బకాయిలు:** దేశవ్యాప్తంగా చక్కెర ఉత్పత్తి బాగా పెరగడంతో చక్కెర ధరలు గణనీయంగా తగ్గాయి. ఫలితంగా చక్కెర మిల్లులు రైతులకు బకాయిలు చెల్లించడం కష్టంగా మారింది. 2017-18లో సరఫరా చేసిన చెరకు చక్కెర మిల్లులు రైతులకు రూ. 22,000 కోట్లు బకాయిపడ్డాయి.
- ★ **ప్రభుత్వ నియంత్రణ:** చక్కెర ధరలను నియంత్రించడం ద్వారా సరఫరా-డిమాండ్ అసమతుల్యతను సమం చేసేందుకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకొంది. వీటిలో కొన్ని ఎగుమతి సుంకం, చక్కెర మిల్లులపై స్టాక్ పరిమితి విధింపు, వాతావరణ శాస్త్ర నియమాల్లో మార్పు మొదలైనవి.

**ప్రభుత్వ చర్యలు:**

- ★ 2009లో చెరకు (నియంత్రణ) ఆర్డర్, 1966 సవరణతో, చెరకుకు చట్టబద్ధమైన కనీస ధర ఇవ్వడం ప్రారంభించారు. దీనిని ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్ అని పిలుస్తారు. చక్కెర మిల్లులు చెరకు రైతులకు చెల్లించాల్సిన కనీస ధర ఇది.
- ★ ఉత్తరప్రదేశ్ సహా కొన్ని రాష్ట్రాలు చెరకు ఉత్పత్తి వ్యయం, ఉత్పాదకత స్థాయిలను పరిగణనలోకి తీసుకుని స్టేట్ అడ్వైజ్డ్ ప్రైసెస్‌ను ప్రకటించాయి. ఈ ధరలు ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్ కంటే ఎక్కువగా ఉంటుంది.
- ★ 2030 నాటికి ఇథనాల్ కోసం 20% టార్గెట్ బ్లెండింగ్ రేటును జాతీయ విధానం ప్రతిపాదించింది. ఇంతకుముందు, భారతదేశం 2022కి 10% ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.
- ★ 2023 డిసెంబర్ వరకు భారత్‌లో సబ్సిడీలను కొనసాగించడానికి ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతించింది.
- ★ చక్కెర మిల్లుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి, ఖర్చులను తగ్గించడానికి, చెరకు రైతులకు సకాలంలో చెరకు ధరలను చెల్లించడానికి చక్కెర రంగంపై నియంత్రణను సడలించారు.
- ★ చక్కెర ఉత్పత్తి చేసిన తరువాతే కాకుండా తొలి దశల్లోనే ఇథనాల్‌ను ఉత్పత్తి చేసేందుకు చక్కెర మిల్లులను ప్రభుత్వం అనుమతించింది.

**భవిష్యత్ కార్యాచరణ:**

- ★ భూగర్భ జలాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, నీటి లభ్యత ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో మాత్రమే చెరకు సాగు చేయాలి.
- ★ మహారాష్ట్ర మరియు కర్ణాటక వంటి ప్రధాన చక్కెర ఉత్పత్తి రాష్ట్రాలు లాభాల్లో రైతులకు కూడా వాటా అందించే ప్రగతిశీల ఆదాయ-భాగస్వామ్య సూత్రానికి మారాయి. ఇతర రాష్ట్రాలు కూడా ఆదాయ-భాగస్వామ్య సూత్రాన్ని ప్రవేశపెట్టాలి.
- ★ భారతదేశంలో చక్కెర ఉత్పత్తి వ్యయం ప్రపంచంలోకెల్లా అత్యధికంగా ఉంది. వ్యవసాయ రంగంలో చెరకు దిగుబడిని పెంచడానికి, చక్కెర కర్మాగారాల ఉత్పత్తి సామర్థ్యం పెంపు కోసం కొత్త సాంకేతికతను అభివృద్ధి చేయడానికి తీవ్రమైన పరిశోధన అవసరం.
- ★ చెరకు సాగు విస్తీర్ణం తగ్గించాలని నీతి ఆయోగ్ ఇటీవల సూచించింది.
- ★ మిల్లు యజమానులు, రైతులకు కొత్త సాంకేతికత, పరికరాలపై ప్రభుత్వం సబ్సిడీలను అందించాలి. చక్కెర

Krishna Pradeep's 21st Century IAS

పరిశ్రమలో పెట్టుబడులను పెంచడం, పారిశ్రామికవేత్తలను బలోపేతం చేయడం కోసం కొత్త ఆకర్షణీయమైన పథకాలు ప్రారంభించాలి.

**రంగరాజన్ కమిటీ సిఫార్సులు:**

★ మారుతున్న కాలానికి అనుగుణంగా.. రాష్ట్రాలు మార్కెట్ ఆధారిత దీర్ఘకాలిక ఒప్పందాలను ప్రోత్సహించాలి.

★ నియంత్రణను తొలగించడం వలన రైతులకు మంచి ధరలు లభిస్తాయి. అంతేకాక, చెరకు రైతులకు చెల్లింపులు సకాలంలో చేసేలా మిల్లుల యాజమాన్యాలను ఒత్తిడి పెరుగుతుంది.

★ చక్కెర వ్యాపారంపై ఇప్పటికే ఉన్న అన్ని పరిమాణాత్మక పరిమితులను తొలగించి, సుంకాలను మార్చాలి.

★ చక్కెర మిల్లుల నుంచి వచ్చే ఉప-ఉత్పత్తుల అమ్మకాలపై ఎటువంటి పరిమితులు ఉండకూడదు. బగాస్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను మిల్లులు వినియోగించుకునేందుకు వీలుగా రాష్ట్రాలు కూడా విధాన సంస్కరణలు చేపట్టాలి.

## భారత్‌లో చమురు రంగం

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ చమురు దిగుమతులను తగ్గించడానికి, దేశీయ ముడి చమురు ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల గురించి పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి తెలియజేసారు.

**చమురు గురించి సమాచారం:**

★ ప్రతిరోజూ దాదాపు 5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ వినియోగిస్తుంది.

★ దానిలో, సుమారుగా 4.5 మిలియన్ బ్యారెళ్లను దిగుమతి చేసుకుంటోంది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ముడిచమురు మార్కెట్‌గా భారత్ నిలిచింది.

★ భారతదేశ చమురు డిమాండ్ 2020లో రోజుకు 5 మిలియన్ బ్యారెల్స్ ఉండగా.. అది 2030 నాటికి 10 మిలియన్ బ్యారెళ్లకు చేరుకుంటుందని అంచనా.

★ దిగుమతి చేసుకొనే చమురులో 50% సౌదీ అరేబియా, కువైట్, అబుదాబి, ఇరాన్, ఇరాక్ నుంచి తీసుకుంటోంది.

★ 5.33 మిలియన్ టన్నులు/39 మిలియన్ బ్యారెల్స్ వ్యూహాత్మక చమురు నిల్వలను భారత్ కలిగి ఉంది. ఈ నిల్వలు 9.5 రోజులకు సరిపోతాయి.

★ భారతదేశం తన ఇంధన అవసరాలలో 80% అంతర్జాతీయ మార్కెట్ నుండి దిగుమతుల ద్వారా తీసుకొంటోంది. చమురు ధర ఒక అమెరికా డాలరు మేర తగ్గితే.. భారత్‌కు దాదాపు రూ. 10,700 కోట్లు ఆదా అవుతుంది.

**భారతదేశంలో చమురు నిల్వల విస్తీర్ణం:**

★ **అవక్షేపణ శిలలు:** 1 లక్ష చ.కి.మీ. లేదా భారతదేశంలో 42%.

★ **సముద్ర బేసిన్లు :** 10 లక్షల చ.కి.మీ.

★ **ఖండాంచలం (కాంటినెంటల్ షెల్ఫ్):** 2 లక్షల చ.కి.మీ.

★ ముంబై హై, ఖంభాట్ గల్ఫ్ మరియు అస్సాం అత్యంత ఉత్పాదక ప్రాంతాలు.

**భారత్‌లో చమురు రంగ ప్రాముఖ్యత:**

★ 2017-18 ఆర్థిక సర్వే ప్రకారం, చమురు ధర బ్యారెల్‌కు 10 డాలర్లు పెరిగితే.. అది జీడీపీని 0.2-0.3% తగ్గిస్తుంది.

★ చమురు ఆర్థిక వ్యవస్థలలో అశాంతి భారతదేశానికి చమురు సరఫరా చేసే వ్యవస్థపై బాగా ప్రభావం చూపుతుంది. అలాగే విదేశాల్లో ఉన్న భారతీయులు స్వదేశానికి పంపే సొమ్ము ద్వారా సుమారు 80 బిలియన్ డాలర్ల ఫారెక్స్ సమకూరుతోంది.

★ 2017-18 ఆర్థిక సర్వే ప్రకారం, చమురు ధర బ్యారెల్‌కు 10 డాలర్లు పెరిగితే.. భారతదేశ కరెంటు ఖాత లోటు 9-10 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది.

★ దిగుమతి బిల్లులో పెరుగుదల కరెంట్ ఖాతా లోటును మరింత పెంచుతుంది. ఇది రూపాయిపై ఒత్తిడిని కలిగిస్తుంది.

- 2017-18 ఆర్థిక సర్వే ప్రకారం, చమురు ధరలో బ్యారెల్‌కు 10 డాలర్ల మేర పెరిగితే.. టోకు ధరల ద్రవ్యోల్బణం 1.7% పెరుగుతుంది.
- అధిక చమురు ధరలు రాష్ట్రాలకు మరింత రాబడినిస్తాయి.
- చమురు మరియు గ్యాస్ రంగం భారతదేశంలోని ఎనిమిది ప్రధాన పరిశ్రమలలో ఒకటి. ఆర్థిక వ్యవస్థలోని అన్ని ఇతర ముఖ్యమైన విభాగాలలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.
- ముడి చమురును శుద్ధి చేసే సామర్థ్యం విషయంలో దేశానికి అవసరమైనంత స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, తగినంత పరిమాణంలో పెట్రోలియం ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది.

**చమురు రంగం - సవాళ్లు**

- భారీగా పన్ను విధించబడిన రిటైల్ ఇంధన ధరలు డిమాండ్-ఆధారిత రికవరీని బెదిరిస్తూ రికార్డు స్థాయిలను తాకాయి. ఆర్థిక సర్వే 2017-18 ప్రకారం, చమురు ధరలో బ్యారెల్‌కు 10 డాలర్ల పెరుగుదల జీడీపీలో0.43% లోటును పెంచుతుంది.
- భారతదేశం తన చమురులో 84% దిగుమతి చేసుకుంటుంది. దీనికోసం ఐదింట మూడు వంతుల కంటే ఎక్కువ అవసరాలను తీర్చడానికి పశ్చిమాసియా దేశాలపై ఆధారపడుతుంది.
- ముడి చమురు ధరలను బలోపేతం చేయడానికి సౌదీ అరేబియా వంటి చమురు ఉత్పత్తి దేశాలు రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాయి.
- ప్రకృతి వైపరీత్యాల కారణంగా అమెరికాలో ఉత్పత్తి తగ్గుదల.
- ఒపెక్ వారి అవసరాలకు అనుగుణంగా ధరల కార్టలైజేషన్.
- ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరియు రష్యా చమురుపై ఆంక్షలు విధించడం అనేక ప్రాంతాలకు చమురు సరఫరా దెబ్బతింది.
- కోవిడ్ అనంతరం ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం కోసం చమురుకు అధిక డిమాండ్‌ను సృష్టించింది.
- వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు సాధారణంగా ఇంధన డిమాండ్‌ను పెంచుతాయి. ముఖ్యంగా ఉత్పత్తిదారుల నుండి వినియోగదారులకు వస్తువులను రవాణా చేసేందుకుగానూ రవాణా రంగంలో ఇది అత్యంత కీలకం.
- రష్యాపై ఆంక్షలు ఇంకా కొనసాగితే.. చమురు కోసం డిమాండ్ మరింత పెరుగుతుంది.
- ముడిచమురు వినియోగించే అతిపెద్ద దేశాలలో ఒకటిగా ఉన్నందున చమురు-ఉత్పత్తి చేసే దేశాలు తీసుకొనే చర్యల వలన భారత్‌కు సరఫరా షాక్‌లు ఎదురయ్యే అవకాశం మెండుగా ఉంది.
- భారతదేశపు ముడి చమురు ఉత్పత్తిలో ఎక్కువ భాగం తక్కువ ఉత్పాదకత కలిగిన పాతకాలంనాటి బావుల నుంచే వస్తుంది.
- భారతదేశంలో ముడి చమురు ఉత్పత్తిలో సింహభాగం ఓఎన్‌జీసీ, ఆయిల్ ఇండియా చేతుల్లోనే ఉంది. భారత్‌లోని చాలా బ్లాక్‌లు ఈ రెండు కంపెనీల అధీనంలోనే ఉన్నాయి.
- భారతదేశంలో ఓ పక్క కొత్తగా చమురు నిల్వలను కనుగొనలేకపోతుంటే.. మరోపక్క ఇప్పటికే కనుగొన్న బావుల నుండి ఉత్పత్తిని ప్రారంభించేందుకు చాలా సమయం పడుతోంది.
- భారతదేశంలో నిల్వ సామర్థ్యం కొరత ఉంది.
- యుద్ధం మరియు సంఘర్షణల ఫలితంగా పెట్టుబడులు తగ్గుతాయి. చమురు మరియు ఇతర వస్తువుల సరఫరా షాక్‌లు, తద్వారా చమురు రంగం దెబ్బతింటుంది.
- సరఫరా, డిమాండ్‌లకు పర్యావరణ విధానాలు చమురు రంగ పరంగా కొత్త ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి.
- చమురు ఉత్పత్తి చేసే దేశాల్లో ఆదాయం తగ్గుతుండటం వలన అక్కడి ప్రభుత్వాలు తమ ప్రజలకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలను అందించలేవు. దీని వలన అంతర్గత

అస్థిరత, అణచివేతకు దారి తీసే అవకాశం ఉంది. **ఉదాహరణ:** వెనిజులా, ఈక్వెడార్, నైజీరియా, బ్రెజిల్ వంటి దేశాలు అంతర్గత అస్థిరతకు తక్షణమే హాని కలిగిస్తాయి.

**ప్రభుత్వ చర్యలు:**

★ అధిక-నాణ్యత చమురును కలిగి ఉన్న దేశాల జాబితాలో భారత్‌ను నిలిపేందుకు ఆక్టేన్ నంబర్ 100 పేరుతో ఇండియన్ ఆయిల్ కంపెనీ చమురును అభివృద్ధి చేసింది

★ ఎత్తైన ప్రాంతాలు, సాధారణ డీజిల్ నిరుపయోగంగా మారే లడఖ్ వంటి తక్కువ-ఉష్ణోగ్రత ప్రాంతాల కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రత్యేకంగా వింటర్ డీజిల్‌ను తీసుకొచ్చింది.

★ అత్యంత తక్కువ సల్ఫర్ కంటెంట్ ఉండే ఇంధనాన్ని వినియోగించే సాంకేతికతతో బీఎస్ - 6 వాహనాలను వినియోగంలోకి తీసుకురావడం.

**విధాన పరమైన చర్యలు:**

**హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ లైసెన్సింగ్ పాలసీ (హెల్ప్):**

**Ope Acreage Lice sing Programme:**

★ ప్రభుత్వం నుంచి అధికారిక బిడ్ రౌండ్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కంపెనీలు సొంతంగా అన్వేషణ బ్లాకులను ఎంచుకొనే అవకాశం ఈ కార్యక్రమం కల్పిస్తుంది.

★ **Single licese:** పెట్టుబడిని ప్రోత్సహించడానికి, పెట్టుబడిదారులకు కార్యాచరణ సౌలభ్యాన్ని అందించడానికి సంప్రదాయ మరియు సాంప్రదాయేతర చమురు మరియు గ్యాస్ వనరులను అన్వేషించడానికి లైసెన్సులు మంజూరు చేయడం.

★ **పెట్రోలియం ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్‌లు :** అన్ని ఆఫ్‌షోర్ బ్లాకులకు కేంద్రం పెట్రోలియం ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్సులు మంజూరు చేసింది. అన్ని ఆన్- ల్యాండ్ బ్లాక్‌లకు సంబంధించిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు వీటినే సిఫార్సు చేసింది.

★ **ఎఫ్‌డిఐ విధానం:** సహజ వాయువు, పెట్రోలియం ఉత్పత్తులు, శుద్ధి కర్మాగారాలతో సహా ఈ రంగంలోని అనేక విభాగాలలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమిస్తున్నారు.

★ **వ్యూహాత్మక పెట్రోలియం నిల్వల కార్యక్రమం:** చమురు కొరత లేదా సరఫరా అంతరాయాల సమయంలో అత్యవసరాల కోసం మంగళూరు, విశాఖపట్నం, పాదూర్‌లలో పెట్రోలియం మరియు సంబంధిత ఉత్పత్తుల కోసం భూగర్భ నిల్వలను ఏర్పాటు చేశారు.

**ప్రభుత్వ పథకాలు**

★ **ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమం:** ప్రత్యామ్నాయ, పర్యావరణ అనుకూల ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి, ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

★ **సంరక్షణక్షమత మహోత్సవ్:** మెరుగైన ఆరోగ్యం, పర్యావరణానికి అనువైన పెట్రోలియం ఉత్పత్తుల పరిరక్షణ మరియు సమర్ధవంతమైన వినియోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది.

**సంస్థలు:**

★ **పెట్రోలియం మరియు సహజ వాయువు నియంత్రణ మండలి:** పెట్రోలియం ఉత్పత్తులు మరియు సహజ వాయువును నియంత్రించడం, శుద్ధి చేయడం, ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, పంపిణీ, మార్కెటింగ్ మరియు అమ్మకాలను ఇది నిర్వహిస్తుంది.

★ **ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్:** విదేశాలలో కొనుగోలు చేసిన బ్లాక్‌లలోని చమురు నిల్వల అంచనా, అన్వేషణ, చమురు ఉత్పత్తికి సంబంధించిన బాధ్యతలను ఇది నిర్వహిస్తుంది.

**అంతర్జాతీయ సహకారం**

★ **మోతీహరి-అమలేఖ్‌గంజ్ పెట్రోలియం పైప్‌లైన్:** బీహార్‌లోని బరౌని రిఫైనరీ నుండి నేపాల్‌లోని

అమలేఖ్‌గంజ్‌కు ఇంధనాన్ని ఇది రవాణా చేస్తుంది.

**భవిష్యత్ కార్యచరణ:**

★ చమురు సెస్, రాయల్టీలు మరియు పెట్రోలియం లాభాలతో సహా ముఖ్యంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు పన్నులను తగ్గించాలి.

★ వ్యూహాత్మక చమురు నిల్వలకు సంబంధించి పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని అమలు చేయాలి.

★ శ్రీలంకలోని ట్రింకోమలీలో చమురును నిల్వ చేసుకొనే సౌకర్యాలను ఆధునీకరించి వాడుకోవడం, చమురు నిల్వ కోసం ఒమన్‌తో చేసుకున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అమలుపరచాలి.

★ చమురు వ్యాపారులకు సాధికారత కల్పించేందుకు వారిపై అధికార నియంత్రణను తగ్గించాలి.

★ సామాజిక-ఆర్థిక పరివర్తన జరగాలంటే ఇంధన లభ్యత సరసమైనది, నమ్మదగినదిగా ఉండాలి.

★ ప్రస్తుతం చమురు రంగం అభివృద్ధి అనివార్యమైనప్పటికీ, ఇథనాల్ వంటి ఉత్పత్తులను ఉపయోగించడంతో దానిని పర్యావరణ అనుకూలంగా మార్చవచ్చు. ఉదాహరణకు, భారతదేశం 2070 నాటికి కార్బన్ ఉద్గారాలను తటస్థీకరించాలనే లక్ష్యంతో, అందుకు అవసరమైన ప్రయత్నాలలో భాగంగా చమురుతో 20% ఇథనాల్ మిశ్రమ లక్ష్యాన్ని ముందుకు తెచ్చింది.

★ భారతదేశపు అభివృద్ధి ఆకాంక్షలకు ఇంధనం చాలా ముఖ్యమైనది. అయితే, 80% పైగా దిగుమతులపై ఆధారపడుతుంది. కాబట్టి, చమురు ధరలు భారతదేశ ఆర్థిక ఆరోగ్యంపై విస్తృత ప్రభావాలను కలిగి ఉన్నాయి. ఇంధన భద్రతకు సురక్షితమైన చమురు సరఫరా వ్యవస్థ అవసరం.

## సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఆర్థిక మంత్రి ఈ సంవత్సరం తన బడ్జెట్ ప్రసంగం చేస్తున్నప్పుడు 2022-23 ఆర్థిక సంవత్సరంలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తన సొంత డిజిటల్ రూపాయిని ప్రారంభించనుందని ప్రకటించారు. ఆర్‌బీఐ సమాచారం ప్రకారం, టోకు మరియు రిటైల్ విభాగాల్లో దశలవారీగా సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీని అమలులోకి తీసుకొచ్చే ప్రక్రియ జరుగుతోంది.

**సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ:**

★ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ అనేది డిజిటల్ రూపంలో సెంట్రల్ బ్యాంక్ జారీ చేసే చట్టపరమైన కరెన్సీ. ఇది ఫియట్ కరెన్సీకి సమానంగా ఉంటుంది. దీని రూపం భిన్నంగా ఉన్నప్పటికీ.. ఫియట్ కరెన్సీతో మార్పిడి చేసుకోవచ్చు.

**డిజిటల్ కరెన్సీ ప్రయోజనాలు**

★ ఇది అస్థిర వర్చువల్ కరెన్సీల వలన ఏర్పడే ప్రమాదాలనుండి సాధారణ ప్రజలను కాపాడుతుంది.

★ ఇది డిజిటల్ టోకెన్‌ల ద్వారా ఆఫ్‌లైన్ చెల్లింపులకు సాధనంగా ఉండటం ద్వారా సమాజంలోని అనేక వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

★ డిస్ట్రిబ్యూటెడ్ లెడ్జర్ టెక్నాలజీ ఉనికి కారణంగా ఎటువంటి పోస్ట్ సయోధ్య అవసరం లేనందున ఇది అధిక-విలువ లావాదేవీలను వేగవంతం చేస్తుంది.

★ ఇది అంతర్జాతీయ లావాదేవీల కోసం తీసుకునే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

★ డిజిటల్ కరెన్సీలు తక్షణ పరిష్కారాన్ని అందిస్తున్నందున, అవి రిటైల్ చెల్లింపుల క్లియరింగ్ మరియు సెటిల్‌మెంట్‌లో రిస్క్‌ను తగ్గిస్తాయి. తద్వారా కౌంటర్‌పార్టీ రిస్క్ తగ్గుతుంది.

★ డిజిటల్ కరెన్సీ రాకతో ఎమ్ఎస్ఎమ్ఈలకు తక్షణ రుణం అందించడం సాధ్యమవుతుంది.

★ ఎమ్ఎస్ఎమ్ఈలకు ఇచ్చే ఉద్దీపనలు కూడా సెంట్రల్ బ్యాంక్ నుండి త్వరగా పంపిణీ చేయబడతాయి. నగదు లభ్యత పరిమితంగా ఉన్న కాలంలో వ్యాపారాలు స్తంభించిపోకుండా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

★ రుణగ్రహీతలు తమ క్రెడిట్ యోగ్యతను నిరూపించుకోవడానికి డిజిటల్ కరెన్సీ సహాయపడుతుంది.

★ ఇది పారదర్శకతను ఏర్పరుస్తుంది.

★ సురక్షితమైన మరియు స్థిరమైన చెల్లింపుల మార్గాలను అందించడం ద్వారా ప్రభుత్వ పబ్లిక్ పాలసీ లక్ష్యాలకు మద్దతు ఇచ్చే సాధనాలుగా డిజిటల్ కరెన్సీ నిలవనుంది.

★ లావాదేవీలను పర్యవేక్షించే ప్రభుత్వ సామర్థ్యాన్ని డిజిటల్ కరెన్సీ పెంచుతుంది.

★ నిర్దిష్ట వస్తువులు మరియు సేవల కోసం, సహాయాలు మరియు రాయితీల కోసం డబ్బు పంపిణీ చేయడంలో డిజిటల్ కరెన్సీలు కీలకపాత్ర పోషిస్తాయి.

★ డిజిటల్ కరెన్సీని సరిగ్గా పర్యవేక్షించినట్లయితే సమర్థవంతమైన, వినూత్నమైన చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. అంతేకాక, ఇందులో ఉన్న నష్టాలను సమర్థవంతమైన మార్గాల ద్వారా అధిగమించవచ్చు.

★ ఇది డిజిటల్ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా పెంచుతుంది.

★ మనీలాండరింగ్‌ను అడ్డుకోవడానికి, అంతర్జాతీయ లావాదేవీలను సురక్షితమైన మార్గాల ద్వారా నిర్వహించడానికి, ఆర్థిక నేరాలను అరికట్టడానికి ఇది బాగా ఉపయోగపడనుంది.

## సవాళ్లు

★ డిజిటల్ కరెన్సీలు బ్యాంకింగ్ వ్యవస్థను ప్రభావితం చేసే కొన్ని విషయాలకు అవసరమైన అంతర్జాతీయ అనుభవం ప్రస్తుతం లేదు.

★ బ్యాంకింగ్ వ్యవస్థలో డిపాజిట్ల కోసం లావాదేవీల డిమాండ్‌ను డిజిటల్ కరెన్సీ ప్రభావితం చేయవచ్చు.

★ క్రెడిట్‌ను సృష్టించే సామర్థ్యం మేరకు అది జరిగకపోతే డిపాజిట్ సృష్టి ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. ఆ మేరకు బ్యాంకింగ్ వ్యవస్థకు ఉండే క్రెడిట్ సృష్టింపు సామర్థ్యం కూడా తగ్గుతుంది.

★ తక్కువ-ధర లావాదేవీల డిపాజిట్లు బ్యాంకింగ్ వ్యవస్థ నిధుల వ్యయంపై ఒత్తిడి సృష్టిస్తున్నాయి.

★ డిజిటల్ కరెన్సీ సైబర్ హ్యాక్‌లకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇది సర్వర్ బ్లాక్‌లకు దారితీయవచ్చు. ఫలితంగా ప్రజలు దీనిని తిరస్కరించే అవకాశమూ లేకపోలేదు.

## భవిష్యత్ కార్యచరణ:

★ ద్రవ్య విధానంపై ప్రభావాన్ని అరికట్టడానికి నిబంధనలలో మార్పు తీసుకురావాలి.

- **సీలింగ్:** ద్రవ్య విధానంపై ఏదైనా సంభావ్య ప్రభావాన్ని నిర్వహించడానికి, డిజిటల్ కరెన్సీ జారీ మరియు పంపిణీ కోసం రెండు-అంచెల నిర్మాణాన్ని ఉపయోగించాలి. దీనిలో ఏ వ్యక్తి అయినా వారి డిజిటల్ పర్సుల్లో ఉంచగలిగే డిజిటల్ కరెన్సీ మొత్తంపై పరిమితి (సీలింగ్) ఉంచాలి.
- డిజిటల్ కరెన్సీపై సీలింగ్‌ను ఉల్లంఘించే వ్యక్తులపై జరిమానాలు విధించేందుకు కొన్ని నియంత్రణ విధానాలు తప్పనిసరిగా చేయాలి.

★ ఆర్‌బిఐ కొత్త రూపంలో డబ్బును జారీ చేసినప్పుడు, అది ప్రభుత్వం యొక్క మొత్తం పబ్లిక్ పాలసీ లక్ష్యాలలో ఏ విధంగానూ ప్రభావితం చేయకూడదు.

★ డిజిటల్ కరెన్సీని ఒకసారి ప్రవేశపెట్టిన తర్వాత, ఇప్పటికే ఉన్న ఇతర డిజిటల్ చెల్లింపు వ్యవస్థలతో అది ఆరోగ్యకరమైన పోటీని కలిగి ఉండాలి. తద్వారా దాని మొత్తం సామర్థ్యాన్ని నిరంతరం పెంచాలి. ఫలితంగా వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలి.

★ అన్ని రకాల కరెన్సీలు చెల్లుబాటులో ఉండటానికి అనువైన ఒక ప్రణాళికను కలిగి ఉండటం చాలా ముఖ్యం. తద్వారా సమాజంలోని బ్యాంకింగ్, బ్యాంకింగ్ వ్యవస్థలో భాగంకాని వర్గాలను ఒక దగ్గర చేర్చడానికి డిజిటల్ కరెన్సీని సాధనంగా ఉపయోగించడం చాలా కీలకం.

★ పబ్లిక్ పాలసీ లక్ష్యాలను నెరవేర్చడం, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడం మరియు ప్రజలకు అనుకూలమైన, సురక్షితమైన, నమ్మదగిన చెల్లింపుల వ్యవస్థను

అందించడం వంటి అంశాలలో సెంట్రల్ బ్యాంక్‌లు అంచనాల కారణంగా డిజిటల్ కరెన్సీపై ఆసక్తి పెరిగింది.

## బొగ్గు రంగం

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ ఇటీవల, బొగ్గు శాఖ మంత్రి భారతదేశంలో బొగ్గు ఉత్పత్తికి సంబంధించిన సమాచారాన్ని అందించారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి 2020-21లో 716.08 మెట్రిక్ టన్నుల నుండి 2021-22లో 778.19 మెట్రిక్ టన్నులకు పెరిగింది.

### బొగ్గు రంగం గురించి

★ దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించడంలో బొగ్గు విలువను సూచిస్తూ బొగ్గును 'నల్ల బంగారం', 'నల్ల వజ్రం'తో పోలుస్తారు.

★ భారతదేశంలో అత్యంత ముఖ్యమైన, సమృద్ధిగా లభించే శిలాజ ఇంధనం ఈ బొగ్గు. ఇది దేశ ఇంధన అవసరాలలో 55% వాటాను తీరుస్తోంది.

### బొగ్గు వర్గీకరణ

★ కోయాలిఫికేషన్ అనే ప్రక్రియ ద్వారా మిలియన్ల సంవత్సరాల క్రితం చనిపోయిన మరియు కుళ్ళిపోయిన మొక్కల శిలాజాల నుంచి ఇది ఏర్పడుతుంది.

★ బొగ్గు రకాలు:

- ♦ **పీట్:** ఇది పాక్షికంగా కుళ్ళిన మొక్క పదార్థం.
- ♦ **లిగ్నైట్ (బ్రౌన్ కోల్):** కార్బన్ కంటెంట్ దాదాపు 40% నుండి 55% వరకు ఉంటుంది.

★ బొగ్గు అత్యల్ప గ్రేడ్.

★ అధిక తేమ కారణంగా ఇది చాలా పొగను విడుదల చేస్తుంది.

★ ఇది విద్యుత్ ఉత్పత్తికి ఉపయోగించబడుతుంది.

★ **బిటుమినస్ బొగ్గు (నల్ల బొగ్గు):** కార్బన్ కంటెంట్ 60% నుండి 80% వరకు ఉంటుంది.

★ లిగ్నైట్ కంటే ఎక్కువ గ్రేడ్ బొగ్గు.

★ ఇది కోక్ తయారీలోనూ, విద్యుత్ ఉత్పత్తిలోనూ ఉపయోగించబడుతోంది.

★ **ఆంత్రాసైట్:** కార్బన్ కంటెంట్ 80% నుండి 95% వరకు ఉంటుంది.

★ అత్యధిక కెలోరిఫిక్ విలువ కలిగిన అత్యధిక గ్రేడ్ బొగ్గు.

### భారతదేశంలో బొగ్గు రంగం చరిత్ర:

★ **1774:** పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్ కోల్‌ఫీల్డ్‌లో ఇంగ్లీషు ఈస్టు ఇండియా కంపెనీ బొగ్గు తీయడం ప్రారంభించింది.

★ **1956:** జాతీయ బొగ్గు అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబడింది.

★ **1971-1972:** కోకింగ్ బొగ్గు గనుల జాతీయీకరణ.

★ **1973:** నాన్-కోకింగ్ బొగ్గు గనుల జాతీయీకరణ.

★ **1991:** క్యాప్టివ్ మైనింగ్ మాత్రమే – సొంత ఉపయోగం కోసం మాత్రమే మైనింగ్ మరియు ఇతర ఆటగాళ్లకు విక్రయించబడదు.

★ **2014:** సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి 1993 తర్వాత బొగ్గు గనుల కేటాయింపులు రద్దు.

★ **2018:** ఒక్కో టన్ను బొగ్గుకు అత్యధిక ధర ఇచ్చే ప్రాతిపదికన బొగ్గు గనుల వేలం.

★ **2019:** బొగ్గు తవ్వకాల కోసం ఆటోమేటిక్ మార్గం ద్వారా 100% విదేశీ పెట్టుబడులకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

★ **2020:** 41 బ్లాకులతో బొగ్గు యొక్క వాణిజ్య మైనింగ్ ప్రైవేట్ రంగానికి అందించబడింది.

### సమాచారం

★ భారతదేశపు బొగ్గు నిల్వలు

★ బొగ్గు నిల్వల (300 బిలియన్ టన్నుల కంటే ఎక్కువ) విషయానికి వస్తే ప్రపంచంలో అత్యధిక బొగ్గు నిల్వలను కలిగి ఉన్న తొలి ఐదు దేశాలలో భారత్ ఒకటి.

★ భౌగోళికంగా, భారతదేశంలో 3 ప్రధాన గోండ్వానా బొగ్గు నిర్మాణాలు (బిటుమినస్) ఉన్నాయి. అవి.. రాణిగంజ్, కర్హర్బరి, బార్కర్.

★ భారతదేశంలోని బొగ్గు నిక్షేపాలలో దాదాపు 99% ప్రకృతిలో బిటుమినస్‌ను కలిగి ఉన్నాయి. ఇది ఎక్కువగా నాన్-కోకింగ్ బొగ్గు. అందువల్ల ఈ రంగంలో భారత్ దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది.

★ భారతదేశంలోని బొగ్గు నిక్షేపాలలో లిగ్నైట్ రకానికి చెందినవి సుమారు 1% మాత్రమే. అతిపెద్ద లిగ్నైట్ నిక్షేపం తమిళనాడులో ఉంది. ఈ రకపు బొగ్గు గుజరాత్, జమ్ము కశ్మీర్, పుదుచ్చేరిలలో కూడా కనిపిస్తుంది.

**బొగ్గు రంగం ప్రాముఖ్యత:**

**దేశీయ ఇంధన అవసరాలు:**

★ బొగ్గు అత్యంత సమృద్ధిగా లభించే శిలాజ ఇంధనం. దేశ ఇంధన అవసరాలలో దీని వాటా 55%.

★ బొగ్గు రంగం (బొగ్గుతో నడిచే విద్యుత్ ఉత్పత్తితో సహా) పారిశ్రామిక ఉత్పత్తి సూచిక (ఐఐపీ)లో 10% వాటాను కలిగి ఉంది.

★ భారతీయ ఆర్థిక వ్యవస్థను నడిపించే ప్రధాన పరిశ్రమలు, ఇనుము మరియు ఉక్కు, అల్యూమినియం, సిమెంట్ పరిశ్రమ మొదలైనవి బొగ్గు రంగంపై ఆధారపడి ఉంటాయి.

**ఆదాయ వనరు:**

★ ప్రభుత్వ యాజమాన్యంలోని కోల్ ఇండియా, ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు గనుల సంస్థ. డివిడెండ్ చెల్లింపులు మరియు పన్నుల ద్వారా దేశ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయాన్ని సమకూరుస్తోంది.

**చౌకైన శక్తి వనరు:**

★ ఇది అణు, సహజ వాయువు మరియు చమురు కంటే చాలా చౌకగా ఉంటుంది.

**తవ్వడం, రవాణా సులభం:**

★ ముడి చమురు, రేడియోధార్మిక పదార్థాల వలె కాకుండా, బొగ్గును చాలా సులభంగా తవ్వవచ్చు. అంతే సులభంగా రవాణా కూడా చేయవచ్చు.

**పెరుగుతున్న ఇంధన డిమాండ్:**

★ 2040 నాటికి, ఇంధన డిమాండ్ రెండింతలు కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా.

**బొగ్గు రంగం - సవాళ్లు**

**ఆర్థిక సవాళ్లు**

★ బొగ్గు బ్లాక్ మార్కెట్, మంచి నాణ్యమైన బొగ్గును మళ్లించడం, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడం వంటి అక్రమాలకు పాల్పడుతూ.. బొగ్గు మాఫియా ఒక ప్రత్యేక సమాంతర ఆర్థిక వ్యవస్థనే నడుపుతోంది.

★ భారతదేశపు బొగ్గు ఉత్పత్తిలో ఎక్కువ భాగం నాన్-కోకింగ్ బొగ్గు. అందువల్ల కోకింగ్ బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది.

★ బొగ్గు రంగంపై ఆధారపడిన ఉక్కు మరియు విద్యుత్ పరిశ్రమల ఉత్పాదకత మీద బొగ్గు సరఫరాలో అంతరాయం గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ఉదాహరణకు, 2018లో తమిళనాడులో బొగ్గు సరఫరా కొరత కారణంగా విద్యుత్ సంక్షోభం ఏర్పడింది.

**అడ్మినిస్ట్రేటివ్ సవాళ్లు**

★ బొగ్గు గనుల క్లియరెన్స్‌లో జాప్యం నిల్వల వాస్తవ సామర్థ్యాన్ని అంచనా వేయడంలో ఆటంకం కలిగిస్తుంది.

★ బొగ్గు బ్లాకుల కేటాయింపు పక్షపాతాన్ని, పారదర్శకత లోపాన్ని ఎదుర్కొంటుంది. ఉదా: 2014 నాటి బొగ్గు కుంభకోణం.

**సాంకేతికత సవాళ్లు**

★ అశాస్త్రీయమైన మైనింగ్ పద్ధతులను ఉపయోగించడం వల్ల మైనింగ్ ఉత్పాదకత తగ్గుతుంది.

★ బొగ్గు రంగంలో పరిశోధన మరియు అభివృద్ధి లేకపోవడం వలన సాంకేతిక అభివృద్ధి మరియు స్వీకరణ పేలవంగా ఉన్నాయి.

**మౌలిక సదుపాయాల సవాళ్లు:**

★ లోతట్టు ప్రాంతాల నుంచి బొగ్గును తరలించేందుకు రైల్వే లింక్‌లు సరిగా లేవు.

**పర్యావరణ సవాళ్లు**

★ బొగ్గు వలన ఏర్పడే కాలుష్యం.. వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.

★ భారతదేశంలో తవ్విన తక్కువ గ్రేడ్ బొగ్గును కడగడం అవసరం. దీనికి ఎక్కువ నీరు అవసరం. అంతేకాక,

దీని వలన నీటి కాలుష్యం కూడా జరుగుతోంది.

**సామాజిక సవాళ్లు**

* ★ బొగ్గు తవ్వకాల వద్ద జరిగే ప్రమాదాలు, విడుదలయ్యే కలుషిత వాయువుల వలన బాలలు ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. ఇది మైనింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు అధికంగా వస్తున్నాయి.
* ★ గిరిజనులకు చెందిన అడవులు మరియు వ్యవసాయ భూములు అస్తవ్యస్తంగా మైనింగ్ చేయడం వల్ల అవి ఎందుకూ పనికి రాకుండా మారాయి.

**ప్రభుత్వ చర్యలు:**

* ★ శక్తి (భారత్‌లో కోయలను పారదర్శకంగా వినియోగించుకోవడం, కేటాయించడం కోసం పథకం): బొగ్గు అనుసంధానాల వేలం మరియు కేటాయింపు కోసం, అందుబాటు ధరలో విద్యుత్, బొగ్గుకు ప్రాప్యత మరియు బొగ్గు కేటాయింపులో జవాబుదారీతనానికి ఇది ఉపయోగపడుతుంది.
* ★ **ప్రధాన మంత్రి ఖనిజ్‌క్షేత్ర కళ్యాణ్ యోజన:** మైనింగ్ సంబంధిత కార్యకలాపాల వల్ల ప్రభావితమైన ప్రాంతాలు మరియు ప్రజల సంక్షేమం కోసం ఉద్దేశించబడింది.
* ★ **కొత్త బొగ్గు లింకేజీ విధానం:** రివర్స్ వేలం ద్వారా విద్యుత్ ప్లాంట్‌లకు తగినంత ఇంధనం సరఫరా అయ్యేలా చేయడం.
* ★ **ఆన్‌లైన్ బొగ్గు క్లియరెన్స్ సిస్టమ్:** బొగ్గు మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన అన్ని అనుమతులు / క్లియరెన్స్‌లు మరియు ఆమోదాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను సమర్పించడానికి దాని పెట్టుబడిదారులకు సింగిల్ విండో యాక్సెస్‌ను అందించడం.
* ★ **బొగ్గు కేటాయింపు మానిటరింగ్ సిస్టమ్:** రాష్ట్రాలకు, రాష్ట్ర నామినేటెడ్ ఏజెన్సీలకు, పారదర్శకంగా బొగ్గు కేటాయింపులు జరిగేలా పర్యవేక్షించడం.
* ★ **బొగ్గు గనుల (ప్రత్యేక నిబంధనలు) చట్టం, 2015:** దీని వలన పారదర్శక వేలం ద్వారా బొగ్గు గనుల కేటాయింపులు ప్రారంభమయ్యాయి.

**బొగ్గు రంగంలో ఇటీవలి సంస్కరణలు:**

* ★ బొగ్గు యొక్క ప్రైవేట్ వాణిజ్య మైనింగ్ అనుమతించబడుతుంది.
* ★ కోల్‌బెడ్ మీథేన్ వెలికితీత కోసం కోల్ ఇండియా లిమిటెడ్ గనులను వేలం వేస్తుంది.
* ★ రాబడి వాటాలో తగ్గింపు ద్వారా బొగ్గు గ్యాసిఫికేషన్‌ను ప్రోత్సహిస్తుంది.
* ★ రాబడి భాగస్వామ్య ప్రాతిపదికన ప్రైవేట్ కంపెనీలకు బొగ్గు బ్లాకులను అందించనున్నారు.
* ★ పవర్ ప్లాంట్లు ఉపయోగించే బొగ్గును కడగాల్సిన అవసరం లేనందున ప్రవేశ నిబంధనలు సరళీకృతం చేయాలని చూస్తున్నారు.

**ఇటీవలి సంస్కరణలు - ప్రయోజనాలు:**

* ★ ప్రభుత్వం కంపెనీలుతో పంచుకునే ఆదాయం బొగ్గు ధరపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ఏ పక్షానికీ నష్టం కలగదు.
* ★ మైనింగ్ ప్లాన్ ఆమోద ప్రక్రియ యొక్క ప్రక్రియను 90 రోజుల నుండి 30 రోజుల వరకు సరళీకృతం చేశారు.
* ★ అంతర్జాతీయ బొగ్గు గనుల సంస్థలు ఇప్పుడు భారతీయ బొగ్గు రంగంలో పెట్టుబడి పెట్టవచ్చు. తద్వారా భారత్‌లో అత్యుత్తమ పద్ధతులను పరిచయం చేయవచ్చు. అయితే, భారతదేశంతో భూ సరిహద్దులు లేని విదేశీ సంస్థల మాత్రమే వేలంలో పాల్గనేందుకు అనుమతించారు.
* ★ కమర్షియల్ మైనింగ్ పెట్టుబడి అవకాశాలను పెంచుతుంది. తద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తుంది.
* ★ బొగ్గు రంగం 2.8 లక్షల మందికి పైగా ఉపాధిని సృష్టిస్తుందని అంచనా.
* ★ గనులు ఏ ఒక్కరికో పక్షపాతంగా కేటాయించకుండా.. ఆర్థిక సామర్థ్యం ఆధారంగా వేలం వేయబడతాయి.
* ★ జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మరియు ఒడిశా వంటి బొగ్గును కలిగి ఉన్న రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు పెరుగుతాయి. ఎందుకంటే ఇటీవల చేసిన

సంస్కరణల తరువాత బొగ్గు గనుల వేలం ద్వారా వచ్చే ఆదాయం అంతా రాష్ట్రాలకే మాత్రమే చెందుతుంది.

★ బొగ్గును కమర్షియల్ మైనింగ్ చేయడం వల్ల దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెరుగుతుంది మరియు సరఫరాలో అంతరాన్ని తగ్గించవచ్చు.

★ కొత్త సాంకేతికత సహా ఈ రంగంలో పోటీ పెరుగుతుంది.

**ఇటీవలి సంస్కరణలు - సవాళ్లు:**

★ రాజ్యాంగంలో **'షెడ్యూల్డ్ ప్రాంతాలు'** గురించి వివరించే షెడ్యూల్-5ని ఈ సంస్కరణలు ఉల్లంఘిస్తున్నాయంటూ కమర్షియల్ మైనింగ్ ప్రక్రియపై కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జార్ఖండ్‌సుప్రీం కోర్టుని ఆశ్రయించింది.

★ రాష్ట్రంలోని భారీ గిరిజన జనాభా మరియు విస్తారమైన అటవీ భూములపై సామాజిక ప్రభావాన్ని అంచనా వేయడం అవసరం.

★ బొగ్గు రంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం వలన ఆ రంగంలో ఇప్పటికే ఉన్న దేశీయ కంపెనీలపై విదేశీ కంపెనీలు పైచేయి సాధించి, మన దేశ వనరులపై విదేశాల నియంత్రణ వచ్చే అవకాశం లేకపోలేదు.

★ మహారాష్ట్రలోని తడోబా-అంధేరి టైగర్ రిజర్వ్ సమీపంలో ఉన్న బొగ్గు గని.. వేలం కోసం ప్రతిపాదించిన గనుల్లో ఒకటి.

★ ప్రతిపాదిత వాణిజ్య బొగ్గు గనుల పాలన కోల్ ఇండియాతో పోటీ పడటం కష్టతరం చేస్తుంది. ఎందుకంటే కంపెనీలు దానితో దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందాలను కలిగి ఉన్నాయి.

★ విద్యుత్ ప్లాంట్లు 'కడిగిన' బొగ్గును ఉపయోగించాలనే నిబంధనను తొలగించడం వలన అనవసరఉద్గారాలు పెరిగి, ఇంతకు ముందు ఒక యూనిట్ శక్తిని ఉత్పత్తి చేయడానికి ఎంత బొగ్గును కాల్చేవారో ఇప్పుడు దాని కంటే ఎక్కువ బొగ్గును కాల్చవలసి ఉంటుంది.

★ బొగ్గును వాణిజ్యీకరణ చేయడం వలన ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న ఈ రంగంలో ఎన్‌పీఏలు మరింత పెరిగే అవకాశం ఉంది.

★ శిలాజాయేతర ఇంధనాల వాటాను 40%కి పరిమితం చేస్తామని భారత్ చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం కష్టం.

★ గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం దూకుడుగా ప్రోత్సహించడం బొగ్గు రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలకు వ్యతిరేకంగా పని చేసే అవకాశం ఉంది.

**భవిష్యత్ కార్యచరణ:**

★ భూసేకరణ సంబంధిత సమస్యలలో ముందస్తు పరిష్కారం వెతకాలి.

★ కమర్షియల్ మైనింగ్ ప్రాజెక్ట్‌లు మైనింగ్ కంటే ఎక్కువ మూలధనాన్ని కలిగి ఉండే ప్రారంభ మౌలిక సదుపాయాల సెట్టింగులలో పెట్టుబడితో సహాయపడతాయి.

★ దేశీయ వనరులకు అనుబంధంగా విదేశీ సేకరణకు మద్దతుగా నిధులను సృష్టించాలి.

★ పరిశోధన మరియు అన్వేషణ కార్యకలాపాలు మరియు ఆధునిక భూగర్భ సామూహిక ఉత్పత్తి సాంకేతికతలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి.

★ భారతదేశపు బొగ్గులో బూడిద శాతం ఎక్కువగా ఉన్నందున, ఉద్గారాల పెరుగుదలపై అంతర్జాతీయ ఒప్పందాల కారణంగా పునరుత్పాదక శక్తిని పెంచడానికి ప్రభుత్వ ప్రయత్నాలతో బూడిద కంటెంట్‌ను తగ్గించడానికి, దాని గ్రేడ్‌ను మెరుగుపరచడానికి బొగ్గు శుద్ధీకరణ చేయాలి.

★ బొగ్గు వినియోగాన్ని తగ్గించడం కోసం కార్బన్ సెస్ విధించడం సహా ఇతర కార్యక్రమాలు చేపట్టాలి.

## అమెరికా ఫెడరల్ రిజర్వ్

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఫెడరల్ ఫండ్స్ రేటును 75 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది.

**ఫెడరల్ ఫండ్స్ రేట్ అంటే ఏమిటి?**

★ అమెరికాలో బ్యాంకులు ఒకదానికొకటి ఏక రాత్రి

వ్యవధితో తీసుకొనే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటును ఫెడరల్ ఫండ్ రేటు అంటారు.

- ★ ఫెడరల్ ఫండ్ రేటు అమెరికా ఆర్థిక వ్యవస్థలో డబ్బు సరఫరాను నియంత్రించడమే లక్ష్యమని ఆ ఫండ్ ఎప్పుడూ స్పష్టం చేయనప్పటికీ.. అది దానికే ప్రయత్నిస్తుంది.
- ★ అందుకే, ఫెడ్ అమెరికా ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుత వడ్డీ రేట్లను పెంచాలనుకున్నప్పుడు, అది డబ్బు సరఫరాను తగ్గిస్తుంది.
- ★ ఫలితంగా ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రుణదాత అధిక వడ్డీ రేట్లను వసూలు చేయవలసి వస్తుంది.
- ★ వాణిజ్య బ్యాంకులు ఓవర్‌నైట్ లోన్‌ల కోసం ఒకదానికొకటి రుణాలు ఇచ్చేందుకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడంతో ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది.

**డబ్బు సరఫరాను ఫెడ్ ఎందుకు కఠినతరం చేస్తోంది?**

- ★ దీనిని ద్రవ్య బిగింపు అని కూడా పిలుస్తారు.
- ★ ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలనుకున్నప్పుడు ఫెడ్ (లేదా ఏదైనా ఇతర సెంట్రల్ బ్యాంక్) ఈ ప్రక్రియను ఆశ్రయిస్తుంది.
- ★ డబ్బు సరఫరాను తగ్గించడం, అలాగే ధర (వడ్డీ రేటు) పెంచడం ద్వారా ఆర్థిక వ్యవస్థలో మొత్తం డిమాండ్‌ను తగ్గించాలని ఫెడ్ భావిస్తుంది.
- ★ వస్తువులు మరియు సేవలకు డిమాండ్ తగ్గితే.. ద్రవ్యోల్బణం తగ్గుతుందని భావిస్తున్నారు.

**ద్రవ్య బిగింపు - నష్టాలు**

- ★ దూకుడు ద్రవ్య బిగింపు సాపేక్షంగా తక్కువ వ్యవధిలో వడ్డీ రేట్లలో పెద్ద పెరుగుదల ఉంటుంది. ఇది మాంద్యాన్ని సృష్టించే ప్రమాదం ఉంది.

**భారత్‌పై ప్రభావం:**

- ★ అంతర్జాతీయ ద్రవ్యనిధి తాజా నవీకరణలో భాగంగా.. అమెరికా, చైనా మరియు భారతదేశం వృద్ధి అంచనాలను తగ్గించింది.
- ★ గ్లోబల్ మందగమనం ముడి చమురు ధరలలో కొంత ఉపశమనంతో పాటు భారతదేశానికి ఎటువంటి సానుకూలతను కలిగి ఉండదు.
- ★ ప్రస్తుత సంవత్సరం మరియు తదుపరి సంవత్సరానికి భారతదేశ జీడీపీ అంచనాల నుండి దాదాపు పూర్తి శాతం పాయింట్‌ను (ఖచ్చితంగా చెప్పాలంటే 0.8%) అంతర్జాతీయ ద్రవ్యనిధి తగ్గించింది.

## ఆహార తయారీ (ఫుడ్ ప్రాసెసింగ్)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా – ఆహార తయారీ (ఫుడ్ ప్రాసెసింగ్) రంగంలో స్థానికతను ప్రోత్సహించడం కోసం.. ఆహార తయారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ **"మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఫార్మలైజేషన్ పథకం"**ను ప్రారంభించింది. దేశంలో మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు, అప్‌గ్రేడేషన్ కోసం ఆర్థిక, సాంకేతిక మరియు వ్యాపార సహాయాన్ని అందించడం ఈ స్కీము ఉద్దేశ్యం. ఈ పథకం 2020-21 నుండి 2024-25 వరకు ఐదు సంవత్సరాల పాటు రూ. 10,000 కోట్లు అందించనుంది.

**ఫుడ్ ప్రాసెసింగ్ అనగా..**

- ★ 'ఫుడ్ ప్రాసెసింగ్' అనే పదం ప్రధానంగా వ్యవసాయ, ఉద్యానవన ఉత్పత్తులకు గ్రేడింగ్, ప్యాకేజింగ్ వంటివి చేయడం ద్వారా వాటికి విలువను జోడించే ప్రక్రియ.

**సమాచారం**

- ★ 2019లో భారతదేశం పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో ప్రపంచంలో 2వ అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించినప్పటికీ, ఆ ఉత్పత్తిలో కేవలం 2% మాత్రమే ప్రాసెస్ చేయగలిగింది.
- ★ భారత్‌లో కేవలం 2% పండ్లు, కూరగాయలు; 10% కంటే తక్కువ సముద్ర, పౌల్ట్రీ; 35% పాలు ప్రాసెస్ జరుగుతోంది.
- ★ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పశువుల జనాభాను కలిగి ఉంది. అయితే మొత్తం మాంసం ఉత్పత్తిలో కేవలం 1% మాత్రమే ప్రాసెస్ చేయబడుతోంది.

- ★ పరిశ్రమలో 75% కంటే ఎక్కువ అసంఘటిత రంగంలో ఉన్నాయి.
- ★ ఇది దేశ జీడీపీలో తయారీ రంగం తరఫున 9%, వ్యవసాయ రంగ తరఫున 11% వాటాను అందిస్తుంది.
- ★ ఇది అన్ని ఉత్పాదక కర్మాగారాల్లో 12.7% ఉపాధిని కలిగి ఉంది.
- ★ భారతదేశ ఎగుమతుల్లో ఈ రంగం 13% వాటాను కలిగి ఉంది.
- ★ గత ఐదు సంవత్సరాలలో, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల రంగం సగటు వార్షిక వృద్ధి రేటు 11.18%గా ఉంది.
- ★ 2025-26 నాటికి భారతదేశ ఆహార ప్రాసెసింగ్ రంగం యొక్క అవుట్‌పుట్ 535 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా.
- ★ 2022 నాటికి భారతదేశం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో 17.8 మిలియన్ల మందికి నైపుణ్యం అవసరం పడుతుందని అంచనాలు ఉన్నాయి.

**భారత్‌లో ఆహార తయారీ పరిశ్రమ - అనుకూలతలు:**

- ★ **మార్కెట్:** భారతదేశం దాదాపు 140 కోట్ల జనాభాతో ప్రాసెస్ చేయబడిన ఆహారం కోసం భారీ దేశీయ మార్కెట్‌ను కలిగి ఉంది.
- ★ **ముడిసరుకు:** భారతదేశం పుష్కలంగా ముడిసరుకును కలిగి ఉంది. ఆహార తయారీ రంగానికి సరఫరా చేసేంత తృణధాన్యాలు, ఉద్యానవన పంటల ఉత్పత్తిని భారత్ కలిగి ఉంది.
- ★ **వినియోగ విధానంలో మార్పు:** పట్టణీకరణ, శ్రామిక శక్తి, లింగ కూర్పులో మార్పులు, పెరుగుతున్న వినియోగ రేట్లు కారణంగా ప్రాసెస్ చేయబడిన ఆహారానికి డిమాండ్ పెరిగింది.
- ★ **ఆదాయాలలో పెరుగుదల:** భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద శ్రామిక జనాభాను కలిగి ఉంది. ఆదాయాల పెరుగుదలతో దేశంలో ప్రాసెస్ చేయబడిన ఆహారాల వినియోగం క్రమంగా పెరుగుతోంది.

**ఆహార రిటైల్ అవుట్‌లెట్‌ల వ్యాప్తిని పెంచడం:**

- ★ ప్రాసెస్ చేసిన ఆహారాన్ని అమ్మే రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు విస్తృతంగా ఎంపిక చేసుకొనేందుకు అవకాశాన్నిస్తారు.
- ★ ఈ అవుట్‌లెట్‌లు సాధారణంగా ఆకర్షణీయమైన తగ్గింపులతో విభిన్న ఉత్పత్తులకు వినియోగదారులను ఆకర్షిస్తాయి.

**పనిచేసే మహిళల నిష్పత్తి పెరుగుదల:**

- ★ ఎక్కువ మంది ఉద్యోగాలు చేయడానికి వెళ్లడం వలన వంట చేయడానికి పరిమిత సమయం ఉంటుంది.
- ★ అందువల్ల, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో, సిద్ధంగా ఉన్న ఉత్పత్తులు మరియు స్నాక్స్ వంటివి బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి.

**ఎగుమతి అవకాశాలు:**

- ★ కీలక ఎగుమతి గమ్యస్థానాలకు దగ్గరగా ఉండటం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో ఎక్కువ ఏకీకరణ జరగడం ఈ రంగాన్ని విస్తరించేందుకు అదనపు ప్రయోజనంగా కనిపిస్తుంది.

**ప్రభుత్వ విధానం మరియు మద్దతు:**

- ★ విదేశీ పెట్టుబడుల పరిమితులు పెరగడం సహా మెగా ఫుడ్ పార్క్, సంపద యోజన వంటి పథకాలు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకాలను అందిస్తాయి.

**ఆహార తయరీ పరిశ్రమ -ప్రాముఖ్యత:**

ఆర్థిక ప్రాముఖ్యత

- ★ **ఉపాధి కల్పన:** మెరుగైన ఉత్పాదకతకు అవకాశాలు పుష్కలంగా ఉన్న ఈ రంగం.. నిరుద్యోగాన్ని కూడా నివారించడంలో కీలక పాత్ర పోషించగలదు.
- ★ **రైతుల ఆదాయం పెంపు:** విలువ జోడింపు మరియు ప్రాసెసింగ్‌తో, రైతుల ఆదాయాన్ని పెంచవచ్చు, ఇది 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది.
- ★ **ఎగుమతుల పెరుగుదల:** ఇది విదేశీ మారకద్రవ్యానికి ముఖ్యమైన వనరు. ఉదాహరణకు, భారతీయ బాస్మతి

బియ్యానికి మధ్యప్రాచ్య దేశాలలో చాలా డిమాండ్ ఉంది.

★ **ఆహార ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం:** ప్రాసెసింగ్ ద్వారా, ఆహార ఉత్పత్తుల జీవితకాలాన్ని పెంచవచ్చు. వ్యవసాయోత్పత్తుల లభ్యత తక్కువగా ఉన్నప్పుడు కూడా ఇది స్థిరమైన సరఫరాను అందిస్తుంది. తద్వారా ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రిస్తుంది. ఉదాహరణకు, ఎండబెట్టిన బఠానీలు/మొక్కజొన్నలు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి.

★ **పంట-వైవిధ్యీకరణ:** ఫుడ్ ప్రాసెసింగ్‌కు వివిధ రకాల వ్యవసాయోత్పత్తులు అవసరమవుతాయి. తద్వారా రైతు పంటలను పండించడానికి మరియు వైవిధ్యభరితంగా మార్చడానికి ప్రోత్సాహాన్ని సృష్టిస్తుంది. దీనివల్ల ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలు కూడా ఉంటాయి.

★ **పోషకాహార లోపం తగ్గింపు:** విటమిన్లు మరియు మినరల్స్‌తో బలపరచబడినప్పుడు ప్రాసెస్ చేసిన ఆహారాలు జనాభాలో పోషకాహార అంతరాన్ని తగ్గించగలవు.

★ **ఆహార వృథా తగ్గింపు:** వార్షిక పంట కోత తర్వాత దాదాపు రూ. 92,000 కోట్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేయబడింది ఫుడ్ ప్రాసెసింగ్ పెరిగితే ఆ వృథాను కూడా తగ్గించవచ్చు.

★ **వలసలను అరికట్టడం:** ఫుడ్ ప్రాసెసింగ్ అనేది కార్మిక-ఇంటెన్సివ్ పరిశ్రమగా స్థానికీకరించబడిన ఉపాధి అవకాశాలను అందిస్తుంది మరియు తద్వారా గ్రామీణ మరియు పట్టణ వలసలను తగ్గిస్తుంది.

★ **పోషక నాణ్యతను సంరక్షించండి:** సూక్ష్మజీవుల కారణంగా ఆహారం చెడిపోకుండా నిరోధించడం ద్వారా, ఆహారం యొక్క పోషక విలువను సంరక్షించవచ్చు.

★ **వినియోగదారులకు ఎక్కువ ఐచ్ఛికాలు:** ఇది ప్రపంచంలోని ఇతర ప్రాంతాల నుండి ఆహారాన్ని స్థానిక మార్కెట్‌కు రవాణా చేయడానికి అనుమతిస్తుంది. అంతేకాకుండా.. వినియోగదారులకు ఎక్కువ ఆహార ఐచ్ఛికాలు (ఆప్షన్లు)ను సృష్టిస్తుంది.

★ **లింగ సాధికారత:** ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ పశు సంవర్ధకానికి దగ్గర సంబంధం కలిగి ఉంది. ఈ పరిశ్రమలో పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు పనిచేస్తున్నారు.

## ఫుడ్ ప్రాసెసింగ్ - సవాళ్లు

★ **ఆహార నాణ్యత:** హానికరమైన ఎరువులు, పురుగుమందులు మొదలైన వాటి వాడకం, ఆహార నాణ్యతను ప్రభావితం చేస్తుంది.

★ నాణ్యత తనిఖీలు, పారిశుధ్యం మరియు ఫైటోసానిటరీ చర్యల కారణంగా భారతదేశ ఎగుమతులకు ఆటంకం కలిగిస్తుంది.

★ **తక్కువ విలువ జోడింపు:** ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఫ్రాగ్మెంటేషన్, పరిశ్రమ యొక్క అసంఘటిత స్వభావం, ఆదిమ సాంకేతికత కారణంగా జరుగుతుంది.

★ **ముడిసరుకు లభ్యత:** సన్నకారు కమతాలు, ఉత్పాదకత తక్కువగా ఉండటంతోపాటు కూరగాయలు, పళ్లు వంటివి పాడైపోయే అవకాశం ఎక్కువగా ఉన్నందున ముడిసరుకు లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉంది.

★ దాదాపు 75% ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అసంఘటిత రంగంలో కేంద్రీకృతమై ఉన్నాయి. దీనివల్ల ఈ రంగంలో సమర్థత తగ్గే అవకాశం ఉంది.

★ **పేలవమైన మార్కెటింగ్:** ఆహార తయారీ పరిశ్రమలు చిన్న చిన్న యూనిట్లుగా ఉండటం వలన మార్కెటింగ్, బ్రాండను సృష్టించుకొనేందుకు అవసరమైన మేరకు పెట్టుబడి పెట్టలేకపోతున్నాయి. ఇది ఈ రంగం పనితీరుపై ప్రభావం చూపుతుంది.

★ **మౌలిక సదుపాయాల కొరత:** ఈ రంగం వలన అధిక మొత్తంలో వ్యర్థాలు ఉత్పన్నమవుతాయి. దానికి అవసరమైన మొత్తంలో మౌలిక సదుపాయాలు లేవు.

★ **తక్కువ డిమాండ్:** భారతదేశంలో భారీ జనాభా ఉన్నప్పటికీ.. దానిలో గణనీయమైన భాగం దారిద్ర్యరేఖకు దిగువన ఉంది. ప్రాసెసింగ్ తరువాత ఆహారం ధరలు అధికంగా ఉంటాయి. అందువలన వారు ఈ ఆహారాన్ని కొనుగోలు చేసే అవకాశం తక్కువ.

★ **వినియోగదారుల్లో అవగాహన లోపం:** ప్రస్తుతం వినియోగదారులకు అనేక పోషక మరియు ఆహార భద్రత మరియు నాణ్యతా అంశాలపై అవగాహన లేదు.

★ **సామాజిక అవగాహనలు:** భారతీయులు సాంప్రదాయకంగా ప్రాసెస్ చేసిన ఆహారాల కంటే తాజాగా వండిన ఆహారాన్నే ఎక్కువగా ఇష్టపడతారు.

★ **పరిమిత డిమాండ్:** ప్రాసెస్ చేసిన ఆహారానికి ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లోనే డిమాండ్ ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో అంతగా లేదు.

## ప్రభుత్వ చర్యలు:

★ ఫుడ్ ప్రాసెసింగ్‌పై జాతీయ మిషన్

★ విజన్ డాక్యుమెంట్ 2015

★ ఎఫ్‌డిఐ విధానం: ఆహార ఉత్పత్తుల మార్కెటింగ్‌లో 100% ఎఫ్‌డిఐలను అనుమతించడం.

★ డైరీ ప్రాసెసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్

★ వ్యవసాయ-ఎగుమతి మండలాలు

★ ఫిషరీస్ మరియు ఆక్వాకల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్

★ పశుసంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి

★ ఫుడ్ రెగ్యులేటరీ పోర్టల్

## పథకాలు:

★ కిసాన్ సంపద యోజన

★ మెగా ఫుడ్ పార్కుల పథకం

★ ఆపరేషన్ గ్రీన్

★ ఇంటిగ్రేటెడ్ కోల్డ్ చెయిన్స్ మరియు వాల్యూ అడిషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

★ ఫుడ్ ప్రాసెసింగ్/ప్రాసెసింగ్ సౌకర్యాల సృష్టి/విస్తరణ కోసం పథకాలు

★ ఆగ్రో ప్రాసెసింగ్ క్లస్టర్లు

★ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఫార్మలైజేషన్ కోసం పథకం

★ గ్రామ సమృద్ధి యోజన

★ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం ఉత్పత్తి అనుబంధ ప్రోత్సాహక పథకం

## ఇతర చర్యలు

★ ట్రైఫుడ్ ప్రాజెక్ట్

★ ఫుడ్ ప్రాసెసింగ్ ఫండ్

★ జిల్లాకొక ప్రత్యేక ఉత్పత్తి

## భవిష్యత్ కార్యచరణ:

★ ఆహార లభ్యత, అవగాహన, స్థోమత, ప్రాప్యత, నాణ్యత మరియు భద్రత వంటి వివిధ కార్యక్రమాలన్నింటినీ ఒకే దగ్గరకు చేర్చి ఒక సమగ్ర విధానాన్ని తయారు చేయాలి.

★ ప్రభుత్వం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పారిశ్రామిక సంస్థలు, విద్యాసంస్థలతో సహా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో అనుసంధానమైన వాటాదారులంతా కలిసి సమష్టి కృషి చేయాలి.

★ లాజిస్టిక్స్, స్టోరేజ్, ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాల కల్పన కోసం భాగస్వామ్య విధానాలను తీసుకురావాలి.

★ ఫుడ్ ప్యాకేజింగ్, ప్రాసెసింగ్, బయో-టెక్నాలజీ మరియు దాని అనుబంధ రంగాలలో ప్రత్యేక సంస్థలను, కోర్సులను అభివృద్ధి చేయడానికి.. పరిశ్రమలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం సంయుక్తంగా కృషి చేయాలి.

### ప్రాక్టీసు ప్రశ్న?

★ భారతదేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ప్రాముఖ్యత మరియు సవాళ్లను చర్చించండి?

★ దేశంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి ఉన్న సవాళ్లు, అవకాశాలు ఏమిటి? ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని ఎలా గణనీయంగా పెంచవచ్చు? (యూపీఎస్సీ, జీఎస్-3 మెయిన్స్, 2020)

## బ్యాంకుల జాతీయకరణ

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ కాంగ్రెస్ పార్టీ, దాని సీనియర్ నాయకులు కలిసి బ్యాంకుల జాతీయకరణ జరిగి 53 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవాన్ని జరిపారు.

**జాతీయీకరణ అనగా..**

★ అంతర్జాతీయ ద్రవ్య నిధి నిర్వచనం ప్రకారం, జాతీయీకరణ అనేది ప్రైవేట్ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, వాటిని ప్రభుత్వ యాజమాన్యం కిందకు తెచ్చే ప్రక్రియ.

★ భారతదేశంలో, 1969లో 14 బ్యాంకులను, 1980లో మరో 6 బ్యాంకులు జాతీయం చేశారు.

★ కొంతమంది ప్రైవేట్ వ్యక్తుల నియంత్రణను తీసివేసి, గ్రామీణ భారతదేశానికి బ్యాంకింగ్ సేవలను విస్తరించడం, తద్వారా వ్యవసాయం మరియు చిన్న పరిశ్రమలు వంటి రంగాలకు మెరుగైన రుణ సదుపాయాలను అందించి కొత్త పారిశ్రామికవేత్తలను తయారు చేయడం బ్యాంకుల జాతీయకరణ వెనక ప్రభుత్వ లక్ష్యం.

★ బ్యాంకుల జాతీయకరణ సమయంలో భారతదేశం అధిక స్థాయి పేదరికంతో వ్యవసాయఆధారిత ఆర్థిక వ్యవస్థగా ఉంది. అందువల్ల, పైన చెప్పిన లక్ష్యాలను నెరవేర్చడానికి జాతీయీకరణే సరైన మార్గంగా భావించారు.

**ప్రయోజనాలు:**

★ కార్పొరేట్ కుటుంబాల నియంత్రణ మరియు వారి గుత్తాధిపత్యం నుండి బ్యాంకులు బయటకు రావడానికి ఇది సహాయపడింది.

★ బ్యాంకుల జాతీయీకరణ తర్వాత, భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకు శాఖలు డిపాజిట్లలో సుమారు 800%కి పెరిగాయి. రుణాలు 11,000% పెరిగాయి.

★ ప్రభుత్వరంగ బ్యాంకింగ్ సంస్థలు ఆర్జించే లాభాన్ని ఎక్కువగా ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవచ్చు.

★ తలసరి డిపాజిట్లు రూ. 1969లో 88 నుండి రూ. 1995 నాటికి 4242కు తరువాత కరాలంలో మరింతగా పెరిగాయి.

★ దేశవ్యాప్తంగా ఒకే విధమైన సేవలను అందించడంలో సహాయపడింది.

★ ఇది బ్యాంకులు కేవలం లాభాపేక్షతో ఉండకుండా.. తమ సామాజిక బాధ్యతలను చేపట్టేలా చేసింది.

★ అప్పట్లో బ్యాంకింగ్ వ్యవస్థ పట్టణ కేంద్రాలలో కేంద్రీకృతమై ఉన్నందున బ్యాంకు జాతీయీకరణతో బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో కూడా శాఖలు తెరిచి ప్రాంతీయ వృద్ధికి సహాయపడ్డాయి.

★ ఇది వ్యవసాయానికి అధిక ఆర్థికసాయం అందించింది. రైతులను దోచుకొనే వడ్డీ వ్యాపారులకు ఇది అడ్డుకట్ట వేసింది.

★ బ్యాంకుల జాతీయీకరణ తర్వాత ప్రాధాన్యత రంగాలకు పురోగతిని విస్తరించడం గుర్తించదగిన మార్పు.

**సమస్యలు:**

★ బ్యాంకుల జాతీయకరణ వలన నిరర్థక ఆస్తుల సమస్యల నుంచి బ్యాంకులను బయటపడేసే బాధ్యత ప్రభుత్వంపై పడింది.

★ బ్యాంకుల నిర్వహణ మరియు పని లక్ష్యం కోసం కాకుండా.. రాజకీయ పార్టీలచే ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి.

★ చాలా బ్యాంకులు వేర్వేరు రేట్లు మరియు విభిన్న విధానాలను అందిస్తాయి.

★ ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం ప్రారంభమైంది. దాంతో అది నిర్లక్ష్యానికి దారి తీసే ప్రమాదముంది.

★ బ్యాంకుల పనితీరుపై ఆడిట్ లేకపోవడం వల్ల, ఫైనాన్స్ ఉపయోగకరంగా వినియోగించబడుతుందని నిర్ధారించడంలో విధాన రూపకల్పన విఫలమైంది.

- ★ బ్యాంకుల జాతీయీకరణ ప్రభుత్వ రంగ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకుల మధ్య పోటీ తక్కువ చేసింది.
- ★ ప్రాధాన్యతా రంగ రుణాలు సాధారణంగా ప్రమాదకర మరియు తక్కువ వేతనంతో కూడిన రంగాలకు రుణాలు అందజేస్తాయి, ఇది బ్యాంక్ ఆదాయ స్థాయిలకు ఆటంకం కలిగిస్తుంది.
- ★ ప్రాంతీయ అసమానతలను తొలగించడం వంటి బ్యాంకు జాతీయీకరణ యొక్క ప్రధాన లక్ష్యాలను సాధించడంలో జాతీయ బ్యాంకులు చాలా వరకు విఫలమయ్యాయని లోక్‌సభ అంచనాల కమిటీ గతంలో పేర్కొంది.
- ★ నష్టాలను తెచ్చిపెట్టే పథకాలను ప్రభుత్వం అమలు చేయడం, ఎన్నికల ప్రయోజనాల కోసం రుణాలను పూర్తిగా మాఫీ చేయడం వంటివి ఎన్‌పిఎలు పెరగడానికి కారణమైంది.

**భవిష్యత్ కార్యచరణ:**

- ★ **స్వయంప్రతిపత్తి :** బ్యాంకులు తమ అంతర్గత వ్యవహారాల్లో స్వయంప్రతిపత్తి కలిగి ఉన్నప్పుడు చాలా సమర్థవంతంగా పనిచేస్తాయని నిర్ధారణ అయ్యింది.
- ★ **ప్రైవేటీకరణ:** మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న బ్యాంకులలో ప్రభుత్వం తన వాటాను 33శాతానికి తగ్గించుకోవాలని నరసింహన్ కమిటీ సిఫార్సు చేసింది. కార్పొరేట్ రంగ బాధ్యతలను పెంచడం వలన సామాజిక రంగానికి సహాయం చేయవచ్చు.
- ★ **ప్రాధాన్యతా రంగాలు:** ప్రాధాన్య రంగాలను తప్పనిసరిగా హేతుబద్ధీకరించాలి. సాంప్రదాయకంగా ఉత్పాదకతలో ఉన్న ప్రాంతాలకు మళ్లించాలి.

## జీరో బడ్జెట్ సహజ వ్యవసాయం

- ★ ఇది సాంప్రదాయ భారతీయ పద్ధతుల నుండి అభివృద్ధి చేసిన రసాయన రహిత వ్యవసాయ పద్ధతి. దీనిని పద్మశ్రీ గ్రహీత సుభాష్ పాలేకర్ ప్రచారంలోకి తీసుకొచ్చారు. హరిత విప్లవ పద్ధతులకు ప్రత్యామ్నాయంగా 1990లలో దీనిని అభివృద్ధి చేశారు.

**జీరో బడ్జెట్ సహజ వ్యవసాయంలో కీలక విషయాలు:**

- ★ **జీవామృతం:** దేశీయ జాతుల ఆవు పేడ, మూత్రం, బెల్లం, పప్పుల పిండి, నీరు, మట్టి కలిపి పులియబెట్టిన మిశ్రమం. ఇది దాదాపు 500 కోట్ల సూక్ష్మ జీవులకు మూలం. ఇది ముడి పోషకాలను మొక్కలకు ఉపయోగపడేలా మార్చగలదు.
- ★ **బీజామృతం:** ఇది దేశీ ఆవు పేడ, మూత్రం, నీరు, కట్ట మట్టి, సున్నం మిశ్రమం. విత్తన శుద్ధికి దీనిని ఉపయోగిస్తారు.
- ★ **మల్చింగ్:** ఇది ఎండిన గడ్డి లేదా రాలిన ఆకుల పొరతో మొక్కలను కప్పడం, ఇది నేలలోని తేమను సంరక్షించడానికి, మొక్కల మూలాల చుట్టూ ఉష్ణోగ్రతను 25-32 డిగ్రీల సెల్సియస్‌లో ఉంచుతుంది. దీని వలన మొక్కల వేళ్ల దగ్గర సూక్ష్మజీవులు తమ పనిని చేసేందుకు ఇది దోహద పడుతుంది.

**ప్రయోజనాలు:**

- ★ **రుణాల అవసరం తగ్గింపు:** వ్యవసాయ ఉత్పాదక కారకాల ధరలు పెరగడం వలన రైతులపై రుణభారం పెరిగిపోతోంది. అయితే, జీరో బడ్జెట్ సహజ వ్యవసాయంలో ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. కాబట్టి, ఇది చాలా మంది చిన్న రైతులపై రుణభారాన్ని తగ్గిస్తుంది.
- ★ **ఇంధన వ్యయం తగ్గుదల:** జీరోబడ్జెట్ సహజ వ్యవసాయానికి నీటిపారుదల అవసరం తక్కువే కావడం వలన భూగర్భ జలాల కోసం ఉపయోగించే విద్యుత్ ఆదా అవుతుంది. తద్వారా ఆ విద్యుత్‌ను తయారు చేసేందుకు అవసరమైన శిలాజ ఇంధనాల ఖర్చు కూడా ఆదా అవుతుంది.
- ★ **ఉత్పాదకతలో పెరుగుదల:** ఆంధ్రప్రదేశ్‌లో జీరో బడ్జెట్ సహజ వ్యవసాయం పద్ధతిలో వేరుశెనగ సాగు చేయగా.. ఉత్పత్తి 23% పెరిగింది.

**నేల నాణ్యత:**

- ★ సహజ ఉత్పాదక కారకాలను ఉపయోగించడం వలన అవి నేల నాణ్యతపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఫలితంగా నేల సామర్థ్యం మెరుగుపడుతుంది.

★ జీరో బడ్జెట్ సహజ వ్యవసాయం నీటిపారుదల అవసరాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఇది భూగర్భ జలాలను అధికంగా బయటకు తీయడాన్ని ఇకపై నిరోధించవచ్చు. ఫలితంగా భూగర్భ జలాల స్థాయిలు కూడా పెరుగుతాయి.

★ నేల మరియు నీటి-సంబంధిత పర్యావరణ వ్యవస్థల నాణ్యతను పునరుద్ధరించడం వలన జీవవైవిధ్య నష్టం తగ్గుతుంది.

**ఆరోగ్య ప్రయోజనాలు:**

★ ఎరువులు మరియు పురుగుమందులు రైతుల ఆరోగ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. జీరో బడ్జెట్ సహజ వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వినియోగం ఉ ఒడదు కాబట్టి, రైతులకు వాటి వలన వచ్చే ఆరోగ్య సమస్యల బెడద కూడా తగ్గుతుంది.

**వలసలు:**

★ జీరో బడ్జెట్ సహజ వ్యవసాయంతో ఆదాయం పెరిగి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు జరిగే వలసలను అరికట్టవచ్చు.

**సమస్యలు:**

★ **రాబడి తగ్గుదల:** జీరో బడ్జెట్ సహజ వ్యవసాయంలో కొన్ని సంవత్సరాల తరువాత ఆదాయం తగ్గడం వలన మహారాష్ట్రలోని రైతులు సంప్రదాయ వ్యవసాయానికి తిరిగి వచ్చారు. రైతుల ఆదాయాన్ని పెంచడంలో ఈ పద్ధతి యొక్క సమర్థతపై ఇది సందేహాలు లేవనెత్తింది.

**జీరో-బడ్జెట్ కాదు:**

★ పేరుకు జీరో బడ్జెట్ అయినప్పటికీ.. కూలీల వేతనాలు, కుటుంబ సభ్యుల శ్రమ విలువ, భూమి శిస్తు, పశువుల నిర్వహణ ఖర్చులు, విద్యుత్ ఛార్జీలు, పంపుసెట్ల నిర్వహణ ఖర్చులు వంటి అనేక అంశాలకు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంటుంది.

★ వినియోగదారుల మార్కెట్ పరిమితంగా ఉండటం వలన మార్కెట్‌ను ఆకర్షించే అవకాశం లేదు. అందువల్ల, రైతు ఆదాయం పెరుగుతుందనే వాదనపై స్పష్టత లేదు.

★ పశువుల కొనుగోలు, మేత కోసం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

★ భారతదేశం ఆహార స్వయం సమృద్ధి సాధించడానికి, ఆహార భద్రతను కలిగి ఉండటానికి హరిత విప్లవం అవసరం. జీరోబడ్జెట్ సహజ వ్యవసాయం దానిని ఖచ్చితంగా భర్తీ చేయలదని తగిన రుజువు లేకుండా హరిత విప్లవ పద్ధతుల నుంచి బయటకొస్తే.. దేశ ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది.

**భవిష్యత్ కార్యచరణ:**

★ జీరో బడ్జెట్ సహజ వ్యవసాయపు దీర్ఘ-కాల ప్రభావం, దాని సాధ్యాసాధ్యాలను శాస్త్రీయంగా ధృవీకరించడానికి పలు రకాల అధ్యయనాలు చేయాలి.

★ సాంకేతికతను ప్రోత్సహించడానికి వీలు కల్పించే సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

★ ఈ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న రైతులు, వారిని ప్రోత్సహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల అనుభవాలను పరిగణనలోకి తీసుకోవాలి.

★ ఈ విధానంలో సాగు చేసే పంటలకు కూడా కనీస మద్దతు ధరను ఇవ్వాలి.

★ సాగు ఖర్చును తగ్గించడానికి గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ పనులతో కూడా అనుసంధానించాలి.

## కనీస మద్దతు ధర

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ ఇటీవల, ప్రభుత్వం ఎమ్ఎస్పీ (కనీస మద్దతు ధర) మరింత "సమర్థవంతంగా మరియు పారదర్శకంగా" చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

**ఎమ్ఎస్పీ గురించి:**

★ ప్రభుత్వం రైతుల నుండి పంటలను కొనుగోలు చేసే ధరను ఎమ్ఎస్పీ (కనీస మద్దతు ధర) అంటారు.

★ తొలిసారిగా 1966-67లో హరిత విప్లవం నేపథ్యంలో రైతులు లాభాలు కోల్పోకుండా చేసేందుకు భారత ప్రభుత్వం దీనిని ప్రకటించింది.

★ వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ సిఫార్సుల ఆధారంగా 22 తప్పనిసరి పంటలకు కనీస మద్దతు ధరను కేంద్రం ప్రకటించింది.

**వీటిలో**

★ 14 ఖరీఫ్ పంటలు (వరి, జొన్న, బజ్రా, మొక్కజొన్న, రాగి, తుర్/అర్హర్, మూంగ్, ఉరద్, వేరుశెనగ, సోయాబీన్, పొద్దుతిరుగుడు, నువ్వులు, నైజర్‌సీడ్, పత్తి)

★ 6 రబీ పంటలు (గోధుమ, బార్లీ, గ్రామ్, మసూర్/కాయధాన్యాలు, రాప్‌సీడ్, ఆవాలు మరియు కుసుమ)

★ 2 వాణిజ్య పంటలు (జనపనార మరియు కొప్రా).

★ ధరలను సిఫార్సు చేస్తున్నప్పుడు వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ ముఖ్యమైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అవి.

- ♦ ఉత్పత్తి వ్యయం,
- ♦ ఉత్పాదక కారకాల ధరల్లో మార్పు
- ♦ ఉత్పాదక కారకాలు, దిగుబడి ధరల్లో సమానత్వం
- ♦ మార్కెట్ ధరలలో ధోరణులు
- ♦ అంతర్-పంట ధర సమానత్వం
- ♦ డిమాండ్ మరియు సరఫరా పరిస్థితి
- ♦ పారిశ్రామిక వ్యయ నిర్మాణంపై ప్రభావం
- ♦ సాధారణ ధర స్థాయిపై ప్రభావం
- ♦ జీవన వ్యయంపై ప్రభావం
- ♦ అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల పరిస్థితి
- ♦ చెల్లించిన ధరలు, రైతులు అందుకున్న ధరల మధ్య సమానత్వం.

**కనీస మద్దతు ధర - ప్రయోజనాలు**

★ రైతులకు ధరల హామీ ఉంటుంది.

★ వివిధ కారణాల వల్ల కలిగే ధరల హెచ్చుతగ్గుల నుండి పంటలను, రైతులను కాపాడటం దీని లక్ష్యం.

★ తదుపరి పంట సీజన్‌లో విత్తనాలను ప్రభావితం చేసే వివిధ కారణాల వల్ల వ్యవసాయ వస్తువుల ధరలు తరచుగా మారుతూ ఉంటాయి. దీనిని ఎదుర్కోవడానికి, అధిక పెట్టుబడులు మరియు పంటల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎమ్ఎస్‌పీ నిర్ణయించబడింది.

★ దీని వలన రైతు పంటలను ఎంచుకుని, ఖర్చును అంచనా వేయవచ్చు.

★ 22 పంటలకు ఎమ్ఎస్‌పీ అందించబడినందున, ఇది రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఈ విభిన్న పంటలను పండించేలా ఇది ప్రోత్సహిస్తుంది.

★ పంటలు వేయడానికి ముందే ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటిస్తే.. ఇది గరిష్ట ఆర్థిక ప్రయోజనం కోసం ఏ పంటను విత్తాలి అనే దానిపై సమాచారం తెలుసుకొని నిర్ణయం తీసుకోవడానికి రైతుకు సహాయపడుతుంది.

★ ఇది రైతుల కొనుగోలు సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుంది.

★ హరిత విప్లవం ప్రారంభ సమయంలో, ఆహార స్వయం సమృద్ధి లక్ష్యాన్ని సాధించడానికి కనీస మద్దతు ధర రూపొందించబడింది.

★ దేశంలోని వివిధ పరిశ్రమలకు సరసమైన ధరలకు ముడిసరుకును అందిస్తుంది.

★ మొత్తం దేశంలోని వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి ధరలను ఎమ్ఎస్‌పీ ప్రభావితం చేయగలదు.

★ సరఫరా తక్కువగా ఉన్న కొన్ని ఆహార పంటల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ఎమ్ఎస్‌పీ ఒక సాధనంగా ఉపయోగించబడుతుంది. ఆ పంటలను పండించడానికి మరియు ఉత్పత్తిని పెంచడానికి ఇది రైతులను ప్రోత్సహిస్తుంది.

★ రైతు తన ఉత్పత్తులను విక్రయించేటప్పుడు మార్కెట్ ధరలు ఎమ్ఎస్‌పీ కంటే తక్కువగా ఉండవని నిర్ధారిస్తుంది.

**కనీస మద్దతు ధర - సమస్యలు :**

★ 2006-07 తర్వాత బియ్యం మరియు గోధుమ సేకరణ రెండింతలు పెరిగింది. దాంతో వాటి బఫర్ స్టాక్‌లు ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయికి విస్తరించాయి. ఇది ప్రభుత్వ ఖజానాపై భారీ భారాన్ని మోపుతోంది.

★ దేశంలో వ్యవసాయోత్పత్తులను నిల్వ చేయడానికి తగినంత నిల్వ సామర్థ్యం లేకపోయినప్పటికీ.. ఎమ్ఎస్‌పీ కారణంగా నిల్వలు భారీగా పేరుకుపోయాయి.

- ★ బియ్యం మరియు గోధుమలను సేకరించానికి ప్రభుత్వం చేసిన ఆర్థిక వ్యయం మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువ.
- ★ కనీస మద్దతు ధరల పెంపుదల వలన అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు తక్కువగా ఉన్నప్పుడు భారతీయ వ్యవసాయోత్పత్తులు పోటీలో నిలవ లేవు.
- ★ మొత్తం తృణధాన్యాల ఉత్పత్తిలో దాదాపు 2/3 వంతులు కనీస మద్దతు ధర మార్గం ద్వారా తీసుకోబడుతుంది. బహిరంగ మార్కెట్‌కు 1/3 వంతు మాత్రమే అందుబాటులో ఉంటోంది. ఇది బహిరంగ మార్కెట్‌లో తృణధాన్యాల కొరతకు దారితీసి, వినియోగ విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది.
- ★ కనీస మద్దతు ధర.. వాణిజ్య ఉద్యాన పంటలు, తృణధాన్యాల సాగును అధికంగా ప్రోత్సహిస్తాయి. దీని వలన ఎగుమతి చేయగలిగే సామర్థ్యం ఉండే పంటల నుంచి రైతులు వేరే పంటలకు మారిపోయే ప్రమాదం ఉంది. దీని వలన భారత దేశ ఎగుమతి సామర్థ్యం తీవ్రంగా దెబ్బతింటుంది.
- ★ 22 పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ.. తప్పనిసరి సమయాల్లో ప్రధానంగా గోధుమ, వరికి మాత్రమే వర్తిస్తుంది. మిగిలిన పంటలకు మద్దతు ధర వర్తించదు.
- ★ 2015నాటి శాంత కుమార్ కమిటీ నివేదిక ప్రకారం.. భారతదేశంలో కేవలం 6% మంది రైతులు మాత్రమే తమ పంటలను కనీస మద్దతు ధరకు విక్రయించడంలో విజయం సాధించారు.
- ★ దశాబ్దాల నాటి నుంచీ కనీస మద్దతు ధర ఉన్నప్పటికీ.. దానిని ఏ చట్టంలోనూ చేర్చలేదు.
- ★ గోధుమ, వరి పంటలకు మినహా ఇతర ఏ పంటలకూ కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసే యంత్రాంగం లేకపోవడం దీనిలో పెద్ద సమస్య.
- ★ భారతదేశంలోని దాదాపు మూడొంతుల విస్తీర్ణం ఇప్పుడు క్షీణించిన నేలను కలిగి ఉంది. ఇది ఎక్కువగా హరిత విప్లవాన్ని అమలు చేసిన ప్రాంతాల్లోనే ఉంది.
- ★ వరి సాగు మరియు నీటిపారుదల కోసం భూగర్భ జలాలను అధికంగా తోడటం వలన భూగర్భ జలాలు బాగా క్షీణించాయి.
- ★ రసాయనిక పురుగుమందులు మరియు కలుపు సంహారకాలను విచక్షణారహితంగా ఉపయోగించడం క్యాన్సర్ వ్యాప్తికి దారితీసింది. పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లా భారతదేశపు 'క్యాన్సర్ రాజధాని'గా మారడమే దీనికి ఉదాహరణ.
- ★ ఎక్కువ శాతం రైతులకు కనీస మద్దతు ధర గురించి తెలియదు. పెద్ద రైతులు పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ వలన అధికంగా లబ్ది పొందారు.

**భవిష్యత్ కార్యచరణ:**

- ★ ప్రతి రాష్ట్రంలోని పంటల సేకరణను దాని ఉత్పత్తితో అనుసంధానించాలి.
- ★ ప్రతి రాష్ట్రానికి సేకరణకు సీలింగ్ ఉండాలి. ఇది మెజారిటీ రైతులు ఎమ్ఎస్‌పిని పొందడమే కాకుండా, బహిరంగ మార్కెట్‌లో కూడా వారు తమ ఉత్పత్తులకు ఎంఎస్‌పికి సమానమైన ధరలను పొందగలుగుతారు.
- ★ పప్పుధాన్యాలు మరియు నూనె గింజల కోసం ప్రభుత్వం తప్పనిసరిగా ఎమ్ఎస్‌పీతో సేకరణ వ్యవస్థను రూపొందించాలి.
- ★ రైతులు తమ ఉత్పత్తుల సేకరణపై నమ్మకం కలిగించేందుకు ప్రత్యేక చట్టం రూపొందించాలి.
- ★ సరైన అనుమతులతో ఎంపిక చేయబడిన ప్రైవేట్ కంపెనీలను కనీస మద్దతు ధరలకు పంటలను కొనుగోలు చేసేందుకు అనుమతించాలి.
- ★ సేకరణను చేపట్టేందుకు రాష్ట్రాలు పూర్తిగా కేంద్రంపై ఆధారపడకూడదు. ఉదాహరణకు, తెలంగాణ, గుజరాత్, ఒడిశా, కర్ణాటక మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కొనుగోళ్ల కోసం నిర్దిష్ట పథకాలను కొనుగోళ్లకు రూపొందించాయి.

**కనీస మద్దతు ధరకు ప్రత్యామ్నాయాలు:**

- ★ **మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్:** కనీస మద్దతు ధరకు ప్రతి రూపం ఇది. దీని కింద రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల వంటి త్వరగా పాడైపోయే వస్తువులను కొనుగోలు చేస్తుంది.
- ★ **ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్:** మోడల్ ధర, కనీస మద్దతు ధల మధ్య వ్యత్యాసాన్ని ప్రభుత్వం రైతులకు చెల్లించాలని నీతి ఆయోగ్ మరియు ఆర్థిక సర్వే సిఫార్సు చేశాయి. మధ్య ప్రదేశ్ (భవంతర్ భుగ్తాన్ యోజన), హర్యానా (భవంతర్ భారపై యోజన) వంటి కొన్ని రాష్ట్రాలు ఈ పథకాలను ప్రారంభించాయి.



# పర్యావరణం & జీవావరణం

## చిరుతల పున:ప్రవేశ కార్యక్రమం (చీతా రీ ఇంట్రడక్షన్ కార్యక్రమం)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

★ 1952లో భారతదేశంలో అంతరించిపోయినట్లు ప్రకటించిన చిరుత జాతిని మధ్యప్రదేశ్‌లోని కునో-పాల్పూర్ నేషనల్ పార్క్‌లో మళ్లీ ప్రవేశ పెట్టారు. ఆఫ్రికన్ చిరుతలను భారత్ మరియు ఆఫ్రికా మధ్య ఖండాంతర స్థానాంతరణ (ట్రాన్స్‌లోకేషన్) ప్రాజెక్ట్ కింద తీసుకువస్తున్నారు.

**చిరుత పున:ప్రవేశ కార్యక్రమం**

**ప్రతిపాదిత ప్రాంతాలు**

★ కునో - పాల్పూర్ జాతీయ పార్కు - పులి, సింహం, చిరుతపులి వంటి జాతులు గతంలో ఉన్నట్టుగానే కలిసిమెలసి జీవించడానికి అనువైన ప్రదేశం.

**భారత్‌లో చిరుతల సంరక్షణకు గుర్తించిన ఇతర ప్రదేశాలు:**

★ నౌరదేహి వన్యప్రాణి సంరక్షణ కేంద్రం (1,197 చ.కి.మీ), మధ్యప్రదేశ్.

★ గాంధీ సాగర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం - భైంస్రోగఢ్ వన్యప్రాణుల అభయారణ్య సముదాయం (దాదాపు2500 చ.కి.మీ), మధ్యప్రదేశ్.

★ రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లోని షాఘర్ బల్జ్ (4,220 చ.కి.మీ.).

★ ముకుందర టైగర్ రిజర్వ్ (80 చ.కి.మీ), రాజస్థాన్.

**ప్రయోజనాలు**

**పర్యావరణ ప్రయోజనాలు:**

★ **వన్యప్రాణుల సంరక్షణ:** చిరుతలను రక్షించడంతోపాటు అవి ఆహారం కోసం ఆధారపడే ఇతర జంతువులను కూడా అంతరించిపోకుండా కాపాడాల్సిన అవసరం ఉంది.

★ **ఆవాసాల కల్పన:** చిరుతలను తిరిగి ప్రవేశపెట్టి వాటికి కొత్త ఆవాసాలను సృష్టించడం వలన పరిమితంగా ఉన్న ఆవాసాలు పెరిగి చిరుతల సంఖ్య పెరగడానికి అవకాశం ఉంటుంది.

★ **జీవ వైవిధ్యం:** చిరుతల ప్రవేశం భారతదేశపు వన్యప్రాణుల జన్యు సమూహాన్ని వైవిధ్య పరుస్తుంది.

★ **చిరుతల సంరక్షణ:** సహజ ఆవాసాల విధ్వంసం కారణంగా చిరుతల మనుగడ ప్రమాదంలో పడింది. రక్షిత అభయారణ్యాలను సృష్టించడం ద్వారా చిరుతల సంరక్షణ సాధ్యపడుతుంది.

**ఇతర ప్రయోజనాలు:**

★ **పర్యాటకం:** పర్యాటక రంగ అభివృద్ధితో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.

**చిరుతలు అంతరించిపోవడానికి కారణాలు**

**మానవ సంబంధ కారణాలు:**

★ **బ్రిటీష్ విధానాలు:** బ్రిటీష్ అధికారులు చిరుతలు ప్రమాదకరమైన జంతువులు (వర్మిన్)గా గుర్తించి వాటిని చంపిన వారికి బహుమతులు కూడా ఇచ్చేవారు.

★ **వేట:** భారతీయ రాచరిక సంప్రదాయాల ప్రకారం.. చిరుత వేటను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు.

★ **వాతావరణ మార్పు:** వాతావరణ మార్పుల వలన చిరుతల సహజ జీవన విధానాలు దెబ్బతిని అంతరించపోతున్నాయి.

★ **అధిక జనాభా:** ఇది అటవీ ప్రాంతాల ఆక్రమణకు దారితీసి జంతువుల ఆవాసాలను ధ్వంసం చేసింది.

★ **మ్యాన్ - యానిమల్ కన్‌ఫ్లిక్ట్:** చిరుతలు పగటిపూట ఎక్కువగా వేటాడటం వలన రైతులు వాటిని ట్రాప్ చేయడం లేదా కాల్చి చంపడం ద్వారా వీటి ఉనికి ప్రశ్నార్థకమవుతోంది.

★ **అక్రమ రవాణా:** అక్రమ జంతు వ్యాపారంలో చిరుత చర్మాలకు అధిక డిమాండు ఉన్నందున ఇవి వేటకు గురయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంది.

## సహజ కారణాలు

- ★ **సహ నివాసం:** పులులు మరియు చిరుతల మధ్య ఆవాసం కోసం పోటీ వాటి సంఖ్య తగ్గడానికొక కారణమైంది.
- ★ **ఆహారం కొరత:** తోడేళ్ళు, నక్కలు మరియు హైనా వంటి జంతువుల సంఖ్య తగ్గుదల వలన చిరుతలకు ఆహార కొరత ఏర్పడింది.
- ★ **స్థానికేతర జాతుల వలన సమస్యలు:** ఆఫ్రికన్ చిరుతల ప్రవేశం వలన స్థానిక పర్యావరణ వ్యవస్థకు హాని కలిగి స్వదేశీ వన్యప్రాణులపై ప్రతికూల ప్రభావాలను సృష్టించవచ్చని కొందరు నిపుణుల అభిప్రాయం.

## కార్బన్ మార్కెట్

### వార్తల్లో ఎందుకు ఉంది?

- ★ ఇటీవల, ఇంధన సంరక్షణ చట్టం – 2001 సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. దేశీయ కార్బన్ మార్కెట్‌ను సృష్టించడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యం.

### సవరణలు ఎందుకు?

- ★ ఎంపిక చేసిన పారిశ్రామిక, వాణిజ్య మరియు నివాస వినియోగదారులు హరిత ఇంధనం ఉపయోగించడం తప్పనిసరి చేస్తోంది. వారు ఉపయోగించే ఇంధనంలో కూడా నిర్దేశించినంత మేరకు పునరుత్పాదక లేదా శిలాజేతర ఇంధనాలై ఉండాలి.
- ★ ఇప్పటి వరకు, ఇంధన సంరక్షణ నియమాలు ప్రధానంగా పారిశ్రామిక మరియు వాణిజ్య సముదాయాలపై పరిమితులు విధించాయి. అయితే, ఈ సవరణ బిల్లు, భారీ భవంతులను కూడా ఆ జాబితాలో చేర్చింది.
- ★ దేశీయ కార్బన్ మార్కెట్‌ను స్థాపించడానికి మరియు కార్బన్ క్రెడిట్‌లలో వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి ఇది ప్రయత్నిస్తుంది. ప్రతిష్టాత్మకమైన పర్యావరణ లక్ష్యాలను సాధించడంలో మరియు తక్కువ కార్బన్ విడుదల చేసే పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన బిల్లు ఇది.

### ఇంధన ఆదా:

- ★ 2001 చట్టం.. కొన్ని ఎంపిక చేసిన పరిశ్రమలు మరియు వాణిజ్య సముదాయాలు అనుసరించాల్సిన ఇంధన సామర్థ్య మరియు సంరక్షణ ప్రమాణాలను నిర్దేశించింది.
- ★ ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాలు, ఉపకరణాలకు కూడా నిర్దిష్ట ప్రమాణాలను సూచించారు.
- ★ ఇంధనాన్ని ఆదా చేయడానికి మరింత సమర్థవంతమైన ప్రక్రియలు, పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ)ని ఏర్పాటు చేశారు.
- ★ వివిధ గృహోపకరణాలపై స్టార్ రేటింగ్‌లు, ఎల్ఈడీ బల్బులను పెద్ద ఎత్తున వినియోగంలోకి తీసుకురావడంతో.. బీఈఈ పెద్ద ఎత్తున విజయం సాధించింది. తద్వారా భారీగా భారీగా విద్యుత్‌ను ఆదా చేశారు.

### కొత్త నిబంధనలు

- ★ ఉపకరణాలు మరియు పరికరాల ప్రమాణాల మాదిరిగానే, మోటార్ వాహనాలు, నౌకలు మరియు ఇతర నీటి నాళాలు, పారిశ్రామిక యూనిట్లు మరియు భవనాలకు కూడా ఇంధన ప్రమాణాలను ప్రతిపాదించారు.
- ★ వాహనాలు మరియు నీటి నాళాల విషయంలో, ఇంధన వినియోగ నిబంధనలు ప్రభుత్వం నిర్దేశిస్తుంది. గృహోపకరణాలు మరియు పరికరాలు కొత్త నిబంధనలకు అనుగుణంగా లేకపోతే.. ఏదైనా వాహనం లేదా నీటి నాళాల తయారీ లేదా దిగుమతిని నిషేధించేందుకు కేంద్రానికి అధికారం ఉంటుంది.
- ★ పారిశ్రామిక, వాణిజ్య, నివాస సముదాయాలకు నిర్ణీత ఇంధన పరిమితికి లోబడి ఉండేలా కొత్త బిల్డింగ్ కోడ్‌ను ప్రతిపాదించారు.
- ★ ప్రతి భవనం దాని మొత్తం ఇంధన వినియోగంలో కనీసం కొంత భాగాన్ని పునరుత్పాదక లేదా శిలాజ రహిత ఇంధన వనరుల నుండి వచ్చేలా చూసుకోవాలి.

### కార్బన్ క్రెడిట్స్ అంటే ఏమిటి?

- "కార్బన్ క్రెడిట్" అనేది ట్రేడబుల్ సర్టిఫికేట్. మరింత ప్రత్యేకంగా చెప్పాలంటే, దీనిని కలిగి ఉన్న దేశానికి ఒక నిర్దిష్ట వ్యవధిలో, కార్బన్ డయాక్సైడ్ లేదా ఇతర గ్రీన్‌హౌస్ వాయువులను విడుదల చేసే హక్కును అందిస్తుంది.
- ప్రపంచ వ్యాప్తంగా వాతావరణం నుంచి హరిత గృహ వాయువులను తొలగించడం లేదా వాతావరణంలోకి చేరకుండా నిరోధించే ప్రాజెక్టుల ద్వారా కార్బన్ క్రెడిట్స్‌ను సృష్టిస్తారు.

### కార్బన్ మార్కెట్లు అంటే ఏమిటి?

- దేశీయ కార్బన్ మార్కెట్‌ను సృష్టించడం అనేది ప్రతిపాదిత సవరణ బిల్లులోని అత్యంత ముఖ్యమైన నిబంధన.
- కార్బన్ మార్కెట్లు ఉద్గారాలను తగ్గించే లక్ష్యంతో కార్బన్ క్రెడిట్ల వ్యాపారాన్ని అనుమతిస్తాయి. ఈ మార్కెట్లు ఉద్గారాలను తగ్గించడానికి లేదా ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ప్రోత్సాహకాలను సృష్టిస్తాయి.
- ఉదాహరణకు, నిర్దేశిత కర్బన ఉద్గార లక్ష్యాలను సాధించే పారిశ్రామిక యూనిట్లకు కార్బన్ క్రెడిట్స్ లభిస్తాయి. వీటిని ఈ యూనిట్లు లక్ష్యాలను చేరుకోలేని ఇతర యూనిట్లకు విక్రయిస్తాయి. తద్వారా లక్ష్యం సాధించలేని యూనిట్లు పరోక్షంగా తమ లక్ష్యాలను సాధించనట్టవుతుంది.
- క్యోటో ప్రోటోకాల్ తరువాత కార్బన్ మార్కెట్లు అంతర్జాతీయ స్థాయిలో కూడా అందుబాటులోకి వచ్చాయి.
- క్యోటో ప్రోటోకాల్ అభివృద్ధి చెందిన దేశాలకు కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యాలను నిర్దేశించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అలాంటి లక్ష్యాలు లేవు. కానీ వారు తమ ఉద్గారాలను తగ్గించినట్లయితే, వారు కార్బన్ క్రెడిట్లను సంపాదించవచ్చు. ఉద్గారాలను తగ్గించాల్సిన బాధ్యత ఉన్న అభివృద్ధి చెందిన దేశాలకు ఈ కార్బన్ క్రెడిట్‌లను విక్రయించవచ్చు.
- ఈ వ్యవస్థ కొన్ని సంవత్సరాలు బాగా పనిచేసినప్పటికీ.. కార్బన్ క్రెడిట్‌లకు డిమాండ్ లేకపోవడంతో మార్కెట్ కుప్పకూలింది. క్యోటో ప్రోటోకాల్ స్థానంలో కొత్త వాతావరణ ఒప్పందంపై ప్రపంచం చర్చలు జరుపుతున్నందున, అభివృద్ధి చెందిన దేశాలు క్యోటో ప్రోటోకాల్ ప్రకారం తమ లక్ష్యాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని భావించాయి.
- దేశీయ లేదా ప్రాంతీయ కార్బన్ మార్కెట్‌లు ఇప్పటికే అనేక ప్రదేశాలలో పని చేస్తున్నాయి. ముఖ్యంగా యూరప్‌లో, ఉద్గార వ్యాపార పథకం (ఈటీఎస్) ఇలాంటి సూత్రాలపైనే పని చేస్తుంది. చైనా కూడా దేశీయ కార్బన్ మార్కెట్‌ను కలిగి ఉంది.
- ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడానికి ఇటువంటి పథకమే భారతదేశంలో కూడా ఒక దశాబ్దానికి పైగా అమలులో ఉంది. బీఈఈ అమల్లోకి తీసుకొచ్చిన పీఏటీ (పెర్ఫార్మ్, అచీవ్ అండ్ ట్రేడ్) పథకం ప్రకారం నిర్ణీత ఇంధన సామర్థ్య ప్రమాణాలను సాధించిన సంస్థలకు సామర్థ్య పత్రాలను అందిస్తారు. ప్రమాణాలను అందుకోలేకపోయిన సంస్థలు ఈ పత్రాలను కొనుగోలు చేసి పరోక్షంగా ప్రమాణాలను అందుకుంటారు.

## వన్యప్రాణి సంరక్షణ సవరణ బిల్లు - 2021

- ఇటీవల, వన్యప్రాణుల (రక్షణ) సవరణ బిల్లు – 2021ను లోక్‌సభ ఆమోదించింది. 1972 వన్యప్రాణి (రక్షణ) చట్టానికి సవరణలు చేసే ఈ బిల్లును డిసెంబర్ 2021లో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

### ప్రతిపాదిత సవరణలు:

- **హానికర (ఇన్వేసివ్) జాతుల నియంత్రణ:** ఇన్వేసివ్ జాతుల దిగుమతి, వ్యాపారం వంటి విషయాల్లో కేంద్ర ప్రభుత్వానికి నియంత్రణాధికారాలు ఉంటాయి.

**సీఐటీఈఎస్ కింద నియమించబడిన అధికారులు/ సంస్థలు:**

★ మేనేజ్‌మెంట్ అథారిటీ – ఇది జంతుజాతుల వ్యాపారం కోసం ఎగుమతి లేదా దిగుమతి అనుమతులను మంజూరు చేస్తుంది.

★ సైంటిఫిక్ అథారిటీ – జీవ జాతుల మనుగడపై వ్యాపార ప్రభావాన్ని మథింపు చేసి ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

★ **అభయారణ్యాల నియంత్రణ:** ఈ చట్టం ఒక రాష్ట్రంలోని అన్ని అభయారణ్యాలను నియంత్రించడానికి, నిర్వహించడానికి చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు అధికారాలిస్తుంది.

★ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ చర్యలు అభయారణ్యం యొక్క నిర్వహణ ప్రణాళికలకు అనుగుణంగా ఉండాలని బిల్లు నిర్దేశిస్తుంది.

★ **కన్జర్వేషన్ రిజర్వ్:** చట్టం ప్రకారం, జాతీయ పార్కులు, అభయారణ్యాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాలను వృక్షజాలం మరియు జంతుజాలం, వాటి నివాసాలను రక్షించడం కోసం కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించవచ్చు. ఈ బిల్లు కన్జర్వేషన్ రిజర్వ్ నోటిఫై చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది.

★ **జరిమానాల పెంపు:** చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించినందుకు జైలు శిక్షలు మరియు జరిమానాలను చట్టం నిర్దేశిస్తుంది. ఈ బిల్లు జరిమానాలను పెంచుతుంది.

★ **షెడ్యూల్‌ల హేతుబద్ధీకరణ:** ఈ బిల్లు మొత్తం షెడ్యూల్‌ల సంఖ్యను నాలుగుకు తగ్గింపు.

★ ప్రత్యేకంగా రక్షించబడిన జంతువుల షెడ్యూల్‌ల సంఖ్యను రెండుకి తగ్గింపు.

★ హానికర జంతువులు (వర్మిన్) జాతుల షెడ్యూల్ తొలగింపు.

★ సీఐటీఈఎస్ కింద అనుబంధాల జాబితాలో జంతుజాలాల కోసం కొత్త షెడ్యూల్ ఏర్పాటు.

**ప్రాముఖ్యత:**

★ **వన్యప్రాణుల నేరాలు:** ఈ బిల్లు వన్యప్రాణుల నేరాలకు జరిమానాలను గణనీయంగా పెంచింది.

★ **అంతర్జాతీయ నిబంధనల అమలు:** సీఐటీఈఎస్ ఒప్పందం ప్రకారం.. సీఐటీఈఎస్ అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా.. వన్య ప్రాణులను కలిగి ఉండటం, వ్యాపారం చేయడం, సంతానోత్పత్తి చేయడాన్ని ఈ బిల్లు నిషేధించింది.

★ **ఇన్వేసివ్ జాతుల నియంత్రణ:** ఇన్వేసివ్ జాతులు స్థానిక జీవవైవిధ్యంపై చూపే ప్రభావాన్ని గుర్తించి నియంత్రించడం.

★ **వర్మిన్ జాతులు:** గతంలో ఒక జంతువును వర్మిన్‌గా గుర్తించాలంటే.. చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ అనుమతి తప్పనిసరి. అందువలన తదుపరి చర్యలు తీసుకోవడానికి చాలా సమయం పట్టేది.

**సవాళ్లు:**

★ **వర్మిన్ జంతువులపై అస్పష్టమైన మార్గదర్శకాలు:** వర్మిన్ జాతులకు సంబంధించి ప్రత్యేక షెడ్యూల్‌ను తొలగించారు. ప్రస్తుతం వర్మిన్ జాతుల గుర్తింపు నేరుగా నోటిఫై చేయడం అస్పష్టతకు దారితీయవచ్చు.

★ **పారదర్శకత:** వర్మిన్ జాతులను గుర్తించడానికి మరియు వాటిని వేటాడే వ్యవధి మరియు ప్రాంతాన్ని పేర్కొనడానికి పర్యావరణ మరియు సామాజిక ఆధారాల ఆధారంగా పారదర్శక మరియు జవాబుదారీ ప్రక్రియ ఉండాలి.

★ **షెడ్యూల్ 2 జాతులకు ముప్పు:** షెడ్యూల్ 1 జాబితాలో ఉన్న జాతులను మాత్రమే కాకుండా.. షెడ్యూల్ 2 జాబితాలోని జాతులను కూడా వర్మిన్‌గా ప్రకటించవచ్చని ఈ బిల్లులోని సెక్షన్ 62చెబుతోంది. ఈ బిల్లులోని షెడ్యూల్ 2లో అంతరించిపోతున్న స్ట్రిప్డ్ హైనా, అండమాన్ వైల్డ్ పిగ్, ఇండియన్ ఫాక్స్, బెంగాల్ ఫాక్స్, జంగిల్ క్యాట్, ఏషియాటిక్ జాకాల్ ఉన్నాయి.

★ **రాష్ట్ర వన్యప్రాణి బోర్డులు:** రాష్ట్ర వన్యప్రాణి బోర్డుల స్టాండింగ్ కమిటీల ఏర్పాటుతో పర్యవేక్షణ మెరుగుపడుతుంది.

★ **ఏనుగులకు ముప్పు:** ప్రస్తుతం, సెక్షన్ 40 మరియు 43 ద్వారా, రాష్ట్ర ప్రధాన వన్యప్రాణి వార్డెన్ నుండి ముందస్తు అనుమతితో మాత్రమే ప్రత్యక్ష, బందీ ఏనుగులను కొనుగోలు చేయడానికి మరియు బదిలీ చేయడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. కొత్త ప్రతిపాదిత బిల్లు ఈ సెక్షన్ల నుండి ఏనుగులను తొలగించడంతో.. ఇకపై వాటిని వాణిజ్యపరంగా విక్రయించడం మరియు కొనుగోలు చేయడం చట్ట వ్యతిరేకం కాదు.

★ **సినిమా షూట్‌కు అనుమతి:** ఆవాసాలు/వన్యప్రాణులపై ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపకుండా చిత్ర నిర్మాణానికి అనుమతి మంజూరు చేసేందుకు సెక్షన్-28 (బి) సవరించబడింది. ప్రమాదాలు నివారించడానికి 1978లో సినిమా షూటింగ్‌ను నిషేధించారు.

## INTE DED NATIONALLY DETERMINED CONTRIBUTION (INDC)

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ గత నవంబర్‌లో గ్లాస్గోలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన వాతావరణ వాగ్దానాల అమలుకు కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదం తెలిపింది. 2070 నాటికి శిలాజ ఇంధనాల స్థానంలో పూర్తిగా పునరుత్పాదక ఇంధనాలను తీసుకొస్తామన్న ప్రధాని హామీకి అనుగుణంగా ఐఎన్‌డీసీ సవరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, ప్రధాని గ్లాస్గోలో చేసిన వాగ్దానాలన్నీ ఐఎన్‌డీసీలో పొందుపరచలేదు.

### ఐఎన్‌డీసీ గురించి:

★ పారిస్ ఒప్పందాలోని వాతావరణ లక్ష్యాలను సాధించడంలో భాగంగా వాతావరణ మార్పులను నిరోధించడానికి వివిధ దేశాలు అమలు చేసే జాతీయ పర్యావరణ ప్రణాళికలను ఐఎన్‌డీసీలుగా పిలుస్తారు. అయితే, ఈ ప్రణాళిక అమలు తప్పనిసరేమీ కాదు. కేవలం ఐచ్ఛికం మాత్రమే.

### భారతదేశం యొక్క ఐఎన్‌డీసీలూ ముఖ్య లక్ష్యాలు (2030 నాటికి):

★ 2005 స్థాయిల్లో కర్బన ఉద్గారాల తీవ్రత 33 నుండి 35 శాతం తగ్గింపు.

★ మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో కనీసం 40 శాతం పునరుత్పాదక వనరుల నుండి సమీకరణ.

★ 2.5 నుండి 3 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌కు సమానమైన అదనపు కార్బన్ సింక్‌ను సృష్టించడానికి అడవుల పెంపు.

### భారతదేశపు నవీనీకరించిన ఐఎన్‌డీసీలు:

★ 2005 స్థాయిల్లో కర్బన ఉద్గారాల తీవ్రత 45 శాతం తగ్గింపు.

★ మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో కనీసం 50 శాతం పునరుత్పాదక వనరుల నుండి సమీకరణ.

★ 2.5 నుండి 3 బిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్‌కు సమానమైన అదనపు కార్బన్ సింక్‌ను సృష్టించడానికి అడవుల పెంపు.

★ ఈ సదస్సులో పర్యావరణ సంరక్షణ చర్యలను బలోపేతం చేసే దిశగా.. పంచామృతంగా పిలిచే కీలకమైన ఐదు లక్ష్యాలను ప్రధాని ప్రకటించారు.

1. 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుంచి విద్యుదుత్పత్తి 500 గిగావాట్లకు పెంచడం.
2. మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో కనీసం 50 శాతం పునరుత్పాదక వనరుల నుండి సమీకరణ.
3. 2030నాటికి 1 బిలియన్ టన్నులకు సమానమైన కర్బన ఉద్గారాలను తగ్గించడం.
4. 2005 స్థాయిల్లో కర్బన ఉద్గారాల తీవ్రత 45 శాతం తగ్గింపు.
5. 2070 నాటికి నెట్ జీరో స్టేటస్‌ను సాధించడం.

★ అయితే, పైన చెప్పిన 1, 4 వాగ్ధానాలను మాత్రమే నవీనీకరించిన ఐఎన్‌డీసీలలో కేబినెట్ చేర్చింది.

★ నెట్ జీరో స్టేటస్ అనగా.. వాతావరణంలో చేరే కర్బన ఉద్గారాలను వృక్షాలు, సాంకేతికతలను ఉపయోగించి

పూర్తిగా సంగ్రహించే స్థితి. తద్వారా నికరంగా కర్బన ఉద్గారాలు 'సున్నా'గా ఉంటాయి.

★ భారతదేశం యొక్క వాతావరణ లక్ష్యాలు అభివృద్ధి చెందిన దేశాల నుంచి నిధులు మరియు సాంకేతికత బదిలీలపై ఆధారపడి ఉంటుంది. అటువంటి అంతర్జాతీయ మద్దతు లేని పక్షంలో భారత్ తన లక్ష్యాలను సాధించడం కష్టమే.

## మానవ – వన్యప్రాణుల సంఘర్షణ
## HUMAN-WILDLIFE CONFLICT

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ ఇటీవల కాలంలో మానవ – వన్య ప్రాణుల సంఘర్షణ సంఘటనలు పెరుగుతున్నాయని అటవీ, పర్యావరణ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి లోక్‌సభలో తెలియజేశారు.

★ మానవ–వన్యప్రాణుల సంఘర్షణ, మానవ మరియు వన్యప్రాణుల మధ్య పరస్పర ప్రతికూల ప్రభావాలను సూచిస్తుంది. దీని వలన ప్రజలు ప్రాణాలు లేదా వనరులను కోల్పోతారు. జంతువులను వేటాడటం లేదా వాటి ఆవాసాలను ధ్వంసం చేయడం ద్వారా వన్య ప్రాణుల సంఖ్య తగ్గిపోతోంది.

### ముఖ్యాంశాలు:

★ **ఏనుగుల మరణాలు:** ఏటా మానవ–ఏనుగుల మధ్య సంఘర్షణ ఫలితంగా దాదాపు 500 మంది చనిపోతుండగా.. 100 కంటే ఎక్కువ ఏనుగులు ప్రాణాలను కోల్పోతున్నాయి.

★ **వ్యవసాయ నష్టం:** ఏటా దేశ వ్యాప్తంగా 15—55% మధ్య పంట నష్టం జరుగుతోంది. మరియు మొత్తం వ్యవసాయ విస్తీర్ణంలో 50—75% దీని వలన ప్రభావితమవుతోంది.

★ **వేట:** గత రెండు దశాబ్దాలుగా దేశంలో 1,000 కంటే ఎక్కువ పులులు చంపబడ్డాయి.

★ **రోడ్డు ప్రమాదాలు:** గత ఐదేళ్లలో 650కి పైగా రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయ్యాయి.

### మానవ - వన్యప్రాణి సంఘర్షణకు కారణాలు:

★ **ఆవాస విధ్వంసం:** భారతదేశ భౌగోళిక ప్రాంతంలో 5% మాత్రమే రక్షిత ప్రాంతం కేటగిరీలో ఉంది. అడవి జంతువులకు పూర్తిస్థాయి ఆవాసం ఉండాలంటే ఈ స్థలం సరిపోదు.

★ **అధిక జనాభా:** పట్టణ ప్రాంతాలలో అధిక జనాభా పెరుగుదల వలన ప్రజలు మరియు వన్యప్రాణుల మధ్య అంతరం తగ్గిపోతోంది. ఉదాహరణకు, చిరుతపులులు గుర్గావ్ మరియు పూణేలోని గ్రామాల్లోకి ప్రవేశించాయి.

★ **మౌలిక సదుపాయాల కల్పన:** హైవే మరియు రైల్వే నెట్‌వర్క్‌లను అడవుల గుండా విస్తరించేందుకు అనుమతి ఇవ్వడం.

★ **విపత్తులు:** వరదలు మరియు కరువులు వంటి విపత్తులు వలన ఆహార వనరుల దెబ్బతిని జంతువులను మానవ నివాసాల వైపు వస్తున్నాయి.

★ **జీవనోపాధి:** పశుగ్రాసం, కట్టెలు, ఇతర అటవీ ఉత్పత్తులపై ఆధారపడటం కూడా ఈ సంఘర్షణలకు కారణమవుతోంది. ఉదాహరణకు, సుందర్‌బన్స్‌లోని మత్స్యకారులు పులుల ఆవాసాల్లో చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడుతున్నారు.

★ **వన్యప్రాణుల అక్రమ వ్యాపారం:** వన్యప్రాణుల అక్రమ రవాణా, వేట ఈ సంఘర్షణకు కారణమవుతోంది.

★ **ఆహార కొరత:** క్రూర మృగాలకు అవసరమైన సహజ ఆహారం క్షీణించిపోతుండటంతో గ్రామాల్లోని పశువుల మీద దాడి చేస్తున్నాయి.

### ప్రభుత్వ చర్యలు

#### మానవ–వన్యప్రాణుల సంరక్షణ నివారణ మార్గదర్శకాలు:

★ **గ్రామ పంచాయితీలకు సాధికారత కల్పన:** సమస్యాత్మక వన్యప్రాణులను ఎదుర్కోవడంలో గ్రామ పంచాయితీలకు స్వేచ్ఛ.

★ **నివారణ చర్యలు:** హెచ్చరిక వ్యవస్థల ఏర్పాటు, కంచెల నిర్మాణం, అత్యవసర ఫోన్ నంబర్లతో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు.

★ **తక్షణ ఉపశమనాన్ని:** దుర్ఘటన జరిగిన 24 గంటలలోపు తాత్కాలిక ఉపశమనంగా ఎక్స్-గ్రేషియాలో కొంత భాగాన్ని చెల్లించడం.

★ **పంట బీమా:** వన్యప్రాణుల కారణంగా పంట నష్టం జరిగితే.. ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన వర్తింపు.

★ **ప్రమాదకరమైన జంతువులను వర్మిన్‌లుగా గుర్తింపు:** 2016లో, పర్యావరణ మంత్రిత్వ శాఖ అడవి పందులు, నీల్‌గాయ్ మరియు రీసస్ కోతుల వంటి నిర్దిష్ట వన్యప్రాణులను 'వెర్మిన్'గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.

★ **జాతీయ వన్యప్రాణీ కార్యాచరణ ప్రణాళిక (2002-2016) (నేషనల్ వైల్డ్ లైఫ్ యాక్షన్ ప్లాన్):** సహజ వన్యప్రాణుల కారిడార్‌లను కాపాడటం, రక్షిత ప్రాంతాలతో అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయ భూములు, చిత్తడి నేలలు, తీరప్రాంత ఆవాసాల్లో వన్య ప్రాణులకు రక్షణ కల్పించే ప్రణాళిక.

★ **ఎకో బ్రిడ్జ్‌లు:** వన్యప్రాణి క్రాసింగ్‌ల ఏర్పాటు. ఉదాహరణకు తడోబా, అంధేరి మరియు ఉత్తరాఖండ్‌లో రెండు వన్యప్రాణుల ఆవాసాలను కలుపుతూ.. ఎకో బ్రిడ్జ్‌లను ఏర్పాటు చేశారు.

★ **ప్లాన్ బీఈఈ:** తేనెటీగలు చేసే శబ్దాలను కృత్రిమంగా వినిపించడం ద్వారా ఏనుగులు రైల్వే ట్రాక్‌ల వెంబడి రాకుండా ఈశాన్య రైల్వే అడ్డుకుంటోంది.

## పర్యావరణంపై ప్రభావ అంచనా (ఈఐఏ)

### వార్తల్లో ఎందుకు ఉంది?

★ పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పర్యావరణ ప్రభావ అంచనా నిబంధనలకు పలు సవరణలను నోటిఫై చేసింది. ఈ ప్రక్రియ మరింత సులభతరంగా ఉండేందుకు అనేక మినహాయింపులను ప్రకటించింది.

### 'ఈఐఏ' అంటే ఏమిటి?

★ ఏదైనా ఒక ప్రాజెక్టు పర్యావరణంపై చూపే ప్రతికూల ప్రభావాన్ని మదింపు చేయడం మరియు సాధ్యమైనంతమేర తగ్గించడం లక్ష్యంగా తొలిసారిగా ఈఐఏ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం 2006లో నోటిఫై చేసింది. తరువాత ఈ ప్రక్రియకు 2016, 2020, 2021లలో సవరణలను తీసుకొచ్చింది.

### ఈఐఏ ప్రక్రియ నుంచి మినహాయింపులు

#### వ్యూహాత్మక మరియు రక్షణ ప్రాజెక్టులు:

★ సరిహద్దు రాష్ట్రాలలో రక్షణ మరియు వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన రహదారి ప్రాజెక్టులు.

★ నియంత్రణ రేఖ నుండి 100 కి.మీ దూరంలో ఉన్న వ్యూహాత్మక మరియు రక్షణ ప్రాముఖ్యత కలిగిన హైవేల నిర్మాణానికి పర్యావరణ అనుమతి నుండి మినహాయింపు ఇస్తుంది.

★ వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన హైవేలకు మినహాయింపు ఇవ్వడం వల్ల వివాదాస్పద చార్ ధామ్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం పచ్చ జెండా ఊపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా.. కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రిలకు రోడ్డు మార్గాలను మెరుగుపరచడానికి ఉత్తరాఖండ్‌లోని పర్యావరణపరంగా సున్నితమైన ప్రాంతాలలో 899 కి.మీ మేర రోడ్ల విస్తరణ పనులు చేపట్టారు.

★ ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణలో ఉన్నందున, ఈ విషయాన్ని పరిశీలించడానికి ఒక ఉన్నత-పవర్ కమిటీని ఏర్పాటు చేసింది.

#### బయోమాస్ ఆధారిత పవర్ ప్లాంట్లు:

★ 15 మెగావాట్ల సామర్థ్యం వరకూ, బయోమాస్ లేదా మున్సిపల్ సాలిడ్ వేస్ట్ ఆధారిత థర్మల్ పవర్ ప్లాంట్స్ మినహాయింపు. అయితే, ఈ ప్లాంట్లలో బొగ్గు, లిగ్నైట్ లేదా పెట్రోలియం ఉత్పత్తులు పూర్తి ఇంధనంలో 15% కంటే తక్కువ ఉండాలి.

#### చేపల వ్యాపారం చేసే ఓడరేవులు మరియు నౌకాశ్రయం:

★ చేపల వేట ప్రధానంగా ఉండే ఓడరేవులు మరియు హార్బర్లు మిగిలిన రేవులతో పోలిస్తే.. తక్కువ కాలుష్యాన్ని విడుదల చేస్తాయి.

**టోల్ ప్లాజాలు:**

- ★ టోల్‌ప్లాజాలలో మరిన్ని టోల్‌బూత్‌ల ఏర్పాటుకు మరియు ఇప్పటికే ఉన్న విమానాశ్రయాల్లో విస్తీర్ణం పెంచకుండా టెర్మినల్ బిల్డింగ్‌ల విస్తరణకు ఈఐఏ ప్రక్రియ అవసరం లేదు.

**ఈఐఏ లక్ష్యాలు:**

- ★ **సుస్థిరాభివృద్ధి:** అభివృద్ధి పర్యావరణహితంగా ఉండేలా తగిన ప్రత్యామ్నాయ విధానాలను ప్రోత్సహించడం.
- ★ **ప్రజలను చైతన్య పరచడం:** విధాన నిర్ణయాలు పర్యావరణంపై చూపే ప్రభావాలను ప్రజలకు వివరించడం.
- ★ **ప్రభావ అంచనా:** అభివృద్ధి కార్యకలాపాల ప్రక్రియ యొక్క ఆర్థిక, పర్యావరణ మరియు సామాజిక ప్రభావాన్ని గుర్తించడం, అంచనా వేయడం మరియు మూల్యాంకనం చేయడం.

**ఈఐఏ - వివిధ దశలు:**

- ★ **స్క్రీనింగ్:** ఇది ఈఐఏ యొక్క మొదటి దశ. ఇది ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు ఈఐఏ అవసరమా? కాదా? మరియు ఏ స్థాయిలో మథింపు చేయాలో నిర్ణయిస్తుంది.
- ★ **స్కోపింగ్:** ప్రాజెక్టు వలన లాభ నష్టాలను అంచనా వేయడంతోపాటు సమయ పరిమితిని పేర్కొంటుంది.
- ★ **ప్రభావ విశ్లేషణ:** ఈ దశలో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంభావ్య పర్యావరణ మరియు సామాజిక ప్రభావాన్ని అంచనా వేయడం మరియు ప్రాజెక్టు ప్రాధాన్యతను అంచనా వేయడం.
- ★ **మిటిగేషన్:** ఈ దశ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రతికూల పర్యావరణ పరిణామాలను తగ్గించడానికి మరియు నివారించడానికి తగిన చర్యలను సూచిస్తుంది.
- ★ **రిపోర్టింగ్:** ఈఐఏ నివేదిక నిర్ణయాధికార సంస్థలకు మరియు ఇతర భాగస్వామ్య పక్షాలకు అందిస్తుంది.
- ★ **ఈఐఏ యొక్క సమీక్ష:** ఈ దశ.. ఈఐఏ నివేదికలోని కచ్చితత్వాన్ని అంచనా వేసి సరైన నిర్ణయాన్ని తీసుకోవడంలో తోడ్పడుతుంది.
- ★ **అంతిమ నిర్ణయం:** ఈ దశలో ప్రాజెక్టును ఆమోదించడం లేదా తిరస్కరించడం లేదా మార్పులు చేర్పులు సూచించడం జరుగుతుంది.
- ★ **పోస్ట్ మానిటరింగ్:** ప్రాజెక్టు అమలు తర్వాత, ప్రాజెక్ట్ యొక్క ప్రభావాలు చట్టపరిధిని ఉల్లంఘించకుండా పర్యవేక్షించడం.

## సున్నిత పర్యావరణ మండలాలు (ఎకో సెన్సిటివ్ జోన్స్)

**వార్తల్లో ఎందుకు ఉంది?**

- ★ కేరళ రాష్ట్ర అసెంబ్లీ ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి నుంచి మానవ నివాస స్థలాలు, వ్యవసాయ భూములు, ప్రభుత్వ కార్యాలయాలను మినహాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ చేసిన తీర్మానాన్ని ఆమోదించింది. ఇటీవలే సుప్రీంకోర్టు అన్ని రక్షిత అడవుల చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్లను ఏర్పాటు చేయాలంటూ ఆదేశాలివ్వడం తెలిసిన విషయమే.

**ఎకో సెన్సిటివ్ జోన్‌లు అంటే ఏమిటి?**

- ★ నేషనల్ పార్కులు మరియు వన్యప్రాణి అభయారణ్యాల చుట్టూ 10 కిలో మీటర్లలోపు ప్రాంతాలను ఎకో సెన్సిటివ్ జోన్లుగా గుర్తించాలని నేషనల్ వైల్డ్‌లైఫ్ యాక్షన్ ప్లాన్ 2002 – 2016 నిర్దేశిస్తోంది.
- ★ పర్యావరణ పరంగా సున్నితమైన కారిడార్లను కలిగి ఉన్నట్టయితే.. 10 కిలోమీటర్లు దాటిన ప్రాంతాలను కూడా ఎకో సెన్సిటివ్ జోన్లుగా నోటిఫై చేయవచ్చు.

**ఎకోసెన్సిటివ్ జోన్ల ఏర్పాటు - ప్రాముఖ్యత:**

- ★ పర్యావరణ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం.. సున్నిత ఆవరణ వ్యవస్థలు మానవ కార్యకలాపాలతో ప్రభావితం కాకుండా ఎకోసెన్సిటివ్ జోన్లు షాక్ అబ్జర్వర్లుగా పనిచేస్తాయి.
- ★ పర్యావరణ పరంగా ఎక్కువ రక్షణ అవసరమైన అత్యంత సున్నితమైన అటవీ ప్రాంతాలకు మరియు తక్కువ రక్షణ

అవసరమైన అటవీ ప్రాంతాలకూ ట్రాన్సిషన్ జోన్లుగా ఉపయోగపడతాయి.

- ఎకో సెన్సిటివ్ జోన్ అనే భావన.. ప్రజల సాధారణ జీవన విధానాలను ప్రభావితం చేయకుండా, రక్షిత ప్రాంతాల ప్రాముఖ్యతను మరియు వాటిని కాపాడవలసిన బాధ్యతను ప్రజలకు గుర్తు చేస్తుంది.
- చెట్ల నరికివేత, మైనింగ్, చెక్క మిల్లులు మరియు ఇతర వాణిజ్య కార్యకలాపాలపై ఈ ఎకోసెన్సిటివ్ జోన్ల పరిధిలో నిషేధం విధించారు.
- వ్యవసాయ కార్యకలాపాలు, పండ్లతోటల పెంపకాలు, వర్షపు నీటిని నిల్వ చేయడం, సేంద్రీయ వ్యవసాయం వంటి ప్రకృతి హితమైన కార్యకలాపాలను ఈ జోన్ల పరిధిలో యథావిధిగా కొనసాగించుకోవచ్చు.

**కేరళలో వివాదానికి కారణమైన సుప్రీంకోర్టు తీర్పు:**

- ఇటీవల తమిళనాడులోని నీలగిరి అటవీ భూములను రక్షించాలంటూ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీం కోర్టులో ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారిస్తూ.. తమ తీర్పును దేశమంతా అమలు చేయాలని ఆదేశించింది.
- 2011 నాటి మార్గదర్శకాలు సహేతుకమైనవిగా భావిస్తూ.. ప్రతీ నేషనల్ పార్కు, వైల్డ్ లైఫ్ సాంక్చ్యురీ, రక్షిత అటవీ ప్రాంతాల సరిహద్దుల నుంచి 1 కిలోమీటరు పరిధిలో ఎకో సెన్సిటివ్ జోన్లను గుర్తించాలంటూ అన్ని రాష్ట్రాలనూ సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎకో సెన్సిటివ్ జోన్ ఏదైనా చట్టం మేరకు 1 కిలోమీటరు కంటే ఎక్కువగా నిర్దేశించవచ్చు.
- ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో కొత్త శాశ్వత నిర్మాణాలు లేదా మైనింగ్ అనుమతించరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది.